nindam.in

తెలుగు దినపత్రిక

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

బుధవారం, ఆగస్టు 6, 2025 | సంపుటి - 21 | సంచిక 322 | వెల - 7 | పేజీలు - 12 - 8

Published from Hyderabad, Vijayawada Circulated from TS and AP.. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

## కాంగ్రెస్ వైపు అడుగులు..?

### గువ్వలా ఎగిరిపోతున్న బాలరాజు

6



ఉమ్మడి పాలమూరు జిల్లాకు చెందిన అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు రాజీనామా చేయడం వెనక ఏమై ఉంటుందా అని అంతా చర్చిస్తున్నారు. ఇప్పుడే బిఆర్ఎస్‌కు రాజీనామా చేయడంలో ఆంతర్యమేమిటో తెలియడం లేదు. అయితే ఆయన అధికార కాంగ్రెస్‌లోకి వెళతారన్న ప్రచారం కూడా ఉంది.

## బీహార్ ఓటు సవరణపై నిరసనలు

### పార్లమెంట్ ముందు ఇండియా కూటమి ఆందోళన



న్యూఢిల్లీ, (నినాదం):

2

బీహార్‌లో ఎస్ఐఆర్‌ను వ్యతిరేకిస్తూ పలువురు ఇండియా బ్లాక్ నేతలు పార్లమెంటులో నిరసన చేపట్టారు. ఎస్ఐఆర్‌ను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. వరుసగా పదవరోజైన మంగళవారం కూడా ప్రతిపక్షాలు నిరసనలు చేపట్టాయి. పార్లమెంట్ మకర ద్వారం సమీపంలో చేపట్టిన నిరసనలో వామపక్షాలు, డిఎంకె, టిఎంసి ఎంపిలు సహా కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ చైర్‌పర్సన్ సోనియా గాంధీ, ప్రియాంక గాంధీలు పాల్గొన్నారు.

2

## కాశ్మీర్ మాజీ గవర్నర్ సత్యపాల్ కన్నుమూత

న్యూఢిల్లీ, (నినాదం):



జమ్మూకశ్మీర్ (మాజీ గవర్నర్ సత్యపాల్ మాలిక్ కన్నుమూశారు. అనారోగ్యం కారణంగా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఆయన మంగళవారం మృతి చెందినట్లు– సన్నిహిత వర్గాలు పేర్కొన్నాయి. ఇటీవల ఆయన నివాసాల్లో సోదాలు జరిపి, సీబీఐ ఛార్జ్‌షీట్ దాఖలు చేసిన సంగతి తెలిసిందే. ఆ సమయంలో అస్వస్థతకు గురైన సత్యపాల్ మాలిక్ ఆస్పత్రిలో చేరినట్లు తెలుస్తోంది.

2

## తెలంగాణ స్థానికతపై సుప్రీంలో విచారణ


- రెండేళ్లు బయట ఉన్నంత మాత్రాన స్థానికేతరుడా?
- ప్రభుత్వ తీరును ప్రశ్నించిన చీఫ్ జస్టిస్ గవాయ్
- తీర్పును రిజర్వ్ చేసిన ధర్మాసనం



5

## దేశానికి ఆదర్శంగా పి-4 కార్యక్రమం

- పేదరిక నిర్మూలనలో అతిపెద్ద ముందడుగు
- సాయం కోసం ఎవ్వరినీ బలవంతం చెయొద్దు
- అధికారులకు సీఎం చంద్రబాబు సూచన



## ఢిల్లీలో టెస్లా రెండో అడుగు

- ముంబై తరవాత ప్రారంభానికి సిద్ధం
- 11న షోరూమ్ ప్రారంభానికి నిర్ణయం




వివరాలు 6లో..

ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ కు చెందిన లగ్జరీ ఎలక్ట్రిక్ కార్ల తయారీ దిగ్గజం టెస్లా గత నెల 15న ఆర్థిక రాజధాని ముంబైలో తొలి షోరూంను ప్రారంభించింది. ఇప్పుడు రెండో షోరూం ప్రారంభించేందుకు టెస్లా సిద్ధమైంది.

# బీసీ రిజర్వేషన్ల సాధనకు ఢిల్లీలో సమరం



## సీఎం రేవంత్ ఆధ్వర్యంలో నేడు జంతర్‌మంతర్‌లో ధర్నా

- ఢిల్లీ చేరుకున్న మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, బీసీ సంఘాల నాయకులు
- గురువారం రాష్ట్రపతిని కలసి వినతిపత్రం సమర్పణ



న్యూఢిల్లీ,ఆగస్టు 5(నినాదం):

బీసీ రిజర్వేషన్ల పోరాటం దేశ రాజధాని ఢిల్లీ చేరుకుంది. జితనీ ఆబాదీ.. ఇతనీ హిస్సేదారి (ఎంత జనాభాకు అంత వాటా) అనే రాహుల్ గాంధీ నినాదాన్ని ఆచరణలో పెట్టేందుకు సీఎం ఎ.రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం పట్టు వీడకుండా ప్రయత్నిస్తోంది. స్థానిక సంస్థల ఎన్నికలు– విద్యా, ఉపాధి రంగాల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల బిల్లులను పార్లమెంట్‌లో ఆమోదించాలని కోరుతూ ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి నేతృత్వంలో జంతర్‌మంతర్‌లో బుధవారం ధర్నా చేపట్టనున్నారు.

▸▸తరువాయి 2లో..



## పత్రికలు సమాజానికి దర్పణం వంటివి

- మనం మాట్లాడే భాష హుందాగా ఉండాలి
- 'విలీనం–విభజన' పుస్తకావిష్కరణలో వెంకయ్యనాయుడు

హైదరాబాద్, నినాదం:

పత్రికలు సమాజానికి దర్పణం లాంటివని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు అన్నారు. బషీర్ బాగ్ ప్రెస్‌క్లబ్‌లో 'విలీనం–విభజన' పుస్తకావిష్కరణ కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. సమాజంలోని అవినీతిని ప్రజలకు జర్నలిస్టులు వివరించాలి. నిజాన్ని తెలియజేసి తీర్పును ప్రజలకే వదిలేయాలి.

▸▸తరువాయి 2లో..

## బావిలో దూకిన కుటుంబం

- అన్నా, చెల్లెలు మృతి
- మరో మహిళ పరిస్థితి విషమం
- వికారాబాద్ జిల్లాలో ఘటన

2

## నాడు మేం చెప్పినట్లే కేసీఆర్ దోపిడీ బట్టబయలు

### బీఆర్ఎస్ అవినీతికి కాళేశ్వరం నిదర్శనం


- పీసీ ఘోష్ నివేదికతో బహిర్గతం
- అన్ని విషయాలు అసెంబ్లీలో పెట్టి చర్చిస్తాం
- బుకాయింపు రాజకీయాలు చేస్తే ప్రజలు ఊరుకోరు
- మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి వ్యాఖ్యలు

2

ఖమ్మం, ఆగస్టు 5(నినాదం):

కాళేశ్వరం ప్రాజెక్టుకు గత కేబినెట్ అనుమతులు ఉన్నాయనడం అవాస్తవం అని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. అవినీతికి ఈ ప్రాజెక్ట్ పెద్ద ఉదాహరణ అని అన్నారు. బిఆర్ఎస్ నేతలు ఇంకెంతకాలం ప్రజలను మభ్య పెడతారని అన్నారు. ఈ సందర్భంగా పొంగులేటి మాట్లాడుతూ.. మాజీ సిఎం కెసిఆర్, మాజీ మంత్రి హరీష్‌రావు ఏం చేశారన్నది కమిషన్ నివేదికలో స్పష్టంగా ఉందని తెలియజేశారు. బిఆర్ఎస్ నేతలు కంగారుపడొద్దని అన్ని వివరాలు అసెంబ్లీ ముందు ఉంచుతామని చెప్పారు. కమిషన్ నివేదికపై అసెంబ్లీలో చర్చ తర్వాత నిర్ణయం తీసుకుంటామని సూచించారు. కాళేశ్వరం పేరుతో కెసిఆర్ డబ్బు దోచుకున్నారని ముందే చెప్పామని అన్నారు. పిసి ఘోష్ నివేదికలో అన్నీ వివరంగా ఉన్నాయని, దోచుకున్న డబ్బుతో మళ్లీ బిఆర్ఎస్ నేతలు జనంలోకి వస్తారని పేర్కొన్నారు. డబ్బు తీసుకుని బిఆర్ఎస్ చెంపలు చెళ్లుమనిపించాలని పొంగులేటి స్పష్టం చేశారు.





## భద్రాచలంలో ఉప ఎన్నిక..!



టిపిసిసి సభ్యులు దుర్గాప్రసాద్‌తో ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు

- వస్తుందా ? రాదా అనేదానిపై జోరుగా చర్చ
- అక్టోబర్ నెలాఖరుకు తేలనున్న ఎమ్మెల్యే భవితవ్యం

2

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి (నినాదం)

బిఆర్ఎస్ నుంచి గెలిచి కాంగ్రెస్‌లో చేరిన 10 మంది ఎమ్మెల్యేల అనర్హత పిటీషన్‌పై విచారించిన సుప్రీంకోర్టు మూడు నెలల్లోగా తగిన నిర్ణయం తీసుకోవాలని తెలంగాణ స్పీకర్‌కి సూచిస్తూ సంచలనమైన తీర్పు ఇచ్చింది. దీంతో స్పీకర్ నిర్ణయంపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. ఈ నేపథ్యంలో భద్రాచలం అసెంబ్లీ స్థానానికి ఉప ఎన్నిక వస్తుందా ? రాదా అనేదానిపై పొలిటికల్ సర్కిల్స్‌లో జోరుగా చర్చ జరుగుతోంది. ఫిరాయింపు ఎమ్మెల్యేలపై స్పీకర్ వేటు వేస్తే ఆరేళ్ళ వరకు ఎన్నికల్లో పోటీచేసే చాన్స్ ఉండదు. కనుక స్పీకర్ నిర్ణయానికి ముందే వెంకట్రావుసహా ఫిరాయింపు ఎమ్మెల్యేలు రాజీనామా చేస్తారా లేక స్పీకర్ వెసులుబాటు కల్పిస్తే ఐదేళ్ళు పదవిలో కొనసాగుతారా అనేది ఆసక్తికరంగా మారింది "

## ఇచ్చిన హామీలు అమలుచేస్తున్నాం

### చేతల ప్రభుత్వమని చేసి చూపుతున్నాం

### ఐటీ, పురపాలక శాఖ మంత్రి శ్రీధర్‌బాబు



మేడ్చల్,ఆగస్టు 5(నినాదం):

అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందేలా చూస్తామని తెలంగాణ ఐటీ–, పురపాలక శాఖ మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నామని, మాటలతో కాకుండా పనుల చేసి తమది చేతల ప్రభుత్వమని చెబుతున్నామని అన్నారు. పేదవాడు ఆత్మగౌరవంతో బతికేలా రేషన్ కార్డుల ద్వారా సన్న బియ్యం అందజేస్తున్నా మన్నారు.

తరువాయి 2లో..

## నేడు ఏపీ కేబినేట్ సమావేశం

### ఉచిత బస్సు పథకంపై చర్చ

అమరావతి, నినాదం:

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన బుధవారం ఆంధ్రప్రదేశ్ కేబినెట్ సమావేశం జరగనుంది.. సచివాలయంలో జరిగిన ఈ కేబినెట్ సమావేశంలో పలు కీలక అంశాలపై మంత్రివర్గం చర్చించి ఆమోదం తెలపనుంది..

వివరాలు 5లో..

## ఆన్‌లైన్ బెట్టింగ్‌లకు మరొకరు బలి

### అప్పులు చేసి తీర్చలేక పోస్టల్ ఉద్యోగి ఆత్మహత్య

ఆన్‌లైన్ బెట్టింగ్‌కు అలవాటు పడి అప్పులు తీర్చలేక పోస్టల్ ఉద్యోగి ఆత్మహత్య చేసుకున్నాడు. హైదరాబాద్‌లోని వనస్థలిపురం పోలీస్‌స్టేషన్ పరిధిలో ఈ ఘటన చోటుచేసుకుంది. బెట్టింగ్ గేమ్స్ ఆడకుండా ఉండలేక.. అప్పులు తీర్చలేక ప్రాణాలను తీసుకుంటున్నట్లు మృతుడు సూసైడ్ నోట్‌లో పేర్కొన్నాడు.

2



## కాళేశ్వరం కక్షసాధింపు కమిషన్



2

- కెసిఆర్‌ను ఇబ్బంది పెట్టే లక్ష్యంతో విచారణ
- అసెంబ్లీలో చర్చకు పెడితే ప్రభుత్వాన్ని చీల్చి చెండాడుతాం
- తుమ్మడిహట్టి వద్ద నీళ్లు లేవని కేంద్రమే చెప్పింది
- తెలంగాణ భవన్‌లో మాజీ మంత్రి ప్రజెంటేషన్
- ఇదంతా కుట్రల నివేదిక అని కొట్టి పారేసిన హరీష్ రావు



## బీసీ రిజర్వేషన్ల సాధనకు ఢిల్లీలో సమరం..

**మొదటిపేజీ తరువాయి**

కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర తెలంగాణలో సాగుతున్న సమయంలో తాము అధికారంలోకి వస్తే రాష్ట్రంలో కుల గణన చేపడతామని హామీ ఇచ్చారు. ఆ హామీని నెరవేర్చే బాధ్యతను ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి తన భుజాలకు ఎత్తుకున్నారు. అధికారంలోకి వచ్చిన ఏడాదిన్నర కాలంలోనే సామాజిక, ఆర్థిక, విద్యా, ఉపాధి, రాజకీయ, కుల సర్వే (SEEEPC) చేపట్టి.. ఆ లెక్కల ఆధారంగా రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే బిల్లులను శాసనసభలో ప్రవేశపెట్టి ఆమోదించారు. వాటికి ఆమోదముద్ర వేయించాల్సిన బాధ్యత ఇప్పుడు కేంద్ర ప్రభుత్వంపై ఉంది... రాష్ట్ర శాసనసభలో బీసీ రిజర్వేషన్ల బిల్లులకు మద్దతు పలికిన బీజేపీ నాయకులు ఇప్పుడు సన్నాయి నొక్కులు నొక్కుతున్నారు. బీసీలకు రిజర్వేషన్లు దక్కకుండా ముస్లింలను సాకుగా చూపి భావోద్వేగ రాజకీయాలకు తెరలేపుతున్నారు. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచేందుకు జంతర్‌మంతర్‌లో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి నేతృత్వంలో ధర్నా నిర్వహించనున్నారు. ధర్నాలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డితో పాటు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు, కాంగ్రెస్ పార్టీకి చెందిన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ ఛైర్మన్‌లు... బీసీ సంఘాల నాయకులు పాల్గొననున్నారు. ధర్నాలో పాల్గొనేందుకు పీసీసీ అధ్యక్షుడు మహేశ్ గౌడ్, రాష్ట్ర పార్టీ వ్యవహారాల ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్, వివిధ జిల్లాల నాయకులు ప్రత్యేక రైలులో ఢిల్లీ చేరుకున్నారు. బీసీ రిజర్వేషన్ల సాధనకు సంబంధించి జంతర్‌మంతర్‌తో పాటు ఢిల్లీలోని తెలంగాణ భవన్ ఎదుట పెద్ద ఎత్తున ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు.




## ధర్నాకు రాహుల్ గాంధీ..

బీసీ రిజర్వేషన్ల సాధనకు ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి నేతృత్వంలో జరిగే పోరుకు కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీతో పాటు ఇండియా కూటమిలోని సమాజ్‌వాదీ పార్టీ, డీఎంకే, వామపక్షాలు, శివసేన (యూబీటీ), ఎన్సీపీ (ఎస్పీ) తదితర పార్టీల నాయకులు హాజరై తమ సంఘీభావం తెలపనన్నారు.

## బీహార్ ఓటు సవరణపై నిరసనలు

**మొదటిపేజీ తరువాయి**

'మన ఓటు–. మన హక్కు. మన పోరాటం', 'ఎస్ఐఆర్– సైలెంట్ ఇన్విజబుల్ రిగ్గింగ్' అని రాసి వున్న బ్యానర్లు ప్రదర్శించారు. 'స్టాప్ ఎస్ఐఆర్' ప్లకార్డులు, పోస్టర్లను ప్రదర్శించడంతో పాటు– పెద్ద ఎత్తున నినాదాలు చేపట్టారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు బీహార్‌లో ఓటర్ల ఓటు– హక్కును తొలగించడం లక్ష్యంగా ఇసిఐ కసరత్తు చేపడుతోందని ప్రతిపక్షాలు ఆగ్రహం వ్యక్తం చేశాయి. ఎస్ఐఆర్‌పై చర్చ చేపట్టాలంటూ పార్లమెంట్ ఉభయ స భల్లోనూ ప్రతిపక్షాలు ఆందోళన చేపడుతున్న సంగతి తెలిసిందే. అయితే జార్ఖండ్ మాజీ ముఖ్యమంత్రి శిబు సోరెన్ మరణించడంతో సోమవారం ప్రతిపక్షాలు ఆందోళన చేపట్టలేదు.

## సత్యపాల్ మాలిక్ కన్నుమూత

**మొదటిపేజీ తరువాయి**

ఆగస్టు 23, 2018 నుంచి అక్టోబర్ 30, 2019 వరకు జమ్మూకశ్మీర్ గవర్నర్‌గా సత్యపాల్ మాలిక్ పనిచేశారు. ఆ సమయంలో ఓ పవర్ ప్రాజెక్ట్ టెండర్ల ప్రక్రియలో అవినీతి జరిగిందని ఆరోపణలు వచ్చిన విషయం తెలిసిందే. ఈ కేసులో మాజీ గవర్నర్ సత్యపాల్ మాలిక్‌పై సీబీఐ ఛార్జిషీటు దాఖలు చేసింది. ఈ కేసులో తాజాగా ఆయన నివాసాల్లో సోదాలు జరిపిన సీబీఐ.. ఆయనతోపాటు మరో ఐదుగురి పేర్లను ఛార్జిషీటులో పేర్కొంది. దీనిపై 'ఎక్స్' వేదికగా స్పందించిన ఆయన.. ప్రస్తుతం తాను ఆసుపత్రిలో ఉన్నానని, ఎవరితో మాట్లాడే పరిస్థితిలో లేనన్నారు. అనేకమంది శ్రేయోభిలాషుల నుంచి ఫోన్లు వస్తున్నాయనీ, వాళ్లతో మాట్లాడలేకపోతున్నానని పేర్కొన్నారు.

## స్థానికతపై సుప్రీంలో విచారణ

**న్యూఢిల్లీ, (నినాదం):**

తెలంగాణ స్థానికత వ్యవహారంపై సుప్రీంకోర్టులో విచారణ ముగిసింది. దీనిపై తీర్పును ధర్మాసనం రిజర్వ్ చేసింది. పదో తరగతి తర్వాత రెండేళ్లు బయట ఉంటే స్థానికత వర్తించదన్న రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులపై పలువురు విద్యార్థులు హైకోర్టును ఆశ్రయించారు. విద్యార్థుల పిటిషన్‌పై విచారించి.. తగిన నిబంధనలు రూపొందించాలని హైకోర్టు తీర్పు ఇచ్చింది. స్థానికత అంటే ఏమిటి? ఎవరు దీని పరిధిలోకి వస్తారు? అందుకు ఉన్న పరిమితులపై మార్గదర్శకాలు జారీ చేయాలని హైకోర్టు తీర్పులో పేర్కొంది. దీంతో హైకోర్టు తీర్పును విద్యార్థులు సుప్రీంలో సవాల్ చేశారు. ఈ పిటిషన్లపై సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ నేతృత్వంలోని ధర్మాసనం విచారణ చేపట్టింది.రాష్ట్ర ప్రభుత్వం తరఫున సీనియర్ న్యాయవాది అభిషేక్ సింఘ్వీ వాదనలు వినిపించారు. రెండేళ్లు బయట ప్రాంతంలో చదువుకోవడానికి వెళితే తప్పేంటని విచారణ సందర్భంగా సీజేఐ ప్రశ్నించారు. పదేళ్లు స్థానికంగా ఉండి.. రెండేళ్లు బయటకు వెళితే స్థానికత ఎలా కోల్పోతారని ప్రశ్నించారు. 2014లో నిబంధనలు తీసుకొచ్చారు.. అప్పుడు ఈ రెండు, నాలుగేళ్ల సమయం గురించి అందులో ప్రస్తావించారా అని ధర్మాసనం ప్రశ్నించింది. 2024లో తీసుకొచ్చిన నిబంధనను 2028కి వర్తింపజేస్తే సరిపోతుందని సీజేఐ ధర్మాసనం అభిప్రాయపడిరది. స్థానికత నిబంధనల కారణంగా తెలంగాణ విద్యార్థుల హక్కులకు అన్యాయం జరగకూడదని వాదనల సందర్భంగా సీజేఐ అభిప్రాయం వ్యక్తం చేశారు. కోటా, దుబాయ్ లాంటి ప్రాంతాలకు చదువుకోవడానికి వెళ్లిన విద్యార్థులకు స్థానికత వర్తించదంటే ఎలా? ఒక విద్యార్థి తెలంగాణలో పుట్టి పెరిగి.. రెండేళ్లు బయట చదువుకున్నంత మాత్రాన కోటా వర్తించదంటే ఎలా? ప్రతి విద్యార్థి 371డి అధికరణం గురించి తెలుసు కోవాలన్నట్టుగా మీ వాదనలు ఉన్నాయి. నిరక్షరాస్యులైన తల్లిదండ్రులు ఉంటే.. 8వ తరగతిలోనే రాజ్యాంగం గురించి తెలుసుకోవాలన్న విధంగా మీ వాదనలు ఉన్నాయని ధర్మాసనం వ్యాఖ్యానించింది. పలు రాష్ట్రాల్లోస్థానిక వ్యవహారం పలు విధాలుగా ఉందని రాష్ట ప్రభుత్వం తరపు సీనియర్ న్యాయవాది అభిషేక్ సింఘ్వీ అన్నారు. పలు రాష్ట్రాల్లో స్థానికత వ్యవహారం పలు విధాలుగా ఉందన్న రాష్ట్ర ప్రభుత్వం తరపు సీనియర్ న్యాయవాది అభిషేక్ సింఘ్వీ. అస్సాంలో 7 సంవత్సరాల నిబంధన ఉందని గుర్తు చేశారు. ఈ మొత్తం వ్యవహారంలో పేద, మధ్యతరగతి వాళ్లకు జరుగుతున్న ఉపయోగాన్ని విస్తృత కోణం నుంచి చూడాలని, అందుకు తగిన విధంగా నిర్ణయం తీసుకోవాలని సింఘ్వీ కోరారు. వాదనల అనంతరం తీర్పు రిజర్వు చేస్తున్నట్టు సీజేఐ జస్టిస్ గవాయ్ ధర్మాసనం తెలిపింది.

# భద్రాచలంలో ఉప ఎన్నిక..!

**భద్రాద్రి కొత్రగూడెం ప్రతినిధి (నినాదం)**



తెలంగాణలో పార్టీ మారిన పది మంది ఎమ్మెల్యేల భవితవ్యం మూడు నెలల్లో తేలనుంది. బిఆర్ఎస్ నుంచి గెలిచి కాంగ్రెస్ పార్టీలో చేరిన ఎమ్మెల్యేలు దానం నాగేందర్ (ఖైరతాబాద్) కడియం శ్రీహరి (స్టేషన్‌ఘన్‌పూర్) తెల్లం వెంకట్రావు (భద్రాచలం), అరికెపూడి గాంధీ (శేరిలింగంపల్లి), కాలె యాదయ్య (చేవెళ్ళ), ప్రకాష్ గౌడ్ (రాజేంద్రనగర్), గూడెం మహిపాల్ రెడ్డి (పటాన్‌చెరు), పోచారం శ్రీనివాసరెడ్డి (బాన్సువాడ), బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి (గద్వాల), సంజయ్‌కుమార్ .(జగిత్యాల) లను అనర్హులుగా ప్రకటించేలా స్పీకర్‌ని ఆదేశించాలని కోరుతూ బిఆర్ఎస్ నాయకులు పాడి కౌశిక్ రెడ్డి, కెటిఆర్, బిజెపి నేత మహేశ్వర్‌రెడ్డి ప్రభృతులు సుప్రీం కోర్టుని ఆశ్రయించగా జస్టిస్ బిఆర్ గవాయ్, జస్టిస్ అగస్టిజ్ జార్జిల ధర్మాసనం విచారించి దీనిపై మూడు నెలల్లో స్పీకర్ నిర్ణయం తీసుకోవాలని సూచన చేసింది. ఈ విధంగా సుప్రీంకోర్టు నుంచి వచ్చి స్పీకర్ చాంబర్‌లో పడిన ఫిరాయింపు బంతి ఏమౌతుందనేది చర్చనీయాంశమైంది.

### ఉప ఎన్నికపై ఊహాగానాలు

బిఆర్ఎస్ నుంచి గెలిచి కాంగ్రెస్‌లో చేరిన భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు ఐదేళ్ళు పదవిలో కొనసాగుతారా లేక ఉప ఎన్నిక వస్తుందా అనేది భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో జోరుగా చర్చ జరుగుతోంది. భద్రాచలం నియోజకవర్గంలో జనం గుమిగూడిన చోటల్లా ప్రధానంగా ఇదే టాక్ వినిపిస్తోంది. రాజకీయంగా ప్రధాన చర్చనీయాంశమైన ఇదే అంశంపై కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీల క్యాడర్ నడుమ వాదనలు జరిగి బెట్టింగ్‌లకు కూడా సిద్ధమౌతున్నట్లు విశ్వసనీయ సమాచారం. ఎట్టి పరిస్థితుల్లో ఉప ఎన్నిక రాదని, ఒకవేళ వచ్చినా మళ్ళీ వెంకట్రావుదే విజయమని ఆయన అనుచరులు, తెల్లం అభిమానులు ధీమాగా ఉన్నారు ఉప ఎన్నిక దృష్టితోనే ఎమ్మెల్యే వెంకట్రావు అవిశ్రాంతంగా శ్రమిస్తూ రోజుకి 16 గంటలు ప్రజాక్షేత్రంలో ఉంటున్నారని ఎమ్మెల్యే అనుచరగణం చెబుతోంది. ఉప ఎన్నికలో ఫుల్ మెజారిటీ వస్తుందనేది ఎమ్మెల్యే వర్గీయుల ధీమా. ఉప ఎన్నికకు ఎమ్మెల్యే వెంకట్రావు సిద్ధంగా ఉన్నారని తెలుస్తోంది. ఈ మూడు నెలల కాలాన్ని ఆయన అధికార హోదాతో ప్రజాబలం పెంచుకోవడంపై దృష్టి పెట్టినట్లు కనిపిస్తోంది. అందులో భాగంగా వెంకట్రావు ఇటీవల రాజకీయ వ్యూహం మార్చి మాజీ ఎమ్మెల్యే పొదెం వీరయ్య వర్గీయులతో కూడా సఖ్యతగా ఉంటూ తన పర్యటనలో వారికే ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నారు

### చర్ల పర్యటనలో ఉప ముఖ్యమంత్రి భట్టి అనుచరుడు, టీపీసీసీ సభ్యులు

నల్లపు దుర్గాప్రసాద్‌తో ఎమ్మెల్యే వెంకట్రావు అత్యంత సన్నితంగా ఉండటం విశేషమని రాజకీయ పరిశీలకులు చెప్పుకున్నారు. మొన్నటి వరకు ఎమ్మెల్యే వెంకట్రావుని వలసవాది అని విమర్శించిన కాంగ్రెస్ సీనియర్లు, చర్ల మండల ముఖ్య నాయకులంతా మళ్ళీ ఎమ్మెల్యేకి జై కొట్టడం గమనార్హం. అయితే ఆయన సీనియర్లను బుజ్జగించి తమ వైపుకి తిప్పుకున్నారా లేక సీనియర్లే ఎమ్మెల్యేతో రాజీ పడ్డారా అనేది తెలియాల్సి ఉంది. పార్టీలో వైరి వర్గమైన పొదెం గ్రూపు కూడా ఉప ఎన్నిక వస్తుందనే అభిప్రాయంతోనే ఉంది. ఇక ప్రతిపక్ష బిఆర్ఎస్ నాయకులు మాత్రం కెటిఆర్ చెప్పినట్లుగా మూడు నెలల తర్వాత భద్రాచలంలో ఉప ఎన్నిక వస్తుందనే ధీమాతో ఉన్నారు. ఈలోగా వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో మెజారిటీ స్థానాలు గెలుపొందేలా పార్టీ క్యాడర్‌ని సిద్ధం చేస్తూ మరోవైపు చేరికలపై డివిజన్ నాయకత్వం ప్రధాన దృష్టి పెట్టి పనిచేస్తోంది. ఈ నేపథ్యంలో భద్రాచలం నియోజకవర్గంలో రాజకీయంగా అటు ఉప ఎన్నిక ఇటు లోకల్ ఎలక్షన్స్ అంశాలే ప్రస్తుతం ప్రధాన చర్చనీయాంశాలైనాయి...



## పత్రికలు సమాజానికి దర్పణం లాంటివి

**మొదటిపేజీ తరువాయి**

మనం మాట్లాడే భాష హుందాగా ఉండాలి. గతంలో బూతులు మాట్లాడిన నేతలు ఎవరూ గెలవలేదు. అలాంటి వారిని నిలువరించాలని ఓ మహిళ నాతో అన్నారు. పోలింగ్‌బూత్‌ల ద్వారా బూతు నేతల నోరు మూయించాలని ఆమెకు చెప్పానని వెంకయ్యనాయుడు అన్నారు. భాష విషయంలో నాయకుల తీరు మారాలని వెంకయ్యనాయుడు సూచించారు. సీనియర్ సంపాదకులు ఐ.వెంకట్రావు రాసిన విలీనం–విభజన మన ముఖ్యమంత్రులు పుస్తకావిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి వెంకయ్యనాయుడు ముఖ్య అతిథిగా పాల్గొని పుస్తకావిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో మీడియా అకాడమీ ఛైర్మన్ కె. శ్రీనివాస్‌రెడ్డి, పుస్తక రచయిత ఇనగంటి వెంకట్రావు, సీనియర్ జర్నలిస్టులు కట్టా శేఖర్ రెడ్డి, బండారు శ్రీనివాస్ రావు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వెంకయ్యనాయుడు మీడియాతో మాట్లాడారు. విలీనం – విభజన మన ముఖ్యమంత్రులు పుస్తకాన్ని నేటితరం యువత తప్పనిసరిగా చదవాలని సూచించారు. ఈ పుస్తకం చదివితే నాయకుల పరిపాలన, విజ్ఞానం, వారి గురించి అన్ని విషయాలు తెలుస్తాయని చెప్పుకొచ్చారు. పత్రికా సమాజానికి దర్పణం లాంటిదని... ఈ సమాజంలో ఏం జరుగుతుందో ప్రజలకు చెప్పాలని ఆకాంక్షించారు. మనం వ్యూస్ కోసం న్యూస్ చేయకూడదని.. దానికోసమే కాలమ్స్ ఉన్నాయని, రాసుకోవడానికి అందులో వాళ్ల అభిప్రాయాలు చెప్పొచ్చని పేర్కొన్నారు. భాష విషయంలో రాజకీయ నాయకులు చాలా హుందాగా ప్రవర్తించాలని సూచించారు. చాలా మంది జర్నలిస్టులు కొత్తగా యూట్యూబ్‌లో ఇష్టం వచ్చినట్లుగా మాట్లాడుతున్నారని.. పాత్రికేయంలో భాష చాలా ముఖ్యమని ఉద్ఘాటించారు వెంకయ్యనాయుడు. తన జీవితంలో రెండు సార్లు కంటతడి పెట్టానని గుర్తుచేసుకున్నారు. ఒకటి తన అమ్మ గుర్తుకు వచ్చినప్పుడు... తాను తన అమ్మను చూడలేదని భావోద్వేగానికి గురయ్యారు. రెండోది పార్లమెంటరీ పార్టీ సమావేశానికి పిలిచి తనను ఉప రాష్ట్రపతిగా చేసినప్పుడు...తనకు రాజకీయాల్లో నుంచి వైదొలగడం ఇష్టం లేదని తెలిపారు. ఆ రోజు నుంచి ఈ రోజు వరకు తాను బీజేపీ ఆఫీస్‌కు పోలేదని వెల్లడిరచారు. తాను ఉప రాష్ట్రపతిగా దిగిపోయిన నాటి నుంచి ఇప్పటి వరకు బీజేపీ ఆఫీస్ గుమ్మం తొక్కలేదని చెప్పుకొచ్చారు. ఉప రాష్ట్రపతిగా రిటైర్డ్ అయ్యాక యువత కోసం రాజకీయాల గురించి మాట్లాడుతున్నానని వెంకయ్యనాయుడు పేర్కొన్నారు.

# కేసీఆర్ దోపిడీ బట్టబయలు



**మొదటిపేజీ తరువాయి**

కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా గత ప్రభుత్వం ఎంత అవినీతికి పాల్పడిరదో జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదిక ద్వారా తెలిసిందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఇటీవల కాళేశ్వరం కమిషన్ తమ నివేదికను ప్రభుత్వానికి సమర్పించిన నేపథ్యంలో మంత్రి స్పందించారు. మంగళవారం ఖమ్మం జిల్లా తిరుమలాయ పాలెం మండలంలో మంత్రి పర్యటించారు. పలు అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులు, కల్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పొంగులేటి మాట్లాడుతూ.. ఇందిరమ్మ ప్రభుత్వం అంటేనే పేదల ప్రభుత్వమన్నారు. పార్టీలకతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇల్లు ఇస్తున్నామని తెలిపారు. ఇప్పటివరకు రాష్ట్రంలో 5 లక్షల కొత్త రేషన్ కార్డులు పంపిణీ చేశామన్నారు. రాబోయే ఏ ఎన్నికల్లో అయినా ఇందిరమ్మ ప్రభుత్వానికి అండగా ఉండాలని ప్రజలను కోరారు. ఇందిరమ్మ ప్రభుత్వంలో పేదవాడి కోసం అన్ని సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తున్నామని మంత్రి పేర్కొన్నారు. తిరుమలాయపాలెం మండలానికి ఒక ఐటీఐ కళాశాల మంజూరు చేశామని, ప్రభుత్వ ఆసుపత్రికి ఆధునికీకరణ చేస్తున్నామని వెల్లడిరచారు. మండల అభివృద్ధికి రూ.75 కోట్లు కేటాయించామన్నారు. పేదవాడి ఆకలి తీర్చే ఉద్దేశంతో సన్నబియ్యం పంపిణీ చేస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందని పేర్కొన్నారు. ధరణి పోర్టల్‌ను రద్దు చేశామని.. పేద రైతుల కోసం భూభారతి తీసుకొచ్చామన్నారు. ఏదులాపురం జిల్లా పరిషత్ హైస్కూల్ ఆవరణలో ఖమ్మం రూరల్ మండలం, ఏదులాపురం మున్సిపాలిటీ–, 1, 59, 60వ డివిజన్లకు చెందిన 8వ తరగతి బాలికలకు మంత్రి సైకిళ్లు పంపిణీ చేశారు. పీఎస్ఆర్ ఛారిటబుల్ ట్రస్ట్ తరఫున మంగళవారం సైకిళ్లను పంపిణీ చేశారు. వచ్చే ఏడాది నుంచి స్కూల్ విద్యార్థులతో పాటు– జూనియర్ కాలేజీ విద్యార్థులకు కూడా సైకిళ్లు ఇవ్వబోతున్నట్లు చెప్పారు.

## ఇచ్చిన హామీలు అమలుచేస్తున్నాం

**మొదటిపేజీ తరువాయి**

మేడ్చల్ పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో నియోజకవర్గంలోని ఐదు మండలాల లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులు, కల్యాణ లక్ష్మి , షాదీ ముబారక్ చెక్కులను మండలి చీఫ్ విప్ మహేందర్ రెడ్డి, కలెక్టర్ మను చౌదరితో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గంలో 40 వేల రేషన్ కార్డులు అందించామని.. మరో 60 వేల దరఖాస్తుల పరిశీలన పూర్తికాగానే అందజేస్తామన్నారు. భారత రాష్ట్ర సమితి హయాంలో 'మీ సేవ' కేంద్రాల చుట్టూ చెప్పులు అరిగేలా తిరిగినా రేషన్ కార్డులు ఇవ్వలేదని విమర్శించారు. ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారంటీ– హామీలను నెరవేర్చడంలో సఫలీకృతమయ్యామని పేర్కొన్నారు. పార్టీలకు అతీతంగా అందరికీ సంక్షేమ పథకాలు అందజేస్తున్నామన్నారు. విద్యార్థుల కోసం స్కిల్ యూనివర్సిటీ–లు ఏర్పాటు– చేసి వారికి సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన విద్యను అందించేందుకు కృషి చేస్తున్నట్లు– తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి వజ్రేష్ యాదవ్, పార్టీ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## ఆన్‌లైన్ బెట్టింగ్‌లకు మరొకరు బలి

**హైదరాబాద్, నినాదం:**

ఆన్‌లైన్ బెట్టింగ్‌కు అలవాటు పడి అప్పులు తీర్చలేక పోస్టల్ ఉద్యోగి ఆత్మహత్య చేసుకున్నాడు. హైదరాబాద్‌లోని వనస్థలిపురం పోలీస్‌స్టేషన్ పరిధిలో ఈ ఘటన చోటుచేసుకుంది. బెట్టింగ్ గేమ్స్ ఆడకుండా ఉండలేక.. అప్పులు తీర్చలేక ప్రాణాలను తీసుకుంటున్నట్లు మృతుడు సూసైడ్ నోట్‌లో పేర్కొన్నాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. విజయనగరం జిల్లా బొబ్బిలికి చెందిన నరేశ్.. భార్య కీర్తి, కుమార్తె భవ్యతో కలిసి వనస్థలిపురంలోని ఓ కాలనీలో నివాసముంటున్నారు. కొన్నేళ్లుగా ఆన్‌లైన్ బెట్టింగ్‌కు బానిసై ఆర్థికంగా నష్టపోయిన నరేశ్.. సుమారు రూ.15లక్షలు అప్పు చేసినట్లు– సమాచారం. ఇటీవల అనారోగ్యంతో ఇంట్లో ఉంటున్న నరేశ్.. అప్పులు తీర్చే మార్గంలేక మనస్తాపానికి గురయ్యాడు. ఈ క్రమంలో ఇంట్లో ఎవరూ లేని సమయంలో బలవన్మరణానికి పాల్పడ్డాడు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

## బావిలో దూకిన కుటుంబం

**వికారాబాద్, నినాదం:**

వికారాబాద్ జిల్లా మోమిన్ పేట మండలంలో ఓ విషాదం చోటు–చేసుకుంది. చీమల్ దరి వద్ద అన్నా, చెల్లెలు బావిలో దూకి చనిపోయారు. గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం... చీమల్ దరి గ్రామంలోని ఓ వెంచర్ లో దంపతులు పని చేస్తున్నారు. దంపతుల మధ్య జరిగిన గొడవ తారాస్థాయికి చేరుకుంది. భర్తతో గొడవపడిన భార్య అలివేలు మనస్థాపానికి చెంది బావిలో దూకింది. భార్యను రక్షించాలని వెంటనే భర్త మాసయ్య బావిలో దూకాడు. అన్న, వదినను మునిగిపోవటం చూసి వారిని రక్షించేందుకు చెల్లెలు నాగమ్మ బావిలో దూకింది. బావిలో పడిన ముగ్గురిని బయటకు తీసి ఆస్పత్రికి తరలించారు. మొదట బావిలో దూకిన భార్య అలివేలు పరిస్థితి విషమంగా ఉంది. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మాసయ్య, చెల్లెలు నాగమ్మ మృతి చెందారు. స్థానికులు సమాచారం మేరకు పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని దర్యాప్తు చేస్తారు.

# కాళేశ్వరం కక్షసాధింపు కమిషన్ : హరీష్‌రావు

**హైదరాబాద్, ఆగస్టు5 (నినాదం):**

కాళేశ్వరం ప్రాజెక్టుపై వచ్చిన తాజా నివేదికను మాజీ మంత్రి హరీష్ రావు తీవ్రంగా ఖండిరచారు. గత 20 నెలలుగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనను గాలికి వదిలేసి రాజకీయ కక్షలు సాధించేందుకే కమిషన్‌లను ఏర్పాటు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. డబ్బులు దంచుకోవడానికీ, ప్రతిపక్షాలపై కేసులు పెట్టడానికీ ఈ కమిషన్‌లు సాధనంగా మారాయని అన్నారు. తెలంగాణ భవన్‌లో కాళేశ్వరంపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చిన సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ, పార్లమెంట్ ఎన్నికల ముందు ఒక రిపోర్ట్, బీఆర్ఎస్ రజతోత్సవ సభ ముందు ఒక రిపోర్ట్, స్థానిక సంస్థల ఎన్నికల ముందు ఇంకో రిపోర్ట్.. ఇవన్నీ కుట్రలో భాగం. మాకు నోటీసులు రాకముందే మీడియాకు లీకులు ఇచ్చారు. 60 పేజీల రిపోర్ట్ కుట్రతో బయట పెట్టారు. అసలు 650 పేజీల రిపోర్ట్‌ను అసెంబ్లీలో పెట్టండి, చీల్చి చెండాడుతాం అని అన్నారు. కమిషన్ ఇచ్చిన నివేదికలో కేంద్ర ప్రభుత్వాన్నే తప్పు పట్టినట్లు ఉందని హరీష్ విమర్శించారు. కమిషన్ ఒకవైపే విని ఇచ్చిన రిపోర్ట్ ఇది. ఇది ట్రాష్, బేస్‌లెస్. గతంలో ఇందిరా గాంధీ, చంద్రబాబు మీద వచ్చిన రిపోర్టులు న్యాయస్థానాల్లో నిలబడలేదు. ఇవి కూడా నిలబడవని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు తెలంగాణకు వరప్రదాయని అని హరీష్ స్పష్టం చేశారు. కేసీఆర్‌ను వ్యక్తిగతంగా ఇబ్బంది పెట్టేందుకే ఈ చర్యలు తీసుకుంటున్నారు. కానీ నిజం ఏమిటంటే, సర్ ఆర్థర్ కాటన్‌ను ఎలా పూజిస్తారో, భవిష్యత్తులో కేసీఆర్‌ను కూడా అలాగే పూజిస్తారు. సీఎం రేవంత్‌కీ ఇది తెలుసు. అందుకే మొన్న గంధమల్ల ప్రాజెక్టుకు కొబ్బరికాయ కొట్టాడని అన్నారు. తమ్మిడిహట్టి దగ్గర ప్రాజెక్టు పెట్టడమే కాంగ్రెస్ చేసిన పెద్ద తప్పు అని హరీష్ ఆరోపించారు. ఆ నిర్ణయాన్ని మార్చి మెడిగడ్డకు తీసుకెళ్లిన విషయాన్ని సీడబ్ల్యూసీ కూడా ఆమోదించింది. కాళేశ్వరం డిపిఆర్‌లో అన్నీ క్లియర్‌గా చెప్పాం. నీళ్లు లేక మార్పులు చేయాల్సి వస్తుందని బహిరంగంగానే ప్రకటించాం. కేబినెట్ నిర్ణయం ప్రకారమే ఇది జరిగింది. 2016 జూన్ 3న కేబినెట్ ఆమోదించిందని గుర్తు చేశారు. అసెంబ్లీలో ఈ అంశంపై పూర్తి వివరణ ఇస్తామని హరీష్ సవాల్ విసిరారు. మీకు దమ్ముంటే మైక్ కట్ చేయకుండా మాట్లాడనివ్వాలి. ఆధారాలతోనే చర్చిస్తాం. ఇవాళ కోడిగుడ్డు మీద ఈకలు పీకుతున్నట్లుగా ఆరోపణలు చేస్తున్నారు. తెలిస్తే ఇంకా ఆధారాలు సేకరించేవాళ్లం అని వ్యాఖ్యానించారు. ఈ నివేదికలు వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికే, రాజకీయ కక్షలు తీర్చుకోవడానికేనని హరీష్ తేల్చి చెప్పారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై మాజీ మంత్రి హరీశ్‌రావు తెలంగాణ భవన్‌లో ప్రజెంటేషన్ కార్యక్రమాన్ని పార్టీ జిల్లా కార్యాలయాల్లో కార్యకర్తలు చూసేలా ఎల్ఈడీ తెరలు ఏర్పాటు– చేశారు. ఈ సందర్భంగా కేసీఆర్‌ను హింసించడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పాలన సాగిస్తోందని విమర్శించారు. మహారాష్ట్రతో చారిత్రక ఒప్పందం చేసుకుని కాళేశ్వరం నిర్మించాం. ఈ రెండేళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్క ప్రాజెక్టు అయినా నిర్మించిందా..?. ధవళేశ్వరం ప్రాజెక్టు కట్టిన కాటన్ మీద కూడా ఆనాడు బ్రిటిష్ ప్రభుత్వం కమిషన్ వేసింది. కాళేశ్వరం ప్రాజెక్టు కట్టిన కేసీఆర్‌ను కూడా భవిష్యత్ తరాలు దేవుడిగా కొలుస్తాయి. కాళేశ్వరం కమిషన్ పేరుతో వండి వార్చిన నివేదికను బయట పెట్టారు. మొత్తం నివేదికను బయటపెట్టలేదు. వాస్తవాలు బయటపెట్టాలన్నదే మా ఉద్దేశం. సీఎం రేవంత్‌రెడ్డి పాలన గాలికి వదిలేసి రాజకీయ కక్షసాధింపులకు పాల్పడుతున్నారు. డబ్బులు దండుకునేందుకు కమీషన్లు, ప్రతిపక్షాల మీద కక్ష సాధింపు కోసం రాజకీయ కమీషన్లు. రాష్ట్ర మంతా కమీషన్లమయం చేశారు. కాంగ్రెస్, భాజపా కలిసి కక్షసాధింపు చర్యలకు పాల్పడుతున్నాయి. పోలవరం ప్రాజెక్టు మూడు సార్లు దెబ్బతిన్నా అక్కడకు ఎన్డీఎస్ఏ వెళ్లలేదు. స్థానిక సంస్థల ఎన్నికలు వస్తున్నాయని కాళేశ్వరం కమిషన్ నివేదిక బయటపెట్టారు. కేసీఆర్, హరీశ్ రావును కమిషన్ పిలవదు అని మొదట అన్నారు..ఆ తర్వాత రాత్రికి రాత్రే కమిషన్ గడువు పెంచారు. పూర్తి నివేదిక బయటపెట్టి అసెంబ్లీలో చర్చ పెడితే... చీల్చి చెండాడుతాం. నచ్చిన పేరాలు లీకులు... నచ్చని నాయకుల్ని బాధ్యులు చేసినట్లు– ఉంది. కాళేశ్వరం ప్రాజెక్టుకు కేంద్రం అనుమతులు ఇచ్చింది, నివేదిక నిజమైతే కేంద్ర ప్రభుత్వాన్ని, అధికారుల్ని తప్పుపట్టినట్లే. ఒక వైపే చూసి, ఒక వైపే విని, ఒక వైపే నిల్చుని ఇచ్చిన నివేదికలా కనిపిస్తోంది. నివేదిక ఒక ట్రాష్.. ఆధారాలు లేని ఆరోపణలు. ప్రాజెక్టుపై ఒక సీఎం సమీక్ష చేయడం ఆయన బాధ్యత.. రాజకీయ జోక్యం ఎలా అవుతుంది? చరిత్రలో ఇలాంటి కమిషన్లు చాలా వచ్చాయి.. రాజకీయ దురుద్దేశంతో ఇచ్చే నివేదికలు న్యాయస్థానాలు, ప్రజా క్షేత్రంలో నిలబడవు. రైతుల ప్రయోజనాలు ఫణంగా పెట్టి కేసీఆర్‌ను ఇబ్బంది పెట్టాలని చూస్తున్నారు. తుమ్మిడి హట్టిని కాంగ్రెస్ ఏ ప్రాతిపదికన చేపట్టిందని ప్రశ్నించారు. తుమ్మిడిహట్టి వద్ద 152 మీటర్లకు ఒప్పందం చేసుకొని ఉంటే రాజీనామా చేస్తానని ఉత్తమ్ కుమార్ రెడ్డికి కేసీఆర్ సవాల్ చేశారు. రెండేళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏం చేసింది? ఒక్క ఎకరాకు అయినా నీళ్లు ఇచ్చారా? రెండేళ్లలో ఢిల్లీకి కమిషన్లు మోశారు.. ప్రతిపక్షాలపై కేసులు, కమిషన్లు తప్ప ఏమీ చేయలేదు. వచ్చే మూడేళ్లు కూడా ఈ ప్రభుత్వం చేసేది ఇదే. కాళేశ్వరంను పడావు పెట్టి బనకచర్లకు నీరు పోవాలన్నది సీఎం రేవంత్ రెడ్డి ఆలోచన. ముమ్మాటికీ తెలంగాణకు వరప్రదాయని కాళేశ్వరం ప్రాజెక్టు...ఈ విషయం రేవంత్ రెడ్డికి కూడా తెలుసు. కాళేశ్వరం కూలిందని ఓ వైపు అంటారు..మరోవైపు మూసీకి గోదావరి జలాలు తీసుకొస్తామని ఎలా చెబుతారని హరీశ్‌రావు ప్రశ్నించారు.



## ఖాతాదారులకు మెరుగైన సేవలందిస్తాం

**హైదరాబాద్,ఆగస్టు 5(నినాదం):** రైతులకు, ఇతర వ్యాపారస్తులకు బంగారు ఆభరణాలపై నియమాల కనుగుణంగా రుణాలని అందచేయడంలో యూనియన్ బ్యాంక్ ఎప్పు డూ ముందుంటుందని బ్యాంకు మహబూబ్‌నగర్ రీజనల్ మేనేజర్ తెలిపారు. అయితే గత కొంత కాలంగా బంగారు ఆభరాణాలను ఉంచే సెక్యూరిటీ పౌచ్ ల కొరత తలెత్తడం వలన కొన్ని చోట్ల ఇదివరకంత విరివిగా రుణాలను ఇవ్వడానికి కొంత ఆటంకం కలిగిందని, బ్యాంకు యాజమాన్యం ఈ సమస్య మీద దృష్టి సారించి ఇప్పటికే తగిన చర్యలు తీసుకుందని త్వరలోనే ఈ సమస్య తీరుతుందని ఆయన తెలియ చేశారు. పౌచ్ ల కొరత ఉన్నప్పటికీ అర్హులైన ఎవరికీ లోన్లు మంజూరు చేయడంలో జాప్యం జరుగకుండా తగిన చర్యలని అన్ని బ్యాంకు శాఖలూ తీసుకుంటున్నాయని, ఈ విషయంలో జరిగే ఎటువంటి అసత్య ప్రచారాలనీ నమ్మవద్దని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు.


**యూనియన్ బ్యాంక్ Union Bank of India**
**దేవరకొండ బ్రాంచ్ (01131) – మహబూబ్‌నగర్ రీజియన్,**
మొబైల్ నెం. 9949981994,
ఇ-మెయిల్ ఐడి: ubin0801135@unionbankofindia.bank

Lr. No.: 01131/SARFAESI/Possession Notice/622696747/2025-26 Date:31-07-2025

**స్వాధీనతా ప్రకటన**
(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(1)) (స్థిరాస్తి కొరకు)

తేది: 31.07.2025 చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి
ప్రదేశం: దేవరకొండ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా



**యూనియన్ బ్యాంక్ Union Bank of India**
**భగీరథ కాలనీ బ్రాంచ్ (SOL ID: 23311), మహబూబ్‌నగర్ రీజియన్,**
మొబైల్: 9912347640.
ఇ-మెయిల్ ఐడి: ubin0823317@unionbankofindia.bank

**వేలము ప్రకటన**

| క్ర.సం. | వాహన వివరణ | రిజిస్ట్రేషన్ నెం. | రిజర్వు ధర |
|---|---|---|---|
| 1. | Model: Self-Loading Concrete Mixer Maker Name: AJAX FIORI ENGG INDIA PVT LTD Manufacture Year: 12/2017 | TS06ET3410 | రూ. 8,80,000/- |

తేది: 05.08.2025 చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి
ప్రదేశం: మహబూబ్‌నగర్ భగీరథ కాలనీ బ్రాంచ్ (SOL ID: 23311) యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా



# BRANCH SHIFTING

మా విలువైన కస్టమర్ల కోసం, మా
**HYDERABAD - BALKAMPET**
బ్రాంచ్ నూతన ప్రాంగణం లోనికి
**06.11.2025** నుండి మార్చబడు తుంది. నూతన చిరునామా క్రింద ఇవ్వబడినది;

**Muthoot Finance Ltd**
Ground Floor, H.No: 7-1-396/2/10/4,
BK Guda, SR Nagar, Balkampet,
Hyderabad District, Telangana State,
Pin - 500038.
Phone No - 04023750017,
09188902272, 08138911578.
Email id - mgbal1655@muthootgroup.com

"ఏదైనా ఫిర్యాదు ఉంటే దయచేసి 0484 4804074 కు కాల్ చేయండి".

మీ నిరంతర చేయూత మరియు మద్దతును కోరుతున్నాము.

**Muthoot Finance**
A Muthoot M George Enterprise



**Protium**
**ప్రోటియం ఫైనాన్స్ లిమిటెడ్**
(పూర్వపు గ్రో సోర్స్ ఫైనాన్షియల్ టెక్నాలజీస్ లిమిటెడ్)
నిర్లాన్ నాలెడ్జ్ పార్క్ (NKP), B-2, ఐదవ అంతస్తు, పహాడి గ్రామం, ఆఫ్ వెస్ట్రన్ ఎక్స్‌ప్రెస్ హైవే, గోరేగావ్ (ఈ), ముంబయి, మహారాష్ట్ర-400063.

**స్వాధీనతా ప్రకటన** (సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002లోని రూల్ 8(1)తో చదువబడు విధంగా సెక్షన్ 13(4) & అనుబంధం- IV ప్రకారం)

**చరాస్తుల వివరణ:**

| సరఫరాదారు/ ఓఇఎం పేరు | వివరణ | పరిమాణం | ఇన్వాయిస్ నెం.& తేది |
|---|---|---|---|
| ZIPTRONICS MACHINE TOOLS PVT LTD | BATLIBOI CNC LATHE SPRINT SERIES 20 TC ZX | 1 | 13 తేది : 19.01.2024 |

తేది: 30 జులై, 2025 ప్రోటియం ఫైనాన్స్ లిమిటెడ్
ప్రదేశం: హైదరాబాద్, తెలంగాణ (అధీకృత అధికారి)


# పనులు ఆలస్యంపై మంత్రి ఆగ్రహం

**నిర్ణీత సమయంలోనే పనులు పూర్తి చేయాలని ఆదేశాలు**

**గత ప్రభుత్వం లిఫ్ట్ ఇరిగేషన్లను నిర్లక్ష్యం చేసింది**

**కోదాడ హుజూర్నగర్ నియోజకవర్గ అభివృద్ధి పనులపై రివ్యూ మీటింగ్**



**కోదాడ,ఆగస్టు 5(నినాదం):** అధికారులు అభివృద్ధి పనులకు సంబంధించి సకాలంలో పూర్తి చేయకుండా అలసత్వం వహిస్తూ ఉండడంతో మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.వేసవి కాలం వరకు మొదలుపెట్టిన కార్యక్రమాలు పూర్తి చేయకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి అధికారులను సూచించారు.కోదాడ హుజూర్ నగర్ నియోజకవర్గాలలో పలు అభివృద్ధి పనులపై అధికారుల తో హైదరాబాద్ లోని రాజేంద్రనగర్ ప్రొఫెసర్ జయశం కర్ యూనివర్సిటీ ఆడిటోరియం నందు కోదాడ శాసన సభ్యురాలు యన్ ఉత్తమ్ పద్మావతి రెడ్డి, జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ లతో కలిసి రాష్ట్ర నీటి పారు దల పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రెడ్లకుంట లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా 4460 ఎకరాలకు 47.64 కోట్ల రూపాయలతో పాలేరు వాగు పై నిర్మించటం జరుగుతుందని తెలిపారు.రాజీవ్ శాంతి నగర్ లిఫ్ట్ ఇరిగేషన్ ని 54.03 కోట్ల రూపాయలతో 5000 ఎకరాలకి పాలేరు వాగు ద్వారా అందించినట్లు తెలిపారు.ఆర్ 9 లిఫ్ట్ ఇరిగేషన్ మునగాల, నడిగూడెం మండలాలకి చెందిన 3500 ఎకరాలకి 8.45 కోట్లతో నిర్మించటం జరుగుతుందని అన్నారు.మోతే లిఫ్ట్ ఇరిగేషన్‌ని 244 కోట్ల రూపాయలతో 45,736 ఎకరాలకి 4.5 టి ఎం సి ల నీరు సరఫరా చేయటం జరుగుతుందని తెలిపారు.పులిచింతల వెనుక జలాలు ని ఉపయోగించు కొని ముక్త్యాల బ్రాంచ్ కెనాల్ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం మఠంపల్లి, మేళ్లచెరువు, చింతలపాలెం మండలాల్లో 1450 కోట్ల రూపాయలతో 53000 ఎకరాలకి నీరు అందించటం జరుగుతుందని ఇప్పటికే 188.32 ఎకరాలకి భూ సేకరణ చేసి నష్ట పరిహారం అందించటం జరిగిందని జూలై 2026 నాటికి పూర్తి చేయాలని, పైపుల నిర్మాణం లో నాణ్యత పాటించాలని కాంట్రాక్టర్ ని ఆదేశించారు. బెట్టే తండా లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా 2041 ఎకరాలకి 26.02 కోట్ల రూపాయలతో నిర్మిస్తున్నామని జానపాడు, బెట్టే తండా లిఫ్ట్ ఇరిగేషన్ నిర్మాణం పూర్తి ఐతే శాశ్వతంగా నీరు అందించి పాలకీడు మండలం సస్యశ్యామలం అవు తుందని అన్నారు.నక్కగూడెం లిఫ్ట్ ఇరిగేషన్ 3200 ఎకరాలకి నీరు అందించేందుకు 31 కోట్ల రూపాయలతో నిర్మిస్తున్నామని డిసెంబర్ నాటికి పూర్తి చేయాలని ఆదేశించారు.పులి చింతల ద్వారా విద్యుత్ తయారీ చేసిన నీటి ద్వారా రాజీవ్ గాంధీ లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా మేళ్ల చెర్వు, కోదాడ, చిలుకూరు, చింతలపాలం మండలాలకి చెందిన 14100 ఎకరాలకు 320 కోట్ల తో నిర్మించటం జరుగుతుందని తెలిపారు. పైపులు భూమి లోపటి నుంచి వేసి పైన సాగు చేసుకోవచ్చు అని భూ సేకరణ విషయం లో అధికారులు, ప్రజా ప్రతినిధులు రైతులను ఒప్పించాలని ఆదేశించారు.

**ఆధునికరణ బస్టాండ్‌లకి పంద్రాగస్టున శంకుస్థాపన..**

కోదాడ బస్ స్టాండ్ ని ఆధునికరణ బస్ స్టాండ్ గా నిర్మించుటకి 16.89 కోట్లు, హుజూర్ నగర్ నందు బస్ స్టాండ్ కొరకు 3.52 కోట్లతో మంజూరు చేశామని పంద్రాగస్ట్ రోజు కోదాడ, హుజూర్ నగర్ ఆధునికరణ బస్ స్టాండ్లకి శంకుస్థాపన చేస్తామని అధికారులు ఏర్పాటు చేయాలని 6 నెలల లోపు పూర్తి చేయాలని ఆదేశించారు.ప్రయాణికులకి మెరుగైన సౌకర్యాలు అందిస్తూ, పార్కింగ్, కాంటీన్, ఏ సి వెయిటింగ్ హాల్, పిడింగ్ రూమ్ ఏర్పాటు చేస్తున్నామని అన్నారు.

**రెసిడెన్సియల్ పాఠశాలకి రోడ్లకి అధిక ప్రాధాన్యతనిస్తూ పూర్తి చేయాలి..**

హుజుర్నగర్ నియోజకవర్గం లో 315.10 కోట్లతో 16 రోడ్ల పనులు 407.4 కి మీ లు నిర్మిస్తున్నామని, 46.70 కోట్లతో 6 బ్రిడ్జి లు నిర్మిస్తున్నామని,హుజూర్ నగర్ లో 8 కోట్లతో ఆర్ బి గెస్ట్ హౌజ్ నిర్మిస్తున్నామని,డి ఎం ఎఫ్ టి 20.44 కోట్లతో 10 రకాల పనులు నిర్మిస్తున్నామని, పాలకీడు, చింతలపాలెం లో ప్రభుత్వ కార్యాలయాలు అలాగే కోదాడ నియోజకవర్గం లో 228.40 కోట్లతో 14 రోడ్ల పనులు 272 కి మీ లు నిర్మిస్తున్నామని, 8 కోట్లతో మునగాల కొక్కిరేని బ్రిడ్జి నిర్మిస్తున్నా మని, అనంతగిరి లో 43 కోట్లతో 3 బిల్డింగ్స్ నిర్మిస్తున్నామని,డి ఎం ఎఫ్ టి 6 పనులును 12.97 కోట్లతో నిర్మిస్తు న్నామని, కమ్యూనిటీ హాల్స్ నిర్మిస్తున్నామని ఎస్ ఈ సీతారామయ్యఎస్ ఈ సీతారామయ్య వివరించారు .గడ్డిపల్లి, చిలుకూరు యంగ్ ఇండియా రెసిడెన్సియల్ పాఠశాలకి రోడ్లకి అధిక ప్రాధాన్యతనిస్తూ పూర్తి చేస్తేనే పాఠశాల పనులు వేగంగా పూర్తి చేయుటకి అవకాశం ఉంటుందనిఅలాగే సాలర్జాంగ్ పేటలో ఈద్గా, కమ్యూనిటీ హాల్ త్వరగా పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు.

# ఇంజనీరింగ్ విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలి..!

**బాల బాలికలకు తాత్కాలిక హాస్టల్ వసతి ఏర్పాటు చేయండి.!**

**అధికారులను ఆదేశించిన కలెక్టర్**

**శాతవాహన ఇంజనీరింగ్ కళాశాల నిర్వహణపై సమీక్ష నిర్వహించిన కలెక్టర్ హైమావతి**





**హుస్నాబాద్, ఆగస్టు 5 నినాదం :** ఇంజినీరింగ్ కళాశాలలో అడ్మిషన్ పొందిన విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అన్ని సదుపాయాలు కల్పిస్తామని జిల్లా కలెక్టర్ కె. హైమావతి తెలిపారు.మంగళవారం హుస్నాబాద్ పట్టణం గాంధీ నగర్ గ్రామ శివారులోగల పాలిటెక్నిక్ కళాశాల మొదటి అంతస్తులో కొనసాగు తున్న శాతవాహన ఇంజనీరింగ్ కళాశాలను జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు.మొదటి విడత కౌన్సిలింగ్ లో ఇంజనీరింగ్ కాలేజీలో 160 మంది విద్యార్థులు జాయిన్ అయ్యారని డిపార్ట్మెంటాల్ అటాచ్డ్ హాస్టల్ సౌకర్యం లేని కారణంగా హాస్టల్ వసతి లేకనే చాలా మంది 2 వ విడత కౌన్సిలింగ్ లో వేరే కళాశాల కి వెళ్ళారనీ ఇప్పటివరకు మొదటి సంవత్సరం అన్ని బ్రాంచ్ లలో 91 అడ్మిషన్ తీసుకున్నారని కాలేజ్ ప్రిన్సిపాల్ జిల్లా కలెక్టర్ కి తెలిపారు. 3 వ విడత కౌన్సిలింగ్ లో ఇంజనీరింగ్ కళాశాల మరియు డిపార్ట్మెంటాల్ అటాచ్డ్ హాస్టల్ లని పెడితే అడ్మిషన్ లు వస్తాయని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అడ్మిషన్ మాత్రం పోకుండా చూడాలని అన్నారు. అలాగే బాలు ర, బాలికలకు వేరుగా తాత్కాలిక హాస్టల్ వసతి కొరకు అన్వేషణ చెయ్యాలని తహసిల్దార్ కి తెలిపారు. 250 పాలిటెక్నిక్ కళాశాల లో విద్యార్థులు మరియు ఇంజనీర్ విద్యార్థులు లకు సరిపడా నీటి కొరత రాకుండా చూసుకోవాలని మిషన్ భగీరథ డిఈ తో ఫోన్ లో మాట్లాడి పరిష్కరించారు. ఐఓసి రోడ్ నుండి కళా శాల ప్రాంగణం వరకు సీసీ రోడ్ పంచాయతీ రాజ్ ఇంజనీర్ శాఖ అధికారులు కొలతలు వేసి ఎస్టిమేట్ వెయ్యాలని తెలిపారు. కళాశాల ప్రాంగణం మొత్తం చెట్ల పొదలు తొలగించి శుభ్రం చేయించాలని డిపిఓ కి ఫోన్ ద్వారా తెలిపారు. హుస్నాబాద్ పట్టణం నుండి కళాశాల వరకు ఉదయం, సాయంత్ర వేళల్లో బస్సు సౌకర్యం కల్పిస్తానని అడ్మిషన్ పొందిన విద్యార్థులకు చదువు, మౌలిక వసతులు విషయంలో ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాలిటెక్నిక్ ప్రిన్సిపల్ శ్రీదేవి, ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.


**ప్రోటియం ఫైనాన్స్ లిమిటెడ్**
(పూర్వపు గ్రో సోర్స్ ఫైనాన్షియల్ టెక్నాలజీస్ లిమిటెడ్)
నిర్లాన్ నాలెడ్జ్ పార్క్ (NKP), B-2, ఐదవ అంతస్తు, పహాడి గ్రామం, ఆఫ్ వెస్ట్రన్ ఎక్స్‌ప్రెస్ హైవే, గోరేగావ్ (ఈ), ముంబయి, మహారాష్ట్ర-400063.

**స్వాధీనతా ప్రకటన** (సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002లోని రూల్ 8(1)తో చదువబడు విధంగా సెక్షన్ 13(4) & అనుబంధం- IV ప్రకారం)

**స్థిరాస్తి వివరణ:**
ఎస్ఆర్ఓ మల్కాజిగిరి వద్ద రిజిస్టర్డ్ పార్టీషన్ డీడ్ నెం.8189/2023, తేది : 19.10.2018 ప్రకారం మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా, జిహెచ్ఎంసి మల్కాజిగిరి సర్కిల్ మరియు మండలం పరిధిలో మల్కాజిగిరి, మౌలాలి, శామికనగర్ వద్ద గల సర్వే నెం.353/1లో 266.66 చ.గ.ల విస్తీర్ణం గల ప్లాట్ నెం.104పై గ్రౌండ్, మొదటి, 2వ అంతస్తులు గల ఇం.నెం.42-261/2 (పాత నెం.42-281/2) (అతిపాత నెం.42-261/2/సి గల ఆస్తి యావత్తు. **సరిహద్దులు: ఉత్తరం:** ప్లాట్ నెం.105, **దక్షిణం:** ప్లాట్ నెం.103, **తూర్పు:** 25'-0" వెడల్పు రోడ్, **పడమర:** పొరుగువారి భూమి.

తేది: 30 జులై, 2025 ప్రోటియం ఫైనాన్స్ లిమిటెడ్
ప్రదేశం: హైదరాబాద్, తెలంగాణ (అధీకృత అధికారి)



**IN THE COURT OF THE HON'BLE III SENIOR CIVIL JUDGE : CITY CIVIL COURT, AT: SECUNDERABAD**

O.S.No. 315 of 2025

**Between:-**
Yelagoila Veeraraju & others ..Plaintiffs
**And**
The Tahsildar, Marredpally Mandal, & others ... Defendants

**To**
**All concerned**
**....(Defendant No.2)**

**NOTICE**

Please take notice that the above named plaintiff have filed above suit for declaration to declare the plaintiff as Legal Heirs of **Late MRS. RADHAMMA. Y, W/O. LATE SEETHA RAM.Y, who died intestate on 21-07-2007** in respect of the **suit schedule property** and the matter is posted for any claims or objections from any concerned. Hence, if any persons is/are having any claims or objections they may be appear before this Hon'ble court on **01.09.2025** at 10.30 AM, either in person are through on advocate duly instructed by you, with all relevant documents, failing which the matter will be decided on merits in ex-parte.

**SCHEDULE OF PROPERTY**

All that theEast side of House bearing Door No. 12-08-403, admeasuring 321 Sq. Yards **from 321 Sq. Yards GHMC acquired admeasuring 215 Sq. Yards for road widening and remains 106 Sq. yards (here the Plaintiffs attaching consent letter of GHMC, which shows admeasuring 215 Sq. Yards proposed land acquired),**Situated at Allugadda bai, Mettuguda, Secunderabad bounded by:-

NORTH :: Cement Road,
SOUTH :: H.No. 12-08-390,
EAST :: Open Land
WEST :: H. No.12-08-402

**// By Order of the court //**
**D.VINOD KUMAR** Advocate
R/o.H.No. 3-10-20/74, First Floor, RTC Colony,E-Seva Road, Ramanthapur, Hyderabad-500 013, T.S. Cell NO. 9848263439



**MANAPPURAM HOME FINANCE LTD.**
**మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్**
**ఇంతకముందు మణప్పురం హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్**
**CIN: U65923KL2010PLC039179**
మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్, యూనిట్ 301 -315, 3వ అంతస్తు, ఎ వింగ్, 'కనకియా వాల్ స్ట్రీట్', అంధేరి-కుర్లా రోడ్, అంధేరి ఈస్ట్, ముంబయి-400093, సంప్రదించు నెం.: 022-68194000/022-66211000. బ్రాంచ్: తిరుమల టాకీస్ క్రాస్ రోడ్

**వేలం సహిత అమ్మకపు ప్రకటన**

ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద క్ర.సం. 1 అయిన రుణగ్రహీత/లు, సహ-రుణగ్రహీత/లు మరియు హామీదారు/లకు తెలియజేయునది ఏమనగా ఈ నోటీసు తేది నుండి 30 రోజులలోగా బకాయి పూర్తిగా చెల్లించమని కోరుతూ, విఫలమైనచో బకాయి వసూలు కొరకు క్రింద తెలిపిన తేదిన సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని రూల్ 8 సబ్ రూల్ 6 యొక్క సెక్షన్ 13(4)లోని నిబంధనల క్రింద వివరణాత్మకముగా తెలిపినట్లు క్రింద తెలిపిన సెక్యూర్డ్ అస్తులను బహిరంగ వేలం ద్వారా అమ్మబడునని ఈ అమ్మకపు నోటీసు జారీచేయుచున్నాము. మరియు సదరు చట్టం క్రింద క్ర.సం. 1లోని రుణగ్రహీత/లు, సహ-రుణగ్రహీత/లు మరియు హామీదారు/లకు వేలం నోటీసుగా కూడా జారీచేయుచున్నాము.

| క్ర. సం. | రుణ ఖాతా నెం. | రుణగ్రహీత/లు, సహ-రుణగ్రహీత/లు & హామీదారు/లు ల పేరు | స్థిరాస్తి వివరణ | స్వాధీనతా తేది | రావలసిన బకాయి మొత్తం రూ.లలో | రిజర్వు ధర మరియు ధరావత్తు సొమ్ము రూ.లలో | ఆస్తి తనిఖీ తేది | వేలం తేది & సమయం |
|---|---|---|---|---|---|---|---|---|
| 1 | NHL0111 0014932 | రామానుజ బాబు జి & సరస్వతి జి & శేఖర్ ఎం | తెలంగాణ పిన్-504310, ఆదిలాబాద్, పి.ఓ చింతల్‌చంద బిక్, ఆదిలాబాద్, గవర్నమెంట్ హై స్కూల్ దగ్గర, లక్ష్మణ్‌చంద మండలం, చమన్‌పల్లి గ్రామంలో ప్రస్తుతమున్న ఆర్‌సిసి రూఫ్ ఇ.నెం. 3-71తో గృహము యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: రోడ్డు, పడమర: ఎం. ముత్తన్న యొక్క గృహము, దక్షిణం: గల్లీ లేన్, ఉత్తరం: రోడ్డు. | 04-07-2025 | Rs. 8,68,137/- | Rs.16,79,083/- & Rs.4,19,770/- | 11-08-2025 | 08.09.2025న మ॥ 3.00 గం॥కు |

**వేలం ప్రదేశము:** మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్, ఇ.నెం. 2-4-95, మహిళా పోలీస్ స్టేషన్ దగ్గర, మున్సిపల్ ఆఫీస్, బోయిగల్లీ రోడ్ ఎదురుగా, వీక్లీ బజార్, శివాజీనగర్, తిరుమల టాకీస్ క్రాస్ రోడ్, నిజామాబాద్-503001

**నియమ నిబంధనలు:** (1) వేలంలో పాల్గొనుటకు ఔత్సాహిక బిడ్డర్లు ధరావత్తు సొమ్మును "మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్" పేరున డిడి తీసి డిపాజిట్ చేయవలెను. (2) విజేత బిడ్డరు బిడ్డు మొత్తములో 25%ను అతను/ఆమె పేరున అమ్మకం నిర్ణయించిన తరువాత ధరావత్తు సొమ్మును మినహాయించి డిపాజిట్ చేయవలెను మరియు అమ్మకంలోని బ్యాలెన్స్ మొత్తమును అమ్మకం ముగిసిన తేది నుండి 15 రోజులలోగా చెల్లించవలెను. (3) విజేత బిడ్డరు అమ్మకం రిజర్వు ధర అనుసరించి మిగిలిన మొత్తమును చెల్లించుటలో విఫలమైనచో అతను/ఆమె అంతకు ముందు చెల్లించిన డిపాజిట్లు అన్నియూ రద్దగును మరియు రద్దు అయిన మొత్తముపై ఎటువంటి క్లయిములకు హక్కు లేదు. (4) ఏదైనా కారణం చేత బహిరంగ వేలం రోజున రిజర్వు ధరకు మించి అమ్మకం కానిచో అనంతరం సంబంధిత ఆస్తిపై సౌకర్యవంతమైన తేదిన రుణగ్రహీత/లు, సహ-రుణగ్రహీత/లు, హామీదారు/లకు మరియు సాధారణ ప్రజానీకమునకు ఎటువంటి తదుపరి నోటీసు లేకుండా ప్రైవేట్ ఒప్పందం/ టెండర్లు కోరుటకు అధీకృత అధికారికి పూర్తి హక్కులు కలవు. (5) సదరు అమ్మకం "ఎక్కడ ఎలా ఉందో" మరియు "ఏది ఎలా ఉందో అది అలానే" ప్రాతిపదికన నిర్వహించబడును. ఆసక్తి గల వ్యక్తులు ఆస్తికి సంబంధించి ప్రభుత్వ/ ప్రభుత్వ రంగ శాఖల నుండి ఏవైనా క్లయిములు/బకాయిలపై మరియు ఆస్తి యొక్క టైటిల్ గురించి వారంతటవారే క్షుణ్ణముగా విచారించుకోవలెను. సదరు ఆస్తులపై ఏవైనా చట్టబద్ధ లేదా ఇతర బకాయిలను కొనుగోలుదారులు/ బిడ్డర్లు మాత్రమే భరించవలెను. స్టాంప్ డ్యూటీ మరియు రిజిస్ట్రేషన్ ఛార్జీలు, బదిలీ ఫీజు మొ॥గు॥ వంటి వాటితో కలుపుకొని ఏవైనా అన్ని వ్యయములను కొనుగోలుదారు మాత్రమే చెల్లించి మరియు ఆస్తిని బదిలీ చేయించుకోవలెను మరియు వాటికి సంబంధించి కంపెనీ వారు బాధ్యత వహించరు. (6) ఎటువంటి ముందస్తు కారణం తెలుపకుండా అన్ని లేదా ఏవైనా బిడ్లను స్వీకరించుటకు లేదా నిరాకరించుటకు లేదా వేలం రద్దు చేయుటకు/ వాయిదా వేయుటకు అధీకృత అధికారికి పూర్తి హక్కులు కలవు మరియు ఎటువంటి నోటీసు లేకుండా అమ్మకం ఈ ప్రకటనలోని నియమ నిబంధనలలో ఏవైనా జతచేయుటకు లేదా కలుపుటకు అధీకృత అధికారి విచక్షణ మేరకు అతనిదే బాధ్యత. (7) ఔత్సాహిక బిడ్డరు ధరావత్తు చెల్లింపు సమయంలో వేలం తేదీ కంటే ముందుగా కార్యాలయ పనివేళలలో కంపెనీ వద్ద గల ఆస్తి పత్రముల కాపీలను తనిఖీ చేసుకోవచ్చును. (8) ఈ ప్రకటన వేలం/ బిడ్డింగ్‌లో పాల్గొనుట ద్వారా కొనుగోలుకు ఆఫర్ చేస్తూ ప్రజానీకము నుండి ఆహ్వానము కోరుట మాత్రమే తప్ప పైన తెలిపిన ఆస్తిపై అమ్మకుటకు ఆఫర్ కాదని గమనించగలరు.

తేది: 06.08.2025, ప్రదేశము: నిజామాబాద్ సం/- అధీకృత అధికారి, మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ తరపున



**SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**
స్ట్రెస్డ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచ్-1 (కోడ్: 05172), 2వ అంతస్తు, టిఎస్ఆర్‌టిసి కమ్యూటర్ అమెనిటీ సెంటర్, బస్ టెర్మినల్ కాంప్లెక్స్, కోఠి, హైదరాబాద్ - 500095, టి.ఎస్., ఫోన్: 040-24651352, ఇ-మెయిల్: sbi.05172@sbi.co.in

**డిమాండ్ నోటీసు**

నోటీసు ద్వారా క్రింద తెలిపిన **రుణగ్రహీత: శ్రీ విశ్వేశ్వర్ రావు గుండ** వారికి తెలియజేయునది ఏమనగా బ్యాంక్ నుండి పొందిన రుణ సదుపాయములపై అసలు మరియు వడ్డీ చెల్లించుటలో విఫలమైనందున మీ రుణాలను **నిరర్థక ఆస్తులు (ఎన్‌పిఎ)గా** వర్గీకరించడమైనది. కావున సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (ఇకమీదట చట్టంగా పిలువబడును)లోని సెక్షన్ 13(2) క్రింద ఆఖరిగా తెలియజేసిన చిరునామాలపై వారికి నోటీసు జారీ చేయగా, అవి బట్వాడ కాకుండానే మాకు తిరిగి వచ్చినవి. కావున ఈ బహిరంగ ప్రకటన రూపములో వారికి తెలియజేయడమైనది.

| రుణగ్రహీతలు, హామీదారు పేరు & చిరునామా | అమలు చేయబడుతున్న ఆస్తుల వివరాలు/ సెక్యూర్డ్ ఆస్తుల చిరునామా | నోటీసు తేది | ఎన్‌పిఎ తేది | రావాల్సిన బకాయి మొత్తం (ఈ నోటీసు తేదీ నాటికి) |
|---|---|---|---|---|
| శ్రీ విశ్వేశ్వర్ రావు గుండ ఇంటి నెం. 5-11-116 నుండి 119 వరకు ఫ్లాట్ నెం 502, కల్లెడ అపార్ట్‌మెంట్స్, తేజశ్విని ఉన్నత పాఠశాల పక్కన, హన్మకొండ, వరంగల్ 506001 **రుణ ఖాతా నెం. 62417815885, 39904254893 & 62417817076** | **శ్రీ గుండ విశ్వేశ్వర్ రావు** పేరున కలిగి డాక్యుమెంట్ నెం.3403/ 2015 తేది: 20.05.2015 క్రింద కవర్ చేసిన రిజిస్ట్రేషన్ జిల్లా వరంగల్ మరియు జాయింట్ సబ్ రిజిస్ట్రార్ వరంగల్ (అర్బన్) పరిధిలో వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి క్రింద వరంగల్ జిల్లా, హన్మకొండ నయీమ్‌నగర్ వద్దగల **"కల్లెడ అపార్ట్‌మెంట్స్"** పేరు మరియు శైలి క్రింద సదరు అపార్ట్‌మెంట్‌లో కామన్ ప్యాసేజ్ మరియు దాని కారు పార్కింగ్ లాట్ ఏరియాతో కలిపి మొత్తం విస్తీర్ణం 2641.79 చ.గ.లు లేదా 2208.54 చ.మీ.ల హక్కు, 48.00 చ.గ.లు లేదా 40.13 చ.మీ.లు (అవిభాజ్య ఆ నిర్దేశిత, విభజించని వాటాగా ఉన్న) విస్తీర్ణం 1320 చ.అ.లు (కామన్ ఏరియాలతో కలిపి) ప్లింత్ ఏరియాతో కవర్ చేసిన **"కల్లెడ అపార్ట్‌మెంట్స్"** ఆవరణలో డబ్ల్యూఎంసి ఇంటి నెం.5-11-116, 117, 118 & 119 నాల్గవ అంతస్తులో నివాసిత ఫ్లాట్ నెం.502 యావత్తు. **సరిహద్దులు: తూర్పు:** కామన్ కారిడార్ మరియు ఖాళీ ప్రదేశం, **పడమర:** ఖాళీ ప్రదేశం, **ఉత్తరం:** ఖాళీ ప్రదేశం మరియు ఫ్లాట్ నెం.503, **దక్షిణం:** ఖాళీ ప్రదేశం మరియు ఫ్లాట్ నెం.501. | 10-07-2025 | 08-05-2024 | తేది. **10.07.2025** నాటికి **రూ. 42,32,660** (రూపాయలు నలభై రెండు లక్షల ముప్పై రెండు వేల ఆరు వందల అరవై మాత్రమే) |

నోటీసు ప్రత్యామ్నాయ సర్వీసు కొరకు చర్యలను తీసుకోబడినవి. కావున పైన తెలిపిన రుణగ్రహీత(లు) మరియు/లేదా హామీదారు(ల)ను (ఎవరేని వర్తించు) కోరడమేమనగా ఈ నోటీసు ప్రచురణ తేదీ నుండి 60 రోజులలోగా బకాయి మొత్తమును చెల్లించమని కోరుతూ, విఫలమైనచో ఈ నోటీసు తేదీ నుండి 60 రోజుల గడువు తరువాత సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13 సబ్ సెక్షన్ (4) క్రింద తదుపరి చర్యలు చేపట్టబడును.
సెక్యూర్డు ఆస్తులను విడిపించుకొనుటకు లభించే సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13లోని ఉప సెక్షన్ 8 నిబంధనలను గమనించాల్సిందిగా రుణగ్రహీతలను కోరడమైనది.

తేది: 04.08.2025, ప్రదేశము: హైదరాబాద్ సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, SARB



**యూనియన్ బ్యాంక్ Union Bank of India**
**దేవరకొండ బ్రాంచ్ (01131) – మహబూబ్‌నగర్ రీజియన్,**
మొబైల్ నెం. 9949981994,
ఇ-మెయిల్ ఐడి: ubin0801135@unionbankofindia.bank

Lr. No.: 01131/SARFAESI/Possession Notice/ 43212649 /2025-26 Date: 31-07-2025

**స్వాధీనతా ప్రకటన**
(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(1)) (స్థిరాస్తి కొరకు)

...13 సబ్‌సెక్షన్ (8)ని గమనించవలసిందిగా రుణగ్రహీతలను కోరడమైనది.

**ఆస్తి యొక్క షెడ్యూల్**
**శ్రీమతి జూలూరి సుజాత భర్త రమేష్ సూలూరి** కి చెందియుండి తెలంగాణ రాష్ట్రం-508248, నల్గొండ జిల్లా, దేవరకొండ టౌన్ & మం॥, సాయిసూర్య నగర్, సర్వే నెంలు. 741 & 742, ప్లాట్ నెం. 148, 277.77 చ॥గ॥ల ప్లాట్ ఏరియాతో గ్రౌండ్ ఫ్లోర్‌లోని నివాస భవనము యావదాస్తి. **సరిహద్దులు: తూర్పు:** ఇతరుల యొక్క భూమి, **పడమర:** 30' అడుగుల వెడల్పు రోడ్డు, **ఉత్తరం:** ప్లాట్ నెం. 14, **దక్షిణం:** ప్లాట్ నెం. 149.

తేది: 31.07.2025 చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి
ప్రదేశం: దేవరకొండ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా



**बैंक ऑफ़ इंडिया బ్యాంక్ ఆఫ్ ఇండియా BOI**
**ఖైరతాబాద్ బ్రాంచ్,**
గ్రౌండ్ ఫ్లోర్, పి.టి.ఐ. బిల్డింగ్, ఎ.సి. గార్డ్స్, మాసబ్ ట్యాంక్, హైదరాబాద్-500004.
ఫోన్: 040-23323923, 23323924.

**డిమాండ్ నోటీసు**

30.07.2025 తేదీతో పంపబడిన రిజిస్టర్డ్ పోస్టు తిరిగి వచ్చినందున మేము వారాపత్రికలలో ప్రచురించడమైనది

దిగువవారికి, **శ్రీమతి శ్యామల సరస భర్త సరస వెంకట సత్య కృష్ణ మోహన్,** ఫ్లాట్ నెం. 001, రత్నగిరి, రెసిడెన్సీ వెంకటేశ్వర నగర్, ఎఎస్ రావ్ నగర్, సికింద్రాబాద్, రంగారెడ్డి, తెలంగాణ-500062.-**శ్రీమతి శ్యామల సరస భర్త సరస వెంకట సత్య కృష్ణ మోహన్,** 10-1-75, రాంపల్లి, కీసర మం॥, రాంపల్లె, రంగారెడ్డి, ఆంధ్రప్రదేశ్-501301.

**సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002లోని సెక్షన్ 13(2) క్రింద నోటీసు.**

మీ అభ్యర్థన మేరకు బ్యాంక్ వారు వివిధ క్రెడిట్ సదుపాయాలను మీకు మంజూరు చేసిన వాటి మొత్తం **రూ. 23,00,000/-.** ఈ నోటీసు తేదీ నాటికి మాచే మంజూరు చేయబడిన వివిధ క్రెడిట్ సదుపాయాల వివరాలను మరియు వాటికి చెల్లించవలసిన బకాయిలను దిగువ తెలియజేయబడినవి.


| సదుపాయ స్వభావము | మంజూరైన పరిమితి | రావలసిన బకాయిలు |
|---|---|---|
| గృహ రుణము (860975110000546) | రూ. 23,00,000.00 | రూ. 25,56,577.93 + సాలుకు 9.30% వంతున 30.07.2025 నుండి వర్తింపుతో వడ్డీ + నెలవారి వాయిదాలతో 2.00% అపరాధ వడ్డీ మరియు వ్యయాలు, ఖర్చులు వగైరా |
| మొత్తం | రూ. 23,00,000.00 | |

2. బ్యాంక్‌చే మంజూరు చెయబడిన పై తెలిపిన క్రెడిట్ సదుపాయాలు దిగువ ఆస్తులు/సెక్యూరిటీలు ద్వారా సెక్యూర్ చేయబడినది (బ్యాంక్‌కు ఛార్జీయందున్న ఆస్తుల/అస్సెట్స్ వివరాలు).
ప్రస్తుతం మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, అప్పటి రంగారెడ్డి జిల్లా, మల్కాజ్‌గిరి సర్కిల్ & ఎఎంపి, అప్పటి జిహెచ్ఎంసి క్రింద మల్కాజ్‌గిరి, నేరేడ్‌మెట్, వెంకటేశ్వర నగర్ కాలనీ వద్ద సర్వే నెం. 295లో 538.00 చ॥గ॥లలో 35.00 చ॥గ॥లు లేదా 29.26 చ॥మీ॥ల భూమి అవిభాజ్యవాటా కలిగిన ఫ్లాట్ నెం. 23 ఆవరణలో 940.00 చ॥అ॥ల ప్లింత్ ఏరియా (సాధారణ ప్రాంతాలు మరియు పార్కింగ్‌తో సహా) సోని రెసిడెన్సీలోని 2వ అంతస్తులో గల ఫ్లాట్ నెం. 202, మున్సిపల్ నెం. 30-265/25/23/202 (పిటిఐఎన్ నెం. 1280871203) యావదాస్తి. **సరిహద్దులు:** ...

తేది: 05.08.2025 బ్యాంక్ ఆఫ్ ఇండియా, అధీకృత అధికారి
ప్రదేశం: హైదరాబాద్ ఖైరతాబాద్ బ్రాంచ్


# గత ప్రభుత్వంలో ప్రతిపక్షాలకు సంకెళ్లు వేశారు : మంత్రి శ్రీధర్ బాబు

**మహేశ్వరం, ఆగస్టు 5 (నినాదం న్యూస్) :** బీఆర్ఎస్ నేతలు.. పేదలకు ఇచ్చే రేషన్ కార్డుల పంపిణీని అడ్డుకునే కుట్ర కాంగ్రెస్ నేతల తిరుగుబాటుతో తోక ముడిచిన మాజీమంత్రి అనుచరులు మల్లాపూర్ వై ఏ ఆర్ కన్వెన్షన్ లో పేదలకు సన్నబియ్యంతో బువ్వ పెట్టిన కేఎల్ఆర్. గత ప్రభుత్వ హయాంలో ప్రతిపక్ష నేతలను ప్రభుత్వ కార్యక్రమాలకు రాకుండా హౌస్ అరెస్టులు చేసిన సంగతి మాజీ మంత్రి సబిత మరిచిపోయినట్లుందని ఎద్దేవా చేశారు రంగారెడ్డి జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు. ఇవాళ మహేశ్వరం నియోజకవర్గంలో 12 వేల నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని మల్లాపూర్ వై ఏ ఆర్ కన్వెన్షన్ హాల్ లో ప్రారంభించారు. పలు ప్రాంతాల నుంచి వచ్చిన లబ్దిదారులకు మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో రేషన్ కార్డులను అందజేశారు. ఈ కార్యక్రమానికి వచ్చిన స్థానిక



ఎమ్మెల్యే సబిత ఇంద్రారెడ్డి అనుచరులు రేషన్ ర్డుల పంపిణీ కార్యక్రమంలో గందరగోళం కాసేపు సృష్టించారు. ప్రతీగా కేఎల్ఆర్ జిందాబాద్.. సబిత గోబ్యాక్ అంటూ కాంగ్రెస్ శ్రేణులు నినాదాలు చేశారు. దీంతో బీఆర్ఎస్ నాయకులు వెనుదిరిగారు. ఎన్ని అడ్డంకులు ప్రతిపక్షాలు సృష్టించినా... పేదలకు ఇచ్చిన హామీలు, రేషన్ కార్డుల పంపిణీని కచ్చితంగా కొనసాగించి తీరుతామని మంత్రి శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా కేఎల్ఆర్ మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రజాపాలనలో పేదలకు రెండేళ్లలో రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వటం సంతోషం అన్నారు. గత బీఆర్ఎస్ పాలనలో 10 ఏళ్లు ఎదురు చూసినా పేదలకు ఒక్క సంక్షేమ పథకం అందలేదని విమర్శించారు. నియోజకవర్గ అభివృద్ధిని అడ్డుకుంటే పేద ప్రజలు బీఆర్ఎస్ నాయకులపై తిరగబడే పరిస్థితి వస్తుందని లక్ష్మారెడ్డి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రేషన్ కార్డుల లబ్దిదారులు, ఇందిరమ్మ కమిటీలు, జిల్లా ఉన్నతాధికారులు, కాంగ్రెస్ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎవరికి ఓటు వేస్తావని అడగకుండానే ఇందిరమ్మ ఇళ్లు ఇస్తాం

## మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

**ఖమ్మం, ఆగష్టు 05(నినాదం):** గత ఎన్నికల్లో ఎవరికి ఓటు వేస్తారు అనే విషయం పక్కనపెట్టి నిజమైనా నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడమే మ ప్రభుత్వ లక్ష్యం అని పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం తిరుమలాయపాలెం మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేదల సంక్షేమంపై ప్రభుత్వ వాగ్దానాలను పునరుద్ఘాటించారు. గ్రామంలోని రెండు చోట్ల రూ.3.30 కోట్ల విలువైన పీఆర్ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేసి, అనంతరం రైతు వేదిక వద్ద నూతన రేషన్ కార్డులు, కళ్యాణలక్ష్మి, సీఎంఆర్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన మంత్రి రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇళ్లు కేటాయించాం. ఇంకా మూడు విడతల్లో మరిన్ని ఇళ్లు ఇవ్వబోతున్నాం. ఎవరి రాజకీయ అభిప్రాయం ఎలా ఉన్నా, ఎవరికి ఓటు వేస్తారో అడగకుండానే ఇళ్లు ఇస్తామని స్పష్టం చేశారు. రాష్ట్రంలో 15 కొత్త ఐటీఐ కాలేజీలలో ఒకటి తిరుమలాయపాలెంకు కేటాయించామని, 30 పడకల ఆసుపత్రిని 26 కోట్ల రూపాయలతో 50 పడకల ఆసుపత్రిగా అప్‌గ్రేడ్ చేస్తున్నామని తెలిపారు. తిరుమలాయపాలెం మండల అభివృద్ధికి ఇప్పటివరకు రూ.77.50 కోట్లు కేటాయించినట్లు వెల్లడించారు. ఇందిరమ్మ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 200 యూనిట్ల ఉచిత విద్యుత్, మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, సన్నబియ్యం పంపిణీ కొనసాగుతున్నాయని గుర్తు చేశారు. ధరణి పేదలకు శాపంగా మారింది. దానిని బంగాళాఖాతంలో పడేసి, భూభారతి వ్యవస్థను తెచ్చాం. రెండు సార్లు మాయమాటలతో అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్‌ను ప్రజలు మూడోసారి చెంపచెల్లుమనిపించారు" అని మంత్రి విమర్శించారు. ఎన్నికల ముందు కేసీఆర్ దోచుకున్నారని మేము చెప్పాం. 15 నెలల విచారణ తర్వాత జస్టిస్ పీసీ ఘోష్ 665 పేజీల తీర్పు ఇచ్చారు. కాళేశ్వరం అవకతవకలు అందులో రుజువయ్యాయి. అక్రమంగా దోచుకున్న డబ్బులు మళ్లీ ఖర్చు పెట్టడానికి మీ దగ్గరకు వస్తారు. ఆ డబ్బు తీసుకుని బీఆర్ఎస్‌కు రెండు చెంపలు చెళ్లుమనిపించాలి" అని పిలుపునిచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా అర్హులైన వారందరికీ కొత్త రేషన్ కార్డులు అందజేస్తామని, ఇందిరమ్మ ఇళ్ల విషయంలో ఎవరూ అభద్రతకు గురికావద్దని భరోసా ఇచ్చారు. రాబోయే ఎన్నికల్లో ప్రజల దీవెనలు ఇందిరమ్మ ప్రభుత్వానికి లభించాలని కోరారు. కొలత జిల్లా కలెక్టర్ ప్రజలు ప్రసంగించారు.



## కలెక్టర్‌ను కలిసిన ఐటీడీఏ పీవో



**ఖమ్మం ఆగష్టు 05(నినాదం):** ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ ను మర్యాదపూర్వకంగా భద్రాచలం ఐటిడిఓ పిఓ కలిశారు. కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ని, భద్రాచలం ఐటిడిఏ పీవో బి. రాహుల్ మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందించారు.

## అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలి



**గుండాల, ఆగస్టు 5 (నినాదం):** మండల తాహసిల్దార్ షేక్ రషీద్ కి వినతి పత్రం అందజేసి అనంతరం ఆదివాసి సంక్షేమ పరిషత్ గుండాల మండల అధ్యక్షులు పూనెం రమణబాబు మాట్లాడుతూ, భూ బదలాయింపు నిషేధ చట్టం 1970 ప్రకారం 03/02/1970 తర్వాత ఏజెన్సీ ప్రాంతానికి వలస వచ్చిన గిరిజనేతరులకు భూమి బదలయింపు చేయకూడదు, ఇల్లు నిర్మించుకోవడానికి వ్యాపార సముదాయాలు నిర్వహించడానికి అవకాశం లేదని 1/70 చట్టం చెబుతుంది కానీ చట్టానికి విరుద్ధంగా గుండాల మండల కేంద్రం పరిధిలో గిరిజనేతరులు విచ్చలవిడిగా వ్యాపారాలు నిర్వహిస్తూ గిరిజన మరియు ప్రభుత్వ భూములను అక్రమంగా కబ్జా చేస్తూ బహుళ అంతస్తులు నిర్మించి వ్యాపారాలు నిర్వహిస్తున్నారు. దానివలన 1/70 పేసా లాంటి చట్టాలు ఉల్లంగించబడి మా సంస్కృతి సంప్రదాయాలు జీవనానికి పెను ప్రమాదం జరుగుతుందని, తక్షణమే ఎల్.టి.ఆర్ సుమోటా కేసుగా పరిగణంలోకి తీసుకొని అక్రమ నిర్మాణ దారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ గుండాల మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పూనెం వసంత్, గుండాల మండల ప్రధాన కార్యదర్శి గోగ్గెలా సుధాకర్, మండల నాయకులు జబ్బ సుదర్శన్, పూనెం రాజేందర్,చింత శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# యంగ్ ఇండియా స్కూళ్లతో కొత్త విద్యా యుగానికి నాంది





## మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

**ఖమ్మం ఆగష్టు 05(నినాదం):** ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని జిల్లా పరిషత్ హైస్కూల్ ఆవరణలో మంగళవారం పీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థినిలకు సైకిళ్ల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఖమ్మం రూరల్ మండలం, ఏదులాపురం మున్సిపాలిటీ, 1వ, 59వ, 60వ డివిజన్లకు చెందిన 8వ తరగతి బాలికలకు ఈ సైకిళ్లను అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ పాలేరు నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో ఇప్పటికే 8, 9, 10వ తరగతి విద్యార్థులకు పీఎస్ఆర్ ట్రస్ట్ ద్వారా సైకిళ్లు ఇచ్చాం. వచ్చే ఏడాది నుంచి జూనియర్ కాలేజీ విద్యార్థులకు కూడా సైకిళ్లు అందజేయనున్నాం అని హామీ ఇచ్చారు. గతంలో విద్యలో వెనుకబడిన ఈ ప్రాంతానికి ఇందిరమ్మ ప్రభుత్వం ఏర్పడిన 18 నెలల్లోనే రూ. 470 కోట్లను విద్యాభివృద్ధికి కేటాయించామని తెలిపారు. జేఎన్‌టీయూ ఏర్పాటు కోసం 208 కోట్లు, పాలేరు నియోజకవర్గంలో ఐటీఐ కాలేజీ మంజూరు చేయించామని చెప్పారు. గత ప్రభుత్వం నిర్మించిన రెసిడెన్షియల్ స్కూళ్లు కోళ్లఫారాలు, రైస్ మిల్లుల్లో మారిపోయాయని విమర్శించారు. కానీ ఇందిరమ్మ ప్రభుత్వంలో అందరూ ఒకే వేదికపై చదువుకునేలా యంగ్ ఇండియా స్కూళ్లు నిర్మిస్తున్నాం. స్కిల్ డెవలప్‌మెంట్ యూనివర్సిటీ కూడా ప్రారంభించాం అని పేర్కొన్నారు. బీ ఆర్ ఎస్ నిర్వాకం వల్లే విద్యార్థులు ఈ దుస్థితికి చేరుకున్నారు. కాబట్టి ఈ ప్రభుత్వాన్ని విమర్శించే నైతిక హక్కు మీకు లేదు అంటూ గత ప్రభుత్వ పెద్దలపై విమర్శలు గుప్పించారు. ఎన్ని ఇబ్బందులు వచ్చినా పిల్లలను మణిరత్నాలుగా తీర్చిదిద్దుతాం. తల్లిదండ్రులు కష్టపడి పాఠశాలకు పంపిస్తున్నారు. ఆ కోరిక నెరవేర్చే బాధ్యత మీది. విద్యార్థుల కోసం ఏదైనా కావాలన్నా నేను సాయం చేస్తా" అని భరోసా ఇచ్చారు.

# సాధారణ ప్రసవాలు జరిగేలా చర్యలు చేపట్టాలి

### వర్షాకాలం దృష్టా ఆరోగ్య కేంద్రాల్లో వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించాలి

### వైద్యశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్



**ఖమ్మం, ఆగస్టు05(నినాదం):** ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేలా నిరంతరం అందుబాటులో ఉండేలాగా వైద్యులు, సిబ్బంది బాధ్యతంగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. తిరుమలాయపాలెం మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రకృతి వైద్యశాల, సామాజిక ఆర్యోగ కేంద్రాలను జిల్లా కలెక్టర్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఓపి సేవలు, ఐపీ సేవలు, మెడికల్ ఫార్మసి, ఎమర్జెన్సీ ఓ.టి, క్యాజువాల్టీ, ఇన్ పేషంట్, పురుషుల వార్డు, ప్రసవ గది, ఇసిజి రూమ్, ల్యాబ్ శాంపిల్ గది, ఫీవర్ రిజిస్టర్ పరిశీలించారు. పేషంట్ల వార్డుల కిటికీలకు పరదాలు పెట్టాలన్నారు. వైద్యాధికారులు, సిబ్బంది తప్పనిసరిగా సమయపాలన పాటించాలని అన్నారు. ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవల గురించి నేరుగా గర్భిణీ మహిళలు, పేషెంట్లను అడిగి తెలుసుకున్నారు. రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, వైద్యాధికారులు ప్రతిరోజు ప్రజలకు అందుబాటులో ఉండాలని అన్నారు. రోజుకు ఎన్ని ఓ.పి. లను చూస్తున్నది, గర్భిణిలకు ప్రత్యేక సేవలు, సాధారణ కాన్పులకు ఏలాంటి చర్యలు తీసుకుంటున్నారని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. వర్షాకాలం సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ సూచించారు. అవసరమైన మందులు అందుబాటులో ఉండాలని, ఆరోగ్య కేంద్రం ఆవరణంలో పేషంట్ల గదులు శుభ్రంగా ఉండేలా చూడాలని, పరిసరాల పరిశుభ్రత పాటించాలని కలెక్టర్ తెలిపారు. ఆరోగ్య కేంద్రంలోని చుట్టుపక్కల ఖాళీ ప్రదేశం, ఆవరణంలో పిచ్చి మొక్కలు, చెత్త లేకుండా చూడాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ప్రభుత్వ దవాఖానకు వచ్చే ప్రజలకు వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పై అవగాహన కల్పించాలన్నారు. సాధారణ ప్రసవాలు జరిగేలా ఆశా సిబ్బంది గ్రామాలలో పర్యవేక్షిస్తూ ఉండాలని సూచించారు. మలేరియా, డెంగ్యూ తదితర సీజనల్ వ్యాధుల వ్యాప్తి నియంత్రణకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. వ్యాధి లక్షణాలు ఉన్న ప్రతి ఒక్కరికి తప్పనిసరిగా నిర్ధారణ పరీక్షలు నిర్వహించాలని, డెంగ్యూ మలేరియా చికెన్ గున్యా కేసులు తప్పనిసరిగా ప్రత్యేక వైద్య అందించేలాగా చూడాలని తెలిపారు. డెంగ్యూ, మల్లేరియా కేసు వచ్చినా పరిసర ప్రాంతాల్లో ఫీవర్ సర్వే నిర్వహించాలని కలెక్టర్ అన్నారు. ఆసుపత్రిలో అవసరమైన మందులు, వ్యాధి నిర్ధారణ కిట్లు అందుబాటులో పెట్టుకోవాలని అన్నారు. ప్రభుత్వ వైద్య కేంద్రాలపై ప్రజల్లో నమ్మకం పెరగాలంటే సేవల నాణ్యతతో పాటు సిబ్బంది బాధ్యతాయుతంగా వ్యవహరించడం ఎంతో అవసరమని కలెక్టర్ అన్నారు. సామాజిక ఆరోగ్య కేంద్రానికి కావలసిన వైద్య పరికరాలు, చేపట్టవలసిన అభివృద్ధి పనులపై నివేదికల సమర్పించాలని అధికారులను ఆదేశించారు. కలెక్టర్ తనిఖీ సందర్భంగా వైద్యాధికారులు డా. కృపా ఉషశ్రీ, డా. శ్రీనివాస రావు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి పుల్లయ్య, తిరుమలాయపాలెం మండల ఎంపిడివో సిలార్ సాహెబ్, తహసీల్దార్ విల్సన్, వైద్యధికారులు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

## వసతిగృహంలో ఉన్న విద్యార్థులకు..

# వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలి

### బాలల హక్కుల ప్రజావేదిక రాష్ట్ర అధ్యక్షులు సుభాష్ చంద్రబోస్ వలస



**ఖమ్మం, ఆగష్టు 05 (నినాదం):** ఖమ్మం జిల్లా కేంద్రంలో బాలల హక్కుల ప్రజా వేదిక రాష్ట్ర అధ్యక్షులు వలస సుభాష్ చంద్ర బోస్ విలేకరుతో ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ వసతి గృహాల్లో ఉన్న విద్యార్థులకు వర్షం ప్రభావితం వల్ల వచ్చే వ్యాధుల పట్ల విద్యార్థులకు వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి బాలల హక్కుల ప్రజా వేదిక నుండి విన్నపం చేస్తున్నాం విద్యార్థులకు దోమతెరలు దుప్పట్లు అందించాలని ఆయన కోరారు రాష్ట్రంలో ఉన్న వసతి గృహాలకు ప్రభుత్వం అధిక నిధులు కేటాయించాలని ఆయన విజ్ఞప్తి చేశారు వసతి గృహంలో పరిశుభ్రంగా ఉంచేందుకు బీజింగ్ పౌడర్ అందించాలని ఆయన అన్నారు అధికారులు వసతి గృహాలు తనిఖీ చేయాలని ఆయన కోరారు వర్షం దుష్ట విద్యార్థులు జాగ్రత్తగా ఉండాలని ఆయన కోరారు వసతి గృహము పరిశుభ్రంగా ఉంచాలని చుట్టూ ఉన్న గడ్డిని తొలగించాలని తగు జాగ్రత్త తీసుకోవాలని ఆయన కోరారు విద్యార్థులకు అందించే కూరగాయలు పప్పు దినుసులు శుభ్రంగా ఉండాలని వారన్నారు విద్యార్థులు భోజనం చేసిన తర్వాత గోరొచ్చే నీటిని అందించాలని ఆయన కోరారు వారి వెంట అన్నం శ్రీనివాస్ ప్రముఖ సామాజికవేత్త పరికిపండ్ల అశోక్ నేత వాళ్లకు ప్రజా వేదిక జిల్లా కన్వీనర్ గరిడేపల్లి సత్యనారాయణ జిల్లా కమిటీ సభ్యులు సకినాల రమేష్ రాజశేఖర్ చంద్రశేఖర్ మహేష్ పాల్గొన్నారు.

## బెటాలియన్ కానిస్టేబుల్ మృతి



**సత్తుపల్లి, ఆగస్టు 5 (నినాదం):** ఉరి వేసుకుని బెటాలియన్ కానిస్టేబుల్ మృతి చెందిన సంఘటన సత్తుపల్లి మండలం బేతుపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం. సత్తుపల్లి మండలం గంగారం 15వ బెటాలియన్‌లో గత 18 ఏళ్లపాటు కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్నాడు. ములుగు జిల్లాకు చెందిన PC 1215 అల్లం బాలరాజు (40) బేతుపల్లి గ్రామంలో ఇల్లు అద్దెకి తీసుకొని ఒక్కడే నివాసం ఉంటున్నారు. గత ఏడాది క్రితం భార్య, భర్తల మధ్య వివాదం చోటు చేసుకోవడంతో భార్య పిల్లలతో కలిసి పుట్టింట్లో ఉంటుంది. కొంతకాలంగా మద్యానికి బానిస అయిన అల్లం బాలరాజు మద్యం మత్తులో గత రెండు రోజుల క్రితం ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఇంటి నుంచి దుర్వాసన రావడంతో ఇంటి యజమాని, చుట్టుపక్కల వారు గమనించి బెటాలియన్ సిబ్బందికి సమాచారం ఇవ్వగా అక్కడకు చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు. కుటుంబ సభ్యులకు వివరాలు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం సత్తుపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి ఈ సంఘటనపై సత్తుపల్లి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## భద్రాచలం ఎమ్మెల్యేపై చర్య తీసుకోవాలి

### సుప్రీంకోర్టులో పిటిషన్ వేయడాన్ని ఖండిస్తున్నాం

### బంజారా అడ్వకేట్ జెఏసి నాయకులు హరినాయక్




**ఖమ్మం, ఆగస్టు05(నినాదం):** ఎస్‌టి జాబితా నుండి లంబాడీలను తొలగించాలని భద్రాచలం ఎంఎల్ఏ తెల్లం వెంకట్రావ్, ఆదిలాబాద్ మాజీ ఎంపీ సోయం బాపురావుతో పాటు మరికొంతమంది కలిసి సుప్రీంకోర్టులో పిటిషన్ వేయాన్ని ఖండిస్తున్నామని బంజారా అడ్వకేట్ జెఏసి నాయకులు హరినాయక్ పేర్కొన్నారు. ఖమ్మంలోని ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో మరోసారి గిరిజన తెగల మధ్య విద్వేషాలను రెచ్చగొట్టి వైరాన్ని పెంచే విధంగా పాలకులు చేస్తున్నారని విమర్శించారు. సుప్రీంకోర్టులో పిటిషన్ వేసిన భద్రాచలం ఎంఎల్ఏపై చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలోని మంత్రులకు, ముఖ్యమంత్రికి, రాజకీయ గురువు అయిన పొంగులేటి శ్రీనివాసరెడ్డికి తెలియకుండా తెల్లం వెంకట్రావ్ పిటిషన్ వేయగలడా అని ప్రశ్నించారు. దీనిపై ప్రభుత్వం స్పందించి వెంకట్రావ్ మీద చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అధికారంలోకి రావడానికి బంజారాల మద్దతు తీసుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం గద్దెనెక్కిన తర్వాత వారిని విస్మరిస్తోందన్నారు. బంజారాలకు మంత్రి పదవి ఇవ్వకుండా నామమాత్రపు పదవులిచ్చి అణగదొక్కే ప్రయత్నం చేస్తున్నారన్నారు. లగచర్ల ఘటనను మనసులో పెట్టుకుని రేవంత్‌రెడ్డి కావాలనే లంబాడీలపై వివక్ష చూపుతున్నారని ఆరోపించారు. వెంటనే తెల్లం వెంకట్రావ్‌పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బంజారా సీనియర్ నాయకులు బాణోత్ కిషన్ నాయక్, అడ్వకేట్ జెఏసి నాయకులు ధరావత్ వీరన్న నాయక్, ధరావత్ ప్రసాద్ నాయక్, జర్పుల బాలకృష్ణ నాయక్, బాణోత్ శ్రీకాంత్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# కామాంధుడు లెక్చరర్ గణేష్‌ని వెంటనే రిమాండ్ చేయాలి

### ఎస్ఆర్ కళాశాల ఎదుట కామాంధుడు గణేష్ దిష్టిబొమ్మ దగ్ధం



**నిజామాబాద్ ప్రతినిధి, ఆగస్టు 5 (నినాదం) :** మైనర్ బాలికను శారీరకంగా వేధించిన లెక్చరర్ గణేష్ దిష్టి బొమ్మను వినాయక్ నగర్ లోని ఎస్ఆర్ కళాశాల ఎదుట మంగళవారం తెలంగాణ విద్యార్థి పరిషత్ జిల్లా అధ్యక్షులు బొబ్బిలి కళ్యాణ్ ఆధ్వర్యంలో దహనం చేశారు. అనంతరం నగరంలోని వినాయక్ నగర్ గల ఎస్ఆర్?ఇంటర్ కళాశాలకు జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి ని కాలేజ్ కి పిలిపించి సంఘట గురించి వివరించారు. ఇటీవల కాలంలో కార్పొరేట్ కళాశాలలో కామాంధులైనటువంటి లెక్చరర్ల పైశాషికలు పెరిగిపోతున్నాయని, ఇటువంటి లెక్చరర్ వాళ్ళ విద్యా వ్యవస్థ పై నానాటికి నమ్మకం తగిపోతుందన్నారు.కొంతమంది బాలికలు విషయాలను బయటకి చెప్పకుండా లోలోపల కుమిలిపోయి హత్మహత్యలకు పాల్పడుతున్నారన్నారు. ఇలాంటి వారిని కఠినంగా శిక్షించాలి ప్రతి క్లాస్ లో సీసీ కెమెరాల నిఘా ఏర్పాటు చేయాలని అన్నారు. అదే విధంగా గర్ల్స్ క్యాంపస్ లో కేవలం మహిళా సిబంధిని ఏర్పాటు చేయాలని అన్నారు.లక్షల్లో ఫీజులు తీసుకుంటున్న కార్పొరేట్ కళాశాలలో ఆడపిల్లల రక్షణను గాలికి వదిలేసిందనడానికి ఈ ఘటనకు పూర్తి బాధ్యత యాజమాన్యం వహించాలని నిందితుడిని రిమాండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో జిల్లా కార్యదర్శి వినయ్ కార్యకర్తలు ధర్మేందర్,సిద్ధు,మహేష్ అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# విశ్వకర్మ మహా పాదయాత్రను జయప్రదం చేయండి



**ఖమ్మం, ఆగష్టు 05(నినాదం):** విశ్వకర్మ జేఏసీ ఆధ్వర్యంలో ఈనెల 12 హైదరాబాదులో జరుగు పాదయాత్రను జయప్రదం చేయాలని జేఏసీ చైర్మన్ పాండురంగ చారి అన్నారు. మంగళవారం ఖమ్మం బోనకల్ రోడ్డు లోని జయశంకర్ కూడలిలో ఉన్న జయశంకర్ సార్ విగ్రహం వద్ద విశ్వకర్మ జేఏసీ మహా పాదయాత్ర గోడ ప్రతి ఆవిష్కరణ జరిగిందిలి విశ్వకర్మ జేఏసీ ఆగస్టు 12 న ఉదయం 8 గంటలకు హైదరాబాద్ ఎల్బీనగర్ ,శ్రీకాంతాచారి విగ్రహం నుండి అసెంబ్లీ దగ్గర ఉన్న తెలంగాణ అమరవీరుల స్తూపం వరకు జరుగు విశ్వకర్మ మహా పాదయాత్రను జయప్రదం చేయాలని విశ్వకర్మ జేఏసీ చైర్మన్ పాండురంగ చారి పోస్టర్ ఆవిష్కరణ, కరపత్రం ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమాన్ని నిర్దేశించి మాట్లాడుతూ ఏ రాష్ట్రంలో సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగాల్లో వెనుకబడి ఉన్నటువంటి సమాజంలో మొదటగా పేర్కొన వలసింది విశ్వకర్మ సమాజం కాబట్టి ప్రభుత్వం ఇప్పటికైనా విశ్వకర్మ సమాజానికి సామాజిక ఆర్థిక రాజకీయ సంఘాల్లో సము చితమైన, న్యాయమైన వాటాను కల్పించాలని విశ్వకర్మ కార్పొరేషన్ ను ఏర్పాటు చేయాలని, పాలకమండలి ఏర్పాటు చేయాలని, నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా అసెంబ్లీ ప్రాంగణంలో ప్రొఫెసర్ జయశంకర్ సార్ విగ్రహం ఏర్పాటు చేయాలని, ట్యాంక్బండ్ మీద శ్రీకాంత్ చారి విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని కోరారు రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో జనాభా నిష్పత్తి ప్రకారం విశ్వకర్మ సమాజానికి రాజకీయ ప్రాతినిధ్యం వార్డ్ నెంబర్ స్థాయి నుంచి మొదలుకుంటే జెడ్పిటిసి, ఎంపీటీసీ, జెడ్పీ చైర్మన్ మరియు నామినేటెడ్ పదవులు అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆగస్టు 12 తారీకు జరుగు మహా పాదయాత్ర కార్యక్రమానికి విశ్వకర్మ సోదరులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమానికి అధ్యక్ష వర్గంగా అద్దంకి ఉపేంద్రచారి, తునికిపాటి పూర్ణచందర్ రావు,సిద్ధి శ్రీనివాస్, పాలడుగు నాగేశ్వరావు వ్యవహరించారు. పాల్గొన్నవారి పేర్లు గౌరోజు.నరసింహాచారి. బాణాల.వీరబ్రహ్మాచారి, కార్పెంటర్స్ అసోసియే ప్రెసిడెంట్ ఖమ్మం పాలడుగు. మురళీ నాగేష్. మరోజు. భీష్మ చారి, శ్రీరామోజు.యాదగిరిచారి. దాసరోజు రవి, బాణాల.వీరబ్రమ్మచారి, మదుపు. శ్రీనివాస్. దోనోజు పాపయ్య చారి గారు కార్పెంటర్స్ జేఏసీ నాయకులు ఖమ్మం రాబర్ట్ నగర్ 58వ డివిజన్ విశ్వకర్మ ఐక్యవేదిక సభ్యులు అధ్యక్షులు కందుకూరి శంకర్ సెక్రటరీ కన్నెగంటి కృష్ణమాచారి గౌరవ అధ్యక్షులు వీరండి విశ్వనాథ చారి కన్నెగంటి శంకర్ కందుకూరి వెంకన్న చారి పాలకి వెంకటాచారి కన్నెగంటి రామాచారి పాలడుగు కనకాచారి సరికొండ వెంకటేశ్వర్లు చారి,బాణాల.వెంకటేశ్వర్లు, సోమ, రామ్మూర్తి, పొడగంటి రాంబాబు పూలే అంబేడ్కర్ అధ్యయన వేదిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని ఆగస్టు 9న ఘనంగా నిర్వహించాలి

- ఆదివాసీ నాయకుల పిలుపు



**గుండాల, ఆగస్టు 5 ( నినాదం):** ఈరోజు గుండాల మండల కేంద్రంలో గుండాల గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ గుండాల మండల అధ్యక్షులు పూనెం రమణబాబు అధ్యక్షతన జరిగిన సమావేశంలో, ఆల్ ఇండియా ట్రైబల్ ఫోరం జాతీయ కన్వీనర్ ముక్తి సత్యం, తుడుం దెబ్బ రాష్ట్ర కార్యదర్శి పూనెం శ్రీను, ఆదివాసి సంక్షేమ పరిషత్ జిల్లా అధ్యక్షులు వాగబొయిన చంద్రయ్య దొర, మాస్ లైన్ ప్రజాపంధ మండల అధ్యక్షులు కొమరం శాంతయ్య పాల్గొని మాట్లాడుతూ, గుండాల మండల కేంద్రంలో ఆదివాసి గ్రామాల్లో ప్రతి గ్రామంలో ప్రపంచ ఆదివాసి దినోత్సవం జరుపుకొని అనంతరం గుండాల మండల కేంద్రంలో అన్ని పార్టీలకు సంఘాలకు అతీతంగా ఘనంగా జరుపుకోవాలని ఆదివాసీలంతా ఐక్యంగా ముందుకు సాగాలని అధిక సంఖ్యలో గ్రామ గ్రామాలనుంచి తరలి రావాలని ఈ కార్యక్రమంలో ఆదివాసీ పెద్ద మనుషులు, ఉపాధ్యాయులు,విద్యార్థులు, ఆదివాసి ప్రజానీకం,అందరూ పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు, 1982 సంవత్సరంలో జెనీవాలో ప్రపంచ దేశాల పెద్దదిక్కైనా ఐక్యరాజ్యసమితి వర్కింగ్ గ్రూప్ సమావేశం చేసి ఆమోదించి ఆగస్టు 9 న ఆదివాసీ దినోత్సవం ప్రపంచ వ్యాప్తంగా నిర్వహించాలని తీర్మానం చేసింది ఆదివాసి జాతి మనుగడ కోసం మనమంతా ఐక్యంగా ముందుకు సాగి ఆదివాసి హక్కుల చట్టాల అమలుకు కృషి చేయాలని కోరారు, ఈ సమావేశంలో తుడుం దెబ్బ రాష్ట్ర కార్యదర్శి గుంపిడి వెంకటేశ్వర్లు, ఆదివాసి సంక్షేమ పరిషత్ వర్కింగ్ ప్రెసిడెంట్ పూనెం వసంత్, తుడుం దెబ్బ మండల కార్యదర్శి చింత వెంకటేశ్వర్లు, సి.పి.ఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు గడ్డం లాలయ్య, పూనెం లక్ష్మయ్య, జబ్బ సుదర్శన్ పెండకట్ల. మహేందర్,తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ట్రాన్స్ కో టిజి డిస్కం అంతర్ జిల్లాల హాకీ టోర్నీ విజేత వరంగల్



**నిజామాబాద్ ప్రతినిధి, ఆగస్టు 5 (నినాదం) :** తెలంగాణ ట్రాన్స్ కో,డిస్కమ్స్ ఇంటర్ సర్కిల్ హాకీ టోర్నమెంట్ (బ్రిడ్జి ఛాంపియన్ షిప్) విజేతగా వరంగల్ జట్టు గెలపోందింది. గత రెండు రోజులుగా జరిగిన తెలంగాణ రాష్ట్ర ట్రాన్స్ కో డిస్కం అంతర్ జిల్లాల హాకీ టోర్నమెంట్ పైనల్ మ్యాచ్ మంగళవారం జరిగింది. ఈ మ్యాచ్ లో వరంగల్ జట్టు విజేతగా నిలిచింది. నిజామాబాద్ జట్టు రన్నరప్ గా నిలిచింది. ఈ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమానికి ఓఎంసీ ఎస్ ఇ పివి రావు ముఖ్య అతిథిగా ఎస్ ఈ ఆపరేషన్ నిజామాబాద్ రాపెల్లి రవిందర్ సభాధ్యక్షులుగా విచ్చేసి బహుమతి ప్రధానోత్సవం చేశారు. వరంగల్ సర్కిల్ కు ప్రధమ స్థానంలో ట్రోఫీతో పాటు నగదు బహుమతి అందజేశారు. నిజామాబాద్ జట్టుకు రెండో స్థానం ట్రోఫీతో పాటు నగదు బహుమతి అందజేశారు. తృతీయ స్థానంలో కరీంనగర్ జిల్లాకు తో పాటు నగదు బహుమతి అందజేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ గెలుపు ఓటములను సమానంగా తీసుకోవాలి క్రీడా స్ఫూర్తిని చాటాలన్నారు. ఓటమి గెలుపునకు పునాది గెలిచిన వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రాన్స్కో డిఇ లు ఏ రమేష్,ఎం శ్రీనివాస్,వెంకట్ రమణ,విక్రమ్,ఎస్ ఏ ఓ శ్రీనివాస్,టోర్నమెంట్ ఆర్గనైజర్స్ ఎడి ఈ తోట రాజశేఖర్,ఏవో గంగారం,సురేష్ కుమార్,శంకర్ నాయక్ స్పోర్ట్స్ సెక్రటరీ ఏ గోపి,ఉత్తమ్,దినేష్ ,కె ఎస్ ఆర్ మూర్తి,సీనయ్య,సతీష్ ,సుభాన్, పఠాన్,సత్యనారాయణ, హాకీ టోర్నమెంట్ కు ఎంపైర్స్ గా స్వామి, శ్రీకాంత్, ఎన్ శ్రీకాంత్, హరీష్, గంగాధర్లు వ్యవహరించారు.

HINDUJA HOUSING FINANCE

## హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

కార్పొరేట్ కార్యాలయం: 167-169, 2వ అంతస్తు, అన్న సాలై, సైదాపేట్, చెన్నై-600015.
CIN U65922TN2015PLC10093, www.hindujahousingfinace.com

### డిమాండ్ నోటీసు

మీరు, క్రింద పేర్కొన్న రుణగ్రహీతలు, సహ-రుణగ్రహీతలు మరియు హామీదారులు మీ స్థిరాస్తిని/లను హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ వద్ద తనఖా పెట్టడం ద్వారా గృహ రుణాలు/ఆస్తిపై రుణం (లు) పొందియున్నారు. మీరు రుణం తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, మీ రుణం/లు నిరర్థక ఆస్తులుగా వర్గీకరించబడినవి. సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2) క్రింద నోటీసులో తెలిపిన బకాయిలు [illegible] సెక్షన్ 13(2) క్రింద సంబంధిత రుణగ్రహీతలు, సహ-రుణగ్రహీతలు, హామీదారులు, సెక్యూరిటీ [illegible] డిమాండ్ నోటీసు తేదీ నాటికి క్రింద పేర్కొన్న మొత్తం [illegible]

| క్ర.సం. | రుణగ్రహీత/సహ-రుణగ్రహీత/హామీదారుల పేరు/రుణ ఖాతా నెం./రుణం మొత్తం(రూ.లలో) | ఎన్‌పిఏ తేదీ | డిమాండ్ నోటీసు తేదీ & బకాయి మొత్తం |
|---|---|---|---|
| 1 | 1. శ్రీమతి నాగమణి అత్తలూరి ....రుణగ్రహీత, 2. శ్రీ రామ కోటేశ్వర రావ్ పరిపాటి ....సహ-రుణగ్రహీత, నివాసం: డి.నెం. 15-14/3, అత్తలూరివారి వీధి, దుర్గి, అర్బన్, గుంటూరు, ఆంధ్రప్రదేశ్ - 522308. దరఖాస్తు నెం. **AP/VWD/VJDA/A000000933 & రూ. 8,30,000/-.** | 03-07-2025 | **16/07/2025, రూ. 8,33,025/- (రూపాయలు ఎనిమిది లక్షల ముప్పై మూడు వేల ఇరవై ఐదు మాత్రమే)** |
| | **సెక్యూరిటీ ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూరిటీ ఆస్తుల వివరణ:** గుంటూరు జిల్లా, కొల్లిపర సబ్-జిల్లా, వల్లభాపురం మరియు అత్తలూరివారిపాలెం (గ్రామపంచాయతీ), వల్లభాపురం (గ్రామం)లోని డోర్ నెం. 15-13/1 ఆవరణంలో అసెస్‌మెంట్ నెం. 24, బ్లాక్ నెం. 15, డి.ఎస్.నెం. 396/1 లో మొత్తం 412.0 చ.గ.లు లేదా 344.17 చ.మీ.ల విస్తీర్ణంలో గల స్థలంతో పాటు అన్ని భూమి యావదాస్తితో పాటు అన్ని ఈజ్‌మెంట్ హక్కులతో సహా యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: పంచాయతీ బజార్, దక్షిణం: మేదరమెట్ల శ్రీనివాస రావు మరియు ప్రసాద్ ల యొక్క ఆస్తి, పడమర: పంచాయతీ బజార్, ఉత్తరం: మేదరమెట్ల శ్రీనివాస రావు యొక్క ఆస్తి. | | |
| 2 | 1. శ్రీ బాల రావ్ కొమ్ముల (మరణించినారు) ....రుణగ్రహీత, 2. అనసూయ కొమ్ముల ....సహ-రుణగ్రహీత, డోర్ నెం. 1-122, ఎస్‌సి కాలనీ, పాలపాడు, నరసరావుపేట, గుంటూరు, ఆంధ్రప్రదేశ్ - 522603. దరఖాస్తు నెం. **AP/VWD/VJDA/A000000684 & రూ. 8,00,000/-.** | 06-03-2024 | **16/07/2025, రూ. 7,32,925/- (రూపాయలు ఏడు లక్షల ముప్పై రెండు వేల తొమ్మిది వందల ఇరవై ఐదు మాత్రమే)** |
| | **సెక్యూరిటీ ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూరిటీ ఆస్తుల వివరణ:** పల్నాడు జిల్లా, నరసరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, ఎస్‌ఆర్‌ఓ నరసరావుపేట, నరసరావుపేట మండలం, పాలపాడు గ్రామం మరియు పాలపాడు గ్రామపంచాయతీ ఏరియా, కొత్త అసెస్‌మెంట్ నెం. 59, పాత అసెస్‌మెంట్ నెం. 20, డోర్ నెం. 1-122, ఎస్.నెం. 57 ఆవరణములో మొత్తం 142.5 చ.గ.లు లేదా 121.40 చ.మీ.ల విస్తీర్ణములో గ్రౌండ్ ఫ్లోర్ నిర్మించిన ఆర్‌సిసి భవనము మరియు భూమి యావదాస్తితో పాటు అన్ని ఈజ్‌మెంట్ హక్కులతో సహా యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: రోడ్డు, దక్షిణం: దాసర్ల అంకమ్మరావు కు చెందిన ఇల్లు, పడమర: కొమ్ముల భాగ్యారావు కు చెందిన ఇల్లు, ఉత్తరం: కొమ్ముల చిన్న అక్కయ్య కు చెందిన ఇల్లు. రిజిస్టర్డ్ గిఫ్ట్ డీడ్ నెం. 2870/2023, తేదీ: 25.01.2023, ఎస్‌ఆర్‌ఓ నరసరావుపేట. | | |
| 3 | 1. శ్రీ షేక్ మొహమ్మద్ అలి ....రుణగ్రహీత, 2. శ్రీమతి షేక్ రహమా బువాని ....సహ-రుణగ్రహీత, నివాసం: డి.నెం. 3-1-48/2, పట్టాభిపురం, స్తంభాల గరువు మసీద్, అర్బన్, గుంటూరు, ఆంధ్రప్రదేశ్ - 522006. దరఖాస్తు నెం. **AP/GNT/GNTR/A000000393 & రూ. 25,00,000/-.** | 03-07-2025 | **16/07/2025, రూ. 24,73,650/- (రూపాయలు ఇరవై నాలుగు లక్షల డెబ్బై మూడు వేల ఆరు వందల యాభై మాత్రమే)** |
| | **సెక్యూరిటీ ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూరిటీ ఆస్తుల వివరణ:** గుంటూరు జిల్లా, నల్లపాడు ఉప జిల్లా, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా, గుంటూరు సిటీ, పాత పట్టాభిపురం, 15 వ బ్లాక్ ఏరియా, డి.నెం. 58/6, బి లాల్ నల్లపాడు (గ్రామం)లో 795.38 చ.గ.ల విస్తీర్ణంలో గల "యూనిటీ రాయల్" అను పేరుగల అపార్ట్‌మెంట్ సరిహద్దులు: తూర్పు: కాట్రగడ్డ లక్ష్మీ నరసింహా రావు ఇల్లు - 119.6 అడుగులు, దక్షిణం: 40 అడుగుల వెడల్పు మున్సిపల్ కార్పొరేషన్ రోడ్డు -61.0 అడుగులు, పడమర: బళ్లారి రామమోహన రావు కు చెందిన ఇల్లు -118.6 అడుగులు, ఉత్తరం: పాటూరి సుబ్బా రావు మరియు ఇతరులకు చెందిన ప్రహరీ గోడ -59.6 అడుగులు. ఈ సరిహద్దులతో పాటు 795.38 చ.గ.ల విస్తీర్ణము గల "యూనిటీ రాయల్" అపార్ట్‌మెంట్‌లోని మొత్తం 35 చ.గ.ల విస్తీర్ణం గల అవిభాజ్య వాటాతో పాటు 800 చ.అ.ల ప్లింత్ ఏరియాతో (బాల్కనీ, కామన్ ఏరియా కలుపుకొని) నాల్గవ అంతస్తులోని ఫ్లాట్ నెం. 503 యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: కామన్ కారిడార్ & స్టెయిర్ కేస్, దక్షిణం: ఈ ఫ్లాట్ & 504 మధ్య ఖాళీ ప్రదేశం, పడమర: గ్రౌండ్ లెవెల్ ఖాళీ ఏరియా, ఉత్తరం: ఈ ఫ్లాట్ & 502 మధ్య ఖాళీ ప్రదేశం మరియు లిఫ్ట్. | | |
| 4 | 1. శ్రీ పిల్ల అదినారాయణ ....రుణగ్రహీత, 2. శ్రీమతి పిల్ల లక్ష్మి ....సహ-రుణగ్రహీత, నివాసం: డి.నెం. 3-17, గుల్లలమోద, ఏటిమొగ్గ, నాగాయలంక, అవనిగడ్డ, కృష్ణా, ఆంధ్రప్రదేశ్ - 521120. దరఖాస్తు నెం. **AP-VWD-GDVDA000000116 & రూ. 6,00,000/-.** | 03-07-2025 | **16/07/2025, రూ. 6,12,332/- (రూపాయలు ఆరు లక్షల పన్నెండు వేల మూడు వందల ముప్పై రెండు మాత్రమే)** |
| | **సెక్యూరిటీ ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూరిటీ ఆస్తుల వివరణ:** కృష్ణ జిల్లా, నాగాయలంక మండలం, అవనిగడ్డ ఎస్‌ఆర్‌ఓ పరిధిలో గుల్లలమోద గ్రామ పంచాయతీ-ఏటిమొగ్గ రెవిన్యూ గ్రామంలోని వద్ద 221 చ.గ.ల విస్తీర్ణంలో డోర్ నెం. 571-4 వద్ద డోర్ నెం. 3-13 & అసెస్‌మెంట్ నెం. 408 తో గల ఆర్‌సిసి భవనము యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: పంచాయతీ రోడ్డు 39 అడుగులు, దక్షిణం: పీత వెంకటేశ్వర రావు మరియు పీతలాల రాజు ఆస్తి 39 అడుగులు, తూర్పు: తమ్ముడు నారాయణ రావు ఆస్తి 51 అడుగులు, పడమర: పీత మీరా సాహెబ్ ఆస్తి 51 అడుగులు. | | |
| 5 | 1. శ్రీ షేక్ అబ్దుల్ కలాం అజాద్ షేక్ (మరణించినారు) ....రుణగ్రహీత, 2. శ్రీ షేక్ అలీం బాషా షేక్ ....1వ సహ-రుణగ్రహీత, 3. శ్రీమతి మీరా బషీర్ షేక్ ....2వ సహ-రుణగ్రహీత, నివాసం: డి.నెం. 5-9, గోపాలపురం, గోపాలపురం, పశ్చిమ గోదావరి, ఆంధ్రప్రదేశ్ - 534316. దరఖాస్తు నెం. **AP/RAJ/THRD/A000000234 & AP/RAJ/THRD/A000000628 & రూ. 10,00,000/-.** | 03-07-2025 | **16/07/2025, రూ. 11,70,002/- (రూపాయలు పదకొండు లక్షల డెబ్బై వేల రెండు మాత్రమే)** |
| | **సెక్యూరిటీ ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూరిటీ ఆస్తుల వివరణ:** రిజిస్టర్డ్ పార్టిషన్ డీడ్ డాక్యుమెంట్ నెం. డాక్యుమెంట్ నెం. 608/2000 తేదీ: 30-05-2000 ప్రకారం పశ్చిమ గోదావరి జిల్లా, గోపాలపురం మండలం, వేగేశ్వరపురం సబ్-రిజిస్ట్రీ, గోపాలపురం గ్రామ పంచాయతీ, గోపాలపురం గ్రామములోని ఆర్.ఎస్.నెం. 429 గల డోర్ నెం. 5-10 దగ్గర 112/6 చ॥గ॥లు = 94.157 చ॥మీ॥ల విస్తీర్ణము కలిగి ఉన్న దక్షిణం వైపు స్థలంలో డోర్ నెం. 5-10 దగ్గర ఇంటి పన్ను రశీదు ఆమోదిత ప్లాన్‌తో పాటు రుణ దరఖాస్తుదారు యొక్క "ఎ" మార్కు వాటా క్రింద గల యావదాస్తి. తూర్పు: పాట్నా రెహమాన్ ప్రహారి గోడ - 26.6 అడుగులు, దక్షిణం: యలమటి సోమ రాజు యొక్క స్థలము మరియు ఇల్లు - 40.6 అడుగులు, పడమర: సత్తెనపల్లి వెంకటేసు మరియు ఇతరుల ఇల్లు మరియు స్థలం - 23.6 అడుగులు, ఉత్తరం: 'బి మార్క్ వాటాదారుకు చెందిన స్థలం మరియు ఇల్లు, పైన తెలిపిన సరిహద్దుల పరిధిలో 4 1/2 వెడల్పు దారితో పాటు అన్ని సాధారణ మరియు అనుభోగ హక్కులు. రిజిస్టర్డ్ సేల్‌డీడ్ డాక్యుమెంట్ నెం. 705/2008, తేది: 16.06.2008 ప్రకారం పశ్చిమ గోదావరి జిల్లా, గోపాలపురం మండలం, వేగేశ్వరపురం సబ్-రిజిస్ట్రీ, గోపాలపురం గ్రామ పంచాయతీ, గోపాలపురం గ్రామములోని ఆర్.ఎస్.నెం. 429 లో 233.27 చ॥గ॥ల విస్తీర్ణము గల ఉత్తరం వైపు స్థలంలో 120.67 చ॥గ॥ల స్థలంలో 416 చ॥అ॥లలో టైల్స్ వేసిన గృహముతో పాటు డోర్ నెం. 5-10తో గల యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: 4 1/2 అడుగుల వెడల్పు ప్యాసేజ్ - 25.6 అడుగులు, దక్షిణం: షేక్ అలీం భాష (దరఖాస్తుదారు) యొక్క ఆస్తి - 40.6 అడుగులు,పడమర: సత్తెనపల్లి వెంకటరావ్ మరియు ఇతరుల గృహము మరియు స్థలం, - 27.1 అడుగులు, ఉత్తరం: 42.3 అడుగుల రోడ్డు, పైన తెలిపిన సరిహద్దులతో పాటు 120.67 చ॥గ॥ల విస్తీర్ణము గల స్థలముతో పాటు అన్ని సాధారణ మరియు అనుభోగ హక్కులు అదనము. పైన తెలిపిన రెండు డాక్యుమెంట్ల ద్వారా కవర్ చేయబడిన మొత్తం స్థలము విస్తీర్ణము 233.27 చ॥గ॥లు. | | |
| 6 | 1. శ్రీ కోతల అచ్యుతరావు ....రుణగ్రహీత, 2. శ్రీమతి నందుకుర్తి దేవుడమ్మ ....సహ-రుణగ్రహీత, నివాసం: డి.నెం. 3-85, కె కొల్లం, మెయిన్ రోడ్, రూరల్, విజయనగరం, ఆంధ్రప్రదేశ్ - 533006. దరఖాస్తు నెం. **AP/VKP/VJNR/A000000222& రూ. 8,00,000/-.** | 03-07-2025 | **18/07/2025, రూ. 7,67,058/- (రూపాయలు ఏడు లక్షల అరవై ఏడు వేల యాభై ఎనిమిది మాత్రమే)** |
| | **సెక్యూరిటీ ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూరిటీ ఆస్తుల వివరణ:** ఎస్ఆర్ఓ నెల్లిమర్ల పరిధిలో విజయనగరం జిల్లా, డెంకాడ మండలం, దేవునికొల్లం గ్రామా రెవిన్యూ మరియు కొత్తకొల్లం గ్రామం లోని సర్వే నెం. 11/22 భాగంలో అసెస్‌మెంట్ నెం. 203, డోర్ నెం. 3-85 ఆవరణములో ఒకటవ ఐటెం -71.55 చ॥గ॥లు + రెండవ ఐటెం -43 చ॥గ॥లు + 114.55 చ॥గ॥ల విస్తీర్ణంలో 644 చ॥అ॥లప్లింత్ ఏరియా కలిగి ఒకటవ అంతస్థులోని ఆర్‌సిసి స్లాబ్ గృహము యావదాస్తి. సరిహద్దులు: (రిజిస్టర్డ్ సెటిల్‌మెంట్ డీడ్ డాక్యుమెంట్ నెం. 1706/2023 ప్రకారము) మొత్తం విస్తీర్ణం 114.55 చ॥గ॥లు. తూర్పు: గొల్లపల్లి ఆదినారాయణ ఖాళీ స్థలం, పడమర: గొల్లపల్లి ఆదినారాయణ మరియు గొల్లపల్లి చిన్న యొక్క ఆర్‌సిసి స్లాబ్ ఇల్లు, ఉత్తరం: రోడ్డు, దక్షిణం: సిసి రోడ్డు | | |
| 7 | 1. శ్రీ జోగారావ్ జానపరెడ్డి ....రుణగ్రహీత, 2. శ్రీమతి సత్యవతి జానపరెడ్డి ....1వ సహ-రుణగ్రహీత, 3. జానపరెడ్డి సురేష్ ....2వ సహ-రుణగ్రహీత, నివాసం: డి.నెం. 10,2/1, పంచాయతీ వీధి, ఉండ్రాజవరం, పశ్చిమ గోదావరి జిల్లా-535216. దరఖాస్తు నెం. **AP/VWD/ELRU/A000000342 & రూ. 39,50,000/-.** | 03-07-2025 | **10/07/2025, రూ. 39,74,265/- (రూపాయలు ముప్పై తొమ్మిది లక్షల డెబ్బై నాలుగు వేల రెండు వందల అరవై ఐదు మాత్రమే)** |
| | **సెక్యూరిటీ ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూరిటీ ఆస్తుల వివరణ:** ఎస్ఆర్ఓ పశ్చిమ గోదావరి జిల్లా, ఎస్ఆర్ఓ తణుకు మరియు ఉండ్రాజవరం మండలం, ఉండ్రాజవరం గ్రామం & గ్రామ పంచాయతీలోని సర్వే నెం. 199/8లో 192 చ॥గ॥ల విస్తీర్ణంలోని గృహము ఇంటి నెం. 13-80 యావదాస్తి. రిజిస్టర్డ్ సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం. 5333/2005లో తెలిపినట్లు సరిహద్దులు: తూర్పు: గుమ్మపు కొండయ్య యొక్క ఇల్లు, పడమర: కోటిక ఆనంద రావు యొక్క ఇల్లు, ఉత్తరం: పంచాయతీ రోడ్, దక్షిణం: పెనుముల ఇల్లు. | | |
| 8 | 1. శ్రీ గుర్రం వెంకట కోటేశ్వర రావ్ ....రుణగ్రహీత, 2. శ్రీమతి గుర్రం నాగరత్నం ....సహ-రుణగ్రహీత, నివాసం: డి.నెం. 3-196, ముండ్రువారిపాలెం, ప్రభుత్వ పాఠశాల దగ్గర, రూరల్, వినుకొండ, ఆంధ్రప్రదేశ్ -522646. దరఖాస్తు నెం. **AP/GNT/GNTR/A0000381 & రూ. 6,30,000/-.** | 03-07-2025 | **16/07/2025, రూ. 6,20,025/- (రూపాయలు ఆరు లక్షల ఇరవై వేల ఇరవై ఐదు మాత్రమే)** |
| | **సెక్యూరిటీ ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూరిటీ ఆస్తుల వివరణ:** పల్నాడు జిల్లా, నరసరావుపేట, రిజిస్ట్రేషన్ జిల్లా, వినుకొండ ఉప జిల్లా, శావల్యాపురం మండలం, ముండ్రువారిపాలెం గ్రామపంచాయతీ ఏరియా, శానంపూడి గ్రామం, గ్రామకంఠం, 115లో డోర్ నెం. 3-196తో గల ఆవరణములో 242 చ॥గ॥ల విస్తీర్ణం గల స్థలంతో పాటు గృహం యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: ముత్తినేని నారాయణ ఆస్తి, పడమర: బొల్లా చిరంజీవి ఆస్తి, ఉత్తరం: పంచాయతీ రోడ్, దక్షిణం: అమృతపూడి దాసు మరియు ఇతరుల ఆస్తి | | |
| 9 | 1. ఈదల అర్జున రావు ....రుణగ్రహీత, 2. శ్రీమతి ఈదల రాములమ్మ ....సహ-రుణగ్రహీత, నివాసం: డి.నెం. 3-43, బెన్న భూపాలపట్నం, గంగవరం, రూరల్, నర్సీపట్నం, ఆంధ్రప్రదేశ్ - 531116. దరఖాస్తు నెం. **AP/VKP/NRPT/A000000120 & రూ. 5,00,000/-.** | 03-07-2025 | **16/07/2025, రూ. 4,90,989/- (రూపాయలు నాలుగు లక్షల తొంభై వేల తొమ్మిది వందల ఎనభై తొమ్మిది మాత్రమే)** |
| | **సెక్యూరిటీ ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూరిటీ ఆస్తుల వివరణ:** అనకాపల్లి జిల్లా, నర్సీపట్నం ఎస్ఆర్ఓ యొక్క రిజిస్ట్రేషన్ ఉప జిల్లా, అనకాపల్లి జిల్లా, రేణిగుంట మం॥, పట్నంపేట గ్రా॥ మరియు పంచాయతీ వద్ద సర్వే నెం. 41 ద్వారా కవర్‌చేయబడి డోర్ నెం. 1-430 దగ్గర, మొత్తం 160 చ॥గ॥లు లేదా 133.76 చ॥మీ॥ల విస్తీర్ణము గల సైట్‌లో 579 చ॥అ॥ల విస్తీర్ణము గల కట్టుబడి ప్రదేశంతో గ్రౌండ్ ఫ్లోర్ ఆర్‌సిసి నివాస భవనము యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: సిసి రోడ్డు, పడమర: సోమిరెడ్డి శివాజీ కి చెందిన ఖాళీ భూమి, ఉత్తరం: ఈదల ఈశ్వర రావ్ యొక్క ఆర్‌సిసి స్లాబ్ ఇల్లు, దక్షిణం: సిసి రోడ్డు. | | |
| 10 | 1. శ్రీ ధర్మిశెట్టి శ్రీనివాసు రావ్ ....రుణగ్రహీత, 2. శ్రీమతి ధర్మిశెట్టి రాణి ....సహ-రుణగ్రహీత, నివాసం: డి.నెం. 2-1-100/1, కొత్తూరు, నర్సింగరావ్‌పేట, అనకాపల్లి మం॥, డొంకడ, అనకాపల్లి - 531019. దరఖాస్తు నెం. **AP/VKP/VSKP/A000000491 & రూ. 7,00,000/-.** | 03-07-2025 | **16/07/2025, రూ. 6,66,081/- (రూపాయలు ఆరు లక్షల అరవై ఆరు వేల ఎనభై ఒక్కటి మాత్రమే)** |
| | **సెక్యూరిటీ ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూరిటీ ఆస్తుల వివరణ:** ఎస్ఆర్ఓ లంకెలపాలెం పరిధిలో, అనకాపల్లి మం॥, రాజుపాలెం గ్రా॥, కొత్తూరు నరసింగరావ్‌పేట ఏరియా వద్ద గ్రామ కంఠం సర్వే నెం. 71/1 ద్వారా కవర్ చేయబడి అసెస్‌మెంట్ నెం. 847లో డోర్ నెం. 2-1-100తో గల ఆవరణములో మొత్తం 124.44 చ॥గ॥లు లేదా 104.048 చ॥మీ॥ల విస్తీర్ణములో గల భూమిలో 680 చ॥అ॥ల విస్తీర్ణము గల ప్లింత్ ఏరియాతో ఆర్‌సిసి స్లాబ్ కలిగిన గృహము యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: మడక కృష్ణ యొక్క స్లాబ్ వేసిన గృహము, దక్షిణం: పూడి బాజ్జి యొక్క స్లాబ్ వేసిన గృహము, పడమర: రోడ్డ, ఉత్తరం: రోడ్డు. | | |
| 11 | 1. బొప్పూరి ఇస్సాకు ....రుణగ్రహీత, 2. శ్రీమతి బొప్పూరి రిబ్కా ....సహ-రుణగ్రహీత, నివాసం: డి.నెం. 1, మిద్దెబావి కాలనీ, శర్మ పాఠశాల దగ్గర, వినుకొండ, ఆంధ్రప్రదేశ్-522647. దరఖాస్తు నెం. **AP-GNT-GNTR-A000000647 & రూ. 7,90,000/-.** | 03-07-2025 | **16/07/2025, రూ. 7,92,834/- (రూపాయలు ఏడు లక్షల తొంభై రెండు వేల ఎనిమిది వందల ముప్పై నాలుగు మాత్రమే)** |
| | **సెక్యూరిటీ ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూరిటీ ఆస్తుల వివరణ:** పల్నాడు జిల్లా, నరసరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, వినుకొండ ఉప జిల్లా, వినుకొండ మండలం, వెంకుపాలెం గ్రామ పంచాయతీ ఏరియా, వెంకుపాలెం గ్రామములోని డి.నెం. 58, అసెస్‌మెంట్ నెం. 532తో గల ఆవరణములో 96.8 చ॥గ॥ల విస్తీర్ణము గల సైట్‌తో పాటు ఆర్‌సిసి డాబా గృహము యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: గౌస్యకు చెందిన స్థలం, పడమర: శివ కు చెందిన స్థలం, ఉత్తరం: కందుకూరి ఇంగయ్యకు చెందిన గృహము, దక్షిణం: పంచాయతీ రోడ్డు. | | |
| 12 | 1. శ్రీ అనిల్ భాస్కర్ ఈడ ....రుణగ్రహీత, 2. శ్రీమతి సోని మారుమూడి ....సహ-రుణగ్రహీత, నివాసం: డి.నెం. 3-104, గోపవరం గ్రా॥, కైకలూరు ఎండి, ఏలూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్-521333. దరఖాస్తు నెం. **AP/VWD/GDVD/A000000171 & రూ. 11,50,000/-.** | 03-07-2025 | **16/07/2025, రూ. 10,54,236/- (రూపాయలు పది లక్షల యాభై నాలుగు వేల రెండు వందల ముప్పై ఆరు మాత్రమే)** |
| | **సెక్యూరిటీ ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూరిటీ ఆస్తుల వివరణ:** కృష్ణా జిల్లా, కైకలూరు ఎస్ఆర్ఓ పరిధిలో, గోపవరం గ్రామ పంచాయతీ, గోపవరం గ్రా॥, ఆర్. సర్వే నెం. 240-4 (ఎల్.పి.ఎం. నెం. 380), డోర్ నెం. 3-104 మరియు అసెస్‌మెంట్ నెం. 350 ఆవరణములో 242 చ॥గ॥ల విస్తీర్ణము గల సైట్‌తో పాటు ఆర్‌సిసి భవనము యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: గెద్దాడ చిన్న ఆంజనేయులు ఆస్తి, దక్షిణం: కాగితాల రమేష్ ఆస్తి, తూర్పు: పంచాయతీ రోడ్డు, పడమర: పంచాయతీ రోడ్డు. | | |
| 13 | 1. కుమారి ఉమ్మి కృష్ణవేణి ....రుణగ్రహీత, 2. కుమారి ఉమ్మి జ్యోతి అఖిల ....1వ సహ-రుణగ్రహీత, 3. శ్రీ వెన్నపు వెంకటేశ్వర రావ్ ...2వ సహ-రుణగ్రహీత, నివాసం: డి.నెం. 11-2-71, జగ్గంగారిపేట, సామర్లకోట మం॥, ఆంధ్రప్రదేశ్-533440. దరఖాస్తు నెం. **AP/RJM/KKND/A000000185 & రూ. 6,00,000/-.** | 03-07-2025 | **10-07-2025, రూ. 5,75,371/- (రూపాయలు ఐదు లక్షల డెబ్బై ఐదు వేల మూడు వందల డెబ్బై ఒక్కటి మాత్రమే)** |
| | **సెక్యూరిటీ ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూరిటీ ఆస్తుల వివరణ:** కాకినాడ జిల్లా, సామర్లకోట ఎస్ఆర్ఓ, సామర్లకోట మున్సిపాలిటీ, జగ్గమ్మగారిపేట గ్రా॥లోని సర్వే నెం. 52/2లో డి.నెం. 11-2-71 దగ్గర, అసెస్‌మెంట్ నెం. 1066004196తో గల ఆవరణములో మొత్తం 70.83 చ॥గ॥లు లేదా 59.22 చ॥మీ॥ల విస్తీర్ణము గల సైట్‌తో పాటు ఆర్.సి.సి. డాబా గృహము యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: 25.6 అడుగుల రోడ్డు, పడమర: 25.6 అడుగుల డ్రైనేజ్ కాలువ, ఉత్తరం: 25.0 అడుగులతో యేసురత్నం ఇల్లు, దక్షిణం: 25.0 అడుగులతో డ్రైనేజ్ కాలువ. పైన తెలిపిన సరిహద్దులతో 70.83 చ॥గ॥లు లేదా 59.22చ॥మీ॥ల విస్తీర్ణము గల ఖాళీ సైట్ మరియు ఆర్.సి.సి. డాబా గృహముతో పాటు సాధారణ దారులు, నీటి మార్గము మరియు అనుబోగహక్కులు అదనము. | | |
| 14 | 1. శ్రీమతి ప్రభావతి సేకు ....రుణగ్రహీత, 2. శ్రీ శ్యామల రావ్ నలబ ....సహ-రుణగ్రహీత, నివాసం: డి.నెం. 7-96, శాంతి మార్కెట్, కైకలూరు, పాఠశాల దగ్గర, గుడివాడ, ఆంధ్రప్రదేశ్-521333. దరఖాస్తు నెం. **AP/VWD/VJDA/A000000735 & రూ. 8,50,000/-.** | 03-07-2025 | **10-07-2025, రూ. 8,29,811/- (రూపాయలు ఎనిమిది లక్షల ఇరవై తొమ్మిది వేల ఎనిమిది వందల పదకొండు మాత్రమే)** |
| | **సెక్యూరిటీ ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూరిటీ ఆస్తుల వివరణ:** ఏలూరు జిల్లా, ఎస్ఆర్ఓ కైకలూరు, కైకలూరు మం॥, కైకలూరు గ్రా॥, కైకలూరు పంచాయతీ ఏరియా వద్ద ఆర్.ఎస్.నెం. 357/4, డోర్ నెం. 4-193/1, అసెస్‌మెంట్ నెం. 4335తో గల ఆవరణములో మొత్తం 96.8 చ॥గ॥లు లేదా 80.93 చ॥మీ॥ల విస్తీర్ణములో గ్రౌండ్ ఫ్లోర్ కలిగి నిర్మించిన ఆర్‌సిసి భవనము మరియు భూమితో పాటు అనుభోగ హక్కులు అదనము. సరిహద్దులు: తూర్పు: అంతం వెంకట లక్ష్మి యొక్క ఇల్లు, దక్షిణం: దండె గీసు దయామణి కి చెందిన సైట్, పడమర: పంచాయతీ రోడ్డు, ఉత్తరం: ఆర్ఎస్ నెం. 631/2 లోని సైట్. | | |
| 15 | 1. కుమారి పోతల లక్ష్మి ....రుణగ్రహీత, 2. శ్రీ పోతల సుధా ఆనంద్ విజయ్‌కౌర్ ....సహ-రుణగ్రహీత, నివాసం: డి.నెం. 3-99, ఎస్‌సి స్ట్రీట్, ఈస్ట్ లక్ష్మీపురం, గొంతువానిపాలెం, యేలేశ్వరం జిల్లా, కాకినాడ, ఆంధ్రప్రదేశ్- 533429. దరఖాస్తు నెం. **AP/RAJ/RJDR/A000000376 & రూ. 9,50,000/-.** | 03-07-2025 | **10-07-2025, రూ. 9,77,364/- (రూపాయలు తొమ్మిది లక్షల డెబ్బై ఏడు వేల మూడు వందల అరవై నాలుగు మాత్రమే)** |
| | **సెక్యూరిటీ ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూరిటీ ఆస్తుల వివరణ:** తూర్పు గోదావరి జిల్లా, ప్రస్తుతం కాకినాడ జిల్లా, ప్రత్తిపాడు సబ్ రిజిస్ట్రార్, యేలేశ్వరం మం॥, ఈస్ట్ లక్ష్మీపురం గ్రామపంచాయతీ, ఈస్ట్ లక్ష్మీపురంలోని ఆర్.ఎస్.నెం. 22, బ్లాక్ నెం. 3, డోర్ నెం. 3-99, అసెస్‌మెంట్ నెం. 349తో మొత్తం 143.75 చ॥గ॥లు లేదా 120.18 చ॥మీ॥ల విస్తీర్ణము గల సైట్‌తో పాటు ఆర్‌సిసి టెర్రస్ కలిగిన గృహము యావదాస్తి (ప్లింత్ ఏరియా 408 చ॥అ॥లు) సరిహద్దులు: తూర్పు: కల్ల అమ్మాజి ఇల్లు 34'-6", దక్షిణం: పంచాయతీ సిమెంట్ రోడ్డు 37'-0", పడమర: పంచాయతీ సిమెంట్ రోడ్డు 34'-06", ఉత్తరం: వెంగళ పాండు ఇల్లు 38'-0", విస్తీర్ణము: 143-75 చ॥గ॥ల సైట్ మరియు అన్ని అనుబోగహక్కులతో కలిగిన టెర్రస్ గృహము యావదాస్తి. | | |
| 16 | 1. శ్రీమతి పోలేరమ్మ పాలపర్తి ....రుణగ్రహీత, 2. శ్రీ వంశీరాం పాలపర్తి ....1వ సహ-రుణగ్రహీత, 3. శ్రీ గోవిందు పాలపర్తి ....2వ సహ-రుణగ్రహీత, నివాసం: 11-20, ఎస్‌టి కాలనీ, పాసుమర్రు, చిలకలూరిపేట, ఆంధ్రప్రదేశ్- 522616. దరఖాస్తు నెం. **AP/VWD/VJDA/A000000859 & రూ. 10,00,000/-.** | 03-07-2025 | **10-07-2025, రూ. 9,89,649/- (రూపాయలు తొమ్మిది లక్షల ఎనభై తొమ్మిది వేల ఆరు వందల నలభై తొమ్మిది మాత్రమే)** |
| | **సెక్యూరిటీ ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూరిటీ ఆస్తుల వివరణ:** పల్నాడు జిల్లా, నరసరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, చిలకలూరిపేట సబ్ జిల్లా, చిలకలూరిపేట మం॥, పసుమర్రు గ్రామ పంచాయతీ ఏరియా, పసుమర్రు గ్రామములోని సర్వే నెం. 212/సి1లో మొత్తం 339.44 చ॥గ॥ల సైట్‌లో 935 చ॥అ॥ల ఆర్‌సిసితో డోర్ నెం. 9-25తో గల గృహము యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: పంచాయతీ బజార్ - 47 అడుగులు, దక్షిణం: పాలపర్తి కోటేశ్వర రావ్ ఇంటి సైట్ - 65 అడుగులు, పడమర: సీతన్న కాలువ - 47 అడుగులు, ఉత్తరం: పాలపర్తి హనుమంత రావ్ సైట్ - 65 అడుగులు. | | |
| 17 | 1. శ్రీమతి మని సవర ....రుణగ్రహీత, 2. శ్రీమతి సర్వార చిన్నారి ....సహ-రుణగ్రహీత, నివాసం: డి.నెం. 6-38-67-7, రామాలయం టెంపుల్ దగ్గర, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్-530026. దరఖాస్తు నెం. **AP/VKP/VSKP/AOOOOO968 & రూ. 15,00,000/-.** | 03-07-2025 | **10-07-2025, రూ. 15,41,767/- (రూపాయలు పదిహేను లక్షల నలభై ఒక్క వేల ఏడు వందల అరవై ఏడు మాత్రమే)** |
| | **సెక్యూరిటీ ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూరిటీ ఆస్తుల వివరణ:** విశాఖపట్నంలోని గ్రేటర్ విశాఖపట్నం మున్సిల్ కార్పొరేషన్ అధికార పరిధిలో మరియు విశాఖపట్నం రిజిస్ట్రేషన్ ఉప జిల్లా పరిధిలోని వాల్తేర్ వార్డులో టౌన్ సర్వే నెం. 593 ద్వారా కవర్‌చేయబడి వాల్తేర్ మెయిన్ రోడ్ యొక్క తూర్పు వైపు 58 చ॥గ॥లు లేదా 48.49 చ॥మీ॥ల విస్తీర్ణములో గ్రౌండ్ ఫ్లోర్, మొదటి అంతస్తు, రెండవ అంతస్తు మరియు మూడవ అంతస్తులు కలిగిన ఆర్‌సిసి భవనము యావదాస్తి. మొత్తం ఆస్తి సరిహద్దులు: తూర్పు: కొయ్య కనకారావ్ గృహము, దక్షిణం: గెద్ద, పడమర: కొయ్య అప్పాయమ్మ గృహము, ఉత్తరం: మున్సిపల్ రోడ్డు, కొలతలు: తూర్పు వైపు: 54.00 అడుగులు లేదా 16.46 మీటర్లు, దక్షిణం వైపు: 9.65 అడుగులు లేదా 2.94 మీటర్లు, పడమర వైపు: 54.00 అడుగులు లేదా 16.46 మీటర్లు, ఉత్తరం వైపు: 9.65 అడుగులు లేదా 2.94 మీటర్లు, వీటిలో 14.50 చ॥గ॥లు లేదా 12.12 చ॥మీ॥ల అవిభాజ్య మరియు అస్పష్టమైన వాటాతోపాటు గ్రౌండ్ ఫ్లోర్‌లో 500 చ॥అ॥ల ఆర్‌సిసి ప్లింత్ ఏరియాతో పాటు డి.నెం. 6-12-4, అసెస్‌మెంట్ నెం. 1086143947తో పాటు ఎలక్ట్రికల్ సర్వీస్ కనెక్షన్ నెం. 112204బి304054102తో టైటిల్ ఈడ్ డిపాజిట్ యొక్క ఈ మెమరాండంకు లోబడి ఉండును. సరిహద్దులు: తూర్పు: కొయ్య కనకారావ్ ఇల్లు, దక్షిణం: గెద్ద, పడమర: కొయ్య అప్పాయమ్మ ఇల్లు, ఉత్తరం: కామన్ మెట్లు మరియు ప్యాసేజ్. | | |
| 18 | 1. శ్రీమతి మాదాసు వీరాంజమ్మ ....రుణగ్రహీత, 2. శ్రీ మాదాసు సాంబశివ రావ్ ....సహ-రుణగ్రహీత, నివాసం: గోపాలపురం గ్రా॥, ఎడ్లపాడు మం॥, పల్నాడు జిల్లా, అంగనవాడి స్కూల్, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522529. దరఖాస్తు నెం. **AP/GNT/GNTR/A000000332 & రూ. 8,30,000/-.** | 03-07-2025 | **10-07-2025, రూ. 7,30,667/-(రూపాయలు ఏడు లక్షల ముప్పై వేల ఆరు వందల అరవై ఏడు మాత్రమే)** |
| | **సెక్యూరిటీ ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూరిటీ ఆస్తుల వివరణ:** నరసరావ్‌పేట (ఆర్.డి.)-నరసరావ్‌పేట ఎస్ఆర్ఓ-బాపట్ల జిల్లా - సంతమాగలూరు మం॥, కొప్పారం శివారు-పట్టేపురం గ్రామ పంచాయతీ ఏరియా-కొప్పారం గ్రా॥-డి.నెం. 826- డోర్ నెం. 9-319 - అసెస్‌మెంట్ నెం. 100తో గల ఆవరణములో 121 చ॥గ॥ల విస్తీర్ణము గల సైట్ యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: కొమరగిరి కోటేశ్వర రావ్ ఆస్తి 65 అడుగులు, దక్షిణం: పంచాయతీ రోడ్డు 18 అడుగులు, పడమర: కోమరగిరి యోగమ్మ ఆస్తి 65 అడుగులు, ఉత్తరం: పంచాయతీ రోడ్డు 18 అడుగులు. | | |
| 19 | 1. శ్రీ బొల్లం కాశి బాబు ....రుణగ్రహీత, 2. శ్రీమతి బొల్లం స్వప్న ....సహ-రుణగ్రహీత, నివాసం: 4-98, పిఠాపురం మం॥, వెల్లుర్తి, పిఠాపురం, ఆంధ్రప్రదేశ్-533445. దరఖాస్తు నెం. **AP/RJM/KKND/A000000131 & రూ. 12,00,000/-.** | 03-07-2025 | **10-07-2025, రూ. 11,57,914/- (రూపాయలు పదకొండు లక్షల యాభై ఏడు వేల తొమ్మిది వందల పద్నాలుగు మాత్రమే)** |
| | **సెక్యూరిటీ ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూరిటీ ఆస్తుల వివరణ:** పూర్వపు తూర్పు గోదావరి జిల్లా, ప్రస్తుతం కాకినాడ జిల్లా, పిఠాపురం మండలం, ప్రత్తిపాడు ఎస్ఆర్ఓ, వెల్లుర్తి గ్రామ పంచాయతీ, పి. దొంతమూరి గ్రామం, సర్వే నెం. 33/1లో 151.66 చ॥గ॥ల విస్తీర్ణము గల ఖాళీ స్థలంలో 305.4 చ॥గ॥ల విస్తీర్ణము గల దక్షిణం వైపు స్థలంలో డోర్ నెం. 4-108 తో ఒకప్పటి మంగళూరు టైల్స్‌తో గల గృహమును పూర్తిగా కూల్చివేయగా ప్రస్తుత ఖాళీ సైట్ యావదాస్తి. సరిహద్దులు: 35 అడుగులు: బొల్లం చంటిబాబుకు చెందిన ఇంటి సైట్, పడమర: 35 అడుగులు: గల్ల అన్నవరంకు చెందిన ఇల్లు, ఉత్తరం: 39 అడుగులు: సి షెడ్యూల్‌లోని కొంతమేర వాట, కొంతమేర 5 అడుగుల వెడల్పుతో ఉమ్మడి దారి, దక్షిణం: 39 అడుగులు: చిన్నపిల్ల కృష్ణకు చెందిన సైట్, పైన తెలిపిన సరిహద్దులతో 151.66 చ॥గ॥లు గల ఖాళీ సైట్ మరియు అన్ని అనుబోగహక్కులు అదనము. | | |
| 20 | 1. శ్రీ వెంకటేశ్వర రావ్ గారపాటి ....రుణగ్రహీత, 2. శ్రీమతి మనీష కనకదుర్గ గారపాటి ....సహ-రుణగ్రహీత, నివాసం: డి.నెం 4-1-1, అబ్దిరెడ్డి వారి స్ట్రీట్, అమలాపురం జిల్లా, ఆంధ్రప్రదేశ్-533201. దరఖాస్తు నెం. **AP/RAJ/AMLP/A000000331 & రూ. 16,00,000/-.** | 03-07-2025 | **10-07-2025, రూ. 16,05,290/- (రూపాయలు పదహారు లక్షల ఐదు వేల రెండు వందల తొంభై మాత్రమే)** |
| | **సెక్యూరిటీ ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూరిటీ ఆస్తుల వివరణ:** డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా, పూర్వపు తూర్పు గోదావరి జిల్లా, అమలాపురం గ్రామం, అమలాపురం మున్సిపాలిటీ, బూపాయిఅగ్రహారం ఏరియా, అమలాపురం సబ్-రిజిస్ట్రీ, జెరోయిట్ మెట్ల ఆర్.ఎస్. నెం. 483/2లో ఎ. 0-03.35 సెంట్లు తత్సమానమైన 162.14 చ॥గ॥ల విస్తీర్ణము గల సైట్ (ప్రస్తుతం 650 చ॥అ॥ల కట్టుబడి ప్రదేశము మరియు డోర్ నెం. 4-1-1/7తో ప్రస్తుత ఆర్.సి.సి. భవనం)లో దక్షిణ వైపు ఎ. 1-79 సెంట్లకు గాను ఎ. 0-67.5 సెంట్లువిస్తీర్ణము గల సైట్ యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: మోక రాజు భూమి - 44'.3" దక్షిణం: 12 అడుగుల వెడల్పు రోడ్డు - 32'2, పడమర: అనేపిండి మధుసూధన రావు మరియు సుబ్రహ్మణ్య సైట్ - 44'.5", ఉత్తరం: నడింపల్లి సూర్యనారాయణరాజు మరియు దంతులూడి వెంకటపతిరాజుల భూమి - 33'3". | | |
| 21 | 1. శ్రీ వెంకటేష్ బసరాజుపల్లి ....రుణగ్రహీత, 2. శ్రీ శ్రీనివాసరావ్ బజరాజుపల్లి ....సహ-రుణగ్రహీత, నివాసం: డోర్ నెం. 6-176, వార్డు నెం. 15, రైతు బరోసా కేంద్రం దగ్గర, ఒడ్రాయి సెంటర్, పాసుమర్రు, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522616. దరఖాస్తు నెం. **AP/VWD/VJDA/A000000647 & రూ. 6,00,000/-.** | 03-07-2025 | **10-07-2025, రూ. 6,03,608/- (రూపాయలు ఆరు లక్షల మూడు వేల ఆరు వందల ఎనిమిది మాత్రమే)** |
| | **సెక్యూరిటీ ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూరిటీ ఆస్తుల వివరణ:** ప్రస్తుత పల్నాడు జిల్లా, గుంటూరు జిల్లా, రిజిస్ట్రేషన్ జిల్లా నరసరావుపేట, ఎస్ఆర్ఓ చిలకలూరిపేట మం॥, పసుమర్రు గ్రా॥, పసుమర్రు గ్రామ పంచాయతీ ఏరియాలోని అసెస్‌మెంట్ నెం. 931తో గల ఆవరణముల 126 చ॥గ॥లు లేదా 105.34 చ॥మీ॥ల విస్తీర్ణములో గ్రౌండ్ ఫ్లోర్ కలిగి సగంపూర్తైన ఆర్‌సిసి భవనము యావదాస్తితో పాటు అన్ని అనుబోగ హక్కులు అదనము. సరిహద్దులు: తూర్పు: 27 అడుగుల రోడ్డు, దక్షిణం: పాటిబండ్ల సౌభాగ్యం కు చెందిన ఆస్తి - 42 అడుగులు, పడమర: గొట్టిపాటి హనుమంత రావ్‌కు చెందిన ఆస్తి -27 అడుగులు, ఉత్తరం: రోడ్డు-42 అడుగులు. | | |
| 22 | 1. శ్రీ ఊడ నారాయణ రావ్ ....రుణగ్రహీత, 2. శ్రీమతి ఊడ వరలక్ష్మి ....సహ-రుణగ్రహీత, నివాసం: డోర్ నెం. 3-94, చీమలపల్లి, అచ్యుతాపురం మం॥, చీమలపల్లి గ్రా॥, కొండకరాల్ పోస్ట్, అనకాపల్లి-531033. దరఖాస్తు నెం. **AP/VKP/VSKP/A000000592 & రూ. 5,20,000/-.** | 03-07-2025 | **10-07-2025, రూ. 5,00,833/- (రూపాయలు ఐదు లక్షల ఎనిమిది వందల ముప్పై మూడు మాత్రమే)** |
| | **సెక్యూరిటీ ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూరిటీ ఆస్తుల వివరణ:** యలమంచిలు సబ్‌రిజిస్ట్రార్ పరిధిలో అనకాపల్లి జిల్లా, అచ్యుతాపురం మం॥, చీమలపల్లి గ్రా॥లోని గ్రామ కంఠం సర్వే నెం. 106-2 భాగము ద్వారా కవర్‌చేయబడి అసెస్‌మెంట్ నెం. 394, డోర్ నెం. 3-94తో గల ఆవరణములో మొత్తం 67.66 చ॥గ॥లు లేదా 56.57 చ॥మీ॥ల విస్తీర్ణము గల సైట్‌లో 361.62 చ॥అ॥ల ప్లింత్ ఏరియాతో ఆర్‌సిసి స్లాబ్ కలిగిన గృహము యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: బండారు శ్రీను ఇల్లు, దక్షిణం: రోడ్డు, పడమర: గుర్రాల గోవిందు ఇల్లు, ఉత్తరం: బండారు రమణ సైట్. | | |
| 23 | 1. శ్రీ శ్రీధర్ పెదగాడి ....రుణగ్రహీత, 2. శ్రీమతి జ్యోతి పెదగాడి ....సహ-రుణగ్రహీత, నివాసం: ఇం.నెం. 3-130, నవాబుపాలెం, తాడేపల్లిగూడెం మం॥, పశ్చిమ గోదావరి, రాజమండ్రి, ఆంధ్రప్రదేవ్-534146. దరఖాస్తు నెం. **AP/RAJ/RJDR/A000000082 & రూ. 25,00,000/-.** | 03-07-2025 | **10-07-2025, రూ. 22,92,570/- (రూపాయలు ఇరవై రెండు లక్షల తొంభై రెండు వేల ఐదు వందల డెబ్బై మాత్రమే)** |
| | **సెక్యూరిటీ ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూరిటీ ఆస్తుల వివరణ:** ఎ షెడ్యూల్: పశ్చిమ గోదావరి జిల్లా, తాడేపల్లిగూడెం సబ్ రిజిస్ట్రార్, తాడేపల్లిగూడెం మం॥, ఆరుగొలను పంచాయతీ, కొత్తూరు, ఆర్.ఎస్.నెం. 703/3, అసెస్‌మెంట్ నెం. 469లో 266-2 చ॥గ॥ల విస్తీర్ణములో డోర్ నెం. 3-102తో గల ఆర్‌సిసి భవనము యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: మురుగు బోడె 29'-3", దక్షిణం: అడప త్రినాద్ కృష్ణమూర్తి ఇల్లు 81'-6", పడమర: మద్దుకూరు ధనరాజు సైట్ 29'-5", ఉత్తరం: మద్దుకూరి భానుపోలం 81'-6", మొత్తం విస్తీర్ణము 266-2 చ॥గ॥ల సైట్ మరియు ఆర్‌సిసి భవనము యావదాస్తి. | | |
| 24 | 1. శ్రీ రామి రెడ్డి ఈమని ....రుణగ్రహీత, 2. శ్రీమతి ఈమని లక్ష్మి సౌజన్య ....సహ-రుణగ్రహీత, నివాసం: డి.నెం. 4-108/ఎ, తూములూరు గ్రా॥, కొల్లిపార మం॥, సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేవ్-522304. దరఖాస్తు నెం. **AP/GNT/GNTR/A000000107 & రూ. 18,00,000/-.** | 03-07-2025 | **10-07-2025, రూ. 16,35,903/- (రూపాయలు పదహారు లక్షల ముప్పై ఐదు వేల తొమ్మిది వందల మూడు మాత్రమే)** |
| | **సెక్యూరిటీ ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూరిటీ ఆస్తుల వివరణ:** గుంటూరు జిల్లా, గుంటూరు రిజిస్ట్రేషన్‌జిల్లా, కొల్లిపర సబ్ జిల్లా, తుమ్ములూరు పంచాయతీ ఏరియా, తుమ్ములూరు గ్రా॥లోని సర్వే నెం. 443/ఎ2లో మొత్తం 202 చ॥గ॥ల విస్తీర్ణములో అసెస్‌మెంట్ నెం. 684, డోర్ నెం. 4-104తో ఆర్‌సిసి డాబా ఇల్లు యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: 4 గజాల వెడల్పు ప్యాసేజ్, దక్షిణం: గుంటూరు నుండి హనుమాన్‌పాలెం రోడ్డు, పడమర: జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఉత్తరం: దాత (ఈమని రామిరెడ్డి మరియు ఇతరులు) మిగులు సైట్, పైన తెలిపిన సరిహద్దుల పరిధిలో 292.2 చ॥గ॥లు లేదా 244.14 చ॥మీ॥ల విస్తీర్ణము గల సైట్‌తో పాటు ఆర్‌సిసి డాబా గృహము యావదాస్తి. | | |
| 25 | 1. శ్రీ ప్రణీత్ కోళ్ళబాతుల ....రుణగ్రహీత, 2. శ్రీమతి కాంతరత్నం కోళ్ళబాతుల ....1వ సహ-రుణగ్రహీత, 3. శ్రీ రత్న రాజు కోళ్ళబాతుల ...2వ సహ-రుణగ్రహీత, నివాసం: ఇం.నెం. 2-20, కోన వారి గ్రూప్, గుడిముల, కండ్రీగ, సఖినేటిపల్లి, తూర్పు గోదావరి, రాజమండ్రి, ఆంధ్రప్రదేశ్-533251. దరఖాస్తు నెం. **AP/RAJ/THRD/A000000798 & రూ. 27,00,0000/-.** | 03-07-2025 | **10-07-2025, రూ. 25,45,667/- (రూపాయలు ఇరవై ఐదు లక్షల నలభై ఐదు వేల ఆరు వందల అరవై ఏడు మాత్రమే)** |
| | **సెక్యూరిటీ ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూరిటీ ఆస్తుల వివరణ:** డా॥ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, మల్కిపురం సబ్ రిజిస్ట్రార్, సఖినేటిపల్లి మం॥, గుడుముల గ్రామ పంచాయతీ, గుడిముల కడ్రీగలోని ఆర్.ఎస్.నెం. 193/10-ఎ. 0.23 సెంట్లు = 532-4 చ॥గ॥ల విస్తీర్ణము గల భూమి మరియు డోర్ నెం. 2-7తో గల ఆవరణములో గ్రౌండ్ + మొదటి అంతస్తు కలిగిన ఆర్‌సిసి భవనము యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: దాత మిగులు భూమి 74-0, దక్షిణం: రోడ్డు 64-6, పడమర: పంట బోదె, నల్లి హేమ సుందర రావ్ భూమి 74-0, ఉత్తరం: దాత మిగులు భూమి 64-6, మొత్తం విస్తీర్ణము 432-4 చ॥గ॥ల సైట్ మరియు ఆర్‌సిసి భవనము యావదాస్తి. | | |
| 26 | 1. శ్రీ నారవ వరప్రసాద్ ....రుణగ్రహీత, 2. శ్రీమతి నారవ వెంకట లక్ష్మి ....సహ-రుణగ్రహీత, నివాసం: డి.నెం. 2/2, డొంకాడ గ్రా7ి, నక్కపల్లి మం॥, అనకాపల్లి జిల్లా, పంచాయతీ ఆఫీస్ దగ్గర, రూరల్, నక్కపల్లి, ఆంధ్రప్రదేశ్-531126. దరఖాస్తు నెం. **AP/RAJ/KKNDA/A000000117 & రూ. 12,50,000/-.** | 03-07-2025 | **10-07-2025, రూ. 12,63,844/- (రూపాయలు పన్నెండు లక్షల అరవై మూడు వేల ఎనిమిది వందల నలభై నాలుగు మాత్రమే)** |
| | **సెక్యూరిటీ ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూరిటీ ఆస్తుల వివరణ:** డాక్యుమెంట్ నెం. 3835/2019 కొరకు గల షెడ్యూల్ ప్రకారం విశాఖపట్నం జిల్లా, ప్రస్తుతం అనకాపల్లి జిల్లా, నక్కపల్లి ఎస్ఆర్ఓ, నక్కపల్లి మం॥, డొంకాడ గ్రా॥ మరియు గ్రామ పంచాయతీ సర్వే నెం. 105.5లో 133.33 చ॥గ॥లు లేదా 278.30 చ॥మీ॥ల ఖాళీ సైట్‌తో పాటు ఎల్.పి.ఎం. 1835, 616 చ॥అ॥ల ప్లింత్ ఏరియాతో ఆర్‌సిసి టెర్రస్ కలిగిన గృహము యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: 30.0 అడుగుల: కర్రి బాబ్జి కి చెందిన గృహము, పడమర: 30.0 అడుగులు: పంచాయతీ రోడ్డు, ఉత్తరం: 40.0 అడుగులు: చంధిన శ్రీను, పాలూరి చిట్టిబాబు కు చెందిన సైట్, దక్షిణం: 40.0 అడుగులు: అలుగోలు నాగేశ్వరరావ్‌కు చెందిన ఇల్లు. | | |
| 27 | 1. శ్రీ నాగబాబు పెదపూడి ....రుణగ్రహీత, 2. శ్రీమతి నాగజ్యోతి పెదపూడి ....సహ-రుణగ్రహీత, నివాసం: డి.నెం. 3-2-3, ఖండవల్లి, రామాలంయ దగ్గర, రూరల్, పేరవలి, ఆంధ్రప్రదేశ్-534330. దరఖాస్తు నెం. **AP/RAJ/AMLP/A000000319 & రూ. 10,00,000/-.** | 03-07-2025 | **10-07-2025, రూ. 9,82,704/- (రూపాయలు తొమ్మిది లక్షల ఎనభై రెండు వేల ఏడు వందల నాలుగు మాత్రమే)** |
| | **సెక్యూరిటీ ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూరిటీ ఆస్తుల వివరణ:** పశ్చిమ గోదావరి జిల్లా, సజ్జాపురం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయము, ప్రవలి మం॥, ఖండవల్లి గ్రా॥, మేయర్ పంచాయతీ ఏరియా, ఖండవల్లి గ్రా॥, ఆర్.ఎస్.నెం. 339/6లో 83.33 చ॥గ॥ల ఖాళీ సైట్‌లో డోర్ నెం. 3-43 దగ్గర (ప్రస్తుతం ఉన్న డోర్ నెం. 3-2-3తో ప్రస్తుత ఆర్‌సిసి భవనము) సరిహద్దులు: తూర్పు: మైపాల వీర వెంకట సత్యనారాయణ సైట్ -50'00", దక్షిణం: అద్దూరి సూరపురాజు మరియు ఇతరుల సైట్ -50'00", పడమర: అడప సక్తియ్య సైట్ -50'00", ఉత్తరం: వాడలి నుండి ముక్కామాల రోడ్డు-15'00. | | |
| 28 | 1. శ్రీ రమేష్ పదాల ....రుణగ్రహీత, 2. శ్రీ మాధవరావ్ పదాల ....1వ సహ-రుణగ్రహీత, 3. శ్రీమతి రమాదేవి పదాల ...2వ సహ-రుణగ్రహీత, నివాసం: డోర్ నెం. 25-16-304, లక్ష్మీ నగర్, పగడాల బాల, చెన్నారెడ్డి, వార్డు 39, గుంటూరు-522004. దరఖాస్తు నెం. **AP/VWD/IBPT/A000000019 & రూ. 9,80,000/-.** | 03-07-2025 | **10-07-2025, రూ. 9,16,746/- (రూపాయలు తొమ్మిది లక్షల పదహారు వేల ఏడు వందల నలభై ఆరు మాత్రమే)** |
| | **సెక్యూరిటీ ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూరిటీ ఆస్తుల వివరణ:** గుంటూరు జిల్లా, క్రోసూర్ ఉప జిల్లా, క్రోసూర్ మం॥, దొడ్లేరు గ్రా॥లోని డోర్ నెం. 4-63, అసెస్‌మెంట్ నెం. 863, డి.నెం. 223/జి ఆవరణములో మొత్తం 126.0 చ॥గ॥లు లేదా 105.84 చ॥మీ॥ల విస్తీర్ణము గల భూమిలో 600 చ॥అ॥లతో ఆర్‌సిసి గ్రౌండ్ ఫ్లోర్ మరియు 400 చ॥అ॥లతో ఎసిసి కలిగిన మొదటి అంతస్తులతో నిర్మించిన భవనము యావదాస్తితో పాటు అన్ని అనుబోగహక్కులు అదనము. సరిహద్దులు: తూర్పు: పదాల శ్రీనివాస రావ్ ఆస్తి, దక్షిణం: పంచాయతీ బజార్, పడమర: నిమ్మల వెంకటరావ్ ఆస్తి, ఉత్తరం: తోట వెంకటేశ్వర్లు ఆస్తి. | | |
| 29 | 1. శ్రీ మస్తాన్ రావ్ కొండపాటూరి ....రుణగ్రహీత, 2. శ్రీమతి సుధా కొండపాటూరి ....సహ-రుణగ్రహీత, నివాసం: డి.నెం. 2-65, సెల్ టవర్ దగ్గర, కృష్ణా టెంపుల్, అమరావతి రోడ్, లేమల్లే గ్రా॥, అమరావతి మం॥, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్-522016. దరఖాస్తు నెం. **AP/GNT/GNTR/A000000055 & రూ. 6,00,000/-.** | 03-07-2025 | **10-07-2025, రూ. 5,65,019/- (రూపాయలు ఐదు లక్షల అరవై ఐదు వేల పంతొమ్మిది మాత్రమే)** |
| | **సెక్యూరిటీ ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూరిటీ ఆస్తుల వివరణ:** గుంటూరు జిల్లా, ఎస్ఆర్ఓ కాకుమాను, కాకుమాను మం॥, అప్పాపరం గ్రా॥, అప్పాపురం గ్రామ పంచాయతీ ఏరియాలోని డోర్ నెం. 2-65, బ్లాక్ నెం. 2, డి.నెం. 326/1తో గల ఆవరణములో 120 చ॥గ॥లు లేదా 100.34 చ॥మీ॥ల విస్తీర్ణములో గ్రౌండ్ ఫ్లోర్‌లో నిర్మించిన ఆర్‌సిసి భవనము మరియు భూమి యావదాస్తితోపాటు అన్ని అనుబోగ హక్కులు అదనము. సరిహద్దులు: 650 చ॥అ॥ల ఆర్‌సిసి. తూర్పు: పంచాయతీ బజార్-24 అడుగులు, దక్షిణం: దొంతినేని వెంకటేశ్వర్లుకు చెందిన గృహము-45 అడుగులు, పడమర: పంచాయతీ బజారు-24 అడుగులు, ఉత్తరం: పంచాయతీ బజారు-45 అడుగులు. | | |
| 30 | 1. శ్రీ మస్తాన్ పఠాన్ ....రుణగ్రహీత, 2. శ్రీమతి షాహీన పఠాన్ ....సహ-రుణగ్రహీత, నివాసం: డి.నెం. 13-62, గుర్రాల చావడి, చిలకలూరిపేట, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522616. దరఖాస్తు నెం. **AP/VWD/VJDA/A000000713 & రూ. 10,01,000/-.** | 03-07-2025 | **10-07-2025, రూ. 10,15,070/- (రూపాయలు పది లక్షల పదిహేను వేల డెబ్బై మాత్రమే)** |
| | **సెక్యూరిటీ ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూరిటీ ఆస్తుల వివరణ:** పల్నాడు జిల్లా, నర్సరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, చిలకలూరిపేట ఉపజిల్లా, చిలకలూరిపేట మున్సిపల్ ఏరియా, బ్లాక్ నెం. 13, పురుషోత్తపట్నం గ్రా॥లోని డి.నెం. 56-1, డోర్ నెం. 13-249, అసెస్‌మెంట్ నెం. 1020004520తో గల ఆవరణములో 54.4 చ॥గ॥లు లేదా 46.20 చ॥మీ॥ల వీస్తీర్ణము గల సైట్‌తో పాటు ఆర్‌సిసి డాబా ఇల్లు యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: ఇక్కుర్తి గోవింద రాజు కు చెందిన ఆస్తి మధ్య ఉమ్మడి గోడ-11.10 అడుగులు, దక్షిణం: ఇక్కుర్తి ఆంజనేయులు కు చెందిన ఆస్తి మధ్య ఉమ్మడి గోడ-41.10 అడుగులు, పదర: గల్లి బజార్-11.10 అడుగులు, ఉత్తరం: చింతల ఆదెమ్మ మరియు సుద వీరా స్వామి మరియు ఇతరులకు చెందిన ప్రహరి గోడ-42.06 అడుగులు, | | |
| 31 | 1. శ్రీ జొన్నల వెంకట రెడ్డి ....రుణగ్రహీత, 2. శ్రీమతి జొన్నల సామ్రాజ్య ....1వ సహ-రుణగ్రహీత, 3. శ్రీ రవి కుమార్ మలినేని ...2వ సహ-రుణగ్రహీత, నివాసం: డి.నెం. 11-109, దక్షిణ బజార్, నంబూర్ పోస్ట్, పెద్దకాకాని మం॥, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522508. దరఖాస్తు నెం. **AP/VWD/IBPT/A000000094 & రూ. 39,80,000/-.** | 03-07-2025 | **10-07-2025, రూ. 40,12,420/- (రూపాయలు నలభై లక్షల పన్నెండు వేల నాలుగు వందల ఇరవై మాత్రమే)** |
| | **సెక్యూరిటీ ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూరిటీ ఆస్తుల వివరణ:** గుంటూరు జిల్లా, మంగళగిరి ఉప జిల్లా, పెదకాకాని ఉప జిల్లా, పెదకాకాని మం॥, నంబూరు గ్రామ పంచాయతీ ఏరియా, నంబూరు గ్రా॥, డి.నెం. 402/బి3లో ఎ. 0.38 సెంట్ల విస్తీర్ణములో ఎ. 0.06 సెంట్లు లేదా 290.4 చ॥గ॥ల విస్తీర్ణము గల సైట్‌లో డోర్ నెం. 7-24/1, అసెస్‌మెంట్ నెం. 5938తో గల ఆర్‌సిసి డాబా ఇల్లు యావదాస్తి. తూర్పు: రోడ్డు -30.3 అడుగులు, దక్షిణం: పాటిబండ్ల రాజయ్య మరియు ఇతరులకు చెందిన ఆస్తి -57 అడుగులు, పడమర: మునుకొండ చిన్న బ్రహ్మా రెడ్డికి చెందిన ఆస్తి-30.3 అడుగులు, ఉత్తరం: జొన్నల భూసి రెడ్డి కి చెందిన ఆస్తి-87 అడుగులు | | |
| 32 | 1. శ్రీ ఈసరపు దుర్గాప్రసాద్ ....రుణగ్రహీత, 2. శ్రీమతి ఈసరపు రమణ ....1వ సహ-రుణగ్రహీత, 3. శ్రీమతి ఈసరపు గంగా లక్ష్మి ...2వ సహ-రుణగ్రహీత, నివాసం: డి.నెం. 10-75, సీతంపేట, ధర్మవరం, ప్రత్తిపాడి, ఆంధ్రప్రదేశ్- 533430. దరఖాస్తు నెం. **AP/RJM/KKND/A000000307 & రూ. 11,80,000/-.** | 03-07-2025 | **10-07-2025, రూ. 12,29,843/- (రూపాయలు పన్నెండు లక్షల ఇరవై తొమ్మిది వేల ఎనిమిది వందల నలభై మూడు మాత్రమే)** |
| | **సెక్యూరిటీ ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూరిటీ ఆస్తుల వివరణ:** తూర్పు గోదావరి జిల్లా, ప్రత్తిపాడు, ఎస్ఆర్ఓ ప్రత్తిపాడు మండలం, ధర్మవరం గ్రామం మరియు గ్రామ పంచాయతీలో సర్వే నెం. 66/1లో 300 చ॥గ॥లు లేదా 252 చ॥మీ॥ల విస్తీర్ణము గల ఖాళీ సైట్‌లో డోర్ నెం. 9-218 తో గల గృహము దగ్గర గల ఆస్తి యావత్తు. సరిహద్దులు: పార్టిషన్ డీడ్‌లోని ఆస్తి ద్వారా సరిహద్దులు: తూర్పు: 40 అడుగుల రాజా వీధి, పడమర: 40 అడుగులు: ఊట వీర నాగేశ్వరరావు మరియు ఇతరులకు చెందిన మిగిలిన స్థలం, ఉత్తరం: 67.6 అడుగులు: ఊట వీర నాగేశ్వరరావు మరియు ఇతరులకు చెందిన మిగిలిన స్థలం, దక్షిణం: 67.6 అడుగులు: మడిగపల్లి నాగేశ్వరరావు యొక్క పశువుల షెడ్, పైన పేర్కొన్న సరిహద్దులతో 300 చ॥గ॥లు లేదా 252 చ॥మీ॥ల విస్తీర్ణము గల ఖాళీ స్థలంలో సాధారణ మార్గాలు, నీటి మార్గాలు మరియు అన్ని అనుబోగ హక్కులు అదనము. | | |
| 33 | 1. శ్రీ గంద్రేడ్డి జగన్నధరావ్ ....రుణగ్రహీత, 2. శ్రీమతి గంద్రేడ్డి మీరాబాయి ....సహ-రుణగ్రహీత, నివాసం: హెచ్‌ఎస్ నెం. 1-23, తాళ్ళవల్స, శ్రీనివాసచార్యులుపేట, శ్రీకాకుళం, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్- 532185. దరఖాస్తు నెం. **AP/VKP/VSKP/A000000558 & రూ. 10,00,000/-.** | 03-07-2025 | **10-07-2025, రూ. 9,54,405/- (రూపాయలు తొమ్మిది లక్షల యాభై నాలుగు వేల నాలుగు వందల ఐదు మాత్రమే)** |
| | **సెక్యూరిటీ ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూరిటీ ఆస్తుల వివరణ:** శ్రీకాకుళం జిల్లా, ఆముదాలవలస యొక్క ఎస్ఆర్ఓ యొక్క రిజిస్ట్రేషన్ ఉపజిల్లా, ఆముదాలవలస మం॥, టి. జొన్నవలస గ్రామ పంచాయతీ, తాళ్ళవలస గ్రా॥లోని సర్వే నెం. 24-భాగములో డోర్ నెం. 1-23తో గల ఆవరణములో మొత్తం 128.77 చ॥గ॥లు లేదా 107.66 చ॥మీ॥ల విస్తీర్ణము గల ఖాళీ భూమిలో 874 చ॥అ॥ల ప్లింత్ ఏరియాతో ఆర్‌సిసి స్లాబ్ కలిగిన గృహము యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: 12 అడుగుల వెడల్పు సిసి రోడ్డు, దక్షిణం: గంద్రెడ్డి నాయుడు & ఇతరుల కు చెందిన సైట్, పడమర: గ్రంద్రెడ్డి లక్ష్మమ్మకు చెందిన స్లాబ్ ఇల్లు, ఉత్తరం: అమలుదారుకు చెందిన ఖాళీ సైట్. | | |
| 34 | 1. శ్రీ చింతపల్లి హామ్మద్ ....రుణగ్రహీత, 2. శ్రీమతి జాన్ బి చింతపల్లి ....సహ-రుణగ్రహీత, నివాసం: డి.నెం. 1-00, నజీద్ సెంచూర్ మాచవరం గ్రామం, మాదారం మండలం, పల్నాడు జిల్లా, తంగెడ, ప్రభుత్వ పాఠశాల, గుంటూరు, ఆంధ్రప్రదేశ్ - 522414. దరఖాస్తు నెం. **AP/GNT/GNTR/A000000193 & రూ. 10,00,000/-.** | 03-07-2025 | **10-07-2025, రూ. 9,45,069/- (రూపాయలు తొమ్మిది లక్షల నలభై ఐదు వేల అరవై తొమ్మిది మాత్రమే)** |
| | **సెక్యూరిటీ ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూరిటీ ఆస్తుల వివరణ:** గుంటూరు జిల్లా, ప్రసుత్త పల్నాడు జిల్లా, నరసరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, పిడుగురాళ్ళ ఉపజిల్లా, మాచవరం మం॥, మాచవరం గ్రా॥ పంచాయతీ ఏరియా, మాచవరం గ్రా॥లోని సర్వే నెం. 248లో డోర్ నెం. 3-102, అసెస్‌మెంట్ నెం. 1256తో గల ఆవరణములో 82.5 చ॥గ॥లు లేదా 69.98 చ॥మీ॥ల విస్తీర్ణము గల ఆర్‌సిసి డాబా గృహము యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: అట్లూరి సాంబశివరావ్ కు చెందిని ఇల్లు-15'51", దక్షిణం: షేక్ సుబాని కు చెందిన సైట్-48'84", పడమర: పంచాయతీ రోడ్డు-14'85", ఉత్తరం: అట్లూరి సాంబశివ రావ్ కు చెందిన ఇల్లు-48'84", పైన తెలిపిన సరిహద్దులతో 82.5 చ॥గ॥లు లేదా 69.98 చ॥మీ॥ల విస్తీర్ణములో గల ఆర్‌సిసి డాబా ఇల్లు. | | |
| 35 | 1. శ్రీ చంద్రా రావ్ కల్నీడి ....రుణగ్రహీత, 2. శ్రీమతి రాణి కల్నీడి ....సహ-రుణగ్రహీత, నివాసం: ఇం.నెం. 7-110, మధ్యనపువారి గూడెం, టి. నరసాపురం మం॥, తిరుముల దేవి పేట, పశ్చిమ గోదావరి, రాజమండ్రి, ఆంధ్రప్రదేశ్ - 534467. దరఖాస్తు నెం. **AP/RAJ/THRD/A000000752 & రూ. 10,10,000/-.** | 03-07-2025 | **10-07-2025, రూ. 8,36,562/- (రూపాయలు ఎనిమిది లక్షల ముప్పై ఆరు వేల ఐదు వందల అరవై రెండు మాత్రమే)** |
| | **సెక్యూరిటీ ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూరిటీ ఆస్తుల వివరణ:** పశ్చిమ గోదావరి జిల్లా, చింతలపూడి సబ్ రిజిస్ట్రార్, టి నరసాపురం మం॥, తిరుమలదేవిపేట పంచాయతీ, తిరుమలదేవిపేట-మధ్యాహనపువారి గూడెం, ఆర్.ఎస్.నెం. 340/1లో ఎ. 0.07 సెంట్లు = 339 చ॥గ॥ల విస్తీర్ణము గల సైట్ యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: పంచాయతీ రోడ్డు, దక్షిణం: మధ్యాహ్నపు వెంటక దుర్గారావ్ సైట్, పడమః: తోట వెంకటేశ్వర రావ్ సైట్, ఉత్తరం: తోట వెంకటేశ్వర రావ్ ప్యాసేజ్ సైట్, మొత్తం విస్తీర్ణము 339 చ॥గ॥ల సైట్. | | |
| 36 | 1. శ్రీమతి భవాని పాలిపాముల ....రుణగ్రహీత, 2. శ్రీ రవి పల్లిపాముల ....సహ-రుణగ్రహీత, నివాసం: ఇం.నెం. 2-133, కొప్పాక గ్రా॥, కొప్పాక పంచాయతీ, పెదవేగి మం॥, పశ్చిమ గోదావరి జిల్లా, ఏటూరు, ఆంధ్రప్రదేశ్ - 534003. దరఖాస్తు నెం. **AP/VWD/ELRU/A000000132 & రూ. 8,70,000/-.** | 03-07-2025 | **10-07-2025, రూ. 8,40,162/- (రూపాయలు ఎనిమిది లక్షల నలభై వేల నూట అరవై రెండు మాత్రమే)** |
| | **సెక్యూరిటీ ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూరిటీ ఆస్తుల వివరణ:** ప్రస్తుత ఏటూరు జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లా, ఎస్ఆర్ఓ వట్లూరు, కొప్పాక పెద్దవేగి మం॥, కొప్పాక గ్రామ పంచాయతీ ఏరియా, అసెస్‌మెంట్ నెం. 322, ఆర్ఎస్ నెం. 735-2, డోర్ నెం. 2-133తో గల ఆవరణములో 144 చ॥గ॥లు లేదా 120.40 చ॥మీ॥ల విస్తీర్ణములో గ్రౌండ్ ఫ్లోర్‌లో నిర్మించిన ఆర్‌సిసి భవనము మరియు భూమి యావదాస్తితో పాటు అనుబోగ హక్కులు అదనము. సరిహద్దులు: తూర్పు: సిమెంట్ రోడ్డు, దక్షిణం: పిలకజుట్టు రంగారావ్ కు చెందిన సైట్, పడమర: గద్దల చిలకమ్మకు చెందిన సైట్, ఉత్తరం: సిమెంట్ రోడ్డు, మొత్తం విస్తీర్ణము: 144 చ॥గ॥లు | | |
| 37 | 1. కుమారి సరిస్పందన రాయపూడి ....రుణగ్రహీత, 2. శ్రీ ప్రవీణ్ కుమార్ రాయపూడి ....సహ-రుణగ్రహీత, నివాసం: డి.నెం. 10-234, చింతయపాలెం, కర్లపాలెం, అర్బన్, ఆంధ్రప్రదేశ్ - 522111. దరఖాస్తు నెం. **AP/GNT/CHRL/A0000000224 & రూ. 7,00,000/-.** | 03-07-2025 | **16-07-2025, రూ. 6,94,458/- (రూపాయలు ఆరు లక్షల తొంభై నాలుగు వేల నాలుగు వందల యాభై ఎనిమిది మాత్రమే)** |
| | **సెక్యూరిటీ ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూరిటీ ఆస్తుల వివరణ:** బాపట్ల జిల్లా, బాపట్ల రిజిస్ట్రేషన్ జిల్లా, బాపట్ల (ఆర్.ఓ), కార్లపాలెం మం॥, చింతాయపాలెం పంచాయతీ, కార్లపాలెం గ్రా॥, డి.నెం. 996/4తో గల ఆవరణములో మొత్తం ఎ. 0.03 సెంట్లు లేదా 145.2 చ॥గ॥లు సైట్‌లో 300 చ॥అ॥ల ఆర్‌సిసి గృహము మరియు 35 చ॥అ॥లతో షీట్ రూఫ్ కలిగిన లెట్రిన్ మరియు బాత్‌రూముతో డోర్ నెం. 10-211, అసెస్‌మెంట్ నెం. 346తో గల గృహము యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: రాయపూడి ఏడుకొండలు సైట్-21.9 అడుగులు, దక్షిణం: రాయపూడి ఏడుకొండలు సైట్ మరియు గృహము -60 అడుగులు, పడమర: 3 గజాల వెడల్పు దారి-21.6 అడుగులు, ఉత్తరం: రాయపూడి శ్రీనివాస రావ్ ఆస్తి -61 అడుగులు. | | |
| 38 | 1. కుమారి నందుల్ మీరబి షాయి ....రుణగ్రహీత, 2. శ్రీమతి నూర్జాహన్ బేగం సతులూరి ....సహ-రుణగ్రహీత, నివాసం: డి.నెం. 5-64-6/ఎ, బ్రోడిపేట, వార్డు నెం. 05, షాలెన్ చర్చి దగ్గర, నగరపాలెం, గుంటూరు, ఆంధ్రప్రదేశ్ - 522004. దరఖాస్తు నెం. **AP/GNT/CHRL/A000000317 & రూ. 16,00,000/-.** | 03-07-2025 | **16-07-2025, రూ. 16,09,957/- (రూపాయలు పదహారు లక్షల తొమ్మిది వేల తొమ్మిది వందల యాభై ఏడు మాత్రమే)** |
| | **సెక్యూరిటీ ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూరిటీ ఆస్తుల వివరణ:** గుంటూరు జిల్లా, గుంటూర్ ఉప జిల్లా, గుంటూరు మున్సిపాలిటీ పరిధిలో, గుంటూరు సిటీలోని టి.ఎస్.నెం. 915, అసెస్‌మెంట్ నెం. 11460, వార్డు నెం. 5, బ్లాక్ నెం. 5తో డోర్ నెం. 5-64-6/ఎలో గల ఆవరణములో 46.25 చ॥గ॥ల విస్తీర్ణము గల సైట్‌లో 300 చ॥అ॥లతో ఆర్‌సిసి కలిగిన గృహము యావదాస్తి. సరిహద్దులు:తూర్పు: బాబావలి ఆస్తి -22 అడుగులు, పడమర: మున్సిపల్ కార్పొరేషన్ రోడ్డు -18.9 అడుగులు, ఉత్తరం: ఉమ్మడి గల్లి-18.9 అడుగులు, దక్షిణం: గల్లి బజార్-19 అడుగులు, | | |
| 39 | 1. శ్రీమతి మౌనిక మోత ....రుణగ్రహీత, 2. శ్రీ మొత ప్రభాకర్ రావ్ ....సహ-రుణగ్రహీత, నివాసం: రామనగ ఏపురుపాలెం, రామనగ, ఎపిఎస్ఆర్‌టిసి డిపో దగ్గర, చీరాల, ఆంధ్రప్రదేశ్ - 523166. దరఖాస్తు నెం. **AP/GNT/CHRL/A000000185 & రూ. 6,00,000/-.** | 03-07-2025 | **16-07-2025, రూ. 5,88,027/- (రూపాయలు ఐదు లక్షల ఎనభై ఎనిమిది వేల ఇరవై ఏడు మాత్రమే)** |
| | **సెక్యూరిటీ ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూరిటీ ఆస్తుల వివరణ:** ప్రస్తుతం బాపట్ల జిల్లా, పాత ప్రకాశం జిల్లా, ఎస్ఆర్ఓ చీరాల, చీరాల మం॥, ఈపురుపాలెం గ్రా॥, ఈపురుపాలెం గ్రామ పంచాయతీ ఏరియాలోని అసెస్‌మెంట్ నెం. 1740, సర్వే నెం. 497లో డోర్ నెం. 7-240తో గల ఆవరణములో 159.5 చ॥గ॥లు లేదా 133.98 చ॥మీ॥ల విస్తీర్ణములో 575 చ॥అ॥ల విస్తీర్ణముతో గల ఆర్‌సిసి భవనము మరియు భూమి యావదాస్తితో పాటు అనుబోగ హక్కులు అదనము. సరిహద్దులు: తూర్పు:మోత మహాలక్ష్మి గృహము -43.06 అడుగులు, దక్షిణం: ఆంబోతుల ప్రసాద్ గృహము-33 అడుగులు, పడమర: పంచాయతీ బజార్ -43.06 అడుగులు, ఉత్తరం: పంచాయతీ బజార్ -33.00 అడుగులు, | | |
| 40 | 1. శ్రీ సాయి వెంకట రమణ పల్లపు ....రుణగ్రహీత, 2. శ్రీమతి పల్లపు ద్వారక ....సహ-రుణగ్రహీత, నివాసం: డి.నెం. 2-4/1, డి.నెం. 829/3, బేతపూడి పంచాయతీ, మురుకొనపాడు గ్రామం, బాపట్ల, ఫ్లవర్ మార్కెట్, బాపట్ల, ఆంధ్రప్రదేశ్ - 522101. దరఖాస్తు నెం. **AP/GNT/CHRL/A000000380 & రూ. 9,00,000/-.** | 03-07-2025 | **16-07-2025, రూ. 8,98,910/- (రూపాయలు ఎనిమిది లక్షల తొంభై ఎనిమిది వేల తొమ్మిది వందల పది మాత్రమే)** |
| | **సెక్యూరిటీ ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూరిటీ ఆస్తుల వివరణ:** గుంటూరు జిల్లా, గుంటూరు ఉపజిల్లా, గుంటూరు మున్సిపాలిటీ ఏరియా, గుంటూరు సిటీలో టి.ఎస్.నెం. 915, అసెస్‌మెంట్ నెం. 11460, వార్డు నెం. 5, బ్లాక్ నెం. 5, డోర్ నెం. 5-64-6/ఎతో గల ఆవరణములో 46.25 చ॥గ॥ల విస్తీర్ణము గల సైట్‌లో 300 చ॥అ॥లతో ఆర్‌సిసి గృహము యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: బాబావలి ఆస్తి-22 అడుగులు, పడమర: మున్సిపల్ కార్పొరేషన్ రోడ్డు-18.9 అడుగులు, ఉత్తరం: ఉమ్మడి గల్లి-18.9 అడుగులు, దక్షిణం: గల్లి బజార్-19 అడుగులు. | | |
| 41 | 1. శ్రీ కృపారావ్ దండుప్రోలు ....రుణగ్రహీత, 2. శ్రీమతి గోపిక దండుప్రోలు ....సహ-రుణగ్రహీత, నివాసం: డి.నెం. 51, రాం నగర్ అడివి, బాపట్ల, ఆంధ్రప్రదేశ్ - 522101. దరఖాస్తు నెం. **AP/GNT/CHRL/A000000096 & రూ. 6,50,000/-.** | 03-07-2025 | **16-07-2025, రూ. 6,23,218/- (రూపాయలు ఆరు లక్షల ఇరవై మూడు వేల రెండు వందల పద్దెనిమిది మాత్రమే)** |
| | **సెక్యూరిటీ ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూరిటీ ఆస్తుల వివరణ:** బాపట్ల జిల్లా, బాపట్ల రిజిస్ట్రేషన్ జిల్లా, బాపట్ల ఎస్ఆర్ఓ, బాపట్ల మం॥, అడవి గ్రా॥, అడవి గ్రా॥ పంచాయతీ ఏరియా, రాంనగర్ గ్రా॥లోని అసెస్‌మెంట్ నెం. 625, డోర్ నెం. 4-7, డి.నెం. 690లో 150.23 చ॥గ॥లు లేదా 1261.19 చ॥మీ॥ల విస్తీర్ణముతో గ్రౌండ్ ఫ్లోర్‌లో నిర్మించిన అర్.సి.సి. భవనము మరియు భూమి యావదాస్తితోపాటు అనుబోగ హక్కులు అదనము. సరిహద్దులు: తూర్పు: కొక్కొలిగడ్డ ఏడుకొండలు కు చెందిన సైట్ మరియు ఇల్లు-33.6 అడుగులు, దక్షిణం: వల్లభనేని మీరా సాహెబ్ కు చెందిన సైట్ మరియు ఇల్లు-40 అడుగులు, పడమర: పంచాయతీ రోడ్డు -33 అడుగులు, ఉత్తరం: మోపిదేవి సామ్రాజ్యం కు చెందిన సైట్ మరియు ఇల్లు-41 అడుగులు. | | |
| 42 | 1. శ్రీ కాళ్యాణ్ చల్లా ....రుణగ్రహీత, 2. శ్రీమతి చల్లా కనక దుర్గ ....సహ-రుణగ్రహీత, నివాసం: వేటపాలెం, పోలేరమ్మ టెంపుల్, ఆంధ్రప్రదేశ్ - 523187. దరఖాస్తు నెం. **AP-GNT-CHRL-A000000287 & రూ. 5,50,000/-.** | 03-07-2025 | **16-07-2025, రూ. 5,49,874/- (రూపాయలు ఐదు లక్షల నలభై తొమ్మిది వేల ఎనిమిది వందల డెబ్బై నాలుగు మాత్రమే** |
| | **సెక్యూరిటీ ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూరిటీ ఆస్తుల వివరణ:** బాపట్ల జిల్లా, చీరాల ఉప జిల్లా, వేటపాలెం మం॥, దేశాయిపేట గ్రామ పంచాయతీ, వేటపాలెం గ్రా॥, అనుమల్లిపేట ఏరియా వద్ద సర్వే నెం. 156లో 550 చ॥అ॥ల ఆర్‌సిసి డాబా ఇంటితో పాటు డోర్ నెం. 541లో గల గృహము యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: పసుపులేటి రామానుజమ్మ ఆస్తికి వెనుక వైపు 4-00 అడుగుల వెడల్పు తో సొంత బాట-22-00 అడుగులు, దక్షిణం: చల్లా శ్రీనివాస రావ్ ఆస్తి-35-10 అడుగులు, పడమర: అడుసుమల్లి వాసు ఆస్తి 28-00 అడుగులు, ఉత్తరం: కటకం వెంకటమహాలక్ష్మి 39-00 అడుగులు. | | |

పైన పేర్కొన్న రుణగ్రహీత/లు సెక్షన్ 13(2) క్రింద నోటీసు జారీ చేసిన తేదీ నుండి 60 రోజుల వ్యవధిలోపు బకాయిలను చెల్లించాలని సూచించబడింది. విఫలమైన యెడల సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌పోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2) క్రింద పైన పేర్కొన్న తేదీ నుండి నోటీసు జారీ చేసిన 60 రోజుల గడువు ముగిసిన తరువాత తదుపరి చర్యలు తీసుకోబడతాయి.

**తేది: 06.08.2025, ప్రదేశం: ఆంధ్రప్రదేశ్,** **సం/- అధీకృత అధికారి, హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్.**


# దేశానికి ఆదర్శంగా పి-4 కార్యక్రమం

- అధికారులకు సిఎం చంద్రబాబు సూచన

**అమరావతి, ఆగస్టు 5(నినాదం):** పేదరిక నిర్మూలనకు రాష్ట్రంలో చేపట్టిన పీ-4 కార్యక్రమం దేశానికి ఆదర్శంగా నిలుస్తుందని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. బంగారు కుటుంబాలకు మెరుగైన జీవన ప్రమాణాలే లక్ష్యమని చెప్పారు. సచివాలయంలో పీ-4 కార్యక్రమంపై మంత్రి పయ్యావుల కేశవ్, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు, అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సీఎం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పీ-4 కార్యక్రమాన్ని ఈ నెల 19 నుంచి అమలు చేయాలని నిర్ణయించినట్లు- సీఎం తెలిపారు. మార్గదర్శుల ఎంపికలో ఎక్కడా వ్యతిరేకత రాకూడదన్నారు. మార్గదర్శుల నుంచి చిన్న అసూయ పేదలకు కొండంత అండ అవుతుంది. బంగారు కుటుంబాలకు కావాల్సింది భావోద్వేగాలతో కూడిన బంధం, చేయూత మాత్రమే. సీఎస్ఆర్ నిధులతో బిల్ గేట్స్‌తో పాటు- వేదాంత లాంటి సంస్థలు పనిచేస్తున్నాయి. వీటికి మించి కుటు-ంబాలను ఆదుకోవడటమే లక్ష్యంగా పీ-4 కార్యక్రమం చేపట్టాం. ప్రజలే ఆస్తిగా జీరో పావర్టీ మిషన్ అమలు చేస్తున్నాం. బంగారు కుటు-ంబాలను ఆదుకోవడంలో మార్గదర్శుల ఎంపిక పూర్తిగా స్వచ్ఛందంగానే జరుగుతుంది. ఎక్కడా ఎవరినీ బలవంతం చేయొద్దని అన్నారు. మంచి కార్యక్రమాలు అడ్డుకునేందుకు కొందరు ప్రయత్నిస్తారు. ప్రజల్లో దీనిపై వ్యతిరేకత తెచ్చేందుకు ప్రయత్నాలు చేస్తారు. గతంలో జన్మభూమి, శ్రమదానం ఇలా ఏ కార్యక్రమం చేపట్టినా ఇదే విధంగా విమర్శించారు. కొందరికి ఆర్థిక వనరులున్నా పేదల్ని ఆదుకోవడానికి మనసు రాదు. కొందరికి మనసు ఉన్నా సమయం ఉండకపోవచ్చు. అలాంటి వారిని గుర్తించాలి. ఇవాళ బంగారు కుటుంబంలో సాయం పొందిన వారే.. రేపు మార్గదర్శి అవ్వొచ్చు. ప్రభుత్వం ఇచ్చే సంక్షేమ పథకాలు అందుకుంటూనే బంగారు కుటుంబాలకు పీ-4 ద్వారా అదనపు సాయం అందుతుంది. విదేశాల్లో ఉన్న ఎన్ఆర్ఐలు, పారిశ్రామిక వేత్తలను కలిసి వారిలో ఆలోచనలు రేకెత్తించాలని అన్నారు. ఇప్పటి వరకు 9,37,913 బంగారు కుటుంబాల ఎంపిక పూర్తయింది. 1,03,938 మందిని మార్గదర్శులుగా గుర్తించాం. రాష్ట్రవ్యాప్తంగా 10లక్షల కుటు-ంబాలకు ఉన్న అవసరాలను ప్రాధాన్యత క్రమంలో గుర్తించాం. 11 ప్రశ్నలతో వివరాలు నమోదు చేసి ఏఐతో విశ్లేషించాం. 31 శాతం మంది ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, 22 శాతం మంది వైద్య చికిత్సలకు సంబంధించి, 9 శాతం మంది తమ చిన్న చిన్న వ్యాపారాలను మరింత పెంచుకోవడానికి అవకాశం కల్పించాలని కోరారు. బంగారు కుటు-ంబాలను దత్తత తీసుకోవడంతోపాటు- గ్రామాలు, మండలాల వారీగా దత్తత తీసుకునేందుకు కొందరు ముందుకొస్తున్నారు. ఇప్పటికే 250 కుటు-ంబాలను దత్తత తీసుకోవడంతోపాటు- ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు అమలు చేస్తున్నాయని సీఎం చంద్రబాబు తెలిపారు.


## నేడు ఏపీ కేబినేట్ సమావేశం : ఉచిత బస్సు పథకంపై చర్చ

**అమరావతి, ఆగస్టు 5(నినాదం):** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన బుధవారం ఆంధ్రప్రదేశ్ కేబినెట్ సమావేశం జరగనుంది.. సచివాలయంలో జరిగిన ఈ కేబినెట్ సమావేశంలో పలు కీలక అంశాలపై మంత్రివర్గం చర్చించి ఆమోదం తెలపనుంది. ముఖ్యంగా.. ఎంతోకాలంగా ఎదురుచూస్తోన్న మహిళలకు ప్రభుత్వం శుభవార్త చెప్పబోతోంది. కేబినెట్ సమావేశంలో మహిళల ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణంపై చర్చించబోతున్నారు.. ఆర్టీసీ బస్సుల్లో మహిళల ఉచిత ప్రయాణానికి సంబంధించి అధికారికంగా పేరు ఖరారు చేసి ప్రకటన చేయనుంది ప్రభుత్వం.. పలు సంస్థలకు భూ కేటాయింపులపై కూడా చర్చించనున్నారు. నాలా చట్ట సవరణకు సంబంధించి కేబినెట్ లో చర్చిస్తారు.. ఎల్ఆర్ఎస్.. బీఆర్ఎస్‌పై కూడా కేబినెట్‌లో చర్చించే అవకాశం ఉంది.. సీఎం అండ్ టీం సింగపూర్ టూర్‌పై చర్చించనుంది మంత్రివర్గం.. ఇక, కేబినెట్ సమావేశం తర్వాత తాజా పరిణామాలపై సీఎం చంద్రబాబు మంత్రులతో చర్చించనున్నారు. లిక్కర్ కేసులు.. నగదు బయట పడడం.. అరెస్ట్ లకు సంబంధించి కూడా చర్చించనున్నారు.. కాగా, స్వాతంత్య దినోత్సవం సందర్భంగా ఆగస్టు 15వ తేదీ నుంచి రాష్ట్రంలోని మహిళలందరికి ఉచిత బస్సు సౌకర్యాన్ని కల్పించేందుకు సిద్ధమైంది కూటమి ప్రభుత్వం.. దీనిపై ఇప్పటికే అధికారులు ఎక్సర్‌సైజ్ పూర్తి చేశారు. అంతర్రాష్ట్ర పరిధిలో ఎక్కడి నుంచి ఎక్కడికైనా మహిళలు జీరో టికెట్‌తో ఉచితంగా ప్రయాణించేలా చర్యలు తీసుకుంటున్నారు. మహిళా ఉద్యోగులు, ట్రాన్స్‌జెండర్లకు కూడా ఈ సౌకర్యం కల్పించబోతున్నారు. మొత్తం బస్సుల్లో 74 శాతం బస్సులున్న పల్లె వెలుగు, అల్ట్రా పల్లెవెలుగు, సిటీ ఆర్డినరీ, ఎక్స్‌ప్రెస్, మెట్రో ఎక్స్‌ప్రెస్ కేటగిరీ బస్సుల్లో ఈ ఉచిత ప్రయాణం కల్పిస్తున్నామని ఇప్పటికే రవాణాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి వెల్లడిరచారు.. ఆధార్, ఓటర్ ఐడీ, రేషన్ కార్డుల్లో ఏదైనా ఒకటి చూపించినా మహిళలకు బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం ఉంటుంది.

# కన్నడనాట అత్యాచార కాండ !

ధర్మస్థలి. ప్రజ్వల్ రేవణ్ణ ఈ రెండు పేర్లు దేశానికి ఇప్పుడు బాగా తెలిసి పోయాయి. ముఖ్యంగా కర్ణాటక ప్రజల నోళ్లల్లో నిత్యం నానుతున్న పేర్లుగా చెప్పుకోవాలి. రెండూ ఒకే తరహా కేసులుగా చూడొచ్చు. ధర్మస్థలిలో అమ్మాయిలపై అత్యాచారం చేసి చంపేస్తున్నారని, అదృశ్యం అయిన కేసుల్లో ఇప్పటికి ఆచూకీ దక్కలేదని గుర్తించారు. అనేకమంది అమ్మాయిల మరణాలు ఇప్పటికీ మిస్టరీగానే ఉన్నాయి. ఒకరిద్దరు మాత్రమే ఫిర్యాదు చేశారు. వాటిపై చర్యలు తీసుకోలేదు. ఈ విషయంలో నాటి బిజెపి ప్రభుత్వం, నేటి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దగా సీరియస్‌గా లేవు. అందుకే ప్రజల్లో ఉన్న సీరియస్ నెస్ ఇక్కడ కానరావడం లేదు. అందుకే దర్యాప్తు నత్తనడకన సాగిస్తున్నారు. సిట్‌ను వేసినా పెద్దగా ఉపయోగం లేదన్న చర్చ కూడా మొదలయ్యింది. ధర్మస్థలి వ్యవహారంలో పెద్ద తలకాయలు ఉన్నాయని, మాఫియా ఉందని అంటున్నారు. బాగా పలుకుబడి ఉన్న వ్యక్తుల ప్రమేయం ఉండడంతోనే అసలు నిజాలు బయటకు రావడం లేదని తెలుస్తోంది. అయితే ఈ కుంభస్థలం ఎప్పుడో బద్దలు కాక తప్పదు. మాజీ సానిటేషన్ ఉద్యోగి ఇచ్చిన ఫిర్యాదుతో కొంత కదలిక వచ్చినా, పాలకుల్లో ఏ మాత్రం చిత్తశుద్ధి లోపించినా దర్యాప్తు ముందుకు సాగదు. ఇకపోతే ప్రజ్వల్ రేవణ్ణ గురించి ప్రత్యేకంగా చెప్పుకోవాలి. ఓ మాజీ ప్రధాని దేవెగౌడ కుమారుడిగా, ఎంపిగా సాగించిన అత్యాచారకాండ అంతాఇంతా కాదు. దీనిపై చర్చించడం కూడా అనవసరం. ఇలాంటి దుర్మార్గుల పాపం పండి జైలు శిక్ష పడిరది. లేకపోతే మరింతగా విర్రవీగేవారు. ఎన్డీఏ కూటమి పార్టీ జెడిఎస్ మాజీ ఎంపి ప్రజ్వల్ రేవణ్ణపై లైంగిక దాడి కేసులు నమోదైనప్పుడు కనీసమాత్రంగా కేంద్రం స్పందించలేదు. ప్రజ్వల్ తీర్పును స్వాగతించలేదు. న్యాయస్థానం శిక్ష విధించాక కూడా మోడీ నుంచి కాని, బిజెపి నుంచికాని ఎలాంటి స్పందన లేదంటే మహిళలపై నేరాలకు పాల్పడ్డ వారికి మద్దతిచ్చినట్లుగా భావించాలి. ప్రజ్వల్‌పై ఒక కేసులోనే శిక్ష పడిరది. మరిన్ని కేసులు విచారణలో ఉన్నాయి. వాటిలోనూ బాధితులకు న్యాయం జరిగేలా, నిందితులకు శిక్ష పడేలా అన్ని వ్యవస్థలూ పని చేయాలి. రాజకీయ పలుకుబడి, డబ్బు ఉన్న ప్రజ్వల్ పైకోర్టులను ఆశ్రయించే అవకాశం లేక పోలేదు. తప్పించుకోకుండా పోలీసులు, బాధితులు అప్రమత్తంగా ఉండాలి. ఇకపోతే కేసు వివరాల్లోకి వెళితే..ప్రజ్వల్ రేవణ్ణ నిజంగానే ఓ దుర్మార్గుడు. ఎందరో మహిళల మానాలను దోచుకున్న దుండగుడు. అతనికి జీవితఖైదు విధించడం సరైనదే. దీనిపై దేశవ్యాప్తంగా చర్చ జరాలి. ఇకపోతే రేవణ్ణ కేసులు చూస్తే ఆశ్చర్యం కలగకమానదు. ఇంట్లో పనిమనిషిపై పలుమార్లు అత్యాచారం జరిపిన కేసులో అభియోగాలు రుజువు కావడంతో మాజీ ఎంపి ప్రజ్వల్ రేవణ్ణకు బెంగళూరు ప్రజా ప్రతినిధుల న్యాయస్థానం జీవిత ఖైదు విధించింది. ప్రజ్వల్‌ను దోషిగా నిర్ధారించిన కోర్టు, యావజ్జీవంతోపాటు 11.35 లక్షల రూపాయల జరిమానా విధించి, దానిలో 11 లక్షలు బాధితురాలికి చెల్లించాలని కోర్టు ఆదేశించింది. మహిళలను కట్టుబానిసలుగా, వారిని సెక్స్ వర్కర్లుగా చూస్తున్న ప్రస్తుత సమయంలో న్యాయస్థానం వెలువరించిన ఈ తీర్పు మహిళలకు ఆశాకిరణం. రోజురోజుకు స్త్రీలపై అఘాయిత్యాల పరంపర కొనసాగుతున్న వేళ మహిళల్లో ఆత్మవిశ్వాసం నింపిందనే చెప్పాలి. ప్రజ్వల్‌పై మూడు లైంగిక దాడి కేసులు, ఒక లైంగిక వేధింపుల కేసు నమోదుకాగా మొదటి కేసులోనే శిక్ష పడిరది. మిగతా కేసులు విచారణలో ఉన్నాయి. మైసూర్ ఆర్‌కె నగర్‌కు చెందిన ఒక

సంపాదకీయం



మహిళ తనపై ఫాంహౌస్‌లో ప్రజ్వల్ పలుమార్లు అత్యాచారం చేశాడని ఫిర్యాదు చేయడంతో తొలికేసు నమోదైంది. గత సార్వత్రిక ఎన్నికల్లో రెండవ తడవ హసన్ నియోజకవర్గం నుంచి ప్రజ్వల్ ఎంపి అభ్యర్థిగా పోటీ చేశారు. పోలింగ్ ముగిశాక కేసు నమోదు కావడంతో జర్మనీకి పారి పోయాడు. ప్రత్యేక దర్యాప్తు బృందం అతన్ని స్వదేశానికి రప్పించి గతేడాది మే 31న అరెస్ట్ చేసింది. అప్పటి నుంచి రిమాండ్ ఖైదీగా ప్రజ్వల్ జైలు ఊచలు లెక్కిస్తున్నాడు. కేసు దర్యాప్తు సమయంలో సిట్ కనుగొన్న విషయాలు విస్తుగొల్పేలా ఉన్నాయి. ప్రజ్వల్ రేవణ్ణ ప్రజాప్రతినిధిగా సమస్యలపై తన దగ్గరకొచ్చే మహిళలపై లైంగికదాడికి ఒడిగట్టాడు. బెదిరించో బలవంతంగానో లోబరుచుకునో లైంగిక దాడులకు బరితెగించాడు. అత్యాచారం చేసిన ప్రతిసారీ తన ఐ-ఫోన్‌లో ఆ దృశ్యాలను తానే రికార్డు చేసుకున్నాడు. అటువంటి రెండు వేలకు పైచిలుకు వీడియోల ను దర్యాప్తు సందర్భంగా ప్రజ్వల్ ఫోన్‌లో కనుగొన్నారు. అవి మార్ఫింగ్ వీడియోలుగా, రాజకీయ కుట్రగా ప్రజ్వల్ బుకాయించి,తప్పించుకోచూశాడు. అయితే అధునాతన సాంకేతిక పరిజ్ఞానం సహాయంతో వీడియోలను విదేశాలకు పంపి, ఫోరెన్సిక్ పరీక్షలు చేయించి నిజమైనవేనని నిర్ధారించారు. కేవలం 14 మాసాల్లోనే కేసు ఛేదించడం వెనుక దర్యాప్తు అధికారుల కృషి, కోర్టులో వాదనల సందర్భంగా ప్రాసిక్యూషన్ కనబరిచిన చాకచక్యం అభినందించాల్సిందే. ఇవన్నీ కలిసి ప్రజ్వల్‌ను బోనులో దోషిగా నిలబెట్టాయి. అన్నింటికీ మించినది న్యాయం కోసం, దోషికి శిక్ష పడాలని బాధితురాలు కన బర్చిన పట్టుదల మహిళాలోకానికి స్ఫూర్తినిస్తుంది. ప్రజ్వల్ రేవణ్ణ సాదాసీదా యువకుడు కాదు. కర్ణాటక రాజకీయాలను శాసిస్తున్న కుటుంబానికి చెందిన మాజీ ఎంపి. ఆయన తాత దేవెగౌడ మాజీ ప్రధాని, పినతండ్రి కుమార స్వామి కేంద్ర మంత్రి, తండ్రి మాజీ రాష్ట్ర మంత్రి, ప్రస్తుత ఎంఎల్ఎ హెచ్‌డి రేవణ్ణ, తల్లి భవానీ గతంలో కార్పొరేటర్, సోదరుడు సూరజ్ ఎంఎల్ఎ. ఇంతమంది రాజకీయ కుటుంబంలో ఉన్న ప్రజల్వల్ తనకు తిరుగులేదని భావించాడు. అత్యాచార బాధితురాలిని అపహరించిన ప్రజ్వల్ తల్లి భవానీపైనా కేసు , ప్రజ్వల్ తండ్రి హెచ్‌డి రేవణ్ణపై కూడా లైంగిక వేధింపుల ఆరోపణల కేసు నమోదయ్యాయంటే బాధితులను ప్రజ్వల్ కుటుంబం తమ రాజకీయ పలుకుబడితో ఏ స్థాయిలో భయభ్రాంతులకు గురి చేసిందో తెలుస్తుంది. అయితే పాపం పండిరది. ప్రజ్వలు ఎంతగా మొత్తుకున్నా సాక్ష్యాలు బలంగా ఉన్నాయి. అత్యాచారాలు చేసి పైశాచికానందం పొంది, వాటిని సెల్ ఫోన్లలో వీడియోలు తీసి మురిసి పోయిన ప్రజ్వల్ లాంటి వారికి జీవిత ఖైదు సరిపోదు. అలాగే ధర్మస్థలిపైనా నిజాయితీగా విచారణ జరగాలి. అప్పుడే ప్రజల్లో భరోసా వస్తుంది. కర్నాటక కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్దని చాటుకోవడానికి ఇదో మంచి అవకాశం. రాజ్యాంగం పుస్తకాన్నిపట్టుకు తిరుగుతున్న రాహుల్ ఈ విషయంలో తమ ప్రభుత్వంపై ఒత్తిడి పెంచి ధర్మస్థలి విషయంలోనూ నిగ్గు తేలేలా చేస్తే మంచిది.

# తెలంగాణ ఉద్యమ సేనాని జయశంకర్ సార్



ఆగస్టు 6న జయశంకర్ సర్ జయంతి సందర్భంగా) తెలంగాన ఉద్యమ నేతగా,రాష్ట్ర ఏర్పాటులో కీలక పాత్ర పోషించి నీళ్లు, నిధులు,ఉద్యోగాలు,నియామ కాలలో తెలంగాన రాష్ట్రం నష్ట పోయింది అంటూ పలు సమావేశాలలో తన గొంతుక ని వినిపించిన తెలంగాన ఉద్యమ మాష్టారు ఆచార్య కొత్తపల్లి జయ శంకర్. వీరు 1934 వ సంవత్సరము ఆగస్ట్ 6 వ తేదీన ఉమ్మడి వరంగల్ జిల్లా లోని ఆత్మకూర్ మండలం అక్కంపేట గ్రామంలో మహాలక్ష్మి,లక్ష్మి కాంతా రావు దంపతులకి జన్మించాడు. తెలుగు, ఉర్దూ, ఆంగ్ల, హిందీ భాషలలో మంచి ప్రావీణ్యం గల జయశంకర్ తెలంగాన ఉద్యమానికి తన జీవితాన్ని అంకితం చేసిన ఆజన్మ బ్రమ్మచారిగా జీవించారు.వీరు విశ్వ బ్రామ్మన కులం లో జన్మించారు. బెనారస్ యూనివర్శిటీ నుండి ఆర్థిక శాస్త్రం లో పట్ట పుచ్చుకున్న వీరు ఉస్మానియా విశ్వ విద్యాలయంలో పి.హెచ్.డి పూర్తి చేసారు.1975 నుండి 1979 వరకు సి.కే.యం కాలేజీ ప్రిన్సిపల్ గా పనిచేశారు.1979 నుండి 91 వరకు కాకతీయ విశ్వ విద్యాలయం రిజిస్ట్రార్ గా,1991 నుండి 1994 వరకు కాకతీయ విశ్వవిద్యాలయం ఉప కులపతి గా సేవలు అందించారు.పాటశాల దశ లోనే నాయకుడిగా ఎదిగిన వీరు ఇడ్లీ సాంబర్ గో బ్యాక్ అంటూ నినాదాలు చేసారు.1952 లో నాన్ ముల్కీ ఉద్యమంలో క్రియాశీల పాత్ర పోషించినారు.1954 లో విశాలాంధ్ర ప్రతిపాదనని ఎండగట్టిన ధీశాలి. 1969 లో తెలంగాన తొలి దశ ఉద్యమంలో క్రియాశీల పాత్ర పోషించినారు. తరవాత 1995 మలి దశ ఉద్యమంలో మార్గ నిర్దేశకుడిగా, వెన్నెముకగా నిలిచారు. తెలంగాణలోని ప్రతి పల్లె ఆయన మాటలతో తెలంగాణ ఉద్యమానికి ఊపిరి ఊధినది. ప్రతి పల్లె, పట్టణం తిరిగారు. ఊరూరా తెలంగాణ నినాదాన్ని విశ్వవ్యాప్తం చేశారు. జాతీయ, అంతర్జాతీయ సమావేశాల లో తెలంగాణ ఉద్యమ స్వరూపాన్ని వివరించారు. తెలంగాణకు జరుగుతున్న అన్యాయాన్ని లెక్కలతో సహా ప్రజల ముందు ఉంచి తెలంగాణ రాష్ట్ర ఆవశ్యకతను వివరించారు. "మా వనరులు మాకు ఉన్నాయి మా వనరులపై మాకు పూర్తి అధికారం కావాలి" అని నొక్కి వక్కాణించారు. యాచక దశ నుంచి శాసన దశకు తెలంగాణ రావాలె, మా తెలంగాణ రాష్ట్రం మాకు కావాలి అంటూ విన్నవించారు. తెలంగాణ లో అభివృద్ధి నత్త నడకన కొనసాగుతూ వుంది.నీళ్ల లో మన వాటా తేలిన తర్వాత జల వనరుల విశయం లో స్వేచ్ఛ వుంటూవుంది. స్వయం పాలనలో శ్వాసిస్థాం,ఇతరుల పాలనలో యాచిస్తూ వున్నాం. నిజాం నవాబు కాలంలో ఇక్కడ గొలుసు చెరువులే వుండేవి.కావాలని వానిని నాశనం చేసారు.తెలంగాన వస్తే ఈ చెరువులను పునరుద్దరించాలి అని పలు సమావేశాల్లో చెప్పినారు.2001 ఏప్రిల్ 27 న టి.ఆర్.యస్ పార్టీ ఏర్పాటు అయిన తర్వాత ఈ రాష్ట్ర ఏర్పాటుకు సరి అయిన నాయకుడిగా కే.సి.ఆర్ ను గుర్తించి పార్టీలకి అతీతంగా ముందుకు వెళ్ళాలని కోరిన వ్యక్తి జయశంకర్ మాత్రమే.2009 నవంబరు 29 న కే.సి.ఆర్ ఆమరణ దీక్ష,2009 డిసెంబర్ 4 న శ్రీకాంత చారి ఆత్మాహుతి, ఈ ప్రాంత ప్రజలను కలచి వేసింది. ఉద్యమం వైపు పరుగులు పెట్టించింధి.2009 డిసెంబరు 9 న అప్పటి హోం మంత్రి చిదంబరం ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు కు ప్రకటన చేయడం తర్వాత ఆంధ్రా వారి ఒత్తిడులకు తలొగ్గి 2009 డిసెంబరు 23 న శాసన సభ తీర్మాణం ద్వార రాష్ట్ర ప్రక్రియ ప్రారంభం చేస్తామని ప్రకటించారు. ఆ సమయం లో తెలంగానలో ఆందోళనలు ప్రారంభం అయినాయి. ఈ విషయంలో జయశంకర్ సర్ తీవ్ర స్థాయిలో మనస్తాపం చెంధినారు. పల్లె, పట్టణం ను ఉద్యమం వైపు మళ్లించి సామాజిక రాజీనామాలు, ఛలో అసంబ్లీ ఉద్యమ కార్యక్రమాలకు కేంద్ర బిందువు గా నిలిచారు. తెలంగాన మేధావులతో చర్చించి, కవులు, కళాకారులు, రచయితలు, ఉపాధ్యాయ ఉద్యోగులు, జర్నలిస్టులు, వివిధ పార్టీల ప్రతినిధులు,అన్ని కుల సంఘాలను ఏకం చేసి ఉద్యమాన్ని ముందుకి తీసుకు పోయారు.పుట్టుక నీది, చావు నీది, బ్రతుకు అంతా దేశానిధి అని చెప్పిన కాళోజీ మాటను నిజం చేసి బతుకు అంతా తెలంగాణాధి అని చెప్పినారు. మా తెలంగాన మాకు కావాలే,50 యెల్లుగా ఇదె మా ఆకాంక్ష.ఇదే శ్వాస,స్వప్నం,ఇదే జీవితం అని చెప్పిన మడమ తిప్పని యోధులు వీరు.తెలంగాన రాష్ట్రం రావాలి అప్పుడే నేను మరణిస్తా అని చెప్పిన త్యాగశీలి వీరు.అమరుల త్యాగాలు,బలిధానాలు, ఉద్యమ భావాలు గుర్తించి కేంద్ర ప్రభుత్వం 2014 మార్చి 4 న ఒక విడుదల చేసింది. జూన్ 2 ,2014 నుండి రాష్ట్ర అవతరణ దినోత్సవం జరుపుకోవాలని చెప్పడం జరిగింది.తర్వాత భారతదేశంలో 29వ రాష్ట్రంగా తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించింది తెలంగాణ తెలంగాణ రాష్ట్రానికి చూడకుండానే జయశంకర్ సార్ గొంతు క్యాన్సర్తో బాధపడుతూ 2011 జూన్ 21వ తేదీన కన్నుమూశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జయశంకర్ గారి సేవలను గుర్తించి ఆయన పేరు మీద జయశంకర్ అగ్రికల్చరల్ యూనివర్సిటీ మరియు జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఏర్పాటు చేసింది .విద్యారంగంలో ప్రతి ఏటా జూన్ నెలలో జరిగే బడి పండుగకు జయశంకర్ బడిబాట నామకరణం చేశారు. ప్రభుత్వం చేపడుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాలకు జయశంకర్ గారి పేరు పెట్టడం అభినందనీయం, ప్రశంసనీయం. వారి జన్మదినం ఆగస్టు ఆరవ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా పల్లె, పట్టణం అన్న తేడా లేకుండా వారి జయంతి నిర్వహించుకోవడం మన భాధ్యత. వారి సేవలను స్మరించుకుందాం. వారి కాంస్య విగ్రహాలని అన్ని జిల్లాల్లో, మండలాలలో ఏర్పాటు చేయాలి. జోహార్లు జయశంకర్ సర్, జోహార్లు .ప్రతీ ఒక్కరు వారి జీవిత చరిత్ర చదివి స్పూర్తిని పొంధుధాం. వారి ఉద్యమం అందరికి స్పూర్తి.

**కామిడి సతీష్ రెడ్డి,**
**ములుగు పల్లి ఉన్నత పాఠశాల.**
**9848445134.**

# తెలంగాణ ఏర్పాటులో సుష్మా కీలక పాత్ర




తెలంగాణ బిల్లు లోక్‌సభలో ఆమోదం పొందడంలో సుష్మా స్వరాజ్ కీలకపాత్ర పోషించారు. ఆమె జన్మదిన సందర్భంగా సుష్మా పాత్ర గురించి ఒక్కసారి మననం చేసుకుందాం. 2014 ఫిబ్రవరి 18వ తేదీ. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటుకు ఆంధ్రప్రదేశ్ పునర్ వ్యవస్థీకరణ బిల్లును లోక్‌సభలో ప్రవేశపెట్టిన రోజు. తెలంగాణ బిల్లుకు సభలో మూడింట రెండొంతుల మెజార్టీ కావాలి. దీనికి ఓటింగ్ కూడా జరపాల్సి ఉంటుంది. దీంతో సెక్రటరీ జనరల్ నిబంధనలు వివరిస్తూ.. సభకు నిరాటంకంగా అంతరాయాలు కలుగుతున్నప్పుడు, అధికార, ప్రతిపక్ష పార్టీలు అంగీకరిస్తే హెడ్ కౌంట్ (ఎంపీలను నిలబెట్టి, లెక్కించడం) సరిపోతుందని చెప్పారు. దీంతో సుష్మా స్వరాజ్ నిర్ణయం కీలకమైంది. ఆమె అంగీకరిస్తేనే స్పీకర్ మీరాకుమార్ ఈ పద్ధతికి ఒప్పుకునేలా కనిపించారు. సుష్మా స్వరాజ్ దానికి అంగీకరించారు. 'మీరు బిల్లు పెట్టండి. నేను లేచి నిలబడి మాట్లాడతాను. తర్వాత హోం మంత్రిని ఒక్కొక్క క్లాజు చదువుకుంటూ వెళ్లమనండి. అలాగే ఓటింగ్ కూడా పెట్టండి' అని సూచించారు. దీనికి అంతా అంగీకరించారు. లోక్‌సభలో తెలంగాణ బిల్లుపై చర్చ సందర్భంగా ప్రతిపక్ష నాయకురాలి హోదాలో సుష్మా స్వరాజ్ ప్రసంగించగా, కాంగ్రెస్ పార్టీ తరపున జైపాల్ రెడ్డి ప్రసంగించారు. బిల్లును ప్రవేశపెట్టిన హోం మంత్రి సుశీల్ కుమార్ షిండేతో కలిపి చర్చలో ప్రసంగించింది మొత్తం ముగ్గురు మాత్రమే.ఈ సందర్భంగా ఆ నాడు తెలంగాణ బిల్లపై సుష్మా స్వరాజ్ ప్రసంగం ఇలా ఉంది.. "ధన్యవాదాలు అధ్యక్ష జీ. ఆంధ్రప్రదేశ్ పునర్‌నిర్మాణ బిల్లును ఆమోదం కోసం ఇప్పుడే హోం మంత్రి ప్రవేశపెట్టారు. మా పార్టీ తరపు నుంచి ఆ బిల్లుకు మద్దతు ఇచ్చేందుకు నేను నిలబడ్డాను. ఈ బిల్లుకు మేం మద్దతు ఇవ్వటమే కాదు. ఇది పాసయ్యేలా ఓట్లు కూడా వేస్తాం. ఎందుకంటే ఇది మా విశ్వసనీయతతో ముడిపడిన విషయం. కేంద్ర ప్రభుత్వం తెలంగాణ ఏర్పాటుకు బిల్లును తీసుకొస్తే, బీజేపీ మద్దతు ఇచ్చి దాన్ని ఆమోదించేలా చేస్తుందని పార్లమెంటు బయట, పార్లమెంటు లోపల, తెలంగాణలోను, తెలంగాణ వెలుపల కూడా మేం ఎన్నోసార్లు డిమాండ్ చేశాం. అంతే కాదు, ఒకవేళ కేంద్ర ప్రభుత్వం కనుక బిల్లును తీసుకురాకపోతే, మా ప్రభుత్వం ఏర్పడిన వంద రోజుల్లో తెలంగాణను ఏర్పాటు చేస్తాం అని కూడా హామీ ఇచ్చాం. అధ్యక్ష జీ.. మీరే సాక్ష్మి మీరు ఇదే స్థానంలో కూర్చున్నారు. నేను ఇక్కడి నుంచే మాట్లాడాను. తెలంగాణ కోసం ఆత్మాహుతి చేసుకుంటున్న పిల్లలకు విజ్ఞప్తి చేస్తూ తెలుగులో చెప్పాను. 'తెలంగాణ కోసం బలిదానం వద్దు. తెలంగాణ చూడటానికి బతకాలి. బతకాలి' అని. ఇప్పుడు ఈ బిల్లు వారి స్వప్నాలను సాకారం చేసేందుకు వచ్చింది. ఇప్పుడు దీన్ని వ్యతిరేకించి ఆ పిల్లల పట్ల విశ్వాస ఘాతుకానికి ఎలా పాల్పడతాం? కాబట్టే, మొత్తం విపక్షాలన్నీ వ్యతిరేకిస్తున్నప్పటికీ మేం నిలబడి ఈ బిల్లుకు మద్దతు ఇస్తున్నాం. ఎందుకంటే తెలంగాణ ఏర్పడాలన్న ఆ పిల్లల స్వప్నం నిజం కావాలని. నేను కొన్ని విషయాలను రికార్డుల్లోకి తీసుకు రావాలను కుంటున్నాను. నా తొలి ఫిర్యాదు కాంగ్రెస్ అధిష్టానంపైన. సోనియా జీ నావైపు చూడటం లేదు. కానీ, ఆమె సభలోనే ఉన్నారు. నా తొలి ఫిర్యాదు మీమీదే సోనియా జీ. తెలంగాణ ఇస్తామని 2004లో మీరు వాగ్దానం చేశారు. 2014 వచ్చింది. మీ ప్రభుత్వం తొలి దఫా (2004-2009)లో ఏమీ చేయలేదు. రెండో దఫా (2009-2014)లో సైతం, 15వ లోక్‌సభ చివరి సమావేశం, చివరి వారంలో మీరు బిల్లును తీసుకొచ్చారు. 21వ తేదీన సమావేశాలు ముగుస్తాయి. ఈరోజు 18. కేవలం మూడు రోజులే మిగిలి ఉన్నాయి. మీరు విషయాన్ని లాగుతూ, లాగుతూ.. ఇక్కడి దాకా తీసుకొచ్చారు. ఎలా తీసుకొచ్చారంటే.. మీ పార్టీ వాళ్లు కూడా దీన్ని అంగీకరించట్లేదు. మీరు మీ పార్టీ వాళ్లనే ఒప్పించలేక పోయారు, మీరు మీ మంత్రులనే ఒప్పించలేక పోయారు, మీరు మీ ముఖ్యమంత్రిని కూడా ఒప్పించలేక పోయారు. అధ్యక్ష జీ, ఏ సభా ఇలాంటి దృశ్యం చూసి ఉండదు. ప్రధానమంత్రి సభలో కూర్చుని ఉన్నారు. ఆయన మంత్రిమండలి లోని సభ్యుడు వెల్‌లో నిలబడ్డారు. కాంగ్రెస్ అధ్యక్షురాలు సభలో కూర్చుని ఉన్నారు. అయినా ఫర్వాలేదంటూ ఆ పార్టీ సభ్యులు వెల్‌లోకి వచ్చి నిలబడ్డారు. ఆ పార్టీ ముఖ్యమంత్రి ధర్నాలో కూర్చున్నారు. ప్రధాన మంత్రి క్యాబినెట్‌లో బిల్లును ఆమోదిస్తే.. వాళ్ల ముఖ్యమంత్రి దాన్ని వ్యతిరేకించి వెనక్కి పంపించారు. ఇలాంటి దృశ్యాలను ఈ సభలో చూస్తున్నాం. అధ్యక్ష జీ మేం కూడా మూడు రాష్ట్రాలను ఏర్పాటు చేశాం. అద్వాణీ ఇప్పుడు సభలో లేరు. కానీ, అప్పుడు ఆయన హోం శాఖ మంత్రి. ఆయన హయాంలోనే మూడు రాష్ట్రాలు ఏర్పాటయ్యాయి. ఒక్క రక్తపు చుక్క కూడా చిందలేదు. ఒక్క క్షణం కూడా సభలో అశాంతి లేదు. పూర్తి శాంతి, ఉత్సాహాలతో మూడు రాష్ట్రాల ఏర్పాటు జరిగింది. మూడు రాష్ట్రాలూ ఇప్పుడు అభివృద్ధి పథంలో నడుస్తున్నాయి. ఇప్పుడు పార్టీలన్నీ విడిపోయాయి, సీమాంధ్ర, తెలంగాణ నాయకులు ఒకచోట కూర్చోవడం లేదు, నామా నాగేశ్వరరావు ఉన్నారు. ఆయన్ను నేను శాండ్ విచ్ అంటుంటాను. తెలంగాణ ప్రజలతో కలసి వస్తుంటారు. తెలంగాణను వ్యతిరేకించే వారితో కూడా కలసి వస్తుంటారు. కాంగ్రెస్ పార్టీది కూడా ఇదే పరిస్థితి. జగన్ పార్టీ పరిస్థితి కూడా ఇదే. అన్ని పార్టీలూ విడిపోయాయి.'' ''నేను గర్వంగా చెప్పగలను.. ఇప్పుడు కూడా బీజేపీ సీమాంధ్ర, తెలంగాణ నాయకులు మాత్రం కలసికట్టుగా కూర్చుని, సమస్య పరిష్కారానికి ప్రయత్నిస్తున్నారు. బీజేపీ సీమాంధ్ర నాయకులు, కార్యకర్తలు చెబుతున్నారు.. తెలంగాణ ఏర్పాటు చేయాలి. హైదరాబాద్ కూడా తెలంగాణకే చెందాలి. కానీ, మాకు కూడా న్యాయం చేయండి' అని. న్యాయం కోసం వాళ్లు ఏం కోరుకుంటున్నారు? హైదరాబాద్‌లో రూ.1500 కోట్ల మిగులు ఆదాయం ఉంటే దాంతో తెలంగాణకు మేలు జరుగుతుంది. మరి కోస్తాంధ్ర, రాయలసీమకు జరిగే నష్టాన్ని ఎవరు పూడ్చుతారు? దాన్ని కేంద్ర ప్రభుత్వమే పూడ్చాలి. హోం మంత్రి హామీతో ఇది నెరవేరదు. నిధులు ఇచ్చే ఏర్పాటు చేయండి. వారి నష్టాన్ని పూడ్చే మాట చెప్పండి. మరోమాట వారు చెబుతున్నారు. హైదరాబాద్‌లో 148 సంస్థలు ఉన్నాయి, పదేళ్లపాటు అది సంయుక్త రాజధాని. కానీ, సీమాంధ్రలో ఏర్పాటు కావాల్సిన సంస్థలకు సూత్రప్రాయంగా ప్రణాళికా సంఘం నుంచి అనుమతి ఇవ్వండి. వాటికి టోకెన్ అమౌంట్‌గా కొంత నిధులు ఇవ్వండి. మధ్యంతర బడ్జెట్ రూపంలో వాటిని నిధులు సమకూర్చండి. వారు చెబుతున్న మూడో మాట.. పోలవరం ప్రాజెక్టుకు జాతీయ హోదా అంటున్నారు. దానికోసం మండలాల బదిలీ జరగాల్సి ఉంది. దీనిపై వెంకయ్య నాయుడు సమక్షంలో వారి మధ్య ఒక ఒప్పందం కుదిరింది. ఈ మేరకు జైరామ్ రమేశ్ లేఖ మా వద్ద ఉంది. కానీ, దీన్ని క్యాబినెట్‌లో మార్చేశారు. ఒప్పందం ప్రకారం వాటిని బదిలీ చేయండి. అందుకే అధ్యక్ష జీ.. తెలంగాణ ఏర్పాటు కావాలి. హైదరాబాద్ కూడా తెలంగాణలోనే ఉండాలి. అయితే, సీమాంధ్ర వారికి కూడా న్యాయం జరగాలి. అందుకే ఇవన్నీ బిల్లులో ఉండాలి. ఇది నా కోరిక. ఈ బిల్లులో గవర్నర్‌కు అధికారాలను కట్టబెట్టారు. ఇలాంటి శక్తులు ఇవ్వాలంటే రాజ్యాంగాన్ని మార్చాల్సి ఉంటుంది. సాధారణ బిల్లుతో పాటు రాజ్యాంగ సవరణ బిల్లును కూడా తీసుకొస్తే మేం మద్దతు ఇస్తామని ప్రభుత్వానికి చెప్పాం. లోపాల బిల్లు తీసుకురావొద్దు.. అసలైన బిల్లు తీసుకురండి అని చెప్పాం. ఈ బిల్లు ఆమోదం పొందగానే బయటకు వెళ్లి పాటలు పాడతారు. "కాంగ్రెస్ తెలంగాణ ఇచ్చింది. సోనియా అమ్మ తెలంగాణ ఇచ్చింది" అంటారు. సోనియా అమ్మను గుర్తుంచుకుంటే.. ఈ చిన్నమ్మను కూడా గుర్తుంచుకోండి. తెలంగాణకు మద్దతు ఇస్తామని మా పార్టీ జాతీయ అధ్యక్షుడు రాజ్‌నాథ్ సింగ్ హామీ ఇచ్చారు కాబట్టి, జన చేతన యాత్రలో మా సీనియర్ నాయకుడు అద్వాణీ మాట ఇచ్చారు. కాబట్టి మేం ఈ బిల్లుకు మద్దతు ఇస్తున్నాం. హోం మంత్రి సమాధానం ఇచ్చేప్పుడు సీమాంధ్రకు న్యాయం చేయాలని నేను చెప్పినవన్నీ ఈ బిల్లులో పెట్టాలని నేను కోరుతున్నాను. అలా సీమాంధ్రులు కూడా సంతోషిస్తారు. ఒకవేళ అలా చేయకుంటే.. రాబోయే ప్రభుత్వం మాదే. మేం న్యాయం చేస్తాం అని నేను ఇక్కడ నిలబడి చెబుతున్నాను. సీమాంధ్రవాళ్లూ.. బాధపడకండి. మీ భద్రతకు మాది పూచీ. ఈ హామీ ఇస్తూ నేను ఈ బిల్లుకు మద్దతు పలుకుతున్నాను. ఈ బిల్లు ఆమోదానికి మద్దతు తెలుపుతున్నాను. ధన్యవాదాలు." బిల్లు ఆమోదం పొందిన తర్వాత పార్లమెంటు భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సుష్మా స్వరాజ్ మాట్లాడుతూ, "బిల్లును సభలో పెట్టాలి. బిల్లు పెట్టడం ద్వారా తెలంగాణ వారిని, దాన్ని ఆమోదించకుండా సీమాంధ్ర వారిని సంతృప్తిపర్చాలి'. ఇదే కాంగ్రెస్ ప్లాన్. ఇది మాకు స్పష్టంగా అర్థమయ్యింది. దీంతో సభలో ఆందోళనలు జరుగుతున్నా సరే మేం బిల్లుకు మద్దతు ఇవ్వాలని నిర్ణయించుకున్నాం. అందుకే మేం మా వైఖరిని మార్చుకున్నాం. బిల్లుకు మద్దతు ఇచ్చాం' అని చెప్పారు.

**రామ కిష్టయ్య సంగన భట్ల... 9440595494**

# ఢిల్లీలో టెస్లా రెండో అడుగు

### ముంబై తరవాత ప్రారంభానికి సిద్ధం - 11న షోరూమ్ ప్రారంభానికి నిర్ణయం



**న్యూఢిల్లీ, (నినాదం):** ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ కు చెందిన లగ్జరీ ఎలక్ట్రిక్ కార్ల తయారీ దిగ్గజం టెస్లా అధికారికంగా భారత విపణిలోకి ఇప్పటికే అడుగుపెట్టింది. గత నెల 15న ఆర్థిక రాజధాని ముంబైలో తొలి షోరూంను ప్రారంభించింది. ఇప్పుడు రెండో షోరూం ప్రారంభించేందుకు టెస్లా సిద్ధమైంది. దేశ రాజధాని ఢల్లీలో తన సెకెండ్ షోరూంను తెరవబోతోంది. ఢల్లీలోని ఇందిరా గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయానికి సమీపంలో గల ఏరో సిటీలో టెస్లా సెకెండ్ షోరూంను ఆగస్టు 11న ఓపెన్ చేయనుంది. ఇందుకోసం వరల్డ్‌మార్క్ కాంప్లెక్స్‌లో 4,000 చదరపు అడుగుల స్థలాన్ని టెస్లా సంస్థ లీజుకు తీసుకున్నట్లు తెలిసింది. పార్కింగ్ సౌకర్యాలుగల ఈ షోరూమ్ స్పేస్‌కుగాను నెలకు రూ.25 లక్షలు అద్దె చెల్లించేలా కంపెనీ ప్రమోటర్, బిలియనీర్ ఎలాన్ మస్క్ డీల్ కుదుర్చుకున్నట్లు తెలిసింది. ప్రస్తుతం ఎలక్ట్రిక్ కార్లలో అత్యధిక అమ్మకాలతో రికార్డు నెలకొల్పిన 'వై' మోడల్ కార్లను భారత వినియోగదారులకు అందుబాటులోకి తెచ్చింది . రియర్‌వీల్ డ్రైవ్, లాంగ్ రేంజ్ వేరియంట్ కార్లను అమ్మకానికి ఉంచింది. ఇక ధర విషయానికొస్తే రియర్-వీల్ డ్రైవ్ (ఆర్‌డబ్ల్యూడీ) వేరియంట్ ధర రూ. 59.89 లక్షలు, లాంగ్-రేంజ్ ఆర్‌డబ్ల్యూడీ వేరియంట్ ధరను రూ. 67.89 లక్షలుగా నిర్ణయించింది. వీటి 'ఆన్ రోడ్' ధరల్ని పరిశీలిస్తే ఆన్ రోడ్ ధర రూ. 61.07 లక్షలుకాగా, లాంగ్‌రేంజ్ వెర్షన్ ఆన్-రోడ్ ధర రూ. 69.15 లక్షలుగా ఉంది. టెస్లా అధికారిక వెబ్‌సైట్ ప్రకారం, ఇందులో 18 శాతం జీఎస్టీతో సహా రూ. 50,000 అడ్మినిస్ట్రేషన్, సర్వీస్ ఫీజు కూడా ఉంటుంది. ఈ వాహనాలు చైనాలోని టెస్లా షాంఘై గిగాఫ్యాక్టరీ నుంచి దిగుమతయ్యాయి. ఈ వై మోడల్ వేరియంట్ ధరలు అమెరికాలో 44,990 డాలర్లు (భారత కరెన్సీలో రూ.38.63 లక్షలు), చైనాలో 2,63,500 యువాన్ (రూ.31.57 లక్షలు), జర్మనీలో 45,970 యూరోలు (రూ.46.09 లక్షలు)గా ఉన్నాయి. వీటితో పోలిస్తే భారత్‌లోనే ఈ వై మోడల్ ధరలు అధికం కావడం గమనార్హం. దిగుమతి సుంకం, లాజిస్టిక్స్ ఖర్చులే ధర పెరుగుదలకు కారణంగా తెలుస్తోంది. అయితే టెస్లాపై మోజుతో ఇండియాలో మార్కెట్ పెరుగుతందని భావిస్తున్నారు.

# గువ్వలా ఎగిరిపోతున్న బాలరాజు


### కాంగ్రెస్ వైపు అడుగులు వేస్తున్నట్లుచర్చ



మహబూబ్‌నగర్: ఉమ్మడి పాలమూరు జిల్లాకు చెందిన అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు రాజీనామా చేయడం వెనక ఏమై ఉంటుందా అని అంతా చర్చిస్తున్నారు. ఇప్పుడే బిఆర్‌ఎస్‌కు రాజీనా మా చేయడంలో ఆంతర్యమేమిటో తెలియడం లేదు. అయితే ఆయన అధికార కాంగ్రెస్‌లోకి వెళతారన్న ప్రచారం కూడా ఉంది. ఇకపోతే బీఆర్ఎస్ పార్టీపై అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు షాకింగ్ కామెంట్స్ చేశారు. భవిష్యత్తులో బీజేపీతో బీఆర్ఎస్ పొత్తు ఉంటుందని ఆరోపించారు. ఎమ్మెల్సీ కవిత చెప్పినట్లుగానే పరిణామాలు ఉంటున్నాయని అన్నారు. బీఆర్ఎస్‌లో పరిణామాలు చూస్తుం టే పొత్తు పెట్టుకున్నా ఆశ్చర్యం లేదని ఆక్షేపించారు. బీఆర్ఎస్, బీజేపీ వ్యవహారంపై ఎమ్మెల్సీ కవిత లాంటి నేతలు కూడా చెప్పారని గుర్తుచేశారు. బీఆర్ఎస్‌లో తనకు భవిష్యత్తు లేదనే అసంతృప్తితోనే రాజీనా మా చేశానని చెప్పుకొచ్చారు. మంగళవారం గువ్వల బాలరాజు మా ట్లాడారు. ఈ సందర్భంగా బీజేపీ, కాంగ్రెస్ నేతలు తనకు టచ్‌లోకి వచ్చిన మాట వాస్తవమని గువ్వల బాలరాజు స్పష్టం చేశారు. అచ్చం పేట నియోజకవర్గం ప్రజల అభిప్రాయం మేరకు ఏ పార్టీలో చేరాలో నిర్ణయం తీసుకుంటా నని తెలిపారు. బీఎల్ సంతోష్‌ను తాను ఎప్పుడూ విమర్శించలేదని చెప్పుకొచ్చారు. అప్పట్లో బీఎల్ సంతోష్ ఎవరో కూడా తనకు తెలియదని గువ్వల బాలరాజు అన్నారు. కేసీఆర్ ఇచ్చిన టాస్క్‌ను మాత్రమే తాను పూర్తి చేశానని క్లారిటీ- ఇచ్చారు. బీఆర్ఎస్ నాయకత్వం.. ప్రజల్లో బలం లేని రెడీమేడ్ లీడర్స్‌ను నమ్ముకుంటుందని వ్యాఖ్యానించారు. జనరల్ నియోజకవర్గాల్లో దళితులకు సీట్లు ఇచ్చే దమ్ము బీఆర్ఎస్‌కు ఉందా? అని ప్రశ్నల వర్షం కురిపించారు. ఏడాదిన్నర కాలంగా బీఆర్ఎస్‌లో తనకు ప్రాధాన్యం తగ్గించారని గువ్వల బాలరాజు ఆవేదన వ్యక్తం చేశారు. గువ్వల బాలరాజు బీఆర్ఎస్ కార్యకర్తతో మాట్లాడినట్లుగా ఓ ఫోన్ కాల్ వైరల్ అవుతోంది. ఈ ఫోన్ కాల్‌లో ఏం మాట్లాడరంటే.. 'బీజేపీతో బీఆర్ఎస్ పొత్తు పెట్టుకుంటుందని లేదా విలీనం అవుతుందనే వార్తలు వస్తున్నాయి. అలాంటప్పుడు మన అభ్యర్థిత్వం ఎగిరిపోతుంది. గతంలో బీజేపీతో నేను పోరాటం చేశా. బీఆర్ఎస్ కంటే ముందే నా దారి నేను చూసుకుని.. బీజేపీలో కలవడం మంచిదని నిర్ణయం తీసుకున్నా. పార్టీలో నన్ను కాదని నాగర్ కర్నూల్ ఎంపీ టికెట్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమా ర్‌కు ఇచ్చారు. ఆ విషయం ఎంతో బాధించిందని గువ్వల బాలరాజు మాట్లాడుతున్నట్లుగా ప్రచారం జరుగుతోంది. దీనినిబట్టి ఆయన కాంగ్రెస్‌లో చేరడం ఖాయమని అంటున్నారు. ఇకపోతే జిల్లాకు చెంది న సిఎంగా రేవంత్ ఉండడంతో ఆయన అటువైపు మొగ్గు చూపుతున్నారని కూడా ప్రచారం. మొత్తంగా ఎటు వెళ్లినా ఇప్పటికిప్పుడు గువ్వ లకు వచ్చే ఉపయోగం ఏమీ ఉండకపోవ్చు.

## తెలంగాణ భీష్ముడు!

**...మణిపూసలు...**



వరంగల్లో పుట్టాడు
అన్య భాషలు నేర్చాడు
పోరాటమెంతో చేసి
తెలంగాణ తెచ్చినాడు!

విద్యాబుద్ధులు నేర్పెను
ఉద్యమాలు నడిపించెను
కష్టాలెన్ని ఎదురైన
తెలంగాణ కై బ్రతికెను!

విశాలాంధ్ర ఎండగట్టి
ఉద్యమాల బాటపట్టి
వీరుడై నిలిచెనురా
తెలంగాణ తెచ్చిపెట్టి!


ఉద్యమాల నేతగాను
తెలగాణ భీష్ముడిగాను
వెలుగును మన జయశంకర్
ప్రజలలో దేవుడిగాను!

ఎన్నెన్ని మార్గాలో
నవ్య రాష్ట్ర స్వప్నంలో
జయశంకర్ ముందుడెను
తెలంగాణ వాదనలో!



కె. ఆనంద్
ఎం.ఎ. తెలుగు, ప్రథమ సంవత్సరం
హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం

# డ్రైఫ్రూట్స్‌తో ఆరోగ్యం



## పోషకాలు పుష్కలం... ఖాళీ కడుపుతో తినడం మంచిది

## నానపెట్టిన ఫ్రూట్స్‌తో ప్రయోజనాలు

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):**
డ్రై ఫ్రూట్స్ తో అనేక ఆరోగ్య ప్రయోజనాలున్నాయి. వీటిలో పోషకాలు పుష్కలంగా లభిస్తాయి. డ్రై ఫ్రూట్స్ తినే సమయం కూడా ముఖ్యమే. ఉదయం ఖాళీ కడుపుతో తినడం మంచిది. చిక్కగా రాత్రివేళ తినకపోవడమే మంచిది. వీటిని నానబెట్టి తింటే జీర్ణ ప్రక్రియ మంచిగా జరుగుతుంది. అయితే వీటిని ప్రతి రోజు పరిమిత మోతాదులో తీసుకోవాలి.అతిగా తీసుకుంటే లాభమే కాకుండా ముప్పు కూడా ఉంది.

### బాదం



**మెదడు శక్తికి మూలం**
విటమిన్ E అధికంగా ఉంటుంది. నేచురల్ యాంటీ ఆక్సిడెంట్‌గా పనిచేస్తుంది. రోజూ 5-6 బాదం తినడం ఉత్తమం. చిరు నవ్వుతో ఆరోగ్యం ఇస్తుంది. గర్భిణులకు, పిల్లలకు చాలా మంచిది.

### వాల్‌నట్




**-హృదయానికి బలం**
ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్లు అధికంగా ఉంటాయి.
రక్తనాళాలను శుభ్రంగా ఉంచుతాయి. కోలెస్ట్రాల్‌ను తగ్గించే గుణం ఉంది.
రోజుకు 2-3 వాల్‌నట్ తినాలి. పెద్దల ఆరోగ్యానికి ఇది పుష్కలంగా సహాయపడుతుంది.

### ఖర్జూరం



**-సహజ చక్కెర భాండాగారం**
ఇనుము, ఫైబర్, పొటాషియంతో నిండిన పండు. రక్తహీనత నివారించడంలో సహాయ పడుతుంది. దీర్ఘకాలిక అలసటను తగ్గిస్తుంది. రోజుకు 2-3 ఖర్జూరాలు తినాలి. పిల్లలకు శక్తినిస్తాయి, వృద్ధులకు ఒత్తిడిని తగ్గిస్తాయి.

### పిస్తా



హృదయానికి హెల్తీ ఫ్యాట్స్, విటమిన్ ఏ 6 సమృద్ధిగా లభిస్తాయి. కనుల ఆరోగ్యానికి మేలు చేస్తుంది. రక్తనాళాల ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది.
రోజుకు 5-6 పిస్తా తినడం మంచిది. శరీర బరువునూ నియంత్రించడంలో సహాయపడుతుంది.

### అత్తి పండు (అంజీర్)



జీర్ణవ్యవస్థకు ఫైబర్ అధికంగా ఉండి మలబద్ధకాన్ని తగ్గిస్తుంది.
హార్మోన్ల సమతుల్యతను మెరుగుపరుస్తుంది.
బోన్ హెల్త్‌కూ మేలు చేస్తుంది.
రోజుకి 2 అత్తి పండ్లు తినాలి. ఇది సహజమైన మలబద్ధక నివారణ పండు.

### కిస్మిస్



రక్తానికి బలం
ఐరన్, మగ్నీషియం అధికంగా ఉంటుంది.
రక్తహీనత నివారణలో ప్రధాన పాత్ర పోషిస్తుంది.
మహిళలకు ఇది ప్రత్యేకంగా ఉపయోగకరమైనది.
రోజుకి 10-12 కిస్మిస్ తినాలి. శక్తి పునరుత్పత్తికి సహాయపడుతుంది.

### చియా సీడ్స్



హై ఎనర్జీ ఫుడ్
ఒమేగా-3, ఫైబర్, ప్రోటీన్‌తో నిండిన విత్తనాలు.
జలంతో తినితే మెరుగైన ఫలితం. అలసట, నీరసం తగ్గుతాయి. రోజుకి 1 టీస్పూన్ చియా తీసుకోవాలి. వేడి లేదా చల్లటి నీటిలో నానబెట్టి తీసుకోవాలి.

### సన్‌ఫ్లవర్ సీడ్స్

చర్మ ఆరోగ్యానికి మేలు
విటమిన్ E అధికంగా ఉంది. చర్మాన్ని మెరిసేలా చేస్తుంది. యాంటీ ఆక్సిడెంట్లుగా పనిచేస్తాయి.
రోజుకు 1 టీస్పూన్ మోతాదులో తినాలి.
చర్మానికే కాక, మానసిక శక్తికీ సహాయపడతాయి.

### ఫ్లాక్స్ సీడ్స్ (అవిసె గింజలు)



గుండెకు శ్రేయస్సు
ఒమేగా-3 అధికంగా ఉండే విత్తనాలు. బీపీ, కొలెస్ట్రాల్ నియంత్రణలో సహాయ పడతాయి. రోజుకు 1 టీస్పూన్ వేడి చేసి పొడి చేసి తినాలి. ఆరోగ్యకరమైన హృదయానికి దోహదం చేస్తాయి. మహిళల హార్మోన్ల సమతుల్యతకూ ఉపయోగపడతాయి.

### ఖర్జూరాలు



సహజ ఐరన్ మూలం
బలహీనత, తలతిరుగులు నివారించడంలో ఉపయుక్తం. ఒక్కోరోజు రెండు తిన్నా చాలు. రక్తంలో హేమోగ్లోబిన్ పెరుగు తుంది. అన్ని వయస్సుల వారికి మంచిదే.
అన్ని కాలాల్లో తినవచ్చు.

### పెంప్కిన్ సీడ్స్ (గుమ్మడి గింజలు)



పురుష ఆరోగ్యానికి మేలు
జింక్ అధికంగా ఉంటుంది.
స్పెర్మ్ కౌంట్ పెంపు, ప్రోస్టేట్ ఆరోగ్యానికి తోడ్పాటు.
యాంటీఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి.
రోజుకి ఒక చిన్న గుప్పెడు తినాలి. పోటీ సమయంలో విద్యార్థులకు శక్తినిచ్చే ఆహారం.

### డ్రై ఏప్రికాట్



చర్మానికి పోషణ
బీటాకెరోటిన్, విటమిన్ A అధికంగా లభిస్తుంది.
దృష్టి లోపాలకు మేలు చేస్తుంది. చర్మాన్ని మృదువుగా ఉంచుతుంది.
రోజుకు 3%-%4 తినడం ఉత్తమం. కంటి ఆరోగ్యానికి చాలా ఉపయోగ పడుతుంది.

### రాగిలడ్డు



ఎముకల బలం కోసం
రాగి, బాదం, గుమ్మడి నూనెతో తయారు చేసిన లడ్డు. క్యాల్షియం, ఐరన్ సమృద్ధిగా అందుతుంది.
వృద్ధులకు, గర్భిణులకు మేలు చేస్తుంది. హెవీ ఫుడ్ అయినప్పటికీ పోషకంగా ఉంటుంది. శరీర బలం కోసం సహజ మార్గం.

### మిలెట్ డ్రై ఫ్రూట్ మిక్స్



సమగ్ర పోషణ
బాదం, పిస్తా, వాల్‌నట్ మిశ్రమం. వీటిని మిల్లెట్ మిశ్రమంతో కలిపితే ఆరోగ్యానికి డబుల్ లాభం.
పిల్లలు, వృద్ధుల ఆరోగ్యానికి సమగ్ర సహాయం. స్నాక్స్ రూపంలో తీసుకోవచ్చు. ఇది ఒక పూర్తి పోషకాహారం.

---

నినాదం మార్కెట్

## వందే భారత్ స్లీపర్ రైలు

# పట్టాలెక్కేది ఎప్పుడంటే...




భారతీయ రైల్వేలు త్వరలో తన సెమీ హై-స్పీడ్ రైళ్ల నెట్‌వర్క్‌కు కొత్త పేరును జోడించబోతున్నాయి. వందే భారత్ ఎక్స్‌ప్రెస్‌కు ఉన్న అపారమైన ప్రజాదరణ దృష్ట్యా, రైల్వేలు ఇప్పుడు వందే భారత్ స్లీపర్ రైలును ప్రారంభించాలని నిర్ణయించాయి.గుజరాత్‌లోని భావ్‌నగర్‌లో రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ వందే భారత్ స్లీపర్ రైలు సెప్టెంబర్ 2025 నుండి నడపడం ప్రారంభిస్తామని ప్రకటించారు. సుదూర ప్రయాణాల సమయంలో వందే భారత్‌లో సౌకర్యవంతమైన స్లీపర్ కోచ్ సౌకర్యాన్ని కోరుకునే ప్రయాణికులకు ఈ వార్త ప్రత్యేకమైనది.వందే భారత్ ఎక్స్‌ప్రెస్ దాని వేగం, ఆధునిక సౌకర్యాలకు ప్రసిద్ధి చెందింది. కానీ ఇప్పటివరకు ఇది చైర్ కార్ (సిట్టింగ్ సీట్) రైలుగా మాత్రమే నడుస్తోంది. సుదూర ప్రయాణాలలో కూర్చున్నప్పుడు ప్రయాణికులు ప్రయాణించడంలో అసౌకర్యాన్ని ఎదుర్కొనేవారు, అలాగే రాత్రిపూట ఈ సమస్య మరింత పెరిగేది. ఈ లోపాన్ని అధిగమించడానికి రైల్వేలు వందే భారత్ స్లీపర్ రైలును నడపడానికి సన్నాహాలు ప్రారంభించాయి. ఈ రైలు వచ్చే నెల అంటే సెప్టెంబర్ 2025 నుండి ట్రాక్‌పై ఎక్కనుందని రైల్వే మంత్రి స్పష్టం చేశారు. ఈ రైలు ట్రయల్ రన్ కూడా పూర్తయింది. ఇప్పుడు కొన్ని తుది సాంకేతిక పరీక్షలు, కమీషనింగ్ ప్రక్రియ జరుగుతోంది. ఈ ప్రక్రియ పూర్తయిన వెంటనే, రైలు ప్రయాణికులకు అందుబాటులోకి వస్తుంది. వందే భారత్ స్లీపర్ రైలులో ప్రత్యేకత ఏమిటి?
వందే భారత్ స్లీపర్ రైలును ఇంటిగ్రల్ కోచ్ ఫ్యాక్టరీ (భారత్ ఎర్త్ మూవర్స్ లిమిటెడ్) తయారు చేసింది. ఈ రైలు పూర్తిగా ఎయిర్ కండిషన్డ్‌గా ఉంటుంది. 16 కోచ్‌లు ఉంటాయి. ఈ కోచ్‌లను మూడు వర్గాలుగా విభజించారు.
AC ఫస్ట్ క్లాస్: అత్యంత ప్రీమియం, సౌకర్యవంతమైన కోచ్. దీనిలో ప్రయాణికులకు ప్రత్యేక సౌకర్యాలు లభిస్తాయి.
AC సెకండ్ టైర్: మిడిల్ లెవల్ కోచ్. ఇది సౌకర్యం, సౌలభ్యం, ఉత్తమంగా ఉంటుంది.
AC త్రీ టైర్: ఆర్థికంగా చౌకైనది. కానీ ఆధునిక సౌకర్యాలతో కూడిన కోచ్.
ఈ రైలులో ఒకేసారి 1128 మంది ప్రయాణికులు ప్రయాణించవచ్చు. ప్రతి కోచ్‌ను సుదూర ప్రయాణంలో కూడా ప్రయాణికులకు పూర్తి సౌకర్యం లభించే విధంగా రూపొందించారు.
ఈ సౌకర్యాలు వందే భారత్ స్లీపర్‌లో..
వందే భారత్ స్లీపర్ రైలులో ఇలాంటి అనేక సౌకర్యాలు ఉంటాయి. ఇవి ఇతర రైళ్ల కంటే భిన్నంగా ఉంటాయి. రైల్వేలు ఈ రైలును ఆధునిక సాంకేతికత, ప్రయాణికుల సౌకర్యాలతో అమర్చాయి.
**టచ్-ఫ్రీ బయో-వాక్యూమ్ టాయిలెట్:** పరిశుభ్రత, పరిశుభ్రతపై పూర్తి శ్రద్ధ పెట్టి కోచ్‌లను తయారు చేశారు.
**అటెండెంట్ బటన్:** ప్రయాణికులు ఏదైనా సహాయం కోసం వెంటనే అటెండెంట్‌కు కాల్ చేయవచ్చు.
**మాడ్యులర్ ప్యాంట్రీ:** ఆహారం, పానీయాల సౌకర్యాలను మరింత మెరుగుపర్చేలా సదుపాయాలున్నాయి.
**సీసీటీవీ:** భద్రత కోసం రైలులో సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు.
అయితే మొదటి వందే భారత్ స్లీపర్ రైలు ఏ మార్గాల్లో నడుస్తుందో రైల్వేలు ఇంకా స్పష్టం చేయలేదు. రైల్వే బోర్డు త్వరలో ఈ విషయంలో నిర్ణయం తీసుకుంటుంది. సుదూర ప్రయాణానికి డిమాండ్ ఎక్కువగా ఉన్న మార్గాల్లో ఈ రైలు నడుస్తుందని భావిస్తున్నారు. వీటిలో ఢిల్లీ-ముంబై, ఢిల్లీ-హౌరా లేదా ముంబై-అహ్మదాబాద్ వంటి రద్దీ మార్గాలు ఉండవచ్చు.

---

## రూ.5948 కోట్లతో..

# జియోని వెనక్కి నెట్టేసిన ఎయిర్‌టెల్..!

ప్రముఖ టెలికాం కంపెనీ భారతీ ఎయిర్‌టెల్ లిమిటెడ్ 2025-26 ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికంలో (ఏప్రిల్ నుండి జూన్ వరకు) అద్భుతమైన ఫలితాలు సాధించింది.ఈ త్రైమాసికంలో కంపెనీ రూ.5,948 కోట్ల ఏకీకృత నికర లాభాన్ని ఆర్జించింది. ఇది గత సంవత్సరం ఇదే త్రైమాసికం కంటే 43 శాతం ఎక్కువ. ఎయిర్‌టెల్ ఏకీకృత ఆదాయం కూడా బలమైన పెరుగుదలతో రూ.49,463 కోట్లకు చేరుకుంది. ఒక సంవత్సరం క్రితం జూన్ 2024 త్రైమాసికంలో ఈ సంఖ్య రూ.38,506 కోట్లు. దీని ప్రకారం.. వార్షిక ప్రాతిపదికన ఆదాయంలో 28 శాతం పెరుగుదల ఉంది. ఏటా మాత్రమే కాదు, కంపెనీ ఫలితాలు త్రైమాసిక ప్రాతిపదికన కూడా మెరుగ్గా ఉన్నాయి. జనవరి-మార్చి 2025 త్రైమాసికంతో పోలిస్తే ఈసారి ఆదాయంలో 3.3 శాతం పెరుగుదల ఉంది.
లాభాల్లో ఎయిర్‌టెల్‌దే అగ్రస్థానం..
ఈసారి టెలికాం రంగంలో లాభాల పరంగా ఎయిర్‌టెల్ బలమైన వృద్ధిని కనబరిచింది. ఏప్రిల్ నుండి జూన్ 2025 వరకు ఉన్న త్రైమాసికంలో, ఎయిర్‌టెల్ రూ.5,948 కోట్ల నికర లాభాన్ని ఆర్జించింది, ఇది గత సంవత్సరం ఇదే త్రైమాసికంలో వచ్చిన రూ.4,159 కోట్ల లాభం కంటే 43 శాతం ఎక్కువ. ఇక జియో విషయానికి వస్తే.. ఈ త్రైమాసికంలో కంపెనీ లాభం రూ.324.66 కోట్లు. గత సంవత్సరం ఇదే కాలంలో జియో రూ.312.63 కోట్ల లాభం అందుకుంది. జియో లాభం స్వల్పంగా మాత్రమే పెరిగింది. మనం గణాంకాలను పోల్చి చూస్తే, ఈసారి ఎయిర్‌టెల్ లాభంలో జియోను దాదాపు 18.3 రెట్లు వెనుకబడింది.ఈ త్రైమాసికంలో భారతీ ఎయిర్‌టెల్ కూడా ఆదాయాల పరంగా మంచి పనితీరును కనబరిచింది. ఏప్రిల్-జూన్ 2025 సమయంలో కంపెనీ తన వ్యాపారం ద్వారా రూ.49,463 కోట్ల ఆదాయాన్ని ఆర్జించింది. గత సంవత్సరం ఇదే కాలంలో సంపాదించిన రూ.38,506 కోట్ల కంటే ఇది 28 శాతం ఎక్కువ. త్రైమాసికం-త్రైమాసిక ప్రాతిపదికన కంపెనీ




ఆదాయాలు కూడా 3.3 శాతం పెరిగాయి.మరోవైపు ఈ త్రైమాసికంలో జియో ఫైనాన్షియల్ ఆదాయం రూ.612.46 కోట్లుగా ఉంది. గత సంవత్సరం రూ.417.82 కోట్లతో పోలిస్తే ఇది 46.6 శాతం పెరుగుదల. అంటే జియో వృద్ధి శాతం పరంగా కచ్చితంగా వేగంగా ఉంది, కానీ మొత్తం ఆదాయం గురించి మాట్లాడితే, ఎయిర్‌టెల్ స్కేల్ జియో ఫైనాన్షియల్ కంటే దాదాపు 80 రెట్లు పెద్దది. ఎయిర్‌టెల్ ఆదాయాలు భారతదేశానికే పరిమితం కాలేదు. ఈ త్రైమాసికంలో దేశంలో దాని ఆదాయం 2.3 శాతం పెరిగింది, ఆఫ్రికా 6.7 శాతం వృద్ధిని నమోదు చేసింది (స్థిరమైన కరెన్సీ ప్రాతిపదికన). ఎయిర్‌టెల్ ప్రపంచవ్యాప్త పరిధి మార్కెట్ పట్టు నిరంతరం బలపడుతున్నాయని ఇది స్పష్టంగా చూపిస్తుంది.

---

## టాటా, అంబానీ చేయలేనిది

# పతంజలి చేసింది..

దేశంలో అతిపెద్ద సంస్థాగత పెట్టుబడిదారు ఎల్ఐసి జూలై నెలలో రూ. 66 వేల కోట్ల నష్టాన్ని చవిచూసింది. ఈ నష్టాన్ని దేశంలోని పెద్ద బ్లూ చిప్ కంపెనీలు మాత్రమే చవిచూశాయి.వీటిలో ముఖేష్ అంబానీకి చెందిన రిలయన్స్ ఇండస్ట్రీస్, టాటా గ్రూప్‌లోని అతిపెద్ద కంపెనీ టిసిఎస్, యాక్సిస్ బ్యాంక్, హెచ్‌సిఎల్ టెక్నాలజీస్, ఇన్ఫోసిస్, కోటక్ మహీంద్రా బ్యాంక్, ఐడిబిఐ బ్యాంక్ మొదలైనవి ఉన్నాయి.
**పతంజలితో ఎల్ఐసీకి ఎంత బెనిఫిట్!**
దేశంలోని ప్రముఖ FMCG కంపెనీలలో ఒకటైన పతంజలి ఫుడ్స్ LICకి అంత రాబడిని ఇచ్చి ఉండకపోవచ్చు. కానీ LIC పోర్ట్‌ఫోలియోలో జూలై నెలలో పడిపోతున్న మార్కెట్‌లో LICకి రాబడిని ఇచ్చిన కంపెనీలలో పతంజలి ఉంది. స్టాక్ మార్కెట్ డేటా ప్రకారం.. జూలై నెలలో పతంజలి LICకి 14 శాతం రాబడిని ఇచ్చింది. మనం దానిని రూపాయలలో చూస్తే LIC పోర్ట్‌ఫోలియోలో పతంజలి పెట్టుబడి విలువ రూ. 768 కోట్లు పెరిగింది. పతంజలితో పాటు ICICI బ్యాంక్, HDFC బ్యాంక్ కూడా LICకి రాబడిని ఇచ్చాయి. మరోవైపు JSW స్టీల్, మారుతి సుజుకి, అంబుజా సిమెంట్స్ కూడా సానుకూల రాబడిని ఇచ్చాయి.
**జూలైలో పతంజలి ఎంత లాభం పొందింది?**
జూలైలో పతంజలి కంపెనీ భారీ లాభాలను ఆర్జించింది. జూన్ చివరి ట్రేడింగ్ రోజున పతంజలి ఫుడ్స్ షేర్లు రూ. 1,650.35 వద్ద ఉన్నాయి. జూలై 31న ఇది రూ. 1,882.40కి చేరుకుంది. అంటే పతంజలి స్టాక్ రూ. 232.05 పెరిగింది. కంపెనీ మార్కెట్ క్యాప్ మంచి పెరుగుదలను చూసింది. జూన్ 30న కంపెనీ వాల్యుయేషన్ రూ. 59,826.23 కోట్లు. జూలై 31న ఇది రూ. 68,238.19 కోట్లకు పెరిగింది. అంటే కంపెనీ వాల్యుయేషన్ ఒక నెలలో రూ. 8,411.96 కోట్లు పెరిగింది. కంపెనీ షేర్ల ప్రస్తుత స్థితిని పరిశీలిస్తే.. జూలై 5న మధ్యాహ్నం 12:20 గంటలకు కంపెనీ షేరు ఒక శాతం క్షీణతతో రూ.1,844.05 వద్ద ట్రేడవుతోంది.

---

# వచ్చిన సాలరీ వచ్చినట్టే అయిపోతుందా?

**-అయితే ఈ 50-30-20 రూల్ ఫాలో అయిపోండి..**



ఉద్యోగాలు చేసే చాలా మందికి ఒకటో తారీఖున ఎంత జీతం వచ్చినా ఐదు పది రోజుల్లోనే జీతం అంతా అయిపోయినట్లు అనిపిస్తుంది. నిజంగానే అయిపోతుంది కూడా. ఇంటి ఖర్చులని, రెంట్, ముఖ్యంగా ఈఎంఐలు, పిల్లల స్కూల్ ఖర్చులు..ఇలా చెప్పుకుంటూ పోతే లిస్ట్ పెద్దదే. కానీ వచ్చిన జీతాన్ని సక్రమంగా ఖర్చు చేయడంలో సరైన ప్లాన్‌ను అమలు చేస్తే జీతంలో ఎక్కువ మొత్తాన్ని పొదుపు చేయవచ్చు. అందుకోసం 50-30-20 అనే ప్లాన్‌ను అనుసరించాల్సి ఉంటుంది. అసలేంటీ 50-30-20 ప్లాన్.. ఇప్పుడు చూద్దాం..50-30-20.. అవసరాలు, కోరికలు, పొదుపులు. ఇక్కడ 50 శాతం అవసరాలకు, 30 శాతం కోరికలకు, 20 శాతం పొదుపులకు వెళుతుంది. ఫలవంతమైన డబ్బు పొదుపు, ఆర్థిక నిర్వహణ కోసం రూపొందించబడిన ఈ స్మార్ట్ వ్యూహాన్ని అమెరికన్ రాజకీయ నాయకురాలు ఎలిజబెత్ వారెన్ తన "ఆల్ యువర్ వర్త్: ది అల్టిమేట్ లైఫ్‌టైమ్ మనీ ప్లాన్" అనే పుస్తకంలో ప్రాచుర్యం పొందారు. ఈ సరళమైన నియమాన్ని భారతదేశం, ప్రపంచవ్యాప్తంగా జీతం పొందే ఉద్యోగులు గొప్ప ఫలితాలతో అమలు చేస్తున్నారు.దీని వలన వారు సమర్థవంతమైన బడ్జెట్‌ను రూపొందించడానికి, వారి ఆర్థిక అవసరాలు, భవిష్యత్తు లక్ష్యాలను జాగ్రత్తగా చూసుకునే స్థిరమైన పొదుపు ప్రణాళికను చేయడానికి వీలు కల్పిస్తున్నారు. మీ జీతాలను నిర్వహించడానికి అవసరాలు, కోరికలు, పొదుపు విధానం, వివరణాత్మక వివరణ ఇక్కడ ఉంది. అవసరాలు అంటే ఒక వ్యక్తి మనుగడకు అవసరమైన సేవలు. మీ అన్ని అవసరాలు, బాధ్యతలను కవర్ చేయడానికి మీ పన్ను తర్వాత జీతంలో 50 శాతం ఈ బ్రాకెట్‌లో కేటాయించాలని వారెన్ సలహా ఇచ్చారు. మీ అవసరాలు మీ బడ్జెట్‌ను మించిపోతే, ఆర్థిక మేధస్సు అనవసరమైన ఖర్చులను తగ్గించుకుని మీ జీవనశైలిని తిరిగి సర్దుబాటు చేసుకోవడం. అవసరాలకు ఉదాహరణలు అద్దె, కిరాణా సామాగ్రి, ఇతర యుటిలిటీలు, వైద్య సంరక్షణ, భీమా వరకు ఉంటాయి.మీరు ఖర్చు చేసే వస్తువులు తప్పనిసరిగా అవసరం లేనివి 'కోరుకునే' విభాగంలోకి వస్తాయి, ఇది మీ చేతి జీతంలో 30 శాతానికి మించి ఖర్చు చేయకూడదు. మీకు ఇష్టమైన రాక్‌స్టార్ కచేరీకి టిక్కెట్లు కొనడం లేదా లగ్జరీ కారు కొనడం వంటివి కావచ్చు. ఇవి మీకు భావోద్వేగ సంతృప్తినిచ్చే కోరికలు, కానీ మీ మనుగడను ప్రభావితం చేయవు.అత్యవసర పరిస్థితుల మధ్య భద్రతను నిర్ధారించడానికి లేదా భవిష్యత్తు లక్ష్యాన్ని సాధించడానికి మీరు మీ నికర ఆదాయంలో భద్రపరిచే భాగాన్ని పొదుపు అంటారు. జీతం పొందే ఉద్యోగులు తమ పన్ను తర్వాత ఆదాయంలో 20 శాతం ఈ బ్రాకెట్‌కు కేటాయించాలని ఆర్థిక నిపుణులు సూచిస్తున్నారు, ఇది భవిష్యత్తు కవరేజ్ మరియు భద్రత కోసం సాధారణ పొదుపులు మరియు పెట్టుబడులను ప్రోత్సహిస్తుంది. మీరు పొదుపు బ్యాంకు ఖాతాను నిర్వహించడం ద్వారా లేదా మంచి రాబడిని అందించే ప్రభుత్వ మరియు ప్రైవేట్ పొదుపు పథకాలలో పెట్టుబడి పెట్టడం ద్వారా ప్రారంభించవచ్చు.

## నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తా.. కూన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్, ఆగస్టు 5 (నినాదం):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సూరారం డివిజన్ షాపూర్ నగర్ మాజీ ఎమ్మెల్యే,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ తన నివాసం వద్ద నియోజకవర్గం నుండి వివిధ సమస్యల పరిష్కారానికి వచ్చిన ప్రజలతో కలిసి వాళ్ళ సమస్యలు అడిగి తెలుసుకున్నారు.అనంతరం నాయకులు,ప్రజల నుండి వచ్చిన ఆహ్వానాలు,వినతిపత్రాలు స్వీకరించి సానుకూలంగా స్పందించారు. నియోజకవర్గంలోని మున్సిపాలిటీ, కాలనీలు, బస్తీలాలలో ఉన్న సమస్యల పరిష్కారానికి అహర్నిశలు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఇంచార్జ్ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు సారథ్యంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గణనీయంగా అభివృద్ధి చెందుతుందన్నారు.ఈ కార్యక్రమం నియోజకవర్గం ప్రజలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## కుషాయిగూడ కూరగాయల మార్కెట్ పునర్నిర్మాణ పనులకు నిధులు మంజూరు



**నాచారం, ఆగస్టు 5 (నినాదం) :** కుషాయిగూడ కూరగాయల మార్కెట్ పునర్నిర్మాణ పనులకు 55 లక్షల రూపాయలు మంజూరు బొంతు శ్రీదేవి యాదవ్. కుషాయిగూడ కూరగాయల మార్కెట్ పై కప్పు అస్తవ్యస్తంగా ఉండటం వల్ల, దాని పునర్నిర్మాణం చేయాల్సిన అవసరం ఉందని గత కొన్ని రోజులుగా మార్కెట్ కమిటీ సభ్యులు కార్పొరేటర్ ని ఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జ్ పరమేశ్వర్ రెడ్డి ని కోరారు. పనులు మంజూరు చేయిస్తానని కార్పొరేటర్, ఇంచార్జ్ కమిటీ వారికి హామీ ఇవడం జరిగింది. పునర్నిర్మాణ పనులు శాంక్షన్ అయినా సందర్భంగా ఉప్పల్ ఇంచార్జి మందుముల పరమేశ్వర్ రెడ్డి, జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యురాలు, చర్లపల్లి కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ కలిసి మార్కెట్ పై కప్పు పనుల కోసం సంబంధిత ప్రొసీడింగ్స్ ను మార్కెట్ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాప్రా డివిజన్ కార్పొరేటర్ స్వర్ణరాజ్, మార్కెట్ కమిటీ సభ్యులు, ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఫలహారం బండ్ల ఊరేగింపులో పాల్గొన్న అనిల్ కుమార్



**నాచారం, ఆగస్టు 5 ( నినాదం) :** మల్లాపూర్ బోనాల పండుగ వేడుకల్లో భాగంగా మల్లాపూర్ డివిజన్ ఎన్ ఎస్ యు ఐ వర్కింగ్ ప్రెసిడెంట్ సాయి తేజ టీం బాయ్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన అమ్మవారి ఫలహారం బండి ఊరేగింపు కార్యక్రమానికి గ్రేటర్ హైదరాబాద్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నెమలి అనిల్ కుమార్ ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమిటీ మెంబర్స్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు స్థానికులు పాల్గొన్నారు.

## తల్లిపాలే బిడ్డకు అమృతం

### అల్వాల్ ప్రాజెక్టు సిడిపివో స్వాతి



**జవహర్‌నగర్, ఆగస్టు 5 (నినాదం):** తల్లిపాలె బిడ్డకు అమృతం లాంటివని పుట్టిన బిడ్డకు 24 గంటల్లోపు అంటే ముర్రుపాలు బలాన్ని చేకూర్చుతాయని ఆల్వాల్ ప్రాజెక్టు సిడిపివో స్వాతి అన్నారు. జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని నాచారం కాలనీలోని అంగడివాడి కేంద్రంలో తల్లిపాల వారోత్సవాన్ని పురస్కరించు కొని అంగన్వాడీ టీచర్ అనసూయ ఆధ్వర్యంలో మంగళవారం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిడిపిఓ స్వాతి హాజరై మాట్లాడుతూ తల్లిపాల ప్రాముఖ్యతపై సరైన అవగాహన లేకపోవడంతో పిల్లలు అనారోగ్యం బారిన పడుతున్నారని తల్లిపాలలో బిడ్డ ఎదుగుదలకు అవసరమైన పోషకాలు అందుతాయని అన్నారు. అంగన్వాడిలో చిన్నారులకు నైపుణ్యంతో కూడిన విద్యను అందిస్తున్నామని గర్భిణీలు ఆకుకూరలు పండ్లు వంటివి పోషకాలు కలిగిన బల వర్ధకమైన ఆహారాన్ని తీసుకోవాలని సూచించారు. అనంతరం గర్భిణీ స్త్రీలకు శ్రీమంతాలు చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సుష్మ, అంగన్వాడి సూపర్వైజర్ ధనలక్ష్మి, అంగన్వాడి సిబ్బంది చిన్నారులు పాల్గొన్నారు.

# సన్న బియ్యం గొప్ప వాళ్ళకే కాదు.. సామాన్యులకు సైతం

**అర్హులైన ప్రతి కుటుంబానికి రేషన్‌కార్డు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకాలు**

**నూతన రేషన్‌కార్డుల పంపిణీ సందర్భంగా**

**మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు**





**మేడ్చల్ మల్కాజిగిరి (ప్రతినిధి,ఆగస్టు5,(నినాదం):** రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్‌కార్డు అందించడమే ప్రజా ప్రభుత్వ సంకల్పమని రాష్ట్ర ఐటి,పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ, జిల్లా ఇంచార్జ్ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు అన్నారు.శుక్రవారం మేడ్చల్ నియోజకవర్గం మేడ్చల్ మండలంలోని అత్వెల్లిలో గల జిఎన్ఆర్ కన్వెన్షన్ హాల్‌లో శాసన మండలి సభ్యులు, ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ మను చౌదరిల తో కలిసి లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులు అందించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రజా పాలన ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాకంగా చేపట్టిన రేషన్ కార్డులు పంపిణీ చేయడం శుభ సూచకమని అన్నారు. తదనుగుణంగా అర్హులైన ప్రతి ఒక్కరికి ఆహార భద్రత కార్డులు ఇస్తున్నామని అన్నారు. అలాగే రాష్ట్రంలో రేషన్ కార్డుల పంపిణీ జరుగుతుందని రేషన్ కార్డుల ప్రక్రియ నిరంతరమని అన్నారు. ఈ సందర్భంగా జిల్లాలో రేషన్ కార్డులు పొందుతున్న లబ్ధిదారులందరికీ శుభాకాంక్షలు మంత్రి శుభాకాంక్షలు తెలిపారు. గొప్ప వాళ్ళే సన్న బియ్యం తినేవారు, ప్రస్తుత పేదలు కూడా సన్న బియ్యం తీనాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం రేషన్ కార్డుల పై ఒక్కొక్కరికి సుమారు 6 కేజీల చొప్పున సన్న బియ్యం ఇస్తున్నామని తెలిపారు. గత పాలకులుగత 10 సంవత్సరాలుగా అనేక మంది రేషన్ కార్డులకై ఎన్నో ఇబ్బందులు పడ్డారని ఇప్పుడు ఆ పరిస్థితులు లేవని అర్హులైన ప్రతి ఒక్కరికి రాజకీయాలకతీతంగా రేషన్ కార్డులు అందిస్తున్నామని అన్నారు. ఇప్పటి వరకు రేషన్ కార్డులు రాని వారు నేరుగా మీ-సేవా కేంద్రంలో దరఖాస్తులు చేసుకోవాలని అన్నారు. రాలేదని నిరుత్సాహపడవద్దని, రేషన్ కార్డులు పంపిణీ రాష్ట్రంలో నిరంతర ప్రక్రియ అని ఆయన పేర్కొన్నారు. జిల్లాలో సుమారు 40,082 వేల కొత్త రేషన్ కార్డులను జారీ చేస్తున్నామని, పాత రేషన్ కార్డులలో కొత్తగా సభ్యులను చేర్చడం, పేర్లు తొలగించడం వంటి మార్పులతో దాదాపు 82 వేల రేషన్ కార్డులను , మొత్తం 1 లక్ష 22 వేల కార్డులు పంపిణీ చేశారు, అతి త్వరలో ఇంకో 60 రేషన్ కార్డులను సిద్ధం చేసి, పంపిణీ చేస్తామని మంత్రి పేర్కొన్నారు. సుమారు 2 లక్షల రేషన్ కార్డులను మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లాలోని లబ్ధిదారులకు అందిస్తున్నట్లు తెలుపుతూ, రేషన్ కార్డు దారులు లబ్ధిపొందుతున్నట్లు తెలిపారు. పంపిణీ చేసిన రేషన్ కార్డుతో పాటు ఆరోగ్య శ్రీ కార్డు కూడా అమలు అవుతుందని తెలిపారు. రేషన్ డీలర్లు రేషన్ కార్డు దారులకు సన్న బియ్యం ఇచ్చే సమయంలో ఎలాంటి పొరపాట్లు తావులేకుండా చూడాలని సూచించారు.

రాష్ట్ర ప్రభుత్వము ఇచ్చిన 6 గ్యారెంటీలను తప్పక అమలు చేస్తామని, ఇందులో భాగంగా ఒక్కొక్కటిగా నిరంతరంగా సంక్షేమ, అభివృద్ధి పథకాలను అమలు చేస్తున్నామని తెలిపారు. అలాగే ఇచ్చిన వాగ్దానంతో అర్హులైన అందరికీ పథకాలు అందిస్తూ ఆర్థిక సంక్షోభం ఉన్నప్పటికీ కార్యక్రమాలు చేస్తున్నామని, ఆర్థిక వ్యవస్థను మెరుపరుస్తూన్నామన్నారు. అర్హులైన 3 లక్షల 75 వేల మంది లబ్ధిదారులకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామని, ఇందుకు గాను ఇప్పటి వరకు దాదాపుగా రూ. 200 కోట్ల మేరకు ప్రభుత్వం ఖర్చు చేసిందని అన్నారు.

అలాగే మహిళలకు ఆర్టిసి బస్సులో ఉచితంగా ప్రయాణం కల్పిస్తున్నామని, తద్వారా మహిళలు రాష్ట్రంలో ఎక్కడి కైన ఉచితంగా ప్రయాణం చేయవచ్చని అన్నారు. ఉచిత బస్సు వల్ల మహిళలకు డబ్బులు ఆదాఅవుతున్నాయని తెలిపారు. రాష్ట్రంలో విద్యను బలోపేతం చేసి, ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్యను అందించాలననే లక్ష్యంతో ప్రతి జిల్లాకు రూ. 200 కోట్లు ఖర్చుచేసి ఇంటిగ్రేటెడ్ రెసిడెన్సియల్ హాస్టల్స్ ను నిర్మిస్తున్నట్లు తెలిపారు. హైదరాబాద్ మహానగరం అయినందున ఇతర రాష్ట్రాల నుండి అనేక ప్రజలు వచ్చి నివసిస్తున్నారని, అందరికి వసతులు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని, జనాభాకు నీటి ఇబ్బందులు తలెత్తకుండా గోదావరి జలాలను హైదరాబాద్ తరలించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి పక్కా ప్రణాళికతో ముందుకు పోతున్నామని తెలిపారు. అలాగే డ్రైనేజీ తో పాటు అన్ని మౌళిక వసతులు కల్పిపించుటకు కృషి చేస్తున్నామన్నారు. అర్హులైన ప్రతి నీరుపేదకు ప్రతి నియోజకవర్గంలో పారదర్శకంగా 3500 చొప్పున ఇందిరమ్మ ఇండ్లను అందిస్తున్నామని మంత్రి తెలిపారు. ఈ సందర్భంగా శాసన మండలి సభ్యులు, ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రం మహిళల ఆర్థిక స్వాలంబనకు వడ్డీలేని రుణాలు ఇస్తున్నామని అన్నారు.రైతులకు రైతు భరోసా,రుణమాఫీ చేశామని తెలిపారు. గృహజ్యోతి పథకం, గ్యాస్ పథకం, ఇందిరమ్మ ఇండ్ల మంజూరులో ఎ క్కడ కూడా రాజీ పడకుండా అర్హులను గుర్తించి ఇల్లు మంజూరు చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు.పేదలు సంతోషంగా ఉండాలనే రాష్ట్ర ప్రభుత్వము ఆర్థిక ఇబ్బందులు ఉన్నా అనేక సంక్షేమ, అభివృద్ధి పథకాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. నియోజకవర్గం అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నానని, అర్హత కలిగిన ఎవరికైనా రేషన్ కార్డు రాకపోతే తిరిగి అప్లై చేసుకోవాలని చీఫ్ విప్ పేర్కొన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి పథకాన్ని అర్హులైన లబ్ధిదారులు సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మిక్కినినేని మను చౌదరి మాట్లాడుతూ నూతన ఆహార భద్రతా కార్డులు కోసం జిల్లాలో అధిక మొత్తం దరఖాస్తులు వచ్చాయని, పరిశీలించి అర్హులైన వారికి రేషన్ కార్డులను జారీ చేస్తున్నామని తెలిపారు. పాత రేషన్ కార్డుల్లో నూతనంగా లబ్ధిదారులను చేర్చామని అన్నారు. రేషన్ కార్డులు కలిగిన ప్రతి ఒక్క లబ్ధిదారునికి సన్న బియ్యం సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. జిల్లా సుమారు 618 రేషన్ షాపులు ద్వారా దాదాపు 15 వేల మెట్రిక్ టన్నుల సన్న బియ్యం ప్రతి నెల అందిస్తున్నట్లు తెలిపారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం సరఫరా చేస్తున్నారన్నారు, మన దగ్గర పండిచే బియ్యాన్ని విదేశాలకు సరఫరా చేయడం అభినందనియమని, దాన్యం కొనుగోలు కు ఐకెపి మహిళా సంఘాలకు అప్పగించడం ద్వారా వారికి ఆర్థికంగా లబ్ధిచేకూరుతుందని అన్నారు. ప్రభుత్వం మహిళ అభివృద్ధికి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నందని, వాటిని ఉపయోగించుకొని మహిళలు ఆర్థికంగా బలోపేటతం కావాలని కలెక్టర్ అన్నారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు, చీఫ్ విప్ మహేందర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ మను చౌదరి చేతుల మీదుగా లబ్ధిదారులకు దాదాపు కోటి రూపాయల కళ్యాణ లక్ష్మి, షాదీముబారక్ చెక్కులను అందించారు. ఈ కార్యక్రమంలో గంధ్రాలయ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ నర్సింహులు యాదవ్, అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి, కీసర ఆర్‌డిఓ ఉపేందర్ రెడ్డి, సివిల్ సప్లయ్ అధికారి శ్రీనివాస రెడ్డ, శామీర్ పేట్ తహాశీల్దార్ యాదగిరి రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు, రేషన్ కార్డుల లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

# కాప్రా సర్కిల్‌కు భారీగా నిధులు

**కుషాయిగూడ మార్కెట్‌కు 55 లక్షలు, శ్మశానవాటికల్లో**

**సౌకర్యాల కోసం 5 కోట్లు మంజూరు**

**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**

**సంపూర్ణ సహకారంతో అభివృద్ధి నిధులు**

**నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందముల పరమేశ్వర్ రెడ్డి**





**మేడ్చల్ మల్కాజిగిరి (ప్రతిమది,ఆగస్టు5(నినాదం):** ఉప్పల్ నియోజకవర్గం పరిధి కాప్రా సర్కిల్ అభివృద్ధికి మరోసారి భారీగా నిధులు మంజూరు అయ్యాయి. నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జీ మందుముల పరమేశ్వర్‌రెడ్డి కృషి తో అభివృద్ధి నిధులు వస్తున్నాయని కాప్రా, చర్లపల్లి కార్పొరేటర్లు బొంతు శ్రీదేవి, స్వర్ణరాజ్ శివమణి పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నియోజక వర్గం అభివృద్ధికి అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తూ తమను ప్రోత్సహిస్తున్నారని. కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పరమేశ్వర్‌రెడ్డి అన్నారు. అభివృద్ధి పనులకు కుషాయిగూడ మార్కెట్‌కు మంచి రోజులు వచ్చాయని శిథిలావస్థకు చేరిన మార్కెట్‌కు కొత్త రూపం ఇచ్చేందుకు 55 లక్షల నిధులు మంజూరు అయ్యాయి.

ఈ నిధులతో మార్కెట్‌ను అభివృద్ధి జరుగనుంది అన్నారు. సర్కిల్ పరిధిలో శ్మశాన వాటికల అభివృద్ధికి కోసం మంజూరైన 5 కోట్ల నిధులతో కాప్రా డివిజన్‌లోని సాయిబాబా నగర్ హిందూ శ్మశాన వాటిక, ముస్లీం శ్మశానవాటిక, క్రిష్టియన్ శ్మశాన వాటిక, ఎల్లారెడ్డి, వంపుగూడలోని హిందూ శ్మశాన వాటికల సౌకర్యాల కోసం ఖర్చు చేయనున్నామని పరమేశ్వర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమం లో సీనియర్ కాంగ్రెస్ నాయకులు సింగి రెడ్డి ధన్పాల్ రెడ్డి,సీతారామం రెడ్డి, అంజి రెడ్డి,రాజేందర్, డివిజన్ అధ్యక్షులు సింగిరెడ్డి వెంకట్ రెడ్డి, కాశెట్టి ప్రసాద్, విఠల్ నాయక్, పెద్ది నాగరాజు,పెద్ది శ్రీనివాస్,పాకాల రాజు,నాగ శేషు,నాగరాజు,పూర్ణ యాదవ్, మల్ల రెడ్డి,పవన్,భూపాల్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి,బాబు రావు, మల్లా రెడ్డి,షాబుద్దీన్, మురళి, నాగరాజు, కుషాయిగూడ మార్కెట్ అధ్యక్షులు వాకిటి శ్రీనివాస్ రెడ్డి,రమేష్ గౌడ్ ,ఎం రాజీ రెడ్డి,బి రవి నాయక్,బి రాములు నాయక్, పుట్ట రవీందర్, సూర్యకుమార్, ఏర్వ సుధాకర్, రఘు, బెల్లం కృష్ణ,డి మహేష్,పి నర్సింహ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నాచారం డివిజన్‌లో అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన



**నాచారం, ఆగస్టు 5 ( నినాదం) :** భవాని నగర్‌లో వీధి నెంబర్ 3, 4, 5లలో 41 లక్షల రూపాయల వ్యయంతో భూగర్భ డ్రైనేజీ నిర్మాణ పనులను స్నేహపురి కాలనీ హెచ్ డి ఎఫ్ సి బ్యాంకు నుండి పార్కు వరకు ఐదు లక్షల రూపాయల వ్యయంతో భూగర్భ డ్రైనేజీ నిర్మాణం, 4 లక్షల రూపాయల వ్యయంతో వివిఎస్‌టి కాలనీలోని మేఫ్లవర్ అపార్ట్మెంట్ వద్ద భూగర్భ డ్రైనేజీ నిర్మాణం, నాచారం ఎర్రకుంట లోని హిందూ స్మశాన వాటికలో 30 లక్షల రూపాయల రూపాయల వ్యయంతో స్నానాల గదులు మరియు అదనపు బర్నింగ్ ప్లాట్ ఫామ్ నిర్మాణ పనులను ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్‌లు కలిసి ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జలమండలి డీజీఎం సతీష్, ఏఈ వినీత్ డివిజన్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తాగునీటి సమస్యపై సత్వర చర్యలు చేపట్టాలి

**అధికారులను ఆదేశించిన**

**ఎమ్మెల్యే కెపి.వివేకానంద్**



**కుత్బుల్లాపూర్, ఆగస్టు 5 (నినాదం):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 129 - సూరారం డివిజన్ పలు కాలనీలవాసులు పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ను కలిసి మంజీరా నీటి సరఫరా, త్రాగునీటి సమస్యపై వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రోజురోజుకు విస్తరిస్తున్న నగరానికి, పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా మంచి నీరు అందించేలా, త్రాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు ప్రణాళిక బద్ధంగా చర్యలు చేపడుతున్నామని అన్నారు. అనంతరం జలమండలి అధికారులతో ఫోన్లో మాట్లాడి ప్రజలకు త్రాగునీటి సమస్య లేకుండా అధికారులు సమన్వయంతో పనిచేస్తూ గతంలో మాదిరిగా నీటిని సరఫరా చేసేలా అధికారులు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, డివిజన్ యూత్ అధ్యక్షులు దొడ్ల శ్రీనివాస్, సంక్షేమ సంఘాల సభ్యులు కె. శ్రీనివాస్ రెడ్డి, శ్రీను, దారం శివ గుప్తా, యాదయ్య గౌడ్, బషీర్, సురేష్ బాబు, సురేష్, చంద్రశేఖర్, అమృత, లత, లక్ష్మీ, రమేష్, మహేష్, సత్తి, సదానందం, జీవన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అపర భగీరథునికి అవినీతి మరకా.?

**కాంగ్రెస్ పార్టీకి ప్రజలే తగిన బుద్ధి చెబుతారు**

**ఎమ్మెల్యే కెపి.వివేకానంద్**



**కుత్బుల్లాపూర్, ఆగస్టు 5 (నినాదం):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గండి మైసమ్మ లోని మేడ్చల్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంబిపూర్ రాజు ఆధ్వర్యంలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ వీక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు.నగరంలోని బిఆర్ఎస్ భవన్ వేదికగా కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం ద్వారా తెలంగాణ ప్రాంతాన్ని సస్య శ్యామలం చేసేందుకు బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ చేసిన కృషిని మాజీమంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా తెలంగాణ ప్రజానీకానికి, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలకు వివరించారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గండి మైసమ్మ లోని మేడ్చల్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్, ఎమ్మెల్యేలు మాధవరం కృష్ణారావు, మర్రి రాజశేఖర్ రెడ్డి, పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జ్ రాగిడి లక్ష్మారెడ్డి హాజరై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ వీక్షించారు. అనంతరం వారు మాట్లాడుతూ గత పాలకుల హయాంలో అడుగడుగునా నిర్లక్ష్యానికి గురైె పాలకుల అసమర్థ పాలనతో, తెలంగాణపై ఉన్న వివక్షతతో ఎటువంటి అభివృద్ధికి నోచుకోక అభివృద్ధికి ఆమడ దూరంలో నిలిచాయి. బీడుబారిన తెలంగాణ ప్రాంతాన్ని మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ ద్వారా సస్యశ్యామలం చేసిన అపర భగీరథుడు, తెలంగాణ దార్శనికులు బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ అని పేర్కొన్నారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన పదేళ్ల కాలంలో తన బృహత్తర ప్రణాళికలతో కాళేశ్వరం వంటి భారీ ప్రాజెక్టుతో రైతన్న కళ్ళల్లో ఆనందం నింపి, నాడు దండగగా ఉన్న వ్యవసాయ రంగాన్ని పండుగగా మార్చిన గొప్ప నేత కెసిఆర్. కాళేశ్వరం వంటి భారీ ప్రాజెక్టుతో తెలంగాణను సస్యశ్యామలం చేసి దేశంలోనే అత్యధిక దిగుబడి నిచ్చే రాష్ట్రంగా తెలంగాణను తీర్చిదిద్దిన కెసిఆర్ పై అవినీతి మరకా? అంటించేందుకు ఈ స్కాంగ్రెస్ ప్రభుత్వం కుటిలయత్నాలు చేస్తుందని, దీనిని ప్రజలంతా గమనిస్తున్నారని తెలిపారు. అనాలోచిత నిర్ణయాలతో రాష్ట్ర ప్రగతిని కుంటుపరచిన కాంగ్రెస్ పార్టీకి ప్రజలే తగిన బుద్ధి చెబుతారన్నారు. మాజీ మంత్రి హరీష్ రావు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ తో నాడు కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం ఆవశ్యకత, ఇంత భారీ ప్రాజెక్టు ద్వారా తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ రంగానికి కలిగిన లబ్ధిని, నేడు కాంగ్రెస్ ప్రభుత్వం కాళేశ్వరం పేరుతో చేస్తున్న అసంబద్ధ ఆరోపణలను నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ప్రజలకు వివరించాలని సూచించారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమానికి బిఆర్ఎస్ పార్టీయే రక్ష అని వివరించారు.ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లాకు చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ అధ్యక్షులు, అనుబంధ సంఘాల సభ్యులు, నాయకులు, అభిమానులు, మహిళా నాయకురాలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## చలో హైదరాబాద్ సభను విజయవంతం చేయాలి



**అల్వాల్, ఆగస్టు 15 (నినాదం):** తుర్కపల్లి లోవృద్ధులు, వికలాంగులు, వితంతువులు, ఒంటరి మహిళలు, పెన్షన్లు పెంచాలని డిమాండ్ చేస్తూ చలో హైదరాబాద్ సభను విజయవంతం చేయాలని, తిప్పారపు లక్ష్మణ్ మాదిగ ఎమ్మార్పీఎస్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఇన్చార్జి, కేశపాక రామచందర్ మాదిగ ఎమ్మార్పీఎస్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షుడు డిమాండ్ చేశారు.తుర్కపల్లి బస్తీలో పెన్షన్దారులతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందన్నారు, ఈ కార్యక్రమంలో జి సురేష్ కుమార్, అల్వాల్ సర్కిల్ ప్రధాన కార్యదర్శి, మంద ఆనంద్, షబానా, మధుసూదన్ రెడ్డి, ఆజాం, విగ్నేష్ తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు



**అల్వాల్, ఆగస్టు 5 (నినాదం):** ఆధ్యాత్మిక మానసిక ప్రశాంతత ను చేకూర్చేవి ఆలయాలేనని శ్రీ లక్ష్మి వేంకటేశ్వర స్వామి ఆలయ అర్చకులు, ఆలయ అభివృద్ధి సభ్యులు అన్నారు. బ్రహ్మోత్సవాలు లో భాగంగా మొదటి రోజు అభిషేకం మంత్రం శ్రీవారు భక్తులకు దర్శనమిచ్చాడు. 05 ఆగస్టు 2025 నుండి 09 వ తేదీ వరకు ఐదు రోజుల పాటు వార్షిక బ్రహ్మోత్సవాలు జరుగుతాయని ఆలయం కార్యనిర్వాహణాధికారి ఎ బి రవీందర్ రెడ్డి పర్యవేక్షణలో నిర్వహిస్తున్నట్టు సభ్యులు తెలిపారు .ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా స్వామివారి బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవోపేతంగా నిర్వహించెందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని ఆయన అన్నారు. 5వ తేదీ మంగళవారం కోయిల అల్వార్ తిరుమంజనం అదే రోజు సాయంత్రం ఐదు గంటలకు విష్ణు సహస్రనామ పారాయణం పల్లకి సేవ స్వస్తి వాచకం శ్రీ విశ్వక్సేన ఆరాధన పుణ్యాహవాచనం రక్షాబంధనం , ఋత్విక్వరణం మృత్సం సంగ్రహం, అంకురార్పణ ధ్వజపటాదివాసం ఆరగింపు మంగళాశాసనం తీర్థప్రసాద గోష్టి నిర్వహించబడును. 6 వ తేదీ బుధవారం ,గరుడ హోమం. 7వ తేదీ గురువారం 10 గంటలకు ఎదుర్కోళ్ళు అనంతరం .స్వామివారి కళ్యాణ మహోత్సవం నిర్వహించబడును సాయంత్రం 6 గంటలకు కు హనుమత్ సేవ రథోత్సవం నిర్వహించబడును 8వ తేదీ శుక్రవారం సుదర్శన హోమం మహా పూర్ణాహుతి చక్రస్నానం వసంతోత్సవం మహాకుంభ సంప్రోక్షణ అనంతరం ఆరగింపు, మంగళా శాసనము తీర్థ ప్రసాద గోష్ఠి,సాయంత్రం లిశ్రీ పుష్పయాగంలి ద్వాదశారాధన, సప్తావర్ణాలు, ధూపోత్సవం, డాలోత్సవం,దర్బార్ సేవ, తీర్థ ప్రసాద గోష్ఠి తదితర కార్యక్రమాలు. 9వ తేదీ శనివారం ఉత్సవాంత స్నపనం, అరవణి కైంకర్యం, ఆరగింపు మంగళా శాసనము,ఆచార్య ఋత్విక్ సన్మానం ,తీర్థ ప్రసాద గోష్ఠి నిర్వహించబడును.ఆలయ ప్రధాన అర్చకులు ముడుంబై వెంకట రమణా చార్యులు, మాట్లాడుతూ ,ఆలయం లో పాంచరాత్ర ఆగమం ప్రకారం పూజాది కార్యక్రమాలు జరుగుతున్నాయి అని అన్నారు. ఈకార్యక్రమంలో ఆలయ ప్రధానార్చకులు ముడుంబై వేంకట రమణా చార్యులు,అర్చకులు తులసి వెంకట రమణా చార్యులు, చార్యులు,ఆలయ క్లార్క్ సంద్ర సుధాకర్ , ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు సానాది శంకర్ , పి గణేష్ ఎం హేమంత్ కుమార్ జి శ్రీధర్, వి రవీందర్ రెడ్డి,వి అగోండ,అనిత, పద్మావతి, రత్నాకర్ రావు,సురేష్ కుమార్ సింగ్ మాజీ చైర్మన్ , రాందాస్ సంతోష్ ముదిరాజ్, ఆలయ మాజీ ధర్మకర్త ఎమ్ రవీందర్, శ్రీ తోరణాల సంజీవ్ కుమార్, శ్రీమతి చంద్రకళ, శ్రీ పూడిత బాలమురళీకృష్ణ, శ్రీమతి రజిని తదితరులు పాల్గొన్నారు.

## బాధితులకు ఆర్థికసాయం అందజేత



**మహేశ్వరం, ఆగస్టు 5 (నినాదం):** కొద్దిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న అండలమ్మ కు అండగా నిలిచిన ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం లింగరావుపల్లి గ్రామానికి చెందిన కొద్ది రోజులుగా అండాలమ్మ అనారోగ్యంతో బాధపడుతున్న అండాలమ్మకు హాస్పిటల్ ఖర్చుల నిమిత్తము తెలంగాణ రాష్ట్ర మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ రూ. 5వేలు టిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఓరుగంటి వెంకట్ రెడీ రూ. 5 వేలు అండాలమ్మ భర్త అంజయ్యకు కొడుకు సందీప్ కు హైదరాబాద్ లో ఉప్పల వెంకటేష్ అన్న నివాసంలో రూ. 10000 ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి పద్మ నరసింహ ఓరుగంటి వెంకటరెడ్డి వంశీ మాజీ వార్డ్ మెంబర్ సభ్యుడు మహేష్ విజయ్ కార్తీక్ సందీప్ పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

**సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి**

**సంజీవని ఆసుపత్రి డాక్టర్ ఊడుగుల సురేష్**



**జమ్మికుంట, ఆగస్టు 4 (నినాదం):** వైద్య చికిత్స కోసం ఆసుపత్రులకు వెళ్లలేక సతమతమయ్యే సామాన్య ప్రజల కోసం ఉచిత వైద్య శిబిరాలు దోహదపడతాయని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ కార్యదర్శి ప్రముఖ ఫిజీషియన్ క్రిటికల్ కేర్ వైద్య నిపుణుడు డాక్టర్ ఉడుగుల సురేష్ అన్నారు. మండల కేంద్రమైన ఇల్లంతకుంట ప్రభుత్వ పాఠశాల ఆవరణలో మంగళవారం రోజున జన వికాస ఆధ్వర్యంలో జమ్మికుంట సంజీవని మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి సౌజన్యంతో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో డాక్టర్ సురేష్ మాట్లాడుతూ వైద్య సలహాలు,సూచనలు ఇచ్చారు. తాను పదవ తరగతిలో ప్రతిభావంతంగా మార్కులు వచ్చిన సందర్భంగా బాలవికాస స్వచ్ఛంద సేవా సంస్థ పదివేల రూపాయలు రివార్డును మెమొంటోను పొందడాన్ని తాను జీవితంలో మర్చిపోలేని ఘట్టంగా పేర్కొన్నాడు. ప్రముఖ కాంగ్రెస్ నాయకుడు మాజీ సర్పంచ్ పెద్ది కుమార్ మాట్లాడుతూ ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని వైద్యులు తరచుగా ప్రభలే ఈ సీజన్లో నిరుపేద ప్రజలను చైతన్యవంతం చేసే కార్యక్రమంలో భాగంగా జన వికాస గ్రామీణ ప్రాంతాలలో ఉచిత వైద్య శిబిరాలను పెద్ద ఎత్తున నిర్వహించడం పట్ల ఆయన అభినందించాడు. ఇటలీ దేశంలోని కేథలిక్ యూనివర్సిటీ ఆఫ్ మిలాన్ కి చెందిన ఆల్బర్తో, ఫ్రాన్సిస్కా లు అనే ఇద్దరు విద్యార్థులు తమ ఇంటర్ షిప్ కోర్సులో భాగంగా ఇల్లంతకుంట లో జరిగిన ఉచిత వైద్య శిబిరాలను సందర్శించి ప్రజల ఆహారపు అలవాట్లను వైద్యుల గురించి సామాజిక ఆర్థిక స్థితిగతుల గురించి అడిగి తెలుసుకున్నారు. బాలవికాస జమ్మికుంట సెంటర్ మేనేజర్ పబ్లిక్ సులోచన మాట్లాడుతూ ప్రతి మహిళ చైతన్యవంతమై వంటిల్లును వైద్యశాల గా మార్చాలని మహిళల సాధికారిక వల్లనే దేశం అభివృద్ధి చెందుతుందని అన్నారు. బాలవికాస సీనియర్ అసోసియేట్ రమ మాట్లాడుతూ మారుమూల గ్రామంలో జరుగుతున్న వైద్య శిబిరాలలో ఎన్నడూ ఆసుపత్రి ముఖం చూడని వాళ్ళు కూడా వైద్య శిబిరాలో వైద్య పరీక్షలు చేయించుకోవడం పట్ల ఆమె హర్షం వెలిబుచ్చారు. ఈ సందర్భంగా ఇటలీ విద్యార్థులను, వైద్యులను పెద్ది కుమార్ శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బాలవికాస కోఆర్డినేటర్ ఆసియా సంజీవని మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ పిఆర్వోలు హరీష్ ,దేవేందర్ స్టాప్ మమత ,అనురూప ,అజిత్ ,మహేష్ గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# రాజారంలో కాంగ్రెస్ జెండా పండుగ



**మల్యాల ,ఆగస్టు 5( నినాదం):** కాంగ్రెస్ ప్రభు త్వం చేపడుతున్న సంక్షేమ ఫలాలు ప్రతి ఇంటికి చేరేలా స్థానిక ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆదేశాల మేరకు గ్రామ గ్రామాన కాంగ్రెస్ జెండా పండుగ అనే కార్యక్రమంలో భాగంగా మంగళవారం రాజారం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పార్టీ అధ్యక్షు డు దొంగ ఆనందరెడ్డి ,మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని మల్లేశ్వరి శ్రీనివాస్ గౌడ్ ,పాల్గొని మాట్లాడుతూ ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ, స్వచ్ఛంద, కార్యక్రమాలు నియోజకవర్గంలో ప్రతి గ్రామంలో ప్రజలకు వివరించాలనేదే జెండా పండుగ ఉద్దేశమని తెలిపారు. అలాగే స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయాలన్నారు . ఈ సందర్భంగా సీనియర్ నాయకులు వెల్మ లక్ష్మారెడ్డి, దారం ఆదిరెడ్డి ,ఎడిపల్లి రాజిరెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శనిగారపు తిరుపతి ,తకలపల్లి సింగిల్ విండో చైర్మన్ చంద్రశేఖర్ ,నులుగొండ సురేష్, మిట్టి శ్రీను, కోర గంగయ్య ,సతీష్ రెడ్డి ,కటకం వినయ్, బండి రవి గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్య భీమా మీ కుటుంబాలకు ధీమా

**మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్**



**జమ్మికుంట, ఆగస్టు 5 (నినాదం) :** జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని వీధి వ్యాపారులు విధిగా ప్రమాద భీమా చేసుకొని మీ కుటుంబాలకు బాసటగా నిలవాలని కమిషనర్ మహమ్మద్ అయాజ్ తెలిపారు. మంగళవారం జమ్మికుంట పట్టణంలో వీధి వ్యాపారులకు ఏర్పాటు చేసిన సమావేశంలో కమిషనర్ మహమ్మద్ అయాజ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కమిషనర్ మహమ్మద్ అయాజ్ మాట్లాడుతూ వీధి వ్యాపారులు ఆర్థిక ఎదగాలని, వారి కష్టమే వారిని ఆర్థికంగా ముందుకు తీసుకెల్తుందన్నారు. ఇప్పటి వరకు విధి వ్యాపారులు 10వేలు, 20వేలు, 50 వేలు లోన్ తీసుకుని చెల్లిస్తున్నారు. అదే మాదిరిగా (కామన్ ఇన్ ట్రేస్ట్ గ్రూప్) లుగా 5 నుండి 20 మంది గా ఏర్పడి, ఒకే వృత్తి వారిని గుర్తించి వారికి 5లక్షల వరకు లోన్ ఇప్పియవచ్చు అని ఆయన వారికి వివరించారు. వీధి వ్యాపారులకు అందరికి ఐడి కార్డులు ఉండాలని, ఐడి కార్డు లేని వారు తీసుకోవాలని వారు సూచించారు. ఐడి కార్డు ఉన్న ప్రతి ఒక్కరు భీమా తప్పని సరిగా చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఈ ఈ శ్రీకాంత్, సిబ్బంది ,సీ ఎల్ అర్పిలు జ్యోతి, మంజుల లతో పాటు వీధి వ్యాపారులు సలీం, శ్రీను, రాములు, భద్రయ్య, సునీల్ శెట్టి, రమాదేవి, సరోజనలతో పలువురు పాల్గొన్నారు.

# కాళేశ్వరం లైవ్ టెలికాస్ట్ చూస్తారని కరెంట్ కట్

**ప్రజలకు నిజాలు తెలుస్తాయని కాంగ్రెస్‌కు భయం**

**రోడ్డు పైనే లైవ్ తెలికాస్ట్ చూసిన మాజీ ఎమ్మెల్యే, మాజీ జడ్పీ చైర్మన్**



**జగిత్యాల ప్రతినిధి, ఆగస్టు 5(నినాదం):** కాళేశ్వరం ప్రాజెక్టుపై వాస్తవాలను ప్రజలకు చెప్పాలని మాజీ మంత్రి హరీష్ రావు తెలంగాణ భవన్లో లైవ్ తెలికాస్ట్ పెడితే చూసేందుకు జగిత్యాల బి ఆర్ ఎస్ నేతలు, శ్రేణులు సిద్దమైతే కరెంట్ కట్ చేశారని మంగళవారం బి. ఆర్. ఎస్ శ్రేణులు రోడ్డుపై బైటాయించి నిరసన తెలిపారు. జగిత్యాల బి. ఆర్. ఎస్ పార్టీ ఆఫీస్ లో చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్, మాజీ జడ్పి చైర్మన్ దావ వసంత తోపాటు బి ఆర్ ఎస్ శ్రేణులు లైవ్ తెలికాస్ట్ చూడడానికి సిద్దమయ్యారు. ఈ సందర్భంలో కరెంట్ పోవడంతో కాళేశ్వ రం పై వాస్తవాలు ప్రజలకు చేరకుండా కాంగ్రెస్ ప్రభుత్వం కరెంటు కట్ చేయించిందని అంద రు ఆందోళన చెంది రోడ్డుపై బైటాయించి లైవ్ తెలికాస్ట్ చూస్తూ నిరసన తెలిపారు. ఈ సంద ర్భంగా మాజీ ఎమ్మెల్యే రవి శంకర్, మాజీ జడ్పి చైర్మన్ దావ వసంతలు మాట్లాడుతూ కాళేశ్వరం పై వాస్తవాలు ప్రజలకు తెలియకుండా ఉండడానికే కరెంట్ కట్ చేశారన్నారు. అధికారులు ప్రభుత్వానికి తొత్తులుగా పనిచేస్తున్నారన్నారు. గత పదేండ్లుగా రాని కరువు ఈ కాంగ్రెస్ సర్కార్ లులో ఎలా వచ్చిందన్నారు. బి. ఆర్. ఎస్. ప్రభుత్వంలో కాళేశ్వరం ప్రాజెక్టు కడితే నేటి సర్కార్ మోటార్లు ఆన్ చేసే పరిస్థితి లో లేదన్నారు. అసాధ్యం అనే పనులను సుసాధ్యం చేసిన కేసీఆర్ పై ఎన్ని కుట్రలు చేసినా ప్రజల గుండెల్లో కేసిఆర్ ఎప్పుడు నిలిచే ఉంటాడని అన్నారు.

# ఘనంగా సీనియర్ జర్నలిస్టు రాజేందర్ జన్మదిన వేడుకలు



**జమ్మికుంట, ఆగస్టు 5 (నినాదం):** జమ్మికుంట పట్టణానికి చెందిన సీనియర్ పాత్రికేయులు కొలకాని రాజేందర్ పుట్టిన రోజు సందర్భంగా తెలుగు యువత వ్యవసాపక అధ్యక్షుడు ఇమ్మడి సతీష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సతీష్ మాట్లాడుతూ గత 20 సంవత్సరాలుగా పత్రిక రంగంలో విశిష్ట సేవలందిస్తూ మంచి జర్నలిస్టు గుర్తింపు పొందిన రాజేందర్ భవిష్యత్తులో ఇదే తరహాలో పనిచేస్తూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలని వారు కోరారు. సౌమ్యుడిగా పేరుపొంది న రాజేందర్ తనదైన శైలిలో వార్త కథనాలను ప్రజలకు అందిస్తూ మంచి గుర్తింపు తెచ్చుకోవడం అభినందనీయమని భవిష్యత్తులో కూడా ఇలాగే తన వృత్తికి న్యాయం చేస్తూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిల పని చేయాలని వారు కోరారు. అనంతరం వారిని శాలువాతో సన్మానించి కేక్ కట్ చేసి మిఠాయిలు పంచి పెట్టారు .ఈ కార్య క్రమంలో కాంగ్రెస్ యూత్ జిల్లా నాయకులు సాయిని రవి జమ్మికుంట మాజీ కౌన్సిలర్ శ్రీపతి నరేష్ యువ నాయకులు జక్కన సునీల్ మహేష్ ప్రణయ్ తదితరులు పాల్గొన్నారు

# అనుమానాస్పద స్థితిలో యువకుడు మృతి



**జమ్మికుంట, ఆగస్టు 5 (నినాదం) :** జమ్మికుంట మండలంలోని మడిపల్లి గ్రామంలోని రైల్వే గేట్ పక్కన పత్తి చేనులో ఇల్లందకుంట మండలంలోని కనగర్తి గ్రామానికి రాస మల్ల అజయ్ (23) అనే యువకుడు అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు .పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కనగర్తి గ్రామానికి చెందిన రాస మల్ల అజయ్ గత రెండు రోజుల క్రితం తన ఇద్దరు మిత్రులైన బాలకృష్ణ, అజయ్ తో కలిసి జమ్మికుంటకు వచ్చారు. అనంతరం తిరిగి స్వగ్రా మానికి వెళుతుండగా గేటు సమీపంలో భీంపల్లి గ్రామానికి చెందిన ఓ వ్యక్తి మద్యం సేవించి పడిపోగా అతని వద్ద నుండి సెల్ తీసుకొని వెళ్లిపోయారు. సెల్లును పోగొట్టుకున్న బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో పాటు అజయ్ ఇంటికి వచ్చి కుటుంబ సభ్యులను నిలదీశారు. ఆదివారం ఇంటి నుండి ఉదయం వేళనే బయటకు వెళ్లిన అజయ్ మంగళవారం మడిపల్లి గేట్ సమీపంలో ఉన్న పత్తి చేను మధ్యలో ఉన్న యాప చెట్టుకు వేలాడుతూ అనుమానాస్పదంగా మృతి చెందాడు. ఈ విషయాన్ని గమనించిన సదరు రైతు స్థానికులకు ఫిర్యాదు చేయడంతో పాటు పోలీసులకు సమాచారం అందించడంతో కేసు నమోదు చేసుకొని అతనితో వచ్చిన స్నేహితులతో పాటు బీం పల్లి గ్రామానికి చెందిన వ్యక్తులను అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు. మృతుడి తండ్రి ఐలయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు అనుమానాస్పద మృతిగా చేసి నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# తండ్రి బాటలో తనయుడు..

**ఘనంగా బీజేపీ నేత రాజేష్ ఠాకూర్ జన్మదిన వేడుకలు**



**జమ్మికుంట, ఆగస్టు 5 (నినాదం) :** జమ్మి కుంట పట్టణానికి చెందిన బిజెపి యువ నాయ కుడు జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షుడు రాజేష్ ఠాకూర్ జన్మదిన వేడుకలు అట్టహాసంగా నిర్వహించారు. జమ్మికుంట పట్టణ అధ్యక్షుడు కొలకాని రాజు మాజీ అధ్యక్షుడు జీడి మల్లేష్ హాజరై రాజేష్ ఠాకూర్ కు శుభాకాంక్షలు తెలి పారు. అనంతరం వారు మాట్లాడుతూ, దివం గత నాయకుడు రవి ఠాకూర్ అడుగుజా డల్లో రాజేష్ ఠాకూర్ కూడా పార్టీలో విధేయుడిగా పనిచేస్తూ అంచలంచలుగా ఎదుగుతున్నాడని ఆయన భవిష్యత్తు కూడా ఇలాగే ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను తెలిపారు. ఈ కార్యక్రమంలో దొంతుల రాజకుమార్ నాయకులు గట్టు సాయిరాం ముదిరాజ్ గణపతి రెడ్డి గట్టు రాకేష్ గౌడ్ నాగపురి విజయ్ మోతే స్వామి రాకేష్ ఠాకూర్ తో పాటు కుటుంబ సభ్యులు పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# వారసంతలో వ్యాపారస్తుల నిరసన

**చిరు వ్యాపారులను అడ్డుకున్న మున్సిపల్ సిబ్బంది**

**రోడ్డుపై కేటాయించి నిరసన వ్యక్తం చేసిన చిరు వ్యాపారులు**



**జమ్మికుంట ఆగస్టు 5 (నినాదం):** జమ్మికుంట పట్టణంలో ప్రతి మంగళవారం నిర్వహించే వారసంత ను మంగళవారం రోజు పట్టణ నడిబొడ్డున గల కొండూరు కాంప్లెక్స్ లో నిర్వహించుకోవడానికి వివిధ గ్రామాలనుంచి వచ్చిన చిరు వ్యాపారాలు ఈ వారం కూడా వారసంత కు వచ్చిన వ్యాపారులను జమ్మికుంట మున్సిపల్ అధికారులు అడ్డుకున్నారు. కొండూరు కాంప్లెక్స్ లో గత 20 సంవత్స రాలుగా ప్రతి మంగళవారం వారసం తను నిర్వహిస్తుం డగా వివిధ గ్రామాలకు చెందిన చిరు వ్యాపారులు, కూరగాయల వ్యాపారులు తమ సరుకులను అమ్మకానికి తీసుకుని వస్తూ ఉంటారు. వారసంత నిర్వహించే ప్రాంతంలోనే వ్యాపార సంస్థలతోపాటు విద్యాసంస్థలు ఆసుపత్రులు ఉండడంతో వారసంత ఇక్కడ రోడ్లపై నిర్వహించడం వల్ల స్కూల్ పిల్లలకు ఆసుపత్రికి వచ్చే రోగులకు ఇబ్బందులు కలుగుతున్నాయని వారు అధికారులకు ఫిర్యాదు చేసినట్లు వారసంతకు వచ్చే వ్యాపారులు ఆరోపించారు. దీంతో మున్సిపల్ అధికారులు వార సంతను అక్కడి నుండి కింద ఉన్న ప్రాంతంలో నిర్వహించుకో వాలని తెలియజేయడంతో చిరు వ్యాపారులందరూ వార సంతను ఈ ప్రాంతంలోనే నిర్వహిస్తే తమకు గిట్టుబాటు అవుతుందని తమను అక్కడి నుండి పంపించడం సరికా దంటూ రోడ్డుపై బైఠాయించి నిర సన వ్యక్తం చేశారు. ఈ సంద ర్భంగా పలువురు వ్యాపారులు మాట్లాడుతూ కొంతమంది కావాలనే వారసంతను తొలగించాలనే ఉద్దేశంతో అధికారులకు ఫిర్యాదు చేయడం జరిగిందని మున్సిపల్ అధికారులు కూడా వారికే వత్తాసు పలుకుతున్నారని ఆరోపించారు. కొండూరు కాంప్లెక్స్ లో షాపులు నిర్మించుకునేవారు రోడ్డు మీదకు వచ్చి ఉంటు న్నారని ఉంటున్నారని వారికి ఎలాంటి అభ్యంతరాలు చెప్పకుండా రోడ్డుపై వ్యాపారం చేసుకునే తమపై మున్సిపల్ అధికారులు హుకుం జారీ చేస్తున్నారంటూ ఆవేదన వ్యక్తం చేశారు. ఎట్టి పరిస్థితుల్లో ఈ ప్రాంతం నుండి వారసంతను తొలగించకూడదని ఒకవేళ తొలగించినట్లయితే ఆందోళన కార్యక్రమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

# సంక్షేమ పథకాల అమలుపై ఇంటింటికి బీజేపీ



**మల్యాల, ఆగస్టు 5 (నినాదం):** భారత ప్రధాని నరేంద్ర మోడీ పాలనలో సాధించిన ప్రగతి చేపట్టిన అభివృద్ధి పనులు సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించడమే ఇంటింటికి బిజెపి పార్టీ ముఖ్య ఉద్దేశమని పార్టీ అధ్యక్షుడు గాజుల మల్లేశం తెలిపారు. మంగళవారం మండలంలోని మల్యాల, గొల్లపల్లె, బలవంతపూ,ర్ మానాల, గ్రామలలో ఇంటింటికి కేంద్ర ప్రభుత్వ పథకాల కరపత్రాలతో ప్రచారం నిర్వహించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి పార్టీని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కెల్లేటి రమేష్, బొట్ల ప్రసాద్, కొడిదల రాజయ్య, బొబ్బిలి వెంకటస్వామి యాదవ్ ,సంఘ శంకర్, కటకం లత, బైరి బీరయ్య, నక్క ఆనందం, మల్లేశం, రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## మీనాక్షి నటరాజన్‌ని కలిసిన దేవస్థాన చైర్మెన్ ఇంగిలే రామారావు



**జమ్మికుంట, ఆగస్టు 5(నినాదం) :** ఏఐసీసీ తెలంగాణ వ్యవహారాల రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మీనాక్షి నట రాజన్ ని మర్యాద పూర్వ కంగా కలసిన ఇల్లంత కుంట మాజీ మండల కాంగ్రెస్ పార్టీ అధ్య క్షులు, శ్రీ సీతా రామ చంద్రస్వామి దేవస్థాన చైర్మన్ ఇంగిలే రామారావు హలో బీసీ చలో డిల్లీ కార్యక్రమంలో భాగంగా చర్లపల్లి నుండి ఢిల్లీ కి ప్రత్యేక రైల్లో వెళ్తున్న సందర్భంగా మార్గమధ్యంలో రాష్ట్ర ఇంచార్జ్ మీనాక్షి నటరాజ్ ని కలసి కాంగ్రెస్ పార్టీ సంస్థ గత విషయాలు చర్చించడం జరిగింది. రాబోవు ఎంపీ టీసీ, జడ్పీటీసీ ఎన్నికల లో కాంగ్రెస్ పార్టీ జెండా మోసిన కార్యకర్తలను గుర్తించి వారు పార్టీ కి చేసిన సేవ కు తగిన ప్రాధాన్యత ఇవ్వాలని కోరగా దానికి ఆమె సానుకూలంగా స్పందించి సమీకరణాలు చూసి రాబోయే రోజులలో కష్ట పడ్డ ప్రతి కార్యకర్తను సముచిత స్థానం కల్పిస్తానని హామీ ఇవ్వడం జరిగింది.

# ఈటలపై దిగజారుడు రాజకీయాలు చేస్తున్న కాంగ్రెస్

**ఈటల అభివృద్ధి ఓర్వలేక అసత్య ప్రచారాలు**

**మాజీ జడ్పీటీసీ డాక్టర్ శ్రీరామ్ శ్యామ్**



**జమ్మికుంట, ఆగస్టు 5 (నినాదం):** కాళేశ్వరం నిర్మాణం పనులలో నాణ్యత లోపించిందని కాంగ్రెస్ ప్రభుత్వం పిసిగోష్ కమిషన్ ఏర్పాటు చేసినప్పటికి కమిషన్ ఇచ్చిన సమాచారాన్ని చూపెట్టకుండా మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ పై కాంగ్రెస్ ప్రభుత్వం కాంగ్రెస్ నాయకులు కావాలని దిగజారుడు రాజకీయాలు చేస్తున్నారని మాజీ జెడ్పిటిసి శ్రీరామ్ శ్యామ్ అన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో శ్రీరామ్ శ్యామ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం చేయడం జరిగిందని, దీనిపై వేసిన కమిషన్ ఈటల రాజేందర్ కు ఎలాంటి సంబంధం లేదని చెప్పినప్పటికీ కావాలని కాంగ్రెస్ ప్రభుత్వం ఈటల రాజేందర్ రాజకీయ అభివృద్ధిని చూడలేక అసత్య ప్రచారాలు చేస్తున్నారని ధ్వజమెత్తరు. జూన్ 21 2019 సంవత్సరంలో కాళేశ్వరం ఫైనాన్స్ కార్పొరేషన్ నియామకం జరిగిందని, దాని నుండి నిధులు కాళేశ్వరం ప్రాజెక్టు కోసం ఖర్చు చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఫైనాన్స్ కార్పొరేషన్ నియామకం చేపట్టే సందర్భంగా ఈటల రాజేందర్ ఆర్థిక శాఖ మంత్రిగా 6 సెప్టెంబర్ 2018 సంవత్సరం వరకు మాత్రమే ఆర్థిక మంత్రిగా బాధ్యతలు నిర్వహించిన అనంతరం వైద్య ఆరోగ్యశాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టారని గుర్తు చేశారు. కాళేశ్వరం ఆర్థిక శాఖకు సంబంధం లేదని కమిషన్ చైర్మన్ పిసి గోస్ తెలిపినప్పటికీ కాంగ్రెస్ నాయకులు ఈటల రాజేందర్ ను దిగజార్చేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని పేర్కొన్నారు. ఈటల రాజేందర్ గురించి తెలంగాణ ప్రజలకు తెలుసునని ఒకరిపై అసత్య ఆరోపణలు చేసే ముందు ఆలోచించుకోవాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు బోయిని నారాయణ, అల్లం విజయ్, అమర్ ,పున్నం చందర్ తదితరులు ఉన్నారు.

## బల్మూరి వెంకట్‌ను పరామర్శించిన ఎమ్మెల్యే సంజయ్



**జగిత్యాల ప్రతినిధి, ఆగస్టు 5(నినాదం):** అనారోగ్యంతో హైదరాబాద్ లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రి లో చికిత్స పొందు తున్న కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ ను జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ పరామ ర్శించారు. మంగళవారం వివిధ పనుల్లో భాగంగా హైద రాబాద్ వెళ్లిన జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ఎమ్మె ల్సీ వెంకట్ చికిత్స పొందుతున్న ఆసుపత్రి కి వెళ్లి ఆరోగ్య పరిస్థితి ని అడిగి తెలుసు కొన్నారు.

# ఘనంగా జిల్లా ఎస్సీమోర్చా కార్యదర్శి రాజేష్ ఠాకూర్ జన్మదిన వేడుకలు



**జమ్మికుంట, ఆగస్టు 5 (నినాదం) :** భారతీయ జనతా పార్టీ కరీంనగర్ జిల్లా ఎస్ సి మోర్చా కార్యదర్శి రాజేష్ ఠాకూర్ జన్మదినం సందర్భంగా జమ్మికుంట లోని స్థానిక సాయి మానసిక విద్యార్థుల పాఠశాల గౌతమ బుద్ధ అనాధాశ్రమంలో పిల్లలతో పుట్టినరోజు వేడుకలు జరుపుకున్నారు. అనంతరం పిల్లలకు స్వీట్స్ పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మనసా మనసా రాజేష్ ఠాకూర్ మాట్లాడుతూ తన జన్మదిన సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞ తలు తెలిపారు. అనంతరం రాజ్ కుమార్ మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ లో ఉంటూ ప్రజలకు సేవ చేయడం ప్రజల సమస్యల కోసం వారి సంక్షేమం కోసం పోరాటాలు చేయడం ఒక నిబద్ధత గల కార్యకర్తగా తన తండ్రి సీనియర్ నాయకులు దివంగత రవి ఠాకూర్ అడుగుజాడల్లో నడుస్తూ ప్రస్తుతం పార్టీలో జిల్లా స్థాయిలో ఉండడం పార్టీ లో క్రమశిక్షణగల కార్యకర్తగా ఎదగడం, పార్టీ కార్యక్రమలను తప్ప కుండా నిర్వర్తించడం వారి తండ్రికి నిదర్శనంగా నిలుస్తున్నా రన్నారు.రానున్న రోజుల్లో జమ్మికుంట మున్సిపాలిటీ బిజెపి జెండా ఎగరవేయడమే లక్ష్యంగా పని చేస్తానని అనడ%శీ% జరిగింది ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా కౌన్సిల్ నెంబర్ దొంతుల రాజ్ కుమార్, మోతే స్వామి,రాకేష్ ఠాగూర్, కొండ్లే నాగేష్, నాగపురి విజయ్,ఎనగణమండ్ల రామస్వామి, యాంసాని సమ్మయ్య, శనిగరపు రవి, గట్టు రాకేష్, కొత్తగట్టు శివ, మోడం రంజిత్, చందా సంతోష్, ఎండి షబ్బీర్ తదితరులు తదితరులు పాల్గొన్నారు.

# ఆయిల్ ఫామ్ సాగుతో రైతులకు లాభాలే

**నాలుగేండ్ల తదుపరి దిగుబడు**

**ఉద్యాన, పట్టుపరిశ్రమ శాఖ అధికారి శ్యామ్ ప్రసాద్**




**జగిత్యాల ప్రతినిధి, ఆగస్టు 5(నినాదం) :** అయిల్ ఫామ్ సాగుతో రైతులకు లాభాలే తప్ప నష్టాలు లేవని మొక్క ను నాటిన నాలుగేండ్ల తదుపరి ప్రతి ఏటా దిగుబడి ఉంటుందని ఉద్యాన, పట్టుపరిశ్రమ శాఖ అధికారి శ్యామ్ ప్రసాద్ అన్నారు. మంగళ వారం మేడిపల్లి మండలం లోని మన్నెగూడెం రైతు వేదికలో రైతులకు నిర్వహించిన అయిల్ ఫామ్ సాగు, వివిధ ఉద్యాన పంటలపై అవగాహన కార్యక్రమం లో అయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్యామ్ ప్రసాద్ మాట్లా డుతూ ఆయిల్ పామ్ మొక్క నాటిన 4 సంవత్సరాలనుండి దిగుబడి ప్రారంభమై 30 సంవ త్సరాల వరకు కొనసాగుతుందని తెలిపారు. మొక్కలను 90 శాతం సబ్సిడీపై 20 రూపాయలకే మొక్క ఇస్తున్నామని, డ్రిప్ పై 80 నుంచి 100 శాతం సబ్సిడీ అందిస్తున్నామని తెలి పారు. ప్రతి ఎకరానికి 4 వేల 2 వందలు సంవత్సరానికి చొప్పున 4 సంవత్సరాల వరకు నిర్వహణ ఖర్చులు చెల్లిస్తామన్నా రు. జిల్లా లో ఇప్పటివరకు 4 వేల 7 వందల ఎకరాలలో ఆయిల్ పామ్ తోటలు సాగులో ఉన్నాయని, వరి పంట తో పోలిస్తే అకాల వర్షాలు, వడగళ్ళ వానలతో, కోతులతో నష్టం ఉండదని అన్నారు. 1993 ఆయిల్ పామ్ చట్టం ప్రకారం గెలలను ప్రభుత్వం నిర్ధారిం చిన రేట్ కే కంపెనీ కొనుగోలు చేస్తుం దని తెలిపా రు. 4 వేల 7 వందల ఎకరాలలో ఆయిల్ పామ్ తోటలు సాగు లో ఉన్నాయని బుగ్గారం మండలంలోని యశ్వంతరావు పేట గ్రామంలో సెప్టెం బర్ 4న ఫ్యాక్టరీ శంఖు స్థాపన చేస్తు న్నారని తెలిపారు. ఆయిల్ పామ్ లో అరటి, బొప్పాయి, కోకో వంటి అంతర పంటలు వేసుకొని అదనపు ఆదాయం పొందవచ్చని సూచించారు. ఆయిల్ పామ్ తో పాటు మామిడి, అరటి, బొప్పా యి, జామ, డ్రాగన్ ఫ్రూట్, నిమ్మ , దానిమ్మ, అవకాడో వంటి పండ్ల తోటల పెంపకానికి సబ్సిడీ అందిస్తు న్నామని తెలిపారు. అలాగే లిల్లీ పూల సాగుకు ఎకరానికి 40 వేలు, ఉల్లి సాగుకు 8 వేలు, బంతి, చామంతి, గులాబీ పూల సాగుకు 8 వేలు, వర్మికంపోస్టు నిర్మించు కోడానికి యాభై వేల రూపాయల సబ్సిడీ అందిస్తున్నామని తెలిపారు. ఆసక్తి గల రైతులు దరఖాస్తు చేసుకోవాల్సిందిగా సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన పట్టు పరిశ్రమ అధికారి శ్యామ్ ప్రసాద్, మన్నెగూడెం మాజీ సర్పంచ్ సింగిరెడ్డి నరేష్ రెడ్డి, లోహియా కంపెనీ మేనేజర్ విజయ్ భారత్, వ్యవసాయ విస్తరణ అధికారి సురేందర్ నాయక్, లోహియా కంపెనీ క్షేత్ర కార్యనిర్వాహకుడు అన్వేష్, డ్రిప్ కంపెనీ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు

# గద్దర్ రెండవ వర్ధంతిని విజయవంతం చేయాలి

**ద్రవిడ సాహిత్య సాంస్కృతిక కళామండలి అధ్యక్షులు భరత్**



**జమ్మికుంట, ఆగస్టు 5 (నినాదం) :** తెలంగాణ కళాకారుల సమైక్య ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు శనిగరం బాబ్జి ఆధ్వర్యంలో ప్రజా గాయకుడు ప్రజా యుద్ధ నౌక గద్దర్ రెండవ వర్ధంతి సభ హుజురాబాద్ పట్టణంలోని సిటీ కన్వెన్షన్ హాల్లో ఈ నెల 8న నిర్వహించనున్నట్లు ద్రవిడ సాహిత్య సంస్కృతిక కళామండలి వ్యవస్థాపక అధ్యక్షులు రామంచ భరత్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా యుద్ధ నౌక గద్దర్ తాడిత పీడిత ప్రజల కోసం కాలుకు గజ్జ కట్టి గోసి గొంగడేసి ఆడుతూ పాడుతూ తన జీవితం ప్రజలకే అంకితం చేసిన గద్దర్ కు ఘన నివాళులర్పించేందుకు అధిక సంఖ్యలో అభిమానులు, సాహితీ ప్రియులు తరలిరావాలని పిలుపునిచ్చారు. హుజురాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో కళాకారులచే గద్దర్ ఆటపాటల రూపంలో నివాళి నడిపించి అక్కడి నుండి పెద్ద ఎత్తున సిటీ కన్వెన్షన్ హాల్ వరకు ర్యాలీగా వెళ్లనున్నట్లు వెల్లడించారు. ఈ వర్ధంతి సభకు గద్దర్ కుమార్తె తెలంగాణ సాంస్కృతిక సారథి చైర్మన్ వెన్నెల గద్దర్, ప్రధాన భక్తగా ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ చింతకింది కాసిం తో పాటు బహుజన యుద్ధనౌక ఏ ఊరి సోమన్న, ప్రజా గాయకులు గర్జన, వడ్లకొండ అనిల్ కుమార్ ,వర్కాపురం రవికుమార్, ప్రముఖ వాగ్దేయ కారుడు ఢిల్లీ, అంబాల ప్రభు పుల్ల వెంకన్న ,మోరే సంపత్, ఎండి రహీం , శ్రీధర్, యోగానంద్ , ఆనంద్, తుమ్మలపల్లి రాజు, గొల్లపల్లి శ్రీకాంత్ ,వేల్పుల విజయేందర్ ,శనిగరం రవి తదితరులు హాజరు కానున్నారు.

# కాళేశ్వరం పవర్ పాయింట్ ప్రెజెంటేషన్‌ను వీక్షించిన పెద్ది, ధర్మారెడ్డి



**నర్సంపేట, ఆగస్టు 5(నినాదం):** కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ దుష్ప్రచారాలను తిప్పికొట్టాలని కోరుతూ హైదరాబాద్ లోని తెలంగాణ భవన్ లో రాష్ట్ర మాజీ మంత్రి హరీష్ రావు కాళేశ్వరం ప్రాజెక్ట్ పై ప్రత్యేక ప్రసారంలో చేస్తున్న పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ని వరంగల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పరకాల నియోజకవర్గం గీసుగొండ మండలంలోని ఎస్.ఎస్ గార్డెన్స్ లో మంగళవారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎల్ఈడీ స్క్రీన్ లో పార్టీ శ్రేణులతో కలిసి నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి, పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి లు ప్రసంగిస్తూ కాళేశ్వరం ప్రాజెక్టు సందర్భంగా మాజీ ఎమ్మెల్యేలు పెద్ది, ధర్మారెడ్డిలు కలిసి వీక్షించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీరాజకీయ దురుద్దేశంతో చేస్తున్న అసత్య ప్రచారాలను బీఆర్ఎస్ పార్టీ జిల్లా, నియోజకవర్గ, మండలం, గ్రామ నాయకులు త్రిప్పి కొట్టాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట, పరకాల నియోజకవర్గాల బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కొత్త రేషన్ కార్డులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే



**నర్సంపేట, ఆగస్టు 5(నినాదం):** నర్సంపేట నియోజకవర్గం నల్లబెల్లి మండలంలోని రైతు వేదికల వద్ద మంగళవారం ఏర్పాటు చేసిన ఆహార భద్రత కొత్త రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం లో ముఖ్య అతిథిగా నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దొంతి మాట్లాడుతూ దశాబ్ద కాలం నిరీక్షణకు ముగింపు పలుకుతూ ఇందిరమ్మ రాజ్యం రాగానే కొత్త రేషన్ కార్డుల పంపిణీ జరుగుతోందన్నారు.రాష్ట్రంలో 95 లక్షల కుటుంబాలకు ఉచితంగా సన్న బియ్యం (ప్రతి వ్యక్తికి 6 కిలోలు)బహిరంగ మార్కెట్లో రూ.55 విలువైన సన్న బియ్యం ఇప్పుడు ఉచితంగా పంపిణీ చేస్తున్నామన్నారు. ప్రతి కుటుంబానికి 1200 రూపాయల సన్న బియ్యం నెలకు ఉచితంగాఅందిస్తున్నామన్నారు. నల్లబెల్లి మండలంలో కొత్తగా 1200 మందికి కార్డులు మంజూరయ్యాయన్నారు.గతంలో ఉన్న 12400 రేషన్ కార్డ్స్ లో కొత్తగా కుటుంబ సభ్యులను చేర్చడం జరిగిందన్నారు. పది లక్షల వరకు ఉచిత వైద్యం,రాజీవ్ ఆరోగ్యశ్రీతో అందిస్తున్నామన్నారు.నర్సంపేట నియోజకవర్గంలో యూరియా కొరత ఎక్కడ లేదన్నారు.రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ఇది ప్రజల రాజ్యం,ఇప్పటికే నియోజకవర్గంలో 3,500 ఇందిరమ్మ ఇండ్లను మంజూరి చేసామన్నారు. త్వరలోనే మరో నాలుగు వేల ఇందిరమ్మ ఇండ్లను మంజూరి చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, ఆర్డీఓ ఉమా రాణి, సివిల్ సప్లైస్ కార్పొరేషన్ డిఎస్ఓ కిష్టయ్య, ఎమ్మార్వో లు,ఎంపీడీఓ లు,ప్రభుత్వ అధికారులు. మరియు మండల ప్రజలు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు విద్యార్థుల ఎంపిక



**మహాముత్తారం, ఆగస్టు 5 (నినాదం):** ఈ నెల 7న జనగాం జిల్లాలో జరిగే రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు మహాముత్తారం మండలం మాదారం గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎంపికైనట్లు పాఠశాల హెచ్ఎం స్వరూప తెలిపారు. మాదారం గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాల చదువుతున్న వి.అనిల్, టి రంజిత్ పది సంవత్సరాల విభాగంలో 60 మీటర్లు,స్టాండింగ్ బ్రోడ్ జంప్ లో ఎంపికైనట్లు తెలిపారు. గత నెల 29న జరిగిన జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో పాల్గొని అత్యంత ప్రతిభ కనబరిచి గోల్డ్ మెడల్స్ సిల్వర్ మెడల్ సాధించడంతో పాటు రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్లు ఆమె తెలిపారు. కాగా రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను పాఠశాల హెచ్ఎం స్వరూప, పీడీ జనార్దన్ నాయక్, ఉపాధ్యాయ బృందం శ్రీలక్ష్మీ, అంజయ్య, రమేష్, పూర్ణ చంద్రశేఖర్ (శ్రీశైలం) హెచ్ రాజు, విశ్వనాథం, రాజు, ఏఎన్ఎం రాధిక, కంప్యూటర్ ఆపరేటర్ మమత అభినందించారు.

# ట్రాఫిక్‌కు అంతరాయం కలిగిస్తే చర్యలు

-పట్టణ సీఐ వెంకటయ్య

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఆగస్టు 5 (నినాదం) :** ట్రాఫిక్ కు అంతరాయం కలిగిస్తే చర్యలు తప్పవని పట్టణ సీఐ వెంకటయ్య తెలిపారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని కుడ కుడ రోడ్డులో ట్రాఫిక్ కు ఇబ్బందిగా ఉన్న బోర్డులను ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాంతో కలిసి అడ్డుగా ఉన్న బోర్డులను తొలగించి వ్యాపారస్తులకు కౌన్సిలింగ్ ఇచ్చారు. దుకాణాలు హొటళ్ల వద్ద ట్రాఫిక్ కు అంతరాయం కలిగించేలా వాహనాలను పార్కింగ్ చేయవద్దని సూచించారు. శాంతిభద్రతల విషయంలో ప్రజలు పోలీసులకు సహకరించాలని పేర్కొన్నారు.

# వర్షాలు, వరదల ముంపుపై అప్రమత్తంగా ఉండాలే

సమస్యలను ఎదుర్కొనేందుకు సమయాత్తం కావాలి

రాష్ట్ర రెవెన్యూ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్‌కుమార్



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** వర్షాకాలంలో తలెత్తే ముంపు సమస్యలను ఎదుర్కొనేందుకు అధికారులు ప్రణాళికాబద్ధంగా సమాయత్తం కావాలని రాష్ట్ర రెవెన్యూ (విపత్తు నిర్వహణ) ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్ అధి కారులను ఆదేశించారు. మంగళవారం ఏటూరు నాగారం ఐటిడి ఏ సమావేశ మంది రంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్, ఐ టి డి ఏ పి. ఓ చిత్ర మిశ్రా, ఏ ఎస్ పి ఓ శివం ఉపాధ్యాయ, అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి లతో కలిసి వర్షాకాలంలో వరదల ముంపు నివారణకు తీసుకోవాల్సిన ముందస్తు ప్రణాళికల్లో భాగంగా, వరద ముంపు ప్రాంతాలను గుర్తించడం, ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించడం, సహాయక చర్యలకు సిద్ధంగా ఉండటం వంటి అంశాలపై కూ లంకషంగా సమీ క్షించి సమర్థవంతంగా నిర్వహించుటకు అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో వరద ముంపు సమయంలో ప్రజలు పడిన ఇబ్బందులు పునరావృతం కాకుండా చూడాలన్నారు. వర్షాకాలం నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని, ప్రాణ, నష్టం జరుగకుండా చర్యలు చేపట్టాలన్నారు. ఇప్పటి నుంచే ముందస్తు చర్యలు తీసుకోవాలని, సకాలంలో స్పందించకపోతే చిన్న సమస్య కూడా పెద్ద విపత్తుగా మారే అవకాశం ఉంటుందని అధికారులను హెచ్చరించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. జిల్లాలో ఎన్ డి ఆర్ ఎఫ్, జిల్లా అగ్ని మాపక శాఖ బృందాలు భారీ వర్షాల వల్ల నష్టం జరగకుండా ముంపు నుండి ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలిం చేందుకు సమన్వయంతో చర్యలు తీసుకోవా లన్నారు. లోతట్టు ప్రాంతాల ప్రజలకు ఎప్పటిక ప్పుడు అప్రమత్తం చేయాలన్నారు. పునరావాస కేంద్రాలను ముందుగానే సిద్ధం చేసుకోవాలన్నారు. జిలా అధికారులతో వాట్సఅప్ గ్రూప్ ఏర్పాటుచేసి ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండి తగు చర్యలు చేపట్టాలని అన్నారు. సీజన్ వ్యాధులు ప్రబలే నేపథ్యంలో ముఖ్యంగా తాగునీరు కలుషితం కాకుండా ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వర్షాకాలంలో తక్షణ చర్యలకు అవసరమైన సిబ్బంది వాహనాలు సిద్ధంగా ఉంచడం జరిగిందన్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు ముందుగానే సమర్థవంతమైన ప్రణాళికతో ఉన్నట్లు తెలిపారు. సత్వర సహాయార్థం జిల్లా కలెక్టరేట్ లో కంట్రోల్ రూమ్ టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేస్తామని చెప్పారు. జిల్లాలో ఎన్ డి ఆర్ ఎఫ్, అగ్నిమాపక శాఖ బృందాలతో సేవలు వినియోగించుకోనున్నట్లు తెలిపారు. లోతట్టు ప్రాంతాల్లో ప్రత్యేక శ్రద్ధ వహించి ఎప్పటికప్పుడు సానిటేషన్ నిర్వ హణతో పాటు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి యుద్ధ ప్రాతిపదికన సహాయక చర్యలు చేపట్టుటకు అప్రమత్తంగా ఉంచడం జరిగిందన్నారు. వర్షాకాలంలో ముఖ్యంగా లోతట్టు ప్రాంతాల్లో తాగునీటి కలిషితం కాకుండా ప్రత్యేక చొరవ తీసుకున్నట్లు తెలిపారు. భారీ వర్షాలు కురిసే క్రమంలో ప్రజలను సురక్షితం గా పునరావాస కేంద్రాలకు తరలించి వారికి బెడ్ షీట్లు ఆహారం అందించేలా ముందస్తు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. శిథిల భవనాలకు నోటీసులు జారీ, వారిని తక్షణమే ఖాళీ చేయించడం జరుగుతున్నదని అన్నారు. అంతకముందు కన్నాయి గూడెం మండలం తుపాకులగూడెం సమ్మక్క సాగర్ బ్యారేజ్ ను క్షేత్ర స్థాయిలో పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమాల్లో ఎన్ డి ఆర్ ఎఫ్ డిప్యూటీ కమాండెంట్ దామోదర్ సింగ్, ఆర్డీఓ వెంకటేష్, ఏపిఓ వసంతరావు, జిల్లా ఇరిగేషన్ శాఖ అధికారి అప్పల నాయుడు, ఆయా శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రాజేశ్వర్ రావు



**నర్సంపేట, ఆగస్టు 5(నినాదం):** నర్సంపేట మండలం ముగ్ధంపురం గ్రామ బిఆర్ఎస్ పార్టీ సీని యర్ నాయకులు ఆర్శన పెల్లి రాజేశ్వర రావు (రాజన్న) మం గళవారం గుండెపో టుతో మృతి చెంద డం జరిగింది. రాజేశ్వర్ రావు భౌతిక కాయాన్ని నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి సందర్శించి నివాళులు అర్పించారు. పెద్ది తో పాటు పలువురు బిఆర్ఎస్ పార్టీ నాయకులు నివాళులు అర్పించారు.అనంతరం ఆయన కుటుంబ సభ్యులను ఓదార్చి వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు రాయిడి రవీందర్ రెడ్డి , జిల్లా నాయకులు నల్ల మనోహర్ రెడ్డి , పట్టణ పార్టీ అధ్యక్షులు నాగెల్లి వెంకట్ నారాయణ గౌడ్ గారు, పట్టణ పార్టీ ఉపాధ్యక్షులు యాదగిరి ,పట్టణ యూత్ అధ్యక్షులు దుష్యంత్ రెడ్డి , మాజీ సర్పంచ్ ప్రభాకర్ , వార్డు అధ్యక్షులు సాలన్నగ, ఆర్ఎస్ఎస్ కన్వీనర్ రాజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ విద్యారంగ సమస్యలు పరిష్కరించాలే



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న విద్యారంగ ఉపాధ్యాయ పెండింగ్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఉపాధ్యాయ సంఘాల పోరాట జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యులు డిమాండ్ చేశారు. మంగళవారం యుఎస్పిసి రాష్ట్ర స్టీరింగ్ కమిటీ పిలుపులో భాగంగా జయశంకర్ భూపాలపల్లి కలెక్టరేట్ సమీపంలో ధర్నా శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యులు మాట్లాడుతూ 11 సంవత్సరాల నుండి గత ప్రభుత్వం హాయంలో పేరుకుపోయిన సమస్యలే నేటికీ పరిష్కారం కాకుండా ఉన్నాయని, గత ప్రభుత్వ హాయంలోనే అమలులోకి రావలసిన పి.ఆర్.సి ఇప్పటికి రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుత ప్రభుత్వం కూడా గత ప్రభుత్వం లాగానే విద్యారంగం పట్ల ఉదాసీనత ప్రదర్శిస్తుందని దీనికి ఆధారమే సుమారు 7శాతం బడ్జెట్ కేటాయింపని పేర్కొన్నారు. ప్రభుత్వాలు మారిన వారు అనుసరించే విధానాలలో మార్పు రావడంలేదని, విద్యారంగ ఉపాధ్యాయ సమస్యలకు పోరాటాలే పరిష్కారమని పేర్కొన్నారు. 26 సంఘాలతో రాష్ట్రంలో ఏర్పడ్డ జేఏసీతో క్యాబినెట్ సబ్ కమిటీ అనేక హామీలు ఇచ్చిందని ఆ హామీలలో ఏది అమలులోకి రాలేదని పేర్కొన్నారు.ప్రస్తుతం తమ సమస్యల పరిష్కారం కొరకు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 19 సంఘాలతో ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీగా ఏర్పడి మూడు దశల పోరాట కార్యక్రమం ప్రకటించామని, అందులో భాగంగానే రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని జిల్లా కేంద్రాలలో ధర్నాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. ఇప్పటికైనా హామీ పడ్డ సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ పునరుద్ధరణ చేయాలని, పి ఆర్ సి ని వెంటనే అమలు చేయాలని, స్కూల్ ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ కు ఏకీకృత సర్వీసు నిబంధనలు రూపొందించి డిఇఓ, డీవై డీఈఓ, ఎం ఈ ఓ, బీఈడీ కళాశాలల అధ్యాపకుల ఖాళీలలో శాశ్వత నియామకాలు చేపట్టాలని, పెండింగ్ బిల్స్ అన్ని విడుదల చేయాలని, రాష్ట్రంలో 5571 పిఎస్ హెచ్ఎం పోస్టులు మంజూరి చేయాలని, సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మె కాలపు జీతాన్ని వెంటనే చెల్లించాలని, కే జి బి వి, యు ఆర్ ఎస్, సమగ్ర శిక్ష, కాంట్రాక్టు ఉద్యోగులకు బేసిక్ పే అమలు చేయాలని, మోడల్ స్కూల్స్, గురుకుల సిబ్బందికి 010 పద్దు కింద వేతనాలు చెల్లించాలని, జీవో నెంబర్ 317 బాధితులకు న్యాయం చేయాలని, గురుకుల పాఠశాలల టైం టేబుల్ ను శాస్త్రీయంగా సవరించి మార్పు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిపిటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఆర్ రమేష్, జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యులు బి సేవా నాయక్, సిహెచ్ అశోక్, ఎన్ తిరుపతి, ఏ తిరుపతి, జగపతిరావు, కుమార స్వామి ధర్నాలో పాల్గొనగా జిల్లా జేఏసీ చైర్మన్ బి రవి మానవ హక్కుల వేదిక బాధ్యులు సమ్మయ్య సిపిఎంఎల్ బాధ్యులు కుమారస్వామి దేవేందర్ పాల్గొన్నారు.

# కమలాపూర్‌లో సిఆర్ఐ పంప్స్ షోరూం ప్రారంభం



కమలాపూర్ ఆగస్టు 5 (నినాదం) మండల కేంద్రంలోని భాగ్యలక్ష్మి ఎలక్ట్రికల్ అండ్ ఇంజనీరింగ్ వర్క్స్ మంగళవారం ఏర్పాటు చేసిన సిఆర్ఐ పంప్స్ షోరూంను మంగళవారం సిఆర్ఐ కంపనీ జోనల్ మేనేజర్ మధుసూదన్, తెలంగాణ మేనేజర్ కీర్తి శ్రీనివాస్ లుప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచంలో 120 దేశాలలో ఆదరిస్తున్న కంపనీ సి ఆర్ ఐ అని అన్నారు. రైతులకు వ్యవసాయ రంగంలో విద్యుత్ లో ఓల్టేజీలో ఎక్కువ నీటిని సరఫరా చేసే దమ్మున్న పంపు సిఆర్ఐ మాత్రమేనని తెలిపారు.ప్రతి 100 మంది రైతుల్లో 90 మందికి పైగా సిఆర్ఐ పంపులను ఇష్టపడతారని, వ్యవసాయ రంగంతో పాటు డొమెస్టిక్ రంగంలో కూడా రకరకాల మోడల్స్ లో సిఆర్ఐ పంపులు సి ఆర్ ఐ కంపెనీ తయారు చేస్తుందని అన్నారు. దశాబ్దాల కాలంగా ప్రజల మన్ననలు పొందుతున్నదని తెలిపారు. కమలాపూర్ మండల ప్రాంతంలో అనేక మంది రైతులు, ప్రజలు సిఆర్ఐ పంపులని ఇష్టపడతారని, ఇక్కడి రైతుల, ప్రజల, మెకానిక్ ల సపోర్టింగ్ సిఆర్ఐ కంపెనీకి ఎంతగానో ఉందని వారు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సీఐ హరికృష్ణ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తౌటం ఝాన్సీ రవీందర్, సీనియర్ రాజకీయ పార్టీ నాయకులు తక్కల్లపల్లి సత్యనారాయణ రావు, సిఆర్ఐ పంప్స్ కంపెనీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు దీపక్, సురేష్, సర్వీస్ ఇంజనీర్ కన్నన్ , రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు త్వరగా పూర్తి చేసుకోవాలి



**ఎల్కతుర్తి, ఆగస్టు5(నినాదం):** మండలంలోని వీర నారాయణపూర్ గ్రామాల్లో పురోగతిలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను. కలెక్టర్ స్నేహ శబరిష్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పైలెట్ గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు మొదలుపెట్టి ఆరు నెలలు అవుతుందని, ఇంకా ఇండ్ల నిర్మాణ పనులు నెమ్మదిగా సాగడం సరైంది కాదన్నారు. నిర్మాణ పనులు వేగంగా సాగాలని లబ్ధిదారులకు సూచించారు. ఇందిరమ్మ ఇండ్లకు ప్రభుత్వం రూ. 5 లక్షల ను మంజూరు చేస్తుందని, అన్నారు. లబ్ధిదారులు ఇండ్ల నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేసుకోవాలన్నారు. బేస్మెంట్ వరకు వచ్చిన ఇండ్ల నిర్మాణ పనులు మరింత ముందుకు సాగాలని, లబ్దిదారులు ఇండ్ల నిర్మాణ పనులు అలాగే నిలిపివేస్తే తదుపరి చర్యలు తీసుకుంటామన్నారు. ఇండ్ల నిర్మాణ పనులు ముందుకు సాగకపోతే వాటిని క్యాన్సిల్ చేసి తదుపరి జాబితాలోని అర్హులకు ఇందిరమ్మ ఇళ్లను కేటాయిస్తామన్నారు. లబ్ధిదారులు త్వరగా పూర్తి చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని స్థానిక అధికారులకు కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ సిద్ధార్థ నాయక్, ఎల్కతుర్తి తహసీల్దార్ ప్రసాద్ రావు, ఎంపీడీవో రవి, ఇతర అధికారులు, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు, ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులు, స్థానికులు పాల్గొన్నారు.

# తల్లి పాలతో రోగ నిరోధక శక్తి



**మల్హర్ ఆగస్టు 05 (నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హర్ మండల కేంద్రం మల్లారం అంగన్ వాడి కేంద్రాలలో మంగళవారం వారోత్సవాలు నిర్వహించారు. ఐసీడిఎస్ సూపర్ వైజర్ భాగ్యలక్ష్మి పర్యవేక్షణలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తల్లి పాలు బిడ్డకు ఎంత అవసరమో తెలియజేయడమే ఈ కార్య క్రమం ముఖ్యఉద్దేశం అని ఆమె చెప్పారు. బిడ్డకు ఆరు నెలల వరకు తల్లి పాలు తప్ప ఏ ఇతర ద్రవపదార్థాలు తాగించకూడదని సూపర్వైజర్ తెలిపారు. బిడ్డ పుట్టిన గంటలోనే తల్లియొక్క పసుపు రంగు చిక్కటి పాలు (ముర్రుపాలు) అమృతము లాంటివని ఆమె పేర్కొన్నారు. వీటి ద్వారా బిడ్డకు అతిముఖ్యమైన పోషకాలు లభిస్తాయి అన్నారు. ఇందులో అంగన్ వాడి టీచర్లు కాంతమ్మ,రుద్రమదేవి, పద్మ, మరియు ఆయాలు మల్లమ్మ ,మరియు ఏఎన్ఎం లక్ష్మి, ఆశ వర్కర్స్. గర్భిణీ స్త్రీలు బాలింతలు చిన్నారులు పాల్గొన్నారు.

## ట్రాలీ ఆటో ఢీకొని 15 నెలల పాప మృతి

**కమలాపూర్ ఆగస్టు 5 (నినాదం) :** అభం శుభం తెలియని 15 నెలల వయస్సు, ముద్దు ముద్దు మాటలతో అల్లారి ముద్దుగా పెరుగుతూ బుడి బుడి అడుగులతో ఇంటి ముందు ఆడుకుంటున్న కాలేశ రిశిక కు అవే చివరి అడుగులు అవుతాయని ఊహించని పసి తనం,ట్రాలీ ఆటో డీ కొని అక్కడికక్కడే మృతి చెందిన ఘటన మండలంలోని గుండేడు గ్రామంలో చోటు చేసుకుంది. స్థానిక సి ఐ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని గుండేడు గ్రామానికి చెందిన కాలేశ శ్రీకాంత్ కు ఇద్దరు కుమారులు, 15 నెలల పాప రిశిక, మంగళవారం రిశిక ఇంటిముందు అడుకుంటుండగా హనుమకొండ జిల్లా హసన్ పర్తి గ్రామానికి చెందిన గుండమిడి శ్రీనివాస్ ట్రాలీ ఆటో కు మైక్ పెట్టుకొని గ్రామాల్లో తిరుగుతూ అల్లం ఎల్లిగడ్డలు అమ్ముతుంటారు. మంగళవారం గుండేడు గ్రామంలో ట్రాలీ ఆటో అజాగ్రత్తగా నడిపి ముందు నుండి 15 నెలల రిశికను బలంగా ఢీకొట్టడంతో తలకు బలమైన గాయాలు తగిలి అక్కడికక్కడే మృతి చెందారు.రిశిక మృతికి కారణమైన ట్రాలీ ఆటో డ్రైవర్ శ్రీనివాస్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని రిశిక తండ్రి కాలేశ శ్రీకాంత్ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని సి ఐ తెలిపారు.

# విద్యార్థులకు నాణ్యమైన బోధన, భోజనం అందించాలి

రాష్ట్ర రెవెన్యూ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్‌కుమార్



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** విద్యార్థులకు నాణ్యమైన బోధనతో పాటు మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం అందించాలని రాష్ట్ర రెవెన్యూ (విపత్తు నిర్వహణ) ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్ సూచించారు. మంగళ వారం ములుగు జిల్లా ఏటూరు నా గారం మండల కేంద్రంలోని తెలం గాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాలికల జూనియర్ కళాశాలను జిల్లా కలెక్టర్, పి ఓ తో కలిసి సందర్శించి, వంటశాల, ఆహారం నాణ్యత, స్టోర్ రూము, కూరగాయలు నిల్వలు, హాజరు పట్టిక, ఆహారం నాణ్యతపై విద్యార్థులు వ్రాసిన ఫీడ్ బ్యాక్, పరిసరాలను పరిశీలించారు. విద్యార్థులతో కలిసి మధ్యాహ్నం భోజనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం సంక్షేమ వసతి గృహాల విద్యార్థులకు అనేక సౌకర్యాలు కల్పిస్తుందని, విద్యార్థులు బాగా చదువుకోవాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలలో విద్య అభ్యసిస్తున్న విద్యా ర్థులకు నాణ్యమైన విద్యా బోధనతో పాటు మెనూ ప్రకారం అల్పాహారం, భోజనం అందించాలని స్పష్టం చేశారు. తాజా కూర గాయలు, నాణ్యమైన నిత్యావసర సరుకులను వినియోగించాలని, నాణ్యత, లేని సరుకులు వాపసు చేయాలని ఆదే శించారు. పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాల ని అధికారు లను ఆదేశించారు. విద్యార్థుల పఠ నా సామర్థ్యం, ఆరో గ్యం పట్ల ప్రత్యేక దృష్టి సారించా లని తెలి పారు. అనంతరం స్పెషల్ సీఎస్, కలెక్టర్, పి ఓ తో కలిసి వై టి సి లో భారీ వర్షాలు, ఎగువ నుంచి వస్తు న్న నీటి వరదలకు అత్యవసరంగా సహాయక చర్యలు అందించుటకు సిద్ధంగా ఉన్న 25 మంది ఏన్ డి ఆర్ ఎఫ్ బృందం ఉపయోగించు పరికరాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి, ఆర్డీఓ వెంకటేష్, ఏ పి ఓ వసంత రావు, డి డి పోచం, మండల ప్రత్యేక అధికారి రాంపతి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఎఫ్‌పీఓలో సభ్యత్వం తీసుకోవాలి

- పీఏసీఎస్ చైర్మన్ సోమ శాంతకుమార్



**మహాముత్తారం, ఆగస్టు 5(నినాదం):** కేంద్ర ప్రభుత్వం ద్వారా రాష్ట్రంలో 310 ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు ఎఫ్‌పీఓ సంఘాలుగా గుర్తించబడా యని పీఏసీఎస్ చైర్మన్ సోమ శాంత కుమార్ తెలిపారు. ఇందులో జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో 4 సంఘాలు గుర్తించబగా మహాముత్తారం సంఘం సెలెక్ట్ అయినట్లు తెలిపారు. ఈ సంఘంలో ఇదివరకు సంఘంలో సభ్యత్వం పొందిన సభ్యులే సభ్యత్వం పొందవలసి ఉందని, ఈ క్రమంలో ఒక్కో సభ్యుడు కనీసం రూ. 1500లు చెల్లించి ఎఫ్‌పీఓలో సభ్యునిగా చేరాలని ఆయన కోరారు.

# కలెక్టర్‌ను కలిసిన మార్కెట్ కమిటీ చైర్మన్ కమలాపూర్



**ఆగస్టు 5 (నినాదం):** హనుమకొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ స్నేహ శబరిస్ ను మంగళవారం కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తౌటం ఝాన్సీరాణి రవీందర్ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మండ లంలోని ఇందిరమ్మ గృహాల నిర్మానాల పరిణితి వివరిం చారు.ఇందిరమ్మ ఇండ్ల పైలట్ ప్రాజెక్టులో బాగంగా మండలంలోని దేశరాజు పల్లి లో తుది దశకు చేరుకున్న ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశాలకు కలెక్టర్ ను ఆహ్వానించారు.మండలంలో నిర్మించి ఉన్న 450 డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల వద్ద పెండింగ్ లో ఉన్న మౌలిక వసతులను సత్వరమే పూర్తి చేసి లబ్ధిదారులకు అందించాలని కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ సముద్రాల కృష్ణ, మాజీ ఉపసర్పంచ్ మిట్టపల్లి సుభాష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు సముద్రాల ఇస్తారి, పోతనవేన రాజకుమార్, ఈజ్జిగిరి దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

# స్నేహితుడి కుటుంబానికి రూ. 54 వేలు ఆర్థిక సహాయం



**కమలాపూర్ ఆగస్టు 5 (నినాదం న్యూస్) :** మండలంలోని ఉప్పల్ గ్రామానికి చెందిన పేరాల మహేష్ ఈ మధ్య కాలంలో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న స్నేహితులు ఆయన కుటుంబానికి మృతుడి కూతురు మనస్విని పేరు మీద రూ 54,500 స్థానిక పోస్టాఫీస్ లో ఫిక్స్ డ్ డిపాజిట్ చేసి మంగళవారం మహేష్ కుటుంబ సభ్యులకు అందచేశారు.

## విద్యార్థిపై ఉపాధ్యాయుడు చేయి చేసుకోలేదు

**కోదాడ,ఆగస్టు 5(నినాదం):** అనంతగిరి మండలం అమీ నాబాద్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న దేవపంగు ఉమే ష్ పైన ఉపాధ్యాయుడు చెయ్యి చేసుకోలేదని, కేవలం మంద లించి వదిలేసాడని ఉమేష్ తల్లి దండ్రు లు తెలిపారు. మంగళవారం వారు మాట్లాడుతూ.... మా కుమారుడు ఉమేష్ పాఠశాలలో ఏడవ తరగతి చదువుతున్నాడని, చదువు విషయంలో ఉపాధ్యాయుడు కేవలం మందలించాడు కానీ చేయి చేసుకోలేదని, తనకు ఉన్న ఆరోగ్య సమస్యల రిత్య ఆడుకునే సమయంలో చెవి నుండి మాత్రమే రక్తం కారిందని ప్రస్తుతం బాబు ఆరోగ్యం నిలకడగా ఉందని, వారి తెలిపారు. ఉపాధ్యాయుడు కొట్టడంతోనే చెవి నుండి రక్తం కారిందని ఓ పత్రికలో వచ్చినటువంటి వార్తలను వారు ఖండించారు.

# కాంగ్రెస్ కుట్రలను హరీష్ రావు ఎండగట్టారు

జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షుడు రవీంద్రకుమార్



**నల్లగొండ ప్రతినిధి ఆగస్టు 5 ( నినాదం):** కాంగ్రెస్ పార్టీ కుట్రలను వివరంగా విషదేకరించారు . మంగళవారం జిల్లా బి ఆర్ఎస్ పార్టీ కార్యాల యంలో జిల్లా పార్టీ అధ్యక్షులు అధ్యక్షులు రవీంద్ర కుమా ర్, ఎమ్మెల్సీ కోటిరెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు చిరుమర్తి లింగయ్య, కూసు కుంట్ల ప్రభాకర్ రెడ్డి, నోముల భగ త్, రాష్ట్ర నేతలు కంచర్ల కృష్ణారెడ్డి లు విలేకరుల సమావేశంలో సమావేశం మాట్లాడుతూ కాళేశ్వరం పై హరీష్ రావు ప వర్ పాయింట్ ప్రజెంషన్ లో చాలా స్పష్టంగా కాంగ్రె స్ కుట్రలను ఎండగట్టారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కెసిఆర్, హరీష్ రావులపై పెద్ద ఎత్తు న కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. తాను జైలు జీవితం గడిపాడు కాబట్టి ఏదో ఒక కారణం పేరుతో జైల్లో వే యాలని సీఎం రేవంత్ రెడ్డి భావిస్తున్నాడని గుర్తు చేశారు.కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వంతో కు మ్మక్కయిన రేవంత్ రెడ్డి డైవ ర్శన్ పాలిటిక్స్ కు పాల్పడుతున్నారని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ అధి కారంలోకి వచ్చిన నాటి నుంచి రకరకాల కమిషన్లు వేశారని,కానీ ఇప్పటికీ ఏదీ తెల్చలేకపోయారని ఎద్దేవా చేశారు. కాళేశ్వరం పేరు తో కమిషన్ అని వేశారని, కానీ సాధించిన తెలం గాణ రాష్ట్రాన్ని తీర్చిదిద్దేందుకు కెసిఆర్ ప్రాజెక్టులు చేపట్టారన్నారు.అన్ని అనుమతులతో గోదావరి పై బ్యారేజ్ లు నిర్మాణం చేశారని చె ప్పారు. అతి తక్కువ ఖర్చుతో కాళే శ్వరం పూర్తి చేసారని, లక్షలాది ఎ కరాలకు సాగునీళ్లు ఇచ్చారని, సూ ర్యాపేట వరకు సాగు నీరు పారించారని గుర్తు చేశారు. కానీ రేవంత్ రెడ్డి రాష్ట్రానికి రెండేళ్లల్లో ఇప్పటికి చేసిందేమీ లేదని విమర్శించారు.గత ప్రభుత్వ పథకాలపై కమిషన్లు, విచారణల పేరుతో ప్రజల దృష్టి మళ్లిస్తున్నారన్నారు.

## గర్రెపల్లి మోడల్ స్కూల్ ను సందర్శించిన డిప్యూటీ డైరెక్టర్ దుర్గాప్రసాద్



**సుల్తానాబాద్, ఆగస్టు 05(నినాదం):** సుల్తానాబాద్ మండలం గర్రెపల్లి గ్రామంలోని మో డల్ స్కూలును మంగళవారం డిప్యూటీ డైరెక్టర్ దుర్గా ప్రసాద్ సందర్శించారు.ఈ సందర్భంగా మో డల్ స్కూల్ యొక్క స్వచ్ఛత పరిశుభ్రత పాటిం చాలని సూచించారు. దీనితోపాటు ఉపాధ్యాయు ల బోధనను విద్యార్థుల హాజరు శాతాన్ని మోడల్ స్కూల్ వేస్తున్న పెయింట్ ను దుర్గా ప్రసాద్ పరిశీ లించారు. విద్యార్థులు ఉపాధ్యాయులతో మమే కమై విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచాలని తగు సూచనలు, సలహాలు ఇచ్చారు. అలాగే స్వచ్ఛత పరిశుభ్రత, టాయిలెట్స్ పరిశుభ్రతను పరిశీలించి ఇన్చార్జి ప్రిన్సిపాల్ కొండయ్య ని అభినందించారు.

## అక్రమంగా ఇసుక రవాణా చేస్తే సహించేది లేదు

**-వన్ టౌన్ సిఐ ఇంద్రసేనారెడ్డి**

**-అక్రమంగా నిల్వ ఉంచిన ఇసుక డంపులు సీజ్**



**గోదావరిఖని ఆగస్టు 05 (నినాదం):** గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో అక్రమంగా నిల్వ ఉంచిన ఇసుక డంపులను పోలీసులు గుర్తించగా రెవిన్యూ శాఖ సీజ్ చేశారు. గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధి పెట్రోలింగ్ నిర్వ హిస్తున్న పోలీసులు సంజయ్ గాంధీ నగర్ లో అక్రమంగా నిల్వ ఉంచిన సుమారు 130 ట్రాక్టర్ ల ఇసుక డంపులను గుర్తించడం జరిగింది. సంజయ్ గాంధీ నగర్ లో గుర్తుతెలియని వ్యక్తులు అనుమతి లేకుండా అక్రమంగా ఇసుక డంపు నిల్వ ఉంచిన విషయంపై గోదావరిఖని 1 టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేన రెడ్డి రామగుండం తహసీల్దార్ కి సమాచారం అందించగా వారు ఆర్ ఐ ని పంపగా వారి సమక్షంలో అక్రమంగా నిల్వ ఉన్న ఇసుకను సీజ్ చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు. సీజ్ చేసిన తదుపరి విచారణ తరువాత వేలం వేసి వచ్చిన ఆదాయం ను ప్రభుత్వం ఖజానాకు పంపడం జరుగుతుంది అన్నారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ...రామగుండంలో స్థానిక ఎమ్మెల్యే, కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రజల స్థానిక అవసరాలకు గోదావరి నుంచి ఇసుక తీసుకునేలా కల్పించిన వెసలుబాటును కొంతమంది అక్రమార్కులు వారి స్వలాభం కోసం దుర్వినియోగం చేస్తూ అధిక లాభం కోసం ఇసుక అక్రమంగా తరలించి డంపులు గా పోసి అక్రమార్జన కోసం ఇతర ప్రాంతాలకు తరలించడం జరుగుతుంది. ఇది చట్టరీత్యా నేరం . అక్రమంగా ఇసుక రవాణా చేసిన దంపుగా నిలువచేసిన ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి హెచ్చరించారు.

## నిరుపేద విద్యార్థికిపై చదువులకు ఆర్థిక చేయూత



**సుల్తానాబాద్, ఆగస్టు 05 (నినాదం):** నిరుపేద విద్యార్థికి పై చదువులకు పెద్ద పల్లి బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు తాళ్లపల్లి మనోజ్ కుమార్ గౌడ్ ఆర్థిక చేయూతనందించి మనసున్న మహారాజుగా నిలిచారు. సుల్తానాబాద్ మండలం నిరుకుల్ల గ్రామానికి చెందిన వీరస్వామి లారీ డ్రై వర్ గా పనిచేస్తూ జీవనోపాధి కొనసాగిస్తున్నాడు. తన కొడుకు పై చదువులు చదివించడానికి స్తోమ త లేక ఇబ్బంది పడుతున్న తరుణంలో, ఈ సమా చారాన్ని శ్రీపతి రాజు గౌడ్ ద్వారా తెలుసుకున్న తాళ్లపల్లి మనోజ్ గౌడ్ స్పందించి వెంటనే ఉన్నత చదువులకు ఆర్థిక సాయం అందించారు. అలాగే తానే స్వయంగా కరీంనగర్ ఇన్స్టిట్యూట్ కి వెళ్ళి 50శాతం ఫీజురాయితీ మాట్లాడి మిగతా 50 శా తం చెల్లించారు. ఈ సందర్భంగా మనోజ్ గౌడ్ మాట్లాడుతూ ,..యువత చదువుకి, ఉద్యోగాల్లో అవకాశాలకు మాసాయం ఎప్పుడూ ఉంటుంది అని, హైదరాబాద్ లో ఎంతో మందికి ఉద్యోగ అ వకాశాలు ఇప్పించామని, ఇంకా ఎవరికి అయ్యిన సహాయం చేస్తాము అని, గత 6 ఏళ్లుగా పెద్దపల్లి జిల్లా లో విద్యా వైద్యం, క్రీడలు, పెళ్లి లకు నిరుపేద ప్రజలకి తాళ్ళపల్లి ఆగయ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో సహాయ సహకారాలు అందిస్తున్నామని, తమకి ఉన్నంతలో ఎల్లపుడూ నిరుపేదలకు సహా య సహకారాలు అందిస్తామని తెలిపారు.

# పార్టీ బలోపేతంకోసం ఐకమత్యంగా కృషి చేయాలి

**కార్యకర్తలే పార్టీకి పట్టుకొమ్మలు**

**బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్ర రావు**

**రామచంద్ర రావు సమక్షంలో బీజేపీలో చేరిన నల్ల మనోహర్ రెడ్డి**

**నల్ల మనోహర్ రెడ్డి చేరికతో బీజేపీలో కొత్త జోష్**







**పెద్దపల్లి ప్రతినిధి,ఆగస్టు05(నినాదం):** ప్రతి కార్యకర్త పార్టీ బలోపేతానికి ఐకమత్యంగా కృషి చేయాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్ర రావు పిలుపునిచ్చారు.బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్ర రావు మంగళవారం పెద్దపల్లి పర్యటన సందర్భంగా,బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు నల్ల మనోహర్ రెడ్డితో పాటు ఆయన అనుచరులు బీజేపీలో చేరారు. ఈ చేరికతో పెద్దపల్లి నియోజకవర్గంలో పార్టీ మరింత బలో పేతం అవుతుందని రామచంద్ర రావు పేర్కొన్నారు. రామచంద్ర రావు రాక సందర్భంగా పెద్దపల్లి కమాన్ వద్ద బీజేపీ శ్రేణులు పెద్ద సంఖ్యలో హాజరై గజమా లతో ఘన స్వాగతం పలికారు. కమాన్ చౌరస్తా నుండి ఎంబీ గార్డెన్ వరకు కార్యకర్తలతో కలిసి ఆయన ర్యాలీలో పాల్గొన్నారు.అనంతరం జిల్లా అధ్యక్షుడు కర్రె సంజీవ రెడ్డి అధ్యక్షతన జరిగిన చేరికల సభలో నల్ల మనోహర్ రెడ్డి రామచంద్ర రావు సమక్షంలో కాషాయ కండువా కప్పుకున్నారు.ఈ సందర్భంగా రామచంద్ర రావు మాట్లాడుతూ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు,దేశ భద్రతకు సంబంధం చిన చర్యలు ప్రజలను బీజేపీ వైపు ఆకర్షిస్తున్నాయని అన్నారు. రాబోయే ఎన్నికల్లో పార్టీ విజయం కోసం అందరూ ఐకమత్యంగా కృషి చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.బీజేపీలో చేరిన అనంతరం నల్ల మనోహర్ రెడ్డి మాట్లాడుతూ బీజేపీ సిద్ధాంతాలు, ప్రధా ని మోదీ నాయకత్వానికి ఆకర్షితుడై తాను పార్టీలో చేరానని తెలిపారు. గతంలో బీఆర్ఎస్ లో ఉన్నప్పుడు ప్రజల సమస్యల పరిష్కారంలో ఇబ్బందులు ఎదురయ్యాయని, బీజేపీలో చేరడం ద్వారా ప్రజలకు మరింత చేరువగా సేవ చేయవచ్చని ఆయన అన్నారు.తనను సామాజిక సేవా నాయకుడిగా కాకుండా రాజకీయ నాయకుడిగా గుర్తించాలని ప్రజలను కోరారు. నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కార్యకర్తలను అందర్నీ కలుపుకొని పార్టీ విజయం కోసం కృషి చేస్తానని ఆయన వెల్లడించారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ సి. అంజి రెడ్డి, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ మల్కా కొమురయ్య,పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామకృష్ణారెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్యాల ప్రదీప్ కుమార్,మాజీ ఎంపీ వెంకటేష్ నేతకాని,మాజీ ఎమ్మెల్యే కాశిపేట లింగయ్య,గోమాస శ్రీనివాస్, కందుల సంధ్యారాణి,గొట్టిముక్కుల సురేష్ రెడ్డి, సునీల్ రెడ్డి, శిలారపు పర్వతాలు, జిల్లాకు చెందిన పలువురు బీజేపీ నాయకులు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బీజేపీ మేనిఫెస్టోలో జర్నలిస్టు సంక్షేమానికి చోటు కల్పించాలి

**బీహార్ తరహా రూ.15వేల పెన్షన్ ఇవ్వాలి**

**రాష్ట్ర అధ్యక్షుడికి డబ్ల్యూజేఐ నేతల వినతి**



**పెద్దపల్లి ప్రతినిధి, ఆగస్టు05(నినాదం) :** వర్కింగ్ జర్నలిస్టులకు రూ.15వేలు ప్రతినెలా పెన్షన్ ప్రకటిస్తూ బీహార్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నట్లు వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా (డబ్ల్యూ జె ఐ) రాష్ట్ర సహ నిర్వహణ కార్యదర్శి బెజ్జంకి నరేష్ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు మంగళవారం పెద్దపల్లికి వచ్చిన బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రామచంద్రారావును కలిసిన డబ్ల్యూ జె ఐ బృందం వినతిపత్రం సమర్పించారు. అనంతరం నరేష్ మాట్లాడుతూ, జర్నలిస్టుల సంక్షేమానికి బీహార్ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందన్నారు. రూ.6వేల నుండి పెన్షనును రూ.15వేలకు పెంచడం, చనిపోయిన జర్నలిస్టుల కుటుంబానికి రూ.15లక్షల ఆర్థిక సహాయముతో పాటు నామినికి రూ.15వేలు ప్రతీనెలా పెన్షను ఇవ్వడానికి అంగీకరించినదని తెలిపారు.తెలంగాణా రాష్ట్రంలో పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులకు సైతం బీహార్ తరహా జర్నలిస్టు సమ్మాన్ పెన్షన్ యోజన పథకాన్ని మేనిఫెస్టోలో పెట్టి అమలు చేసేలా కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించాలని కోరారు. తమలేఖను స్వీకరించిన రామచంద్రారావు సానుకూలంగా స్పందించినట్లు నరేష్ తెలిపారు. ఆయన వెంట జిల్లా అధ్యక్షుడు జంగ సంపత్,జిల్లా కార్యవర్గ సభ్యులు ఉన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన వైద్య సేవలు అందాలి



**సుల్తానాబాద్, ఆగస్టు 05(నినాదం):** రోగులకు ప్రభుత్వ ఆసుపత్రులలో మెరుగైన వై ద్య సేవలు అందాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు.మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సుల్తానాబాద్ మండలం గర్రెపల్లి ప్రాథమిక ఆరో గ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఆసుపత్రి కి వస్తున్న ఔట్ పేషెంట్ వివరాలు, ల్యాబ్ లో జరు గుతున్న వ్యాధి నిర్ధారణ పరీక్షలు,ఫార్మసి విభాగం లో అందుబాటులో ఉన్న మందుల వివరాలు, డెం గ్యూ కేసులు,పి.హెచ్. సి పరిధిలో జరుగుతున్న ప్రసవాల సంఖ్య మొదలగు అంశాలనుతెలుసు కొని అధికారులకు పలు సూచనలు చేశారు.అ నంతరం ఆయన మాట్లాడుతూ, షుగర్ పరీక్షిం చేందుకు గ్లూకోమీటర్ మంజూరు చేస్తామని అన్నా రు. ఎన్.సి.డి రోగులకు ప్రతి నెలా మందులు సర ఫరా చేయాలని అన్నారు. గర్రెపల్లి పి.హెచ్.సి ఆ సుపత్రిలో ఉన్న సి.బి.పి మెషిన్ మరమ్మత్తు 3 రోజులలో చేయాలని అన్నారు. ప్రభుత్వ ఆస్పత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించా లని అన్నారు.సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తం గా ఉండాలని, డెంగ్యూ,మలేరియా,చికెన్ గున్యా వంటి సీజనల్ వ్యాధుల లక్షణాలు ఉన్న ప్రతి ఒ క్కరికి వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించాలని క లెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రస వాల సంఖ్య పెంచే విధంగా చర్యలు తీసుకోవాల ని అన్నారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట డాక్టర్లు రామకృష్ణ, స్వప్న, సింధూజ, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొ న్నారు.

## మా దారి మాకు ఇప్పించండి మహాప్రభో ?

**మా పొలాల త్రోవను చదును చేసిన భూస్వామి**

**జిల్లా అధికారులు న్యాయం చేయాలని వేడుకోలు**



**సుల్తానాబాద్, ఆగస్టు 05(నినాదం):** తాము పొలానికి వెళ్లే దారి తమకు ఇప్పించి న్యా యం చేయాలని సుల్తానాబాద్ మండలం రేగడి మద్దిగుంట గ్రామానికి చెందిన చాట్ల సర శ్రీను, స్వరూప రాయగట్టు, పద్మ స్వామి దంపతులు తమ ఆవేదనను వెళ్లి బుచ్చారు. సుల్తానాబాద్ మండలం రేగడి మద్దిగుంట గ్రామానికి చెందిన వీరికి సర్వేనెంబర్ 871లో వారస త్వంగా వచ్చిన కొంత భూమి కలదు. కొంత భూమిని వారిలో వారే అమ్మకం కొనుగోలు జరుపుకోన్నారు. సాట్ల శ్రీను కు 26 గుంటల భూమి, రాయగట్టుకు 1.7 ఎకరా ల భూమి, స్వామికి రెండు ఎకరాల భూమి కలద ని వారు తెలిపారు. వారి యొక్క అవసరం నిమి త్తం ఒక రెండు ఎకరాల భూమిని 2013 వ సంవ త్సరంలో నోముల రాఘవరెడ్డికి అమ్మకం చేసిన ట్లు సాట్ల రాయగట్టు తెలిపారు. నోముల రాఘవ రెడ్డికి తమ పొలానికి వెళ్లే దారిని మినహాయించే భూమి అమ్మకం జరిపినట్లు రాయగట్టు పేర్కొన్నా రు. ఇన్ని సంవత్సరాల నుండి అదే దారి గుంట వెళ్లి వ్యవసాయ పనులను చేసుకుంటున్నామని గత సంవత్సరం కాలం నుండి నోముల రాఘవ రెడ్డి కుటుంబ సభ్యులు 15 మీటర్ల వెడల్పు గల దారిని చెడగొట్టి నాన్న ఇబ్బందుల కు గురి చేస్తున్నారని బాధిత కుటుంబ సభ్యులు పేర్కొన్నారు. ఏ ప్రజా ప్రతినిధి దగ్గరికి వెళ్లిన, గ్రామ పెద్ద మను షుల సంక్షేమంలో ఎన్ని పంచాయతీలు జరిగినా, ఏ ఒక్క అధికారి దగ్గరికి వెళ్లిన తమకు న్యాయం జరగడంలేదని, వారి ఆవేదనను తెలిపారు.తమకు న్యాయం జరిగే విధంగా చూడాలని చాట్ల శ్రీను రాయగట్టు స్వామి కుటుం బ సభ్యులు పేర్కొన్నారు.

## బిజెపి రాష్ట్ర అధ్యక్షున్ని గజమాలతో సత్కరించిన ప్రవీణ్





**సుల్తానాబాద్, ఆగస్టు 05 (నినాదం):** బిజెపి రాష్ట్ర అధ్యక్షున్ని బిజెపి నాయకుడు మిట్ట పల్లి ప్రవీణ్ కుమార్ గజమాలతో సత్కరించారు. మంగళవారం బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్ర రావు పెద పల్లి జిల్లా కేంద్రంలో జరిగే బిజెపి కార్యకర్తల సమ్మేళన కార్యక్రమం పర్యట నలో భాగం గా సుల్తానాబాద్ మండల కేంద్రంలోని తెలంగాణ చౌరస్తా వద్ద బిజెపి నాయకులు మిట్టపల్లి ప్రవీణ్ కుమార్ ఘన స్వాగతం పలికి, గజమాలతో స త్కరించారు. ఈ సందర్భంగా ప్రధాన కూడలిలో తానే స్వయంగా బిజెపి జెండాలు కట్టి, భారతీయ జనతా పార్టీ చిహ్నమైన కమలం గుర్తును కార్య కర్తలకు బహుకరించారు. ఇట్టి కార్యక్రమాన్ని విజ యవంతం చేసిన రాష్ట్రస్థాయి, జిల్లాస్థాయి, ఎ మ్మెల్సీలకు, మాజీ ఎమ్మెల్యేలకు, మండల ము న్సిపాలిటీ బిజెపి శ్రేణులకు పేరుపేరునా కృతజ్ఞ తలు తెలిపారు.

# తొలి పర్యటనలోనే భగ్గుమన్న విభేదాలు



**పెద్దపల్లి ప్రతినిధి, ఆగస్టు 05(నినాదం):** పెద్దపల్లి జిల్లాలో రాష్ట్ర అధ్యక్షుడు తొలి పర్యటనలోనే బిజెపిలో వర్గపోరు మరోసారి భగ్గుమంది.సాక్షాత్తు ఆ ఆపార్టీ రాష్ట్ర అధ్యక్షుడి సమక్షంలోనే బీజేపీ శ్రేణులు తన్నుకోవడం చర్చనీయాంశంగా మారింది. వివరాల్లోకి వెళ్తే.బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్ర రావు పెద్దపల్లిలో జరుగే ముఖ్య కార్యకర్త సమావేశానికి వస్తున్న సందర్భంగా మంగళవారం బిజెపి పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో హాజరై పెద్దపల్లి కమాన్ కూడలి వద్ద గజమాలతో స్వాగతం పలికారు. ఈ నేపథ్యంలో గుజ్జుల రామకృష్ణారెడ్డి వర్సెస్ దుగ్యాల ప్రదీప్ కుమార్ రెండు వర్గాలకు చెందిన నాయకులు,కార్యకర్తలు ప్రచార వాహనం దిగిపోవాలని పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ పరస్పరం దాడులు చేసుకున్నారు.ఐతే పార్టీ సమావేశం స్థానిక ఎంబి గార్డెన్ లో జరుగగా మళ్ళీ అధ్యక్షుని ముందే మళ్ళీ రగడ మొదలైంది.ఎంత నచ్చ చెప్పినా కార్యకర్తలు వినక పోవడంతో పోలీసులు అప్రమత్తం అయ్యారు.దీంతో స్టభా స్థలి వద్ద కార్యకర్తలు బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు.దీంతో మాజీ ఎంఎల్ఏ కాశిపేట లింగయ్య కలుగ జేసుకొని సర్ది చెప్పడంతో సద్దుమణిగింది.

# ఆధార్ అప్‌డేషన్ క్యాంపును వినియోగించుకోవాలి

**కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**ఆగస్టు 8 వరకు ఆధార్ అప్ డేట్ నిర్వహణ**



**పెద్దపల్లి ప్రతినిధి, ఆగస్టు 05(నినాదం):** ఆధార్ అప్ డేషన్ ప్రత్యేక క్యాంపు ను ప్రజలు వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ.హర్ష అన్నారు.మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని ఆధార్ అపడేషన్ ప్రత్యేక క్యాంపును జిల్లా కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,ఆధార్ కార్డు వివరాలను అప్ డేట్ చేసుకునేందుకు ప్రత్యేక క్యాంపు కలెక్టరేట్ నందు ఏర్పాటు చేశామని,ఆగస్టు 8 వరకు జరిగే ఆధార్ అప్ డేట్ ప్రత్యేక క్యాంప్ ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.ప్రత్యేక క్యాంపులో నూతన ఆధార్ కార్డు ఎన్ రోల్ మెంట్ ఉచితంగా జరుగుతుందని అన్నారు.ఆధార్ అప్ డేషన్ కోసం రూ.50లు చెల్లించాలని నిర్ణీత రుసుము కంటే అధికంగా డిమాండ్ చేస్తే 1947 టోల్ ఫ్రీ నెంబర్ కు ఫిర్యాదు చేయాలని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్వో(యు.ఐ.డి.ఏ.ఐ) నరేష్ చంద్ర, ప్రాజెక్టు మేనేజర్ రత్నాకర్,అసిస్టెంట్ మేనేజర్ శ్రీకాంత్,ఈ.డి.ఎం.కవిత, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో సమృద్ధిగా యూరియా నిల్వలు



**పెద్దపల్లి ప్రతినిధి,ఆగస్టు05(నినాదం)** పెద్దపల్లి జిల్లాలో రైతుల సాగు అవస రాలకు సరిపడా యూరియా నిల్వలు అందుబాటులో ఉన్నాయని, ఎటువంటి కొరత లేదని, రైతులు అనవసర ఆందో ళన చెందవద్దని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ.హర్ష మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లాలో ప్రస్తుతం 2270 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందని, ఆగస్టు 6న ఆర్.ఎఫ్.సి.ఎల్ నుంచి మనకు 3 వేల మెట్రిక్ టన్నుల యూరియా స్టాక్ వస్తుందని,వారం రోజుల లో అదనంగా మరో 3 వేల మెట్రిక్ టన్నుల యూరియా జిల్లాకు చేరుకుంటుందని కలెక్టర్ తెలిపారు.రైతులు యూరియా విషయంలో ఆందోళన చెందవద్దని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

## కృష్ణవేణి విద్యార్థులకు ఎన్నికలపై అవగాహన



**మంథని టౌన్ ఆగస్టు 05 (నినాదం):** మంథని పట్టణంలోని కృష్ణ వేణి పాఠశాలలో విద్యార్థు లకు పాఠశాల స్థాయి నుండే ఎన్నికలపై అవగాహన కలిగి ఉండాలనే ఉద్దేశంతో ఎన్నిక లను నిర్వహించినట్లు కృష్ణవేణి హై స్కూల్ ప్రిన్సిపాల్ అరిసె శ్రీనివాస్ తెలిపారు. మంగళవారం పాఠశాలలో స్టూడెంట్ అకాడమిక్ యాక్టివిటీ లో భాగంగా స్కూల్ కౌన్సిల్ ఎన్నికలను నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా వివిధ పోస్టులకు ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేయడంతో విద్యార్థులు తమ తమ నామినేషన్లు సమర్పించారు. ఈ ఎన్నికల్లో కెప్టెన్ వైస్ కెప్టెన్ వివిధ విభాగాలకు విద్యార్థులు పోటీలో నిలబడ్డారు. పోలింగ్ ఆఫీసర్, బూత్ ఏజెంట్లు మైక్రో అబ్జర్వర్లను ఏర్పాటుచేసి వారి ఆధ్వర్యంలో ఎన్నికలను నిర్వహించారు. ఎన్నికల్లో విద్యార్థులు వరుస క్రమంలో నిలబడి ఓటు హక్కును వినియోగించుకున్నారు. విద్యార్థి దశ నుంచే ఎన్నికలపై అవగాహన ఉండాలనే ఉద్దేశంతో ప్రజా పద్ధతిలో ఎన్నికలు నిర్వహించి నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు జాఫర్, సుదర్శన్ రెడ్డి, నరేష్ మరియు ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# బీసీలను మోసం చేసేందుకే ఢిల్లీలో దొంగ దీక్ష

**బిజెపి స్టేట్ చీఫ్ రామచంద్ర రావు**

**కాంగ్రెస్ టీఆర్ఎస్ దొందు దొందే**

**42 శాతం బీసీ రిజర్వేషన్‌లో ముస్లింలను కలపొద్దు**



**ధర్మారం ఆగస్టు 5 ( నినాదం)** పెద్ద పెల్లి పర్యటన ముగించుకొని మంచిర్యాల జిల్లాకు వెళ్తున్న క్రమంలో ఆయనకు బిజెపి ధర్మారం శ్రేణులు ఘన స్వాగతం బైక్ ర్యాలీతో పలికారు ధర్మారం శివారు నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు ర్యాలీ సాగింది అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ బిజెపి రెండు లోపాయికారి ఒప్పందం పెట్టుకుని ప్రజలను మభ్యపెడుతున్నాయని కాళేశ్వరం ప్రాజెక్టు పై సిబిఐ లాంటి సంస్థతో దర్యాప్తు జరిపించి కాంగ్రెస్ పార్టీ ఇప్పటికే బిఆర్ ఎస్ నాయకులను అరెస్టు చేసేది ఉందని ఈ సందర్భంగా ఆయన అన్నారు. ఈ విషయంలో కాలయాపన చేస్తూ కాంగ్రెస్ పార్టీ ఢిల్లీలో దొంగ దీక్ష చేయడానికి కోరుకుంటుంది అలాగే బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని ప్రగాల్భాలు పలుకుతున్న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి చిత్తశుద్ధి ఉంటే 42 శాతం లో ముస్లింలను కలపొద్దని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. మండలంలో ఉన్న కస్తూర్బా బాలికల పాఠశాలను ఎమ్మెల్సీ మల్కా కొమురయ్య ఆకస్మికంగా తనిఖీ చేసి విద్యార్థులకు ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు శానిటేషన్ వంట గదిలో తనిఖీ చేసి విద్యార్థినిలతో కలిసి పరిశీలించా రు. పెదపెల్లి మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామకృష్ణారెడ్డి, ఎమ్మెల్సీలు చిన్మయి అంజిరెడ్డి మల్కా కొమురయ్య, మాజీ ఎమ్మెల్యే కాసిపేట లింగయ్య, ధర్మపురి నియోజకవర్గ బిజెపి అభ్యర్థి కన్నం అంజయ్య, ధర్మపురి నియోజకవర్గ కన్వీనర్ కొమ్మ రాంబాబు, పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు కర్ర సంజీవరెడ్డి జగిత్యాల జిల్లా అధ్యక్షులు రాచకొం డ యాదగిరి బాబు, జగిత్యాల జిల్లా మాజీ అధ్యక్షులు సత్యనారాయణ రావు, ధర్మారం మండల బిజెపి అధ్యక్షులు ఈదుల సతీష్ రెడ్డి, మాజీ అధ్యక్షులు గుజ్జుల వేణుగోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలలను సందర్శించిన విద్యాశాఖ డిప్యూటీ డైరెక్టర్



**ధర్మారం ఆగస్టు 5 (నినాదం) :** మండలంలోని ఉన్నత, ప్రాథమిక కేజీబీవీ మోడల్ స్కూల్స్‌ను తెలంగాణ డిప్యూటీ డైరెక్టర్ దుర్గా ప్రసాద్ మంగళవారం సందర్శించారు. ఇందులో భాగంగా రచ్చపల్లి ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులతో తెలుగు ఇంగ్లీష్ పాటలను లైబ్రరీ పుస్తకాలను విద్యార్థులతో చదివించారు అలాగే గణితంలో చతుర్వేద ప్రక్రియలను పరీక్షించారు విద్యార్థులు అద్భుత ప్రగతిని చూపించడంతో దుర్గాప్రసాద్ విద్యార్థులను ఉపాధ్యాయుని ఉపాధ్యాయులను ప్రశంసించారు అలాగే పాఠశాల పరిశుభ్రతను పరిశీలించి మధ్యాహ్న భోజనమును ఆకస్మిక తనిఖీ చేసి మధ్యాహ్న భోజనంలో నాణ్యతను కూడా పరిశీలించారు. మోడల్ స్కూల్ కు వెళ్లి అక్కడ నిర్వహిస్తున్న ఒకేషనల్ ఫిజికల్ ఎడ్యుకేషన్ కు సంబంధించిన పరికరాలను స్పోర్ట్స్ గ్రూపుగా ఏర్పడ్డ విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్ లను అందించారు.

## రాష్ట్రస్థాయి పోటీలకు వివేకానంద విద్యార్థులు





**సుల్తానాబాద్, ఆగస్టు 5 (నినాదం):** రాష్ట్రస్థాయి జావలిన్ త్రో పోటీలకు వివేకానంద పాఠశాల, కళాశాల విద్యార్థులు ఎంపికైనట్లు వివేకానంద విద్యాసంస్థల యజమాన్యం స్పష్టం చేశారు. సుల్తానాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో 2న జరిగిన పెద్దపల్లి జిల్లాస్థాయి అథ్లె టిక్ జావలిన్ త్రో పోటీలో విజ్ఞ, సంజన, మనోజ్ కుమార్, శ్రీజ అత్యుత్తమ ప్రతిభ కనబర్చి సిల్వర్ మెడల్ సాధించారు.ఆగస్టు 7న జనగాం లో జరిగే రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ జావలిన్ త్రో పోటీలకు ఎం పికయ్యారు. విద్యార్థుల ఎంపిక పట్ల వివేకానంద విద్యాసంస్థల డైరెక్టర్ భూసారపు రవీందర్, చైర్మన్ భూసారపు బాలకిషన్, డైరెక్టర్ ఉమారాణి, సుజా త అభినందించారు. అలాగే కళాశాల ప్రిన్సిపాల్ బి. సాయికుమార్ హర్షం వ్యక్తం చేసి మనోజ్ కు మార్ ను అభినందించారు.ఈ కార్యక్రమంలో సా ధన డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ వేముల కిరణ్, జూ నియర్ కళాశాల ప్రిన్సిపాల్ భూసారపు సాయి కిరణ్, వైస్ ప్రిన్సిపాల్ రజిత, వ్యాయామ ఉపాధ్యాయులు ఇక్బాల్, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

# తిరుమలయపాలెం అభివృద్ధికి 77 కోట్ల 50 లక్షలకు పైగా నిధులు మంజూరు

**మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

**46 కోట్లతో తిరుమలాయపాలెంలో ఐటిఐ కళాశాల ఏర్పాటు**

**మండలంలో ఉన్న ఆసుపత్రి 50 పడకలకు అప్ గ్రేడ్**



**ముదిగొండ, ఆగస్టు5 (నినాదం) :** తిరుమలాయపాలెం మండలం అభివృద్ధికి 77 కోట్ల 50 లక్షల పైగా నిధులు మంజూరు చేయడం జరిగిందని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. మంత్రివర్యులు, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టితో కలిసి మంగళవారం తిరుమలాయపాలెంలో పర్యటించి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి రైతు వేదిక వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో లబ్ధిదారులకు సి.ఎం.ఆర్.ఎఫ్., కల్యాణ లక్ష్మీ చెక్కులను, నూతన రేషన్ కార్డులను అందజేసారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వారం రోజుల తర్వాత నిన్న రాత్రి కురిసిన వర్షం రైతాంగానికి మేలు చేస్తుందని అన్నారు. పేదలకు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తూ అభివృద్ధి పనులు సమాంతరంగా చేపట్టామని అన్నారు. తిరుమలాయపాలెం (మామిళ్ళకుంట) నుండి ఎదుల్లచెరువు వరకు ఒక కోటి 10 లక్షలతో నిర్మించనున్న బి.టి. రోడ్డు నిర్మాణానికి, తిరుమలాయపాలెం నుండి పిండిప్రోలు వయా డొంక వరకు 2 కోట్ల 20 లక్షలతో నిర్మించనున్న బి.టి. రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసుకున్నామని అన్నారు. తిరుమలాయపాలెం మండలంలో 45 కోట్లతో ఐటిఐ కళాశాల మంజూరు చేశామని, దీని నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి, విద్యార్థులకు తరగతులు కూడా ప్రారంభిస్తామని అన్నారు. తిరుమలాయపాలెం మండలంలో 30 పడకల ఆసుపత్రి 26 కోట్లతో 50 పడకలకు అప్ గ్రేడ్ చేస్తున్నామని అన్నారు. తిరుమలాయపాలెం నుంచి ముల్కలపల్లి బ్రిడ్జి అప్రోచ్ రోడ్డు కోటి 50 లక్షలు, అంతర్గత సిసి రోడ్లకు 92 లక్షలతో పూర్తి చేసి మరో 50 లక్షలు మంజూరు చేశామని అన్నారు. తిరుమలాయపాలెం మండల హెడ్ క్వార్టర్ కు 77 కోట్ల 50 లక్షల అభివృద్ధి నిధులు మంజూరు చేయడం జరిగిందని అన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వం పేదల సంక్షేమం, అభివృద్ధి ప్రాధాన్యతగా పాలన సాగిస్తున్నదని అన్నారు. పేద కుటుంబాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్,మహిళలకు ఆర్టీసి బస్సులలో ఉచిత ప్రయాణం, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ సరఫరా, ఉగాది నుండి సరఫరా చేస్తున్న సన్న బియ్యం సరఫరా, మొదటి విడత 4.5 లక్షల ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వంటి అనేక కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు. ఇందిరమ్మ ఇళు ఒక విడత మంజూరు చేశామని, మరో 3 విడతలలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అవుతాయని అన్నారు. ఆగస్టు 15 నాటికి భూ సమస్యలు శాశ్వతంగా పరిష్కరించ నున్నామని అన్నారు. గత ప్రభుత్వం పెండింగ్ పెట్టిన రేషన్ కార్డులను అర్హులందరికీ పంపిణీ చేస్తున్నా మని, ఇప్పటి వరకు 5 లక్షల 17 వేల రేషన్ కార్డులు పంపిణీ చేశామని అన్నారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ.. మంత్రి చేతుల మీదుగా 3 కోట్ల పైచిలుకు వ్యయంతో 2 బీటీ రోడ్లు నిర్మాణ పనులు శంకుస్థాపన చేశామని, ఈ పనులు సకాలంలో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. అర్హులైన పేదలందరికీ రేషన్ కార్డులు పంపిణీ చేస్తున్నామని, మంత్రులు, స్థానిక ప్రజాప్రతినిధులు చేతుల మీదుగా 20 వేల పైగా రేషన్ కార్డులు పంపిణీ చేస్తున్నామని అన్నారు. అనంతరం మంత్రి వర్యులు ఖమ్మం రూరల్ మండలంలో పలు అభివృద్ధి పనులకు శంఖుస్థాపనలు చేశారు. ఎం.వి.పాలెంలో 72 లక్షలతో గూడూరుపేట జెడ్పీ రోడ్డు వరకు నిర్మించనున్న సీసీ రోడ్డు, తనగంపాడు వద్ద 20 లక్షలతో నిర్మించనున్న అంతర్గత బి.టి. రోడ్ల నిర్మాణానికి, కస్నాతండ వద్ద కస్నాతండ నుండి ములకలపల్లి వయా కోతులవాగు వరకు 2 కోట్ల 64 లక్షలతో నిర్మించనున్న బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల అధికారి చందన్ కుమార్, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, పీఆర్ ఎస్ఇ వెంకట్ రెడ్డి, ఆర్ అండ్ బి ఇఇ పవార్, మిషన్ భగీరథ ఇఇ వాణిశ్రీ, తిరుమలాయపాలెం మండల ఎంపిడివో సిలార్ సాహెబ్, తహసీల్దార్ విల్సన్, ఖమ్మం రూరల్ తహసీల్దార్ రాంప్రసాద్, ఆత్మ కమిటీ చైర్మన్ శివ రామకృష్ణ, డిసిసిబి డైరెక్టర్ బుర్ర రాజశేఖర్ రెడ్డి, మాజి ఎంపిపి అశోక్, మాజీ జెడ్పిటిసి బెల్లం శ్రీనివాస్, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పేదల అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యం

**మంత్రి దుద్దిళ్ల శీధర్ బాబు**



**రంగారెడ్డి బ్యూరో, ఆగస్టు 5 (నినాదం) :** పేదల అభ్యున్నతె లక్ష్యంగా ప్రభుత్వం రేషన్ కార్డుల ద్వారా ప్రతి కుటుంబానికి నెలకు సగటున రూ. 1,200 విలువైన ఉచిత బియ్యాన్ని అందిస్తుందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, రంగారెడ్డి జిల్లా ఇన్చార్జ్ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. మంగళవారం మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండలం మల్లాపూర్‌లోని వైఏఆర్ గార్డెన్స్‌లో నిర్వహించిన నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి మంత్రి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, పేదల అభ్యున్నతే లక్ష్యంగా రాష్ట్రంలో ప్రభుత్వం పాలన సాగుతోందని, అందులో భాగంగా అర్హులైన పేదలకు రేషన్ కార్డులు జారీ చేయాలనే లక్ష్యంతో రేషన్ కార్డులు పంపిణీ చేస్తున్నామని, రాష్ట్రంలో నెలకు రూ.61 కోట్ల 15 లక్షలు ఖర్చు చేస్తున్నప్పటికీ, పేదలకు అందించాలనే ఉద్దేశ్యంతో పెద్ద ఎత్తున రేషన్ కార్డులను పంపిణీ చేస్తున్నామని చెప్పారు. జిల్లాలో 12 వేల కొత్త రేషన్ కార్డుల జారీతో సగటున 50 వేల మందికి సన్నరకం బియ్యం అందించడం జరుగుతుందని ఆయన అన్నారు. గతంలో మా ప్రభుత్వం కృష్ణా నీటిని తీసుకొచ్చి హైదరాబాద్ నగరానికి తాగునీటి సమస్య లేకుండా చేసిందని, ప్రస్తుతం రాష్ట్ర ముఖ్యమంత్రి గోదావరి నీటిని తీసుకురావడానికి ప్రణాళికలు రూపొందిస్తున్నారని అన్నారు. ఈ ప్రాంతానికి కొత్త పరిశ్రమలను తీసుకువస్తున్నామని, యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నామని ఆయన అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటివరకు 65 వేల మందికి ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించిన ఘనత తమ ప్రభుత్వానిదేనని ఆయన అన్నారు. పాల్గొన్న ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి మాట్లాడుతూ పేదలకు రేషన్ కార్డులు అందించడం నిరంతర ప్రక్రియ అని, ఇంకా అర్హులైన వారిని కూడా త్వరలో గుర్తించి కార్డులు ఇస్తామని, వడ్డీ లేని రుణాల పథకంతో మహిళలకు కోట్ల రూపాయలు కేటాయించి, వారికి వ్యాపార నైపుణ్యాలలో శిక్షణ అందించి ఇందిర మహిళా శక్తి ద్వారా అనేక కార్యక్రమాలు చేస్తున్నామని అన్నారు. అనంతరం నియోజకవర్గంలోని మహేశ్వరం, బాలాపూర్ మండలాల వారికి మంత్రి రేషన్ కార్డులు పంపిణీ చేసి, లబ్ధిదారులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. ఈకార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి, స్థానిక ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, టీయుఎఫ్ఐడిసి చైర్మన్ చల్లా నరసింహారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ యాదయ్య, కందుకూరు ఆర్డీవో రాజేశ్వర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# ఏఎంఆర్పీ కాల్వ ద్వారా వారబంధితో సాగునీటిని అందిస్తాం

**చివరి భూములకు నీరు అందే విధంగా**

**అధికారులు పకడ్బందీ చర్యలు తీసుకోవాలి**

**కలెక్టర్ ఇలా త్రిపాఠి**



**నల్లగొండ ప్రతినిధి ఆగస్టు5 (నినాదం) :** ఏఎమ్ ఆర్ పి కాలువల ద్వారా నిర్దేశించిన షె డ్యూల్ ప్రకారం వారబంది పద్ధతి లో సాగునీటిని ఇవ్వడం జరుగు తుందని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి స్పష్టం చేశారు. ఇందుకు గాను త గు చర్యలు తీసుకోవాలని ఆమె ఇ రిగేషన్ అధికారులను ఆదేశించా రు.ఏఎంఆర్పి కాలువల ద్వారా సా గునీరు అందించే విషయమై మంగళవారం జిల్లా కలెక్టర్ క్యాంప్ కార్యా లయంలో ఇరిగేషన్ శాఖ అధికారు లతో సమీక్ష నిర్వహించారు. ఎం ఆర్ పి కాలువలకు సాగునీరందించే నాలుగు మోటర్లకు గాను ఒక మోటారు రిపేరీలో ఉండటం, మూడవ మోటారు ట్రిప్ కావడం వల్ల పూర్తి స్థాయిలో నీరు రావడం లేదని, ముఖ్యంగా ఉదయ సము ద్రం నుండి 100 క్యూసెక్కుల నీరు తక్కువగా వస్తున్నదని తెలిపారు. అయితే మోటారు మరమ్మతుకు ఒక రోజు సమయం పట్టే అవకాశం ఉన్నందున సాగు నీటి సమస్య ఉ త్పన్నం కాకుండా ఉదయ సముద్రం నుండి 50 క్యూసెక్కుల నీటిని కుష న్ పెంచి విడుదల చేయడం జరు గుతున్నదని, అదనంగా ఒకరోజు ఇలాగే కొనసాగించాలని చెప్పారు. ఆయకట్టుకు మాత్రమే సాగునీటిని అందించడం జరుగు తుందని, ప్రస్తుత పరిస్థితులలో చె రువులకు ఎట్టి పరిస్థితుల్లో నీరు ఇ వ్వలేమని కలెక్టర్ స్పష్టం చేశారు. ముఖ్యంగా నిర్దేశించిన నాలుగు నె లల సమయం వరకు ఎట్టి పరిస్థి తులలో చెరువులను నింపడం జర గదని కలెక్టర్ తెలిపారు. నాలుగు మోటర్లు పూర్తిస్థాయిలో పనిచేసి అ నుకున్న మేర సాగునీరు వచ్చిన స మయంలో చెరువులను నింపడం జరుగుతుందని స్పష్టంచేశారు. నాలుగు మోట ర్లు పూర్తిస్థాయిలో పనిచేసిన తర్వా త ముందే నిర్దేశించిన ప్రకారం ఆ యా డిస్ట్రిబ్యూటరీల ద్వారా నిరం తరం సాగు నీటిని ఎలాంటి అవరో ధం లేకుండా ఒక ప్రణాళిక ప్రకారం ఇవ్వా లని కలెక్టర్ సూచించారు. ఏ ఎం ఆర్ పి హెచ్ ఎల్ సి,ఎ ల్ ఎల్ సి ల ద్వారా సాగు నీరు అం దించేందుకు షెడ్యూల్ రూపొం దిం చడం జరిగిందని, గత నెల 28 నుం డి నవంబర్ 24 వరకు కాలువల ద్వారా సాగునీటిని ఇచ్చేలా షె డ్యూల్ రూపొందించి నట్లు ఇరిగేష న్ అధికారులు తెలిపారు. ఎగ్జిక్యూ టివ్ ఇంజనీరు నెహ్రూ నాయక్, ప్ర భు కళ్యా ణ్, డిప్యూటీ ఎక్జిక్యూటి వ్ ఇంజనీర్ ఆంజనేయ స్వామి త దితరులు ఉన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**ప్రాథమిక ఆరోగ్య కేంద్రం,**

**అంగన్వాడీ కేంద్రం తనిఖీల్లో**

**అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే**





**కరీంనగర్ బ్యూరో (నినాదం):** సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, అవసరమైతే మెడికల్ క్యాంపులు నిర్వహించాలని అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే వైద్యాధికారులను ఆదేశించారు. మంగళవారం వీణవంక మండలం చల్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, అంగన్వాడీ కేంద్రాన్ని ఆమె తనిఖీ చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మందుల నిల్వలను, రిజిస్టర్‌లను తనిఖీ చేశారు. ఓపి, ఐపి రిజిస్ట్రేషన్‌లను పరిశీలించారు. అక్కడ ఉన్న రోగులతో మాట్లాడి అందుతున్న వైద్య సేవలను గురించి అడిగి తెలుసుకున్నారు. అంగన్వాడీ కేంద్రంలో పిల్లల హాజరు నవెరీదు పరిశీలించారు. బరువు తక్కువ ఉన్న పిల్లల వివరాలను అడిగి వారికి అదనపు రేషన్ ఇవ్వాలని సూచించారు. పిల్లలు ఎవరైనా బరువు తక్కువగా ఉంటే వారిని గుర్తించి కరీంనగర్ ఎన్ఆర్సి కేంద్రానికి రిఫర్ చేయాలని తెలిపారు. అంగన్వాడీలో ఇచ్చే డైట్ మెనూ అందరికీ కనబడే విధంగా ప్రదర్శించాలని ఆదేశించారు.

NINADAM CINEMA

## ఉస్తాద్‌లోపవన్ షెడ్యూల్ పూర్తి

**దర్శకుడు హరీష్ శంకర్ వెల్లడి**



పవన్ కల్యాణ్ హీరోగా హరీశ్ శంకర్ దర్శకత్వంలో రానున్న చిత్రం 'ఉస్తాద్ భగత్‌సింగ్' సినిమా కోసం అభిమానులు ఎన్నో రోజులుగా ఎదురుచూస్తున్నారు. తాజాగా వారికి దర్శకుడు గుడ్‌న్యూస్ చెప్పారు. ఈ సినిమాలో పవన్‌కు సంబంధించిన షెడ్యూల్ పూర్తయినట్లు- తెలుపుతూ ఓ ప్రత్యేక ఫొటో పంచుకున్నారు. ఇటీవలే 'హరిహర వీరమల్లు'తో పలకరించిన పవన్ కల్యాణ్ అదే జోష్‌తో ఇప్పుడు 'ఉస్తాద్ భగత్‌సింగ్'ను పూర్తి చేశారు. ఆయన సపోర్ట్ వల్లే ఈ షెడ్యూల్ త్వరగా పూర్త యినట్లు- హరీశ్ తెలిపారు. ఈ సందర్భంగా పవన్‌పై ప్రశంసలు కురిపించారు. మాటిస్తే నిలబెట్టుకోవడం, మాట మీదే నిలబడడం.. మీరు పక్కనుంటే కరెంట్ పాకినట్లే అంటూ ఆయనతో దిగిన ఫొటోను పంచుకున్నారు. ఈ రోజును తన జీవితంలో ఎప్పటికీ మర్చిపోలేనని దర్శకుడు తెలిపారు. పవన్ ఎనర్జీ సినిమాకు మరింత పవర్‌ను ఇచ్చిందన్నారు. సపోర్ట్ ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలిపారు. ప్రస్తుతం హరీశ్ షేర్ చేసిన ఫొటో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఇందులో పవన్ సింపుల్ లుక్‌లో కనిపించడంతో అభిమానులు షేర్ చేస్తున్నారు. 'గబ్బర్‌సింగ్' తర్వాత పవన్‌కల్యాణ్ - హరీశ్‌శంకర్) కాంబోలో రూపొందుతోన్న ఈ చిత్రంపై ప్రేక్షకులు భారీ అంచనాలు పెట్టు-కున్నారు. ఇందులో పవన్ కల్యాణ్ పోలీస్ పాత్రలో కనిపించనున్నారు. ఆయన సరసన శ్రీలీల, రాశీ ఖన్నా నటిస్తున్నారు. దేవీశ్రీప్రసాద్ సంగీతం అందిస్తున్నారు. ప్రస్తుతం పవన్ 'ఓజీ'లో నటిస్తున్నారు.

## విశ్వంభరలో ఆషిక రంగనా పోస్టర్ విడుదల



మెగాస్టార్ చిరంజీవి ప్రధాన పాత్రలో తెరకెక్కుతోన్న భారీ విజువల్ ఎక్స్‌పీరియెన్స్ మూవీ 'విశ్వంభర'. యంగ్ డైరెక్టర్ వశిష్ఠ దర్శకత్వంలో రూపొందుతున్న ఈ ఫాంటసీ డ్రామా, ఇప్పటివరకు వచ్చిన ప్రతి అప్డేట్‌తో భారీ హైప్ క్రియేట్ చేస్తోంది. ఎం.ఎం.కీరవాణి సంగీతం అందిస్తుండగా, యూవీ క్రియేషన్స్ భారీ బడ్జెట్‌తో ఈ చిత్రాన్ని నిర్మిస్తోంది. ఇందులో భాగంగా తాజాగా ఈ మూవీ నుంచి స్పెషల్ ట్రీట్ వచ్చింది. ఈ చిత్రంలో హీరోయిన్స్‌గా నటిస్తున్న ఆషిక రంగనాథ్ పుట్టినరోజు సందర్భంగా మేకర్స్ ఓ ప్రత్యేక పోస్టర్‌ను విడుదల చేశారు. పోస్టర్‌కి వచ్చిన స్పందన చూస్తుంటే.. ఫ్యాన్స్ ఫుల్ ఖుష్ అవుతున్నారు. పోస్టర్ అదిరిపోయింది, ఆషిక కళ్ళలో మ్యాజిక్ ఉంది, విశ్వంభరకు మరో హైలైట్ ఆమె అవుతుందని ఫిక్స్ అంటూ నెటిజన్లు కామెంట్లు పెడుతు న్నారు. ఆమె అందాన్ని, క్యారెక్టర్ డెప్త్‌ను హైలైట్ చేస్తోంది. చిరు సరసన త్రిషతో పాటు-, సెకండ్ హీరోయిన్ ఈ కన్నడ బ్యూటీ ఆషిక రంగనాథ్ నటిస్తోంది. ఈ సినిమాను అత్యంత భారీ స్థాయిలో రూపొంది స్తున్న యూవీ క్రియేషన్స్, ప్రమోషనల్ స్ట్రాటజీలో కూడా కొత్తదనం చూపించబో తున్నారు. బర్త్ డే పోస్టర్‌తో మొదలైన ఈ ప్రమోషన్ రన్ ఇక నుంచి రెగ్యులర్‌గా సాగనుందని సమాచారం. భారీ సెట్‌లు, విజువల్ ఎఫెక్ట్స్, మైథలాజికల్ టచ్‌తో కూడిన ఈ సినిమాను వినాయక చవితి లేదా దసరా సీజన్లో విడుదల చేయాలని మేకర్స్ భావిస్తున్నారు. అంతే కాదు ఎం.ఎం.కీరవాణి అందిస్తున్న సంగీతం మరో ప్రధాన ఆకర్షణగా నిలిచింది. ఇప్పటికే బాహుబలి, ఆర్‌ఆర్‌ఆర్, తెచ్చుకున్న కీరవాణి.. ఇప్పుడు 'విశ్వంభర'కి సంగీతం అందిస్తుండటంతో మ్యూజిక్‌పై అంచనాలు భారీగానే ఉన్నాయి.


## సినిమా ఫెయిల్యూర్‌కు రివ్యూలు కూడా ఓ కారణం

**హీరోయిన్ మృణాళ్ ఠాకూర్**



ఏదైనా ఒక సినిమా వచ్చిందంటే చాలు.. యూట్యూబ్ రివ్యూల, ట్విట్టర్ కామెంట్స్, ఇన్‌స్టా రీల్స్‌తో మైండ్ బ్లాక్ అంటూ ఇష్టం వచ్చిన రివ్యూ ఇస్తున్నారు. అసలు సినిమా ఎలా ఉందో తెలిసేలోపే.. 'ఫ్లాప్', 'ఓవరాక్టింగ్', 'బోర్' అంటూ ట్యాగ్‌లతో దండం పెట్టి ప్రేక్షకుల అభిప్రాయాలను దారి తప్పిస్తున్నారు ఈ ట్రెండ్‌పై ఇప్పటికే పలువురు హీరోలు, నిర్మాతలు నిప్పులు చెరిగారు. తాజాగా బాలీవుడ్ బ్యూటీ- మృణాల్ ఠాకూర్ కూడా ఇదే విషయంపై స్పందించింది. ఇటీవల బాలీవుడ్ లో మృణాల్ నటించిన 'సన్ ఆఫ్ సర్దార్ 2' విడుదలైన మిశ్రమ స్పందన అందుకుంది. ఈ క్రమంలో మృణాల్ తన ఇన్‌స్టాగ్రామ్ ద్వారా ఫ్యాన్స్‌తో చిట్ చాట్ నిర్వహించారు. ఇందులో ఓ అభిమాని.. నేను నెగిటివ్ రివ్యూలు చూసి 'సన్ ఆఫ్ సర్దార్ 2' సినిమా చూడలేదు అంటూ కామెంట్ చేశాడు. దీనిపై ఆమె స్పందిస్తూ.. చాలా రివ్యూలు తప్పుదారి పట్టించేవిగా ఉంటున్నాయి. అందుకే రివ్యూలను నమ్మకుండా, మీరే సినిమా చూసి ఓ అభిప్రాయం ఏర్పరచుకోవాలి. ఒక్కోసారి సినిమా ఫెయిల్యూర్‌కి రివ్యూలే కారణం అవుతాయి అంటూ కుండ బద్దలు కొట్టేసింది. ఈ కామెంట్స్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. రివ్యూలు చూసి ప్రేక్షకులు సినిమాకు వస్తే.. అసలు సినిమా ఆత్మను చూడకముందే దాన్ని ఖండించేసినట్లే అవుతుందని ఇండస్ట్రీలో చాలామంది నిపుణులు కూడా చెబుతున్నారు.

## భారత్-చైనా యుద్ధం ఆధారంగా 120 బహదూర్




బాలీవుడ్ నటుడు ఫర్హాన్ అక్తర్ ప్రధాన పాత్రలో నటించిన తాజా చిత్రం '120 బహదూర్' . 1962లో జరిగిన భారత్-చైనా యుద్ధం ఆధారంగా తెరకెక్కుతున్న ఈ మూవీని రజనీష్ దర్శకత్వం వహిస్తుండగా.. పరమ వీర చక్ర పురస్కార గ్రహీత మేజర్ సైతాన్ సింగ్ భాటి పాత్రలో ఫర్హాన్ అక్తర్ నటించబోతున్నాడు. రాశీఖన్నా కీలక పాత్రలో నటిస్తుంది. ఈ చిత్రం నవంబర్ 21న ప్రేక్షకుల ముందుకు రాబోతుండగా తాజాగా టీజర్‌ను విడుదల చేశారు మేకర్స్. భాగ్ మిల్కా భాగ్ తర్వాత ఫర్హాన్ అక్తర్ మరోసారి బయోపిక్ చేస్తుండటంతో ఈ సినిమాపై భారీ అంచనాలు ఉన్నాయి.

## మృణాల్ ప్రేమలో ధనుష్ : చక్కర్లు కొడుతున్న రూమర్స్

కోలీవుడ్ స్టార్ ధనుష్ ప్రస్తుతం సినిమాలతో పాటు వ్యక్తిగత జీవితంలోనూ మీడియా దృష్టిని ఆకర్షిస్తున్నాడు. ఇటీవలే ఆయన 'కుబేర' మూవీతో విజయం అందుకున్నాడు. ప్రస్తుతం స్వీయ దర్శకత్వంలో రూపొందుతోన్న ఇడ్లీ కడై మూవీ పోస్ట్ ప్రొడక్షన్ పనుల్లో బిజీగా ఉన్నాడు. హీరోగా మాత్రమే కాకుండా, దర్శకుడు, నిర్మాత, సింగర్‌గాను పేరు తెచ్చుకున్న ధనుష్ గురించి ఎప్పుడూ ఏదో ఒక రూమర్ నెట్టింట హల్‌చల్ చేస్తూనే ఉంటుంది. కొద్ది రోజుల క్రితం ధనుష్ సూపర్‌స్టార్ రజనీకాంత్ కుమార్తె ఐశ్వర్యతో 18 ఏళ్ల పెళ్లి జీవితానికి ముగింపు పలికిన సంగతి తెలిసిందే. అప్పటి నుంచి ధనుష్ పేరుతో పలు కథనాలు వెలువడుతున్నాయి. ఒకప్పుడు మీనాతో పెళ్లి వార్తలూ అని చక్కర్లు కొట్టాయి. అయితే మీనా వాటిని ఖండిస్తూ, అలాంటి సంబంధమే లేదు, మా పాపను బాధించకండి అంటూ స్పందించారు. ఇప్పుడు బాలీవుడ్ నటి మృణాల్ ఠాకూర్‌తో ధనుష్ ప్రేమలో ఉన్నట్టు కథనాలు వెలువడుతున్నాయి. మృణాల్ పుట్టినరోజు వేడుకలో ధనుష్ ఆమెతో సన్నిహితంగా కనిపించడంపై, వీరిద్దరి మధ్య స్పెషల్ బాండ్ ఉందని టాక్ స్పీడ్‌గా స్ప్రెడ్ అయింది. చేతులు పట్టుకుని మాట్లాడుకుంటున్న వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవ్వడంతో లవ్ గాసిప్‌కు బలం చేకూరింది. ఇక మృణాల్ బర్త్ డే రోజే ధనుష్ ముంబైకి ప్రత్యేకంగా విమానంలో వెళ్లడం,



మృణాల్, అజయ్ దేవగన్ నటించిన 'సన్ ఆఫ్ సర్దార్ 2' స్పెషల్ స్క్రీనింగ్‌కు హాజరవ్వడం ఈ పుకార్లకు మరింత బలం చేకూర్చింది. ధనుష్, మృణాల్ గతంలోను జంటగా కనిపించారు.

s Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, PRGI.REGN.NO. APTEL /2003/11288, Gmail: ninadamnews@gmail.com, CELL : +91 80742 79741